# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

సోమవారము, మార్చి 14, 2005

12 వ శా. స. III స. వాల్యూం -- III నంబరు -- 6

శక సంవత్సరము - 1926, ఫాల్గుణం - 23

**MONDAY, THE 14th MARCH, 2005**

**12 L.A. III S. VOL-- III No. - 6**

**23 - Phalgun , 1926 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ సి. నర్సిరెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. జి. కుతూహలమ్మ<br>శ్రీ డి. శ్రీధర్ బాబు<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీ పి. వెంకటరామారావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ షాబాజ్‌ఖాన్<br>శ్రీ ఎస్. వెంకటేష్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( మూడవ సమావేశపు : పద్దెనిమిదవ రోజు )
సోమవారము, మార్చి 14, 2005
సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

**14-3-2005**

## విషయ సూచిక

1. సభా కార్యక్రమము
   వాయిదా తీర్మానముల గురించి
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు
   (అనుబంధము -3)
4. సభాపతిగారి రూలింగ్

5. జీరో అవర్

6. అర్జీల సమర్పణ

7. ప్రభుత్వ బిల్లు

2005, ఆంధ్రప్రదేశ్ అబ్కారీ (రెండవ సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

8. సభా కార్యక్రమము

9. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశములు

1. ఎస్.సి., ఎస్.టి. కాలనీల విద్యుత్‌కి సంబంధించి ఇచ్చిన రాయతీల గురించి (కొనసాగింపు)
2. రాష్ట్రంలో ఉచిత విద్యుచ్ఛక్తి అమలులో మార్పులు చేయటం క్రమ పకద్ధతిలో లేని విద్యుచ్ఛక్తి సరఫరా గురించి

--------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: Adjournment Motions have been received.

One given notice of by Dr. N. Janardhan Reddy garu and others regarding loss of crop due to untimely rains and hailstorm is dis-allowed.

The other Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah garu and others regarding failure of the Government in fulfilling promises made before the elections to the Assembly pertaining to all-round development of Scheduled Castes and Scheduled Tribes is dis-allowed.

The other Adjournment Motion given notice of by Sri Chada Venkata Reddy garu and others regarding payment of ex-gratia to those who incurred heavy losses to their fruit gardens and whose houses were damaged due to heavy rains and hailstorm during the last two days is dis-allowed.

The other Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu regarding large scale migration of agricultural labour and artisans due to severe drought conditions prevailing in the State is dis-allowed.

The last Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu garu regarding regularisation of services of Karobars, Part time Bill Collectors, NMRs and other categories of Gram Panchayat staff is dis-allowed.

I request the Members to avail other options.

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : నోముల నర్సింహయ్యగారూ, వెంకట రెడ్డి గారూ, మీరు లేవనెత్తిన అడ్జర్నమెంట్ మోషన్ ఎస్‌సి, ఎస్.టి, బిసి వెల్ఫేర్ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించింది మీరు అడిగారు. దాని గురించి మనం అందరం కూర్చుని ఈ డిమాండ్స్ అన్నీ మూవ్ చేశాము. వెల్ఫేర్ డిమాండ్స్ అన్నీ లాస్ట్‌లో ఉన్న వాటిని మొదటికి తీసుకువచ్చాం . నెక్స్ట్ రెండు రోజులలో అందరం కూర్చుని నిర్ణయం తీసుకుంటే అవి వస్తాయి. అప్పుడు ఇష్యూ టేకప్ చేయవచ్చు.

( అంతరాయం )

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి): వడగళ్ల వాన మూలంగా చాలా నష్టం జరిగింది.

మిస్టర్ స్పీకర్ : వెంకట రెడ్డి గారూ, మీరు చెప్పిన వడగళ్ల వాన విషయంలో కూడా we can take up. You give me a notice either for 304 or for Short Discussion.

( గౌరవ సభ్యులు శ్రీ ఎస్.రాజయ్య, జె.రంగా రెడ్డి, పి.రామయ్య, కె. వెంకట నరసింహం, ఎమ్.ఎ.గఫూర్ తమ తమ సీట్ల నుంచి ముందుకు వచ్చి సభకు అంతరాయం కల్పించారు. ఈ కింది ప్లకార్డులను చూపించారు. )

' పంటలు పండని రైతులను ఆదుకోవాలి ',
' దళితులకు ఇచ్చిన భూములను అమలు చేయాలి. '
'దళిత వాడలకు విద్యుత్ బకాయిలు రద్దు చేయాలి '
'జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసులు అమలు చేయాలి. '
' మరణించిన కుటుంబ సభ్యులకు నష్టపరిహారం చెల్లించాలి. '

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : వెంకట రెడ్డి గారూ, డా ఎన్. జనార్ధన రెడ్డి గారూ ఇచ్చునటువంటి అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఆల్ మోస్ట్ సిమిలర్‌గా ఉన్నాయి. మీరు నోటీసు ఇవ్వండి. We will take it up.

శ్రీ చాడా వెంకట రెడ్డి : పిడుగు పడి 10 మంది చచ్చిపోయారు. దాని పైన కూడా చెప్పాలి. అకస్మాత్తుగా పిడుగు పడింది.

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : వెంకట రెడ్డి గారూ మీరు నోటీసు ఇవ్వండి. తప్పకుండా 304 లో కానీ ...

( అంతరాయం )

ఈ రోజు ఎజెండా చాలా ఉంది. మీకు తెలుసు. షార్ట్ డిస్కషన్ కరువుపైన ఉంది. 304 లు ఉన్నాయి. చాలా ఇంపార్టెంట్ బడ్జెట్ తీసుకోవాలి.

(అంతరాయం )

మీరు లేవనెత్తిన అంశం స్పెసిఫిక్ కాదు కదా? బడ్జెట్‌లో ఉంది. బడ్జెట్ చాలా ముఖ్యం .

క్వశ్చన్ నెం 2180 పోస్ట్‌పోన్డ్ at the request of the Member. Now, Question No. 2854. మీరు మీ సీట్లలో కూర్చోండి. అడ్జర్న్‌మెంట్ మోషన్స్ పై కొత్తగా ఇదేమిటి? మనం అందరం కూర్చుని నిర్ణయం చేశాము. ఉన్న డిమాండ్స్ వెల్ఫేర్ డిమాండ్స్. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ వెల్ఫేర్ డిమాండ్స్‌లో చివరలో ఉన్న దానిని మనం ఫస్ట్ తీసుకు వచ్చాము, రేపు లేక ఎల్లుండి వాటిని టేకప్ చేద్దాం .

( అంతరాయం )

ఉ.8.40

శ్రీ చాడా వెంకట రెడ్డి: అధ్యక్షా, వడగళ్ల వాన వల్ల మొత్తం 15 మంది చనిపోయారు.

మిష్టర్ స్పీకర్: వెంకటరెడ్డిగారు , జనార్దనరెడ్డిగారు ఎడ్జెర్నమెంటు మోషన్ ఇచ్చారు. వడగళ్లవానపైన నష్టం జరిగింది. దాని పైన మీరు నాకు నోటీసు ఇవ్వండి. Definitely I will take it up. Please resume your seats. Already ten minutes have elapsed. స్టేట్‌మెంటుతో కాదండి, బడ్జెట్ అన్నిటికంటే మోస్టు ఇంపార్టెంటు. ఈ అంశానికి న్యాయం రావాలంటే బడ్జెట్టులో చర్చ రానీయండి, దాంట్లో చర్చించండి అప్పుడు సంతృప్తిపొందకుంటే ఆప్షన్సు ఉంటాయి, దానిని ఉపయోగించుకోండి. After Question Hour, if you want to take up the Budget, I will permit. ఇంకా ఏమిటండీ, చర్చలో ఈ అంశాన్ని చర్చకు తీసుకురండి చర్చించిన తరువాత, నేను ఏమి చెబుతున్నాను. After Question Hour, definitely we will take up Budget. మీరు కూర్చోండి. బడ్జెటులో మొదటి డిమాండ్సు ఉన్నాయి.

(అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్ ): అధ్యక్షా, ఎస్.టి., ఎస్.సి.లకు విద్యుత్ బకాయిలు రద్దు చేస్తారా?

(అంతరాయం)

మిష్టర్ స్పీకర్: నర్సింహయ్యగారు ఈ అంశం చర్చకు వచ్చినప్పుడు ప్రభుత్వం ఏమి చేస్తుంది అన్నది అప్పుడు ప్రభుత్వాన్ని అడగండి, ఇప్పుడు చర్చే లేనప్పుడు ప్రభుత్వాన్ని ఏమి చెప్పమంటారు. చర్చించిన తరువాత దాంట్లో గవర్నమెంటు రియాక్షన్ ఏముంది? తరువాత మీ అభిప్రాయన్ని మీరు తెల్పండి . We are losing time. అవునండి ఇప్పుడు మీరు లేవనెత్తిన ఇష్యూ ఏది ఉన్నదో సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి ఉన్న ఇష్యూ ఇది ఈ ఇష్యూని స్టేట్‌మెంటు అంటే Budget is the right forum. మీకు మార్గాలు లేకుంటే ఆవేదన చెందాలి కాని, అవునండి మీరు కేవలం ఆవేదన వ్యక్తం చేయడంతో న్యాయ జరగదు గదా. దీనిపైన చర్చ జరగాలి. దీనిపైన చర్చ వచ్చే విధంగా తప్పనిసరిగా చర్య తీసుకుంటాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ప్రభుత్వాన్ని మా రెస్క్యూకి రమ్మనమనండి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: గవర్నమెంటు చెప్పడం కాదండి, నేను చెబుతున్నాను కదా, ఈ అంశాన్ని బడ్జెటులో చర్చించండి, బడ్జెటులో చర్చకు తప్పనిసరిగా తీసుకువస్తాము. I am assuring you. That is the right Forum. Demands are where you can discuss all the developmental programmes.

(అంతరాయం)

మీరు బడ్జెటులో చర్చించండి, మీరు సంతృప్తిపొందకుంటే అప్పుడు మీరు ఆవేదన వ్యక్తం చేయండి. చర్చ తరువాత మీరు ముందుకు రండి నేను చెప్పాను కదా ఈ అంశాన్ని ఎప్పుడు డిసకషన్ తీసుకువస్తాము, అది టీ బ్రేక్‌లో మీతో మాట్లాడి నేను చెబుతాను. Now, please resume your seats. ఇది బడ్జెటు పెద్ద సబ్జెక్టు స్టేట్‌మెంటుతో న్యాయం జరగదండీ, బడ్జెటు మీద చర్చకు నేను చెబుతాను కదా? మీకు. How can he make a statement on a big subject? You know how and when a statement will be made. Narasimhaiah garu, please advise your Members.

(అంతరాయం)

రామయ్యగారు మీరు దయచేసి ఆలోచించండి, ఈ అంశానికి న్యాయం జరగాలంటే బడ్జెటులో మీరు దీనిని చర్చించండి బడ్జెటు పద్దు లు వెల్‌ఫేర్ యాక్టివిటీస్‌కి సంబంధించినవి చివర్లో ఉన్న దానిని మనం ముందుకు తీసుకొచ్చాము. మొదటి చర్చలో ఈ అంశాలు ఉన్నాయి. బడ్జెటులో మాట్లాడితే న్యాయం జరుగుతుంది

శ్రీ జె.రంగారెడ్డి (మిర్యాలగూడ): అధ్యక్షా, స్టేట్‌మెంటు ఇప్పించండి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: స్టేట్‌మెంటుతో ఎలా న్యాయం జరుగుతుంది అండీ, సంక్షేమ కార్యక్రమాలు గురించి ఒక స్టేట్‌మెంటు ఎక్కడన్నా ఇస్తారా అండీ, you are all experienced Legislators. స్పెసిఫిక్ ఇస్యూ కాదు కదా? స్టేట్‌మెంటు ఇవ్వడానికి in a situation like this. It is a very big subject. మీరు దయచేసి అర్థం చేసుకోండి, స్టేట్‌మెంటుతో సరిపోదు ఇది దీనిని బాగా సుదీర్ఘంగా చర్చించాలి. చర్చించాలంటే బడ్జెటు పద్దులో మళ్లీ తీసుకోవాలి, సంక్షేమ కార్యక్రమాల బడ్జెటు పద్దులు ముందుకు తీసుకొచ్చాము. We have to take them up. బలహీనవర్గాల సంక్షేమ కార్యక్రమాల్లో మీరు అనేక అంశాలు బడ్జెటులో చర్చించండి, దానిని ఆ తరువాత ప్రభుత్వ రిప్లయి ఏమి ఇస్తుందో సంతృప్తి పొందకుంటే ఆవేదనకు రండి, కాని మీరు ఊహించి ముందే వస్తే ఎట్లా? మీరు చాలా అనుభవం ఉన్న శాసన సభ్యులు, దయచేసి మీరు కూర్చోండి. మనం టోటల్‌గా క్లబ్ చేశాము. మీరు ఇస్యూ పూర్తిగా క్లబ్ చేశారు. చాల కాంప్రహెన్సివ్‌గా సంపూర్ణంగా దీనిని చర్చిద్దాము. మీరు లేవనెత్తిన అంశం we have to have a proper discussion. ఆల్‌రెడి బడ్జెటులో లిస్టుఅయి వున్నది. ఇది చర్చలో లిస్టు అయి ఉంది. చర్చించే అవకాశం వున్నది మీకు అన్ని రూల్సు రెగ్యులేషన్సు , మోషన్సు ఏ విధంగా ఉపయోగించాలో మీకు తెలుసు.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఎస్.సి., ఎస్.టి. విద్యుత్ బకాయిలు రద్దు చేయమనండి

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: బడ్జెటులో మీకు అవకాశం వస్తుంది కదా? బడ్జెటులో మాట్లా డండి, దానికి ఫోరం వుంటుంది కదా? నేను మీకు ముందరేచెప్పాను. నరసింహయ్యగారు ఆల్‌రెడి లిస్టు అయి వున్నది ఏజండాలో వున్నది ఏజండాలో లేకుంటే మీరుఅడగండి. ఈ సబ్జెక్టు ఆల్‌రెడి ఎజండాలో వున్నది. ఈ సబ్జెక్టు చర్చకు రాబోతుంది. చర్చకి రాబోయే సబ్జెక్టుని మళ్లీ

చర్చించమనడం, ఏమిటి న్యాయం అండీ? ఇది చర్చ లేదు అంటే అప్పుడు డిమాండ్ చేయాలి. ఆల్‌రెడీ లిస్టులో వున్నది It is coming up. Kindly co-operate. మనం డిమాండ్సు అడ్వాన్సు చేశాము, ఎందుకంటే దీనిని అందరం కూర్చొని నిర్ణయం చేశారు కదా, ఇది నా నిర్ణయమే కాదు. ఆల్ ఫ్లోర్ లీడర్సు కూర్చొని మనం డిమాండ్సు ముందుకు తీసుకురావాలని నిర్ణయం తీసుకొని తీసుకొచ్చాము. మనం అనుకున్నాము చర్చించుకుందాము.

శ్రీ ఎం .ఎ.గఫూర్ (కర్నూలు) : అధ్యక్షా, మాకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్: హౌస్ ఆర్డర్లో వుంటేనే కదా చర్చలు ప్రారంభం అవుతాయి? హౌస్ ఆర్డర్లో లేనప్పుడు ఎలా చర్చిద్దాము? ప్రతి రోజు మళ్లీ మైక్, మళ్లీ వాళ్లు మాట్లాడడం I can't convert it into a debate. I am sorry.

The House is adjourned for ten minutes.

(The House then adjourned at 08.50 AM)

(సభ తిరిగి 9.15 నిమిషములకు సమావేశమైనది.  గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

(సి.పి.ఐ.(ఎం) సభ్యులు ఈ సందర్భంగా పోడియంవద్ద బైఠాయించి ఉన్నారు)

మిస్టర్ స్పీకర్:  క్వశ్చన్ నం.2854, Minister for Finance.

శ్రీ చాడా వెంకటరెడ్డి:  అధ్యక్షా, మాకు ప్రభుత్వంవైపునుండి స్టేట్మెంట్ ఇప్పించాలి.

శ్రీ కె. రోశయ్య:  అధ్యక్షా, వడగండ్లవానవలన కలిగిన నష్టాన్నిగురించి రెవెన్యూ మంత్రిగారు సమాచారాన్ని సేకరించి సభకు తెలియచేస్తారు.  దానివల్ల ఎక్కడైతే నష్టం జరిగిందో ఆ వివరాలన్నీ చెబుతారుగాని మినహాయింపు ఏమీలేదు.

శ్రీ నోముల నర్సింహయ్య:  అధ్యక్షా, మేము ప్రస్తావించిన సమస్య 304లో టేకప్చేస్తారో, లేదో చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్:  ఎస్.సి., ఎస్.టి. కాలనీలకు సంబంధించిన పవర్ ఇష్యూపైన ఈనాడు 304 ఉన్నది.  దాంట్లో టేకప్ చేస్తామనే నిర్ణయం చేశారు.

శ్రీ పి. రామయ్య (నిడమోలు):  ఎస్.సి., ఎస్.టి.లకు అనేకమైన సమస్యలు ఉన్నాయి.  ఒక్క కరెంట్ సమస్యనే డిస్కస్చేస్తే ఎట్లా?

మిస్టర్ స్పీకర్: ఈ విషయంపైన మినిస్టర్గారు ఫ్లోర్ లీడర్స్తో మాట్లాడతామని చెప్పారు.  దయచేసి కూర్చోండి.

(ఈ సందర్భంగా సి.పి.ఐ.(ఎం) సభ్యులు తమతమ సీట్లలో బైఠాయించారు )

శ్రీ కె. రాములు:  అధ్యక్షా, **……………..** (అంతరాయం)

MR. SPEAKER:  Please take your seat.  Now Question No.2854, Minister for Finance.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## కొత్తపద్ధతిలో విద్యుచ్ఛక్తి బిల్లింగ్

ప్రశ్న నెం.132(2854)

సర్వశ్రీ ఆనం వివేకానందరెడ్డి (నెల్లూరు), ఆనం రామనారాయణరెడ్డి (రాపూరు), ఎ. ప్రభాకరరెడ్డి (సర్వేపల్లి), పి. శ్రీనివాసులురెడ్డి (కోవూరు)– గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) విద్యుత్‌శాఖ బిల్లుచేయటం కోసం క్రొత్త విధానాన్ని ప్రారంభించిన విషయం వాస్తవమేనా?
ఆ) ఎలక్ట్రానిక్ రీడింగ్ మీటర్లు సరిగా పనిచేయటంలేదన్న విషయం కూడా వాస్తవమేనా?

**ముఖ్యమంత్రి తరపున ఆర్థికశాఖామంత్రి (శ్రీ కె. రోశయ్య):**

అ) మునిసిపల్ కార్పొరేషన్లు, మునిసిపాలిటీలలో రెండు నెలలకు ఒకసారి బిల్లుచేసే విధానాన్ని దశలవారీగా నెలవారి బిల్లింగ్‌కు మార్చటం జరుగుతోంది.
ఆ) లేదండీ.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: అధ్యక్షా, క్రొత్తగా ఎలక్ట్రానిక్ మీటర్లవల్లగాని, వాటిని రీడింగ్‌తీసే విషయంలోగాని ప్రజలు చాలా ఇబ్బందులుపడుతున్నారు, గగ్గోలుపెడుతున్నారు. బిల్లింగ్ సరిగా రావటంలేదని, మీట ర్స్‌పైన చాలా కంప్లైంట్స్ రావటం జరుగుతోంది. ఈ బిల్లింగ్ తీసేవారు ఎటువంటి సాంకేతిక పరిజ్ఞానం లేనివారనేది నిజమేనా? ఈ బిల్లు తీసే విషయంలో కంప్లైంట్స్ ఏమైనా ప్రభుత్వంవద్ద ఉన్నాయా? అటువంటి వాటిపైన ఎటువంటి చర్యలు తీసుకున్నారు?

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, 2001 సెప్టెంబర్‌లో బైమంత్లీ బిల్లింగ్ పద్ధతిని ప్రవేశపెట్టారు. మొదట లిమిటెడ్‌గా కార్పొరేషన్స్‌లో మాత్రమే ప్రవేశపెట్టారు. కార్పొరేషన్స్‌లో కూడా ఓవర్‌నైట్‌లో ఒక్కసారే జరగలేదు. దీనిని క్రమక్రమంగా మిగిలిన మునిసిపాలిటీలకు 2002 జులైలో విస్తరింపచేశారు. గౌరవనీయులైన వివేకానందరెడ్డిగారు చెప్పినట్లు నెల్లూరుకు సంబంధించి 1,20,000 సర్వీసెస్ ఉన్నాయి. దాంట్లో 400 సర్వీసెస్‌కు సంబంధించి బిల్లు ప్రిపరేషన్‌లో కొంత ఇబ్బందులు వచ్చాయి. పాత పద్ధతి బిల్లింగ్‌లో ఉన్న సాఫ్ట్‌వేర్ అలాగే ఉండటంవలన తప్పులు దొర్లిన మాట వాస్తవం. ఆ 400 సర్వీసెస్‌కు సంబంధించిన బిల్లులలో తప్పులను సరిచేశారు. Total number of meters procured for metering services is 31,51,904. అందులో .75 మీటర్స్ కొంచెం డిఫెక్టివ్‌గా ఉన్నాయి. అవి సవ్యంగా రిపోర్ట్ చేయటంలేదని గ్రహించి వాటిని రీప్లేస్‌చేశాము.

ఉ.9.20

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta): Speaker Sir, through you, I would like to ask two questions. The first is that in Hyderabad city, electronic metres were put. Secondly, it was made compulsory that the metres should be placed outside at the entrance of the house. That was also adopted. Now sir, in spite of that, every consumer is being forced to put another metre outside his house also. One metre inside the house and another metre outside the house and the outside metre will verify and check as to whether the reading of the inside metre is right with regard to the consumption of power. First of all, these electronic metres are giving a hell of problems. They are not working properly. There have been lot of complaints. Is this policy which is being adopted in particular is confined to old city or the said policy of inside metre and outside metre will be adopted in the entire State. Speaker Sir, as we have a pre paid system in cell phones, I would like to know that on similar lines, the policy of pre paid system of metres for power consumers is going to be adopted. Is there any proposal with the State Government with regard to this system because this system has been adopted in Bombay and it has been very successful in South Africa and other countries also. I would like to know as to whether there is any proposal with the State Government to adopt this pre paid system for power.

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, గౌ.సభ్యులు అక్బర్ గారు లోపల ఒక మీటర్, బయట ఒక మీటర్ పెట్టిన విధానం ఇటీవల అమలులోకి వచ్చిందని చెప్పారు. అటువంటి విధానం అమలులోకి వచ్చిందన్న సమాచారం నా దగ్గర లేదు. కాని నాకు తెలిసినంతవరకు ఆలాంటి నిబంధనలకు సంబంధించిన సర్క్యులర్ పంపించినట్లుగా లేదు. అయినప్పటికీ వారు చెప్పిన విషయాన్ని మరల చెక్ చేయించి I will come back to you. అదేవిధంగా ప్రిపెయిడ్ విధానం సక్సెస్‌ఫుల్‌గా అమలు జరుగుతున్నట్లుగా చెప్పారు. అయినా ఇప్పటివరకు ట్రాన్స్‌కోలో అలాంటి విధానం రూపొందించలేదు. మహారాష్ట్రలో కాని మిగతా చోట్ల కాని అలాంటి అనుభవాలు సత్ఫలితాలిచ్చాయన్న సమాచారం వుంటే వాటిని కనుక్కొని పరిశీలన చేసి అవసరమైతే ఇక్కడ ఆ విధానం అమలు చేసే విషయంలో ప్రయత్నం చేయడం జరుగుతుంది.

శ్రీ కె. అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం ): అధ్యక్షా, గతంలో ఈ స్పాట్ బిల్లింగ్ విధానంలో చైనా మీటర్లు ఎక్కువగా తిరిగి బాగా రాంగ్ బిల్లింగ్స్ వస్తున్నాయని రోశయ్య గారు కూడా గతంలో అనేక సందర్భాలలో మాట్లాడినట్లు రికార్డెడ్ గా వుంది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది మాసాలైంది కనుక ఈ తొమ్మిది మాసాల్లో అలాంటి మీటర్లు సరిగా తిరగని వాటిని ఎన్నింటిని గుర్తించడం జరిగింది? వాటికి ఏ విధమైన మార్పులు చేయడం జరిగింది? అదేవిధంగా ఈ బై మంత్లీ బిల్లింగ్ విధానంలో కొన్ని చోట్ల రెండు, మూడు నెలలకొకసారి కూడా బిల్లింగ్ చేయడం వల్ల స్లాబ్ రేట్లు మారిపోయి వినియోగదారులపైన భారం పడుతున్నది. వినియోగదారులపైన అటువంటి భారం పడకుండా ఖచ్చితంగా మంత్లీ బిల్లింగ్ విధానాన్ని అమలుచేయవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను. అదేవిధంగా ఈ బిల్లింగ్ కాంట్రాక్టర్లకు బిల్లింగ్ విధానంలో సరియైన అవగాహన లేకపోవడంతో పాటు బాధ్యతా రాహిత్యంగా వ్యవహరించడం వల్ల స్పాట్ బిల్లింగ్ విధానంలో వినియోగదారులు అనేక ఇబ్బందులనెదుర్కొంటున్నారు. కాబట్టి వినియోగదారుల ఇబ్బందులను తొలగించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డిః అధ్యక్షా, ఈ స్పాట్ బిల్లింగ్ విధానంలోచైనా మీటర్లు అమర్చడమనేది గత ప్రభుత్వం యొక్క నిర్వాకమే. గత ప్రభుత్వం ఈ మీటర్ల విధానం ట్రాన్స్‌పరెంట్‌గా వుండేందుకు గాను చైనా మీటర్లు వుపయోగించడం జరిగిందండీ. ఇవి చైనా మీటర్లు అంటున్నారు కాని నిజంగా ఇవి చైనా మీటర్లు కాదని నా దగ్గరున్న సమాచారం . ఇవి మద్రాసు, మహారాష్ట్ర మరియు హైదరాబాదుల నుండే తెప్పించినవి తప్ప నిజంగా ఇంపోర్టెడ్‌మీటర్స్‌కాదు. తరువాత రీడింగ్ డిఫరెన్స్ రావడమనేది చాలా వరకు ఎక్కువగా జరుగుతున్నది. దీని కోసం డిపార్ట్‌మెంటులో వున్న పాత మీటర్లను, ఈ మీటర్లను పెట్టి చూసిన్లయితే వీటి మధ్య ఎంత డిఫరెన్స్ వుందనేది తేలుతుంది. కాబట్టి ఆ విధంగా వీటి మధ్య ఎంత డిఫరెన్స్ వుందనేది తేల్చాలని కోరుతున్నాను. అదేవిధంగా ఈ బిల్లింగ్ సిస్టంను ప్రైవేట్ కాంట్రాక్టర్లకు ఇవ్వడం వల్ల వారికి ఈ బిల్లింగ్ సిస్టంలో

ABCDలు కూడా సరిగా తెలియసందువల్ల వినియోగదారులకు అవసరమైన సమాచారం కూడా సరిగా ఇవ్వలేకపోతున్నారు. దాని వల్ల వినియోగ దారులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవడంతో పాటు వినియోగదారునికి ఎలక్ట్రిసిటీ బోర్డు మధ్య దూరం పెరిగిపోయింది. వినియోగదారులకు, ఎలక్ట్రిసిటీ బోర్డు మధ్య పెరిగిన దూరాన్ని పోగొట్టడానికి గాను మరియు వినియోగదారుల ఇబ్బందులను తీర్చ డానికి గాను ఈ ప్రైవేట్ కాంట్రాక్టర్లకు అవసరమైన క్లాసెస్ రన్ చేసి వారికి అవగాహన కల్పించే అవకాశముందా అని మంత్రి గారిని కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI: I thank the Hon'ble Minister for giving the answer. But Speaker Sir, he might not be aware of the fact that a few days back, a news item appeared in the newspaper where in Sri Harilal Sawariya, CMD, APCPDCL has said that pre paid metres will be introduced for power consumers in the State shortly on the lines of pre paid mobile phones. To start with, as a pilot project, pre paid metres will be installed in select places of Hyderabad and Secunderabad. Secondly, I want to make my request once again with regard to installation of inside and outside metres. If this policy of one metre inside and one metre outside the house is to be adopted, it should be adopted in the entire State. But not in the few selected places. I request the Hon'ble Minister, whatever installation of metres outside the houses are getting done, they should be stopped immediately. If it needs to be installed they can take the local MLAs. into confidence so that we can also lend our support and see that what has to be done for the losses of APTRANSCO. Speaker Sir, it is creating law and order problem and a new tension in the old city.

శ్రీ కె. రోశయ్య: సర్, ఫస్ట్ పాయింట్..... బయట ఒక మీటర్, లోపల ఒక మీటర్ అమర్చామన్నది నాకున్న సమాచారం ప్రకారం అమలులో లేదు. అయినప్పటికీ ఈ విధానం ఓల్డ్ సిటీలో వుందని గౌ.సభ్యులు చెప్పారు. I take these words. మరల రీ చెక్ చేయిస్తాను. ఓల్డ్ సిటీకి ఒక నిబంధన, మిగతా రాష్ట్రానికి ఒక నిబంధన పెట్టడమనే విధానాన్ని అంగీకరించే పద్ధతి లేదు. అది ఎలా జరిగిందో, ఏ కారణాల వల్ల జరిగిందో, ఏదైనా స్పెసిఫిక్ ప్రయోజనం కోసం జరిగిందా అనే విషయాలను చెకప్ చేసి దానిపై చర్య తీసుకుంటాము. తరువాత గౌ. సభ్యులు అచ్చన్నాయుడు గారు మీరు అధికారంలోకి వచ్చిన ఈ తొమ్మిది మాసాల్లో చైనా మీటర్లను ఎన్నింటిని పనికిరానివిగా గుర్తించారు, వాటికిఎన్నింటికి మార్పులు చేశారని అడిగారు. అధ్యక్షా, వారికి నేను ఒకటే మనవిచేస్తున్నాను. మంచి కాని చెడు కాని ఈ తొమ్మిది మాసాల్లో ఏం చేశారనేదానికి నేను ప్రశ్నలోనే జవాబు చెప్పడం జరిగింది.31 లక్షల, 51 వేల, 904 మీటర్లు సరిగా పని చేయలేని వాటిని, డిఫెక్టివ్‌గా వున్నాయని తేలినవి మొత్తం 0.75 పర్సెంట్ వున్నాయని గుర్తించి వాటిని రెక్టిఫై చేయించడానికి చర్యలు తీసుకోవడం జరిగిందని చెప్పాను. వారు ఒక దేశం మీటర్లు కొంటే మేము మరొక దేశం మీటర్లు కొనడానికి లేము. ఏవైతే డిఫెక్టివ్‌గా వున్నాయని తేలిన 0.75 పర్సెంట్ మీటర్లను మరల రెక్టిఫై చేయించడానికి సిద్ధంగా వున్నాము. గౌ. సభ్యులు అక్బర్ గారు హీరాలాల్ సమారియా గారు చెప్పిన మాట గురించి అడిగారు. I will find out. సాధారణంగా డిస్కంలలో వాళ్ల వాళ్ల అవసరాలను బట్టి వాళ్ల ఆలోచన వుంటుంది. పర్టికులర్ డిస్కంలో ఆయన ప్రయోగాత్మకంగా ఆ విధానాన్ని టేకప్ చేశారేమో దానిని తెలుసుకొని ట్రాన్స్‌కోలోని సెంట్రల్ డిస్కంలలో కూడా ఆ విధానాన్ని అమలు చేస్తున్నారేమోన్న విషయాన్ని కూడా పరిశీలించడం జరుగుతుంది.

ఉ.9.30

## పురపాలక సంఘాలకు అధికారాల బదలాయింపు

ప్రశ్న నెం. 133(2138)

సర్వశ్రీ చాడా వెంకట రెడ్డి(ఇందుర్తి), జి. దేముడు (చింతపల్లి), పి. వెంకట రెడ్డి(మునుగోడు), షేక్ నాజర్ వలి (విజయవాడ పశ్చిమ), ఆర్. రవీంద్ర కుమార్ (దేవరకొండ), పి. వెంకటేశ్వర్లు (బూర్గంపహాడ్)– గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ.	74వ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం మునిసిపాలిటీలకు కొని అంశాలపై అధికారాలను ఇవ్వాల్సి ఉన్న విషయం వాస్తవమేనా:

ఆ.	అయితే, ఆ వివరాలు ఏమిటి?

**మునిసిపల్ శాఖామాత్యులు (శ్రీ కోనేరు రంగారావు)**

అ.	అవునండీ, 1992, రాజ్యాంగ (74వ సవరణ) చట్టంలోని 243-డబ్ల్యు పరిచ్ఛేదాన్ని మునిసిపాల్టీలు మున్నగు వాటికి సంబంధించిన కొన్ని అదికారాలు, ప్రమాణం, బాధ్యదతలు కోసం ఉద్దేశించడమవుతున్నది.

ఆ.	వివరాలను సభా సమక్షమందుచబడినది. (అనుబంధము –1)

శ్రీ చాడా వెంకట రెడ్డి: అధ్యక్షా, మేము వేసిన ప్రశ్నను మంత్రి గారు మాడిఫై చేశారు. సమస్య ఏమిటంటే, ఈ 74వ రాజ్యాంగ సవరణ ప్రకారం 12 వ షెడ్యూల్‌లో చూపించిన 18 అంశాలలో నిధులు, విధులు, సిబ్బంది బదాలయింపులు ఎన్నింటిని చేశారు, చెయ్యకపోతే ఎప్పటికి చేస్తారు? అదే విధంగా స్థానికంగా వసూలు అయ్యే ఆస్తి పన్నులలో కొంత భాగాన్ని కేటాయించడానికి ఈ ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తుందా? వీధి దీపాలు, చెత్త తొలగింపు, వ్యాధుల నిర్వహణ, డ్రైనేజి, పారిశుధ్యం వీటిని విధులలోకి ఏమైన అప్పగించారా, అప్పగించకపోతే అప్పగించాలనే ఆలోచన ఉందా? అదే విధంగా పదవ ఆర్థిక కమీషన్ రాష్ట్రానికి ఇచ్చిన సుమారు వెయ్యి కోట్లులో అత్యధికంగా స్థానిక సంస్థలకు పంపిణీ చెయ్యకుండా వాడకున్నట్లుగా CAG (Comptroller and Auditor General of India) బహిరంగంగా ఆక్షేపించడం నిజమేనా? అది నిజమైతే ఇప్పటికైనా నిధులు బదలయిస్తారా? అలాగే 11వ ఆర్థిక అంశం నిధులు ఇప్పటికి సక్రమంగా విడుదల చెయ్యడం లేదనే విమర్శ ఉంది, దానికి ప్రభుత్వం యొక్క స్పందన ఏమిటి? అలాగే కేంద్రప్రభుత్వం నుండి రాష్ట్రాలలో వసూలవుతున్న పన్నుల నుండి వాటాగా ముప్పై శాతం నిధులు పొందుతున్నప్పుడు రాష్ట్ర మున్సిపాలిటీలు వసూలు చేస్తున్నటువంటి పన్నుల నుండి వాటాగా మున్సిపాలిటీలకు ఎందుకు ఇవ్వకూడదు, దానిపై ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తుందా? రాజ్యాంగ లక్ష్యం మాత్రం కేంద్రరాష్ట్రప్రభుత్వాలకు సమానంగా మూడవ స్థానిక స్వపరిపాలన ప్రభుత్వంగా భావిస్తున్నప్పటికీ రాష్ట్రప్రభుత్వంకి హక్కు లభిస్తుందని అనేక ఆరోపణలు వస్తున్నాయి, దీనిపై గతంలో కూడా అనేక పోరాటాలు జరిగాయి, స్థానిక సంస్థలను ప్రభుత్వం గుర్తించాలని, అందువల్ల దానికి ఈ ప్రభుత్వ స్పందన ఏమిటి? ఎన్నికల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల కమీషన్ పరిధిలోకి వచ్చినా, చిన్న కార్డులు ఉపయోగించుకొని .. కాల పరిమితి ముగుస్తున్నా ఎన్నికల చర్యలు రాకుండా, 74వ రాజ్యాంగ సవరణ 12 వ షెడ్యూల్ ద్వారా ఎన్నికలు సక్రమంగా జరగాలి, జరగకుండా వాయిదా వేసినటువంటి ప్రక్రియ దీనికి గల కారణాలేమిటని తమరి ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, ఈ అధికారాలు 18ని కూడా స్థానిక మున్సిపాలిటీలకు ఇవ్వడం జరిగింది. అది సభాసమక్షంలో ఉంచాము. తరువాత ఈ 18లో దాదాపు 4 అధికారాలు తప్ప గతంలో మున్సిపాలిటీలు నిర్వహిస్తున్నాయి. అవి కూడా 14,16,17,18లో ఉన్న ఈ అధికారాలు వారికి ఇవ్వడం జరిగింది. ఈ 15వ అంశంలో ఉన్న అగ్ని మాపక సర్వీసు అనేటువంటి పాయింట్ పరిశీలనలో ఉంది. ప్రభుత్వం వారు, హోం డిపార్ట్‌మెంట్ డిస్కస్ చేస్తున్నారు. దాని డెసిషన్ తీసుకున్నాక అది కూడా మున్సిపాలిటీలకు అప్పగించడం జరుగుతుంది. ఫైనాన్స్ కమీషన్ ద్వారా వచ్చేటువంటి గ్రాంట్ రిలీజ్ చేస్తున్నాము. ఇప్పటి వరకు వంద కోట్లు రిలీజ్ అయ్యింది. ప్రతి సంవత్సరం వంద కోట్ల చొప్పున మనకు ఫైనాన్స్ కమీషన్ ద్వారా వస్తుంది, మేము రిలీజ్ చేస్తున్నాము. ఎన్నికలు మీరు వాయిదా వేస్తున్నారని అంటున్నారు. వాయిదా వేయడానికి ప్రయత్నం చెయ్యడం లేదు. ఎన్నికలు జరపడానికి ఒక ప్రొసీజర్ ఉంది. జి.ఒ కూడా ఇష్యూ అయ్యింది. పరిశీలన చేస్తున్నాము. డీలిమిటేషన్‌కి జి.ఒ ఇష్యూ చేసాము. రిజర్వేషన్స్ కూడా జరపాలి. జనాభా ప్రాతిపదికన ఎన్నికలు జరపాలని, రిజర్వేషన్ చెయ్యాలి, వార్డ్లు విభజన

జరపాలి అనేటువంటి వాటికి కూడా ప్రభుత్వం జి.ఓ ఇష్యూ చేసింది. దాని కార్యక్రమం జరుగుతుంది. అట్లాగే 3 కార్పొరేషన్స్‌కి మూడు చట్టాలున్నాయి. మూడు సంవత్సరాలలో చట్టాలు వచ్చాయి. కార్పొరేషన్లలో వార్డులు డివిజన్ చెయ్యాలన్నా, రిజర్వేషన్ చెయ్యాలన్నా చట్టం సవరణ చెయ్యవలసిన పరిస్థితి వచ్చినందువల్ల సభలో ఆ చట్టాన్ని ప్రతిపాదించాము. ఆ చట్ట సవరణ కాగానే సభ ఆమోదించగానే ఈ కార్పొరేషన్‌కి కూడా చేస్తాము. ఎన్నికలు ఈ సవరణల ద్వారా ఎలక్షన్ కమీషన్ పరిధిలోకి వచ్చిన మాట వాస్తవం. ఆరు మాసాలలో ప్రొసీజర్ అంతా పూర్తి చేసి ఎన్నికలు జరపడానికి మేము సిద్ధంగా ఉన్నాము. కార్యక్రమాన్ని రూపొందిస్తామని సభ్యులకు మనవి చేసున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ (మేడ్చల్): అధ్యక్షా, మున్సిపాలిటీలని ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత అయోమయంలో పడేస్తున్నారు. రావలసినటువంటి గ్రాంట్స్ సరిగ్గా రిలీజ్ కావడం లేదు. ఎపిఎస్‌పి ప్రాజెక్టు టోటల్‌గా గ్రాంట్. ఏపిఎస్‌పి ప్రాజెక్టులో రివాల్వింగ్ ఫండ్ క్రింద కొంత డబ్బు మనం పెట్టుకున్నాము. అక్కడ వర్క్స్ చెయ్యగానే ఇమ్మీడియేట్‌గా స్టేట్ గవర్నమెంట్ డబ్బు ఖర్చు పెట్టాలి. తరువాత మనం రీయింబర్స్‌మెంట్ చేసుకుంటాము. 80, 90 కోట్ల రూపాయల వర్క్స్ జరుగున్నాయి రాష్ట్రంలో. కాని వీళ్లు డబ్బు రిలీజ్ చెయ్యడం లేదు. దాని మూలంగా వర్క్స్ అన్నీ ఆగిపోయాయి. ప్రపంచ బ్యాంక్ ఎయిడ్ క్రింద వర్క్స్ చేసుకోమన్నారు. వాళ్లు వర్క్స్ చేసుకున్నారు కాని వీళ్లు డబ్బు రిలీజ్ చెయ్యలేదు. ఈ విధంగా ఫండ్స్ లేకుండా ఇబ్బంది పడుతున్నారు. 74 అమెండ్‌మెంట్ క్లాజ్ 234 ప్రకారం ఎట్టి పరిస్థితులలో కూడా 5 ఇయర్స్‌లో కంపల్‌సరీగా మున్సిపాలిటీలకు ఎలక్షన్స్ పెట్టాలి. డ్యూ డేట్ కూడా వీళ్లకి తెలుసు. అలాంటి సందర్భంలో దానికి కావలసిన ఏర్పాట్లు చేసుకొని ఎన్నికలు పెట్టవలసిన బాధ్యత స్టేట్ ఎలక్షన్ కమీషన్‌కు ఉంది. దానికి వీళ్లు సహకరించాలి. ఇంతవరకు డీలిమిటేషన్ ప్రకారం జరగలేదు, రిజర్వేషన్స్ ఫైనలైజ్ చెయ్యలేదు, బిసిల యొక్క జనాభాను కనుకున్న పాపాన వాళ్లు పోలేదు. ఇది కావాలని డెలిబ్రేట్‌గా ఎలక్షన్ పెట్టకూడదనే దురుద్దేశంతో దీనిని పోస్ట్‌పోన్ చేస్తున్నారు. డ్యూ డేట్ తెలిసి కూడా ఎందుకు చెయ్యలేదని మంత్రి గారిని అడుగుతున్నాను. ఒక వేళ డ్యూ డేట్ తెలియకుండా ఉంటే అది వెరే విషయం. టర్మ్ కంప్లీట్ అవుతున్నప్పుడు ప్రిపరేటరీ వర్క్ అంతా కంప్లీట్ చేసుకొని by the time నెక్స్ట్ బాడీ కోసం ఎలక్షన్ పెట్టవలసిన బాధ్యత కూడా మీకు ఉండాలి. ఇంతవరకు దీంట్లో రోజుకొక స్టేట్‌మెంట్ ఇచ్చుకుంటూ కన్‌ఫ్యూజ్ చేసుకుంటూ ... దానిపై ఎలాంటి చర్య తీసుకోకుండా మొత్తం కాన్స్‌టిట్యూషనల్ అమెండ్‌మెంట్‌నే నిర్వీర్యం చేసే పరిస్థితికి తీసుకొస్తున్నారు. ఇమ్మీడియేట్‌గా ఎలక్షన్ పెట్టాలి, దీనికి మీరు బాధ్యత తీసుకోవలసిన అవసరం ఉంది. డేట్ కూడా ప్రకటించాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్): అధ్యక్షా, ఇది ప్రధానమైనటువంటి అంశం. స్థానిక సంస్థల బదులు స్థానిక ప్రభుత్వం లాగా మున్సిపాలిటీలన్నీ పనిచేయవలసిన అవసరం ఉంది. ప్రతిదానికి ప్రభుత్వమే ఇంటర్‌ఫియర్ అయ్యి డబ్బులిచ్చి అనేక రకాలుగా చెయ్యకుండా ఉండడం కోసమే 74వ రాజ్యాంగ సవరణ తోటి సంపూర్ణ అధికారాలు కావాలని చెప్పి అంటున్నారు. ఈ 9 నెలలో వచ్చిందని అనను కాని అంతకు ముందు నుండీ ఉంది. పెద్దలు రంగారావు గారు నా దిక్కు చూస్తున్నారు. మీరు వచ్చిన తరువాత మెరగవుతుందని అనుకున్నాము. కాని మెరుగవ్వలేదు. మెరుగు అవ్వగపోగా వాళ్లకు రావలసినటువంటి డబ్బు మున్సిపాలిటీలకు ఇవ్వకపోతే .. జీతాలిచ్చే పరిస్థితి లేదు. అంటె, స్వయంసమృద్ధిగా మున్సిపాలిటీలు ఉండడం కోసం 74వ రాజ్యాంగ సవరణ స్పష్టమైనటువంటి విషయాలను మన ముందు ఉంచింది. ఏ రాష్ట్రప్రభుత్వానికి ఆ రాష్ట్రప్రభుత్వం అమలు చేసుకోడానికి వీలు ఉంది. ఈ 18 అంశాలకు సంబంధించి మీకు వస్తున్న ఇబ్బంది ఏమిటి? దయచేసి స్థానిక ప్రభుత్వాల ఎడల ... ప్రతిదానికి మీరు చెబుతున్నారు రాజీవ్ పల్లెబాట, రాజీవ్ నగర బాట అని. రాజీవ్ గాంధి గారు తీసుకొచ్చిందే ఇది. ఆ స్ఫూర్తిని చూపించవలసిన బాధ్యత మీకు ఉంది.

శ్రీ చాడా వెంకటరెడి: అధ్యక్షా, మేము వేసినటువంటి ఉపప్రశ్నలో ఈ 10వ ఆర్థిక అంశంలో రాష్ట్రానికి ఇచ్చిన వెయ్యి కోట్లలో అత్యధిక భాగం దారి మళ్లింపు చేసినటువంటిది, కాగ్ (CAG) తప్పుపట్టినటువంటి దానిమీద మంత్రి గారు సరైన

సమాధానం చెప్పలేదు. రెండవది, ఈరోజు పరిస్థితి ఏమిటంటే, మంత్రి గారు కూడా స్వయంగా హాజరయ్యారు. మున్సిపాలిటీలలో పనిచేసే వర్కర్స్‌కి జీతాలు రావు. కాని ఉద్యోగస్తులకి జీతాలు వస్తున్నాయి. మంత్రి గారు ఏమి చెప్పారంటే, వర్కర్స్‌కి ఇచ్చిన తరువాతే ఉద్యోగులు తీసుకోవాలని చెప్పారు.
ఉ.9.40

అధ్యక్షా, పారిశుద్ధ్య సిబ్బందికి ఇచ్చిన తరువాతనే ఉద్యోగులు తీసుకోవాలనే ఒక మాట చెప్పారు. అయితే అసలు సమస్య ఏమిటంటే ఈ మున్సిపాలిటీలు అన్నీ కూడా ఆర్థికంగా చితికిపోయిన పరిస్థితిలో వున్నాయి. స్వయం అభివృద్ధి లేనటువంటి పరిస్థితి వుంది. అందువలన స్వయంగా ఈ 74వ రాజ్యాంగ సవరణ ద్వారా కేంద్రములో ప్రధాన మంత్రికి ఏవిధంగా బాధ్యత వుంటుందో, రాష్ట్రములో ముఖ్యమంత్రికి ఏ విధంగా ప్రాధాన్యత వుంటుందో, మున్సిపాలిటీలో మున్సిపల్ ఛైర్మన్ వుంటే, కార్పోరేషన్‌కి మేయర్ వుండాలి. ఇప్పుడు ఏమయినదంటే కార్పోరేషన్‌లో అక్కడ కమీషనర్ వుంటారు, ఇక్కడ మునిసిపాలిటీలో కూడా కమీషనర్ వుంటారు. ఈ ఛైర్మన్‌ల యొక్క, మేయర్‌కు అధికారాలు ఏవీ లేకుండా నిర్వీర్యమైన పద్ధతులు వున్నాయి. కాబట్టి దీనికి సంబంధించి సరైనటువంటి సమాధానం తమ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ షేక్ నాజర్ వలి : అధ్యక్షా, నగర పాలక సంస్థ ఎన్నికలు గాని, లేదా మునిసిపాలిటీ ఎన్నికలు గాని రాజ్యాంగబద్ధముగా టైంకి ముందుగానే ఈ యొక్క ప్రిపరేషన్స్‌ను చేసుకోవలసిన అవసరం వుంది. గతంలో టైం అయినప్పటికీ వాయిదా వేస్తే కాంగ్రెస్ హయాంలో జరుగుతుందని అనుకుంటే దానిని మరలా ప్రజల ఆశానిరాశలుగా వాయిదాలు వేయడం రాజ్యాంగ రీత్యా కరెక్ట్ కాదు. వాటిని ముందుగానే నిర్వహించడానికి అన్నీ కూడా సమకూర్చుకోవలసిన అవసరం వుంది. ప్రభుత్వం గాని, కార్పోరేషన్ గాని సిద్ధము కావలసిన అవసరం వుంది. ఈ రోజు ఎన్నికలు ముగిసేవరకూ కూడా దానికి సమాయత్తం కాకుండా వుంటే ఎలా? ఎన్నికలు అంటే వార్డ్‌ల విభజన. ఎప్పుడో అనేక మాసాల క్రితమే నిర్వహించవలసిన దానిని వాయిదా వేయడం సరైంది కాదు. ఈ రోజు ఆ విధంగా చేశారు. 10వ ఫైనాన్స్ కమీషన్, 12వ ఫైనాన్స్ కమీషన్ ద్వారా కేంద్రము నుండి వచ్చిన నిధులను, మున్సిపాలిటీలకు, నగరపాలక సంస్థకు చెల్లించవలసిన 60,70 లక్షల రూపాయల నిధులను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకుండా కార్యక్రమాలను అడ్డుకోవడం జరుగుతుంది. అందువలన కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులను వెంటనే నగర పాలక సంస్థకు, మునిసిపాలిటీకి పంపించి అక్కడి ఆర్థిక పరిస్థితిని సమకూర్చడానికి, వెసులుబాటు అయ్యేదానికి ప్రయత్నం చేయాలి. కాబట్టి దానిని ఈరోజే సరిచేయాలి. విజయవాడ నగరపాలక సంస్థకు 70,80 లక్షల రూపాయల నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసినా, గొప్పతనమేమిటంటే ఇంతవరకు కూడా నగర పాలక సంస్థకు విడుదల చేయలేదు. ఆ నిధులను వెంటనే విడుదల చేయాలి. నెల రోజుల వ్యవధి చాలని ఎన్నికల కమీషనర్ చెప్పారు. దానికి అనుగుణంగా చర్యలు తీసుకొని వెంటనే ఈ ఎన్నికల డేట్‌ను, ఎన్నికల ప్రక్రియను జరిపించవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Mr. Speaker, Sir, in his answer the Minister has said that out of 18 powers and functions 13 powers and functions are already with the municipalities. I agree with this. 13 powers are there. But, the sad thing is that the municipalities do not have the power for sanctioning or taking any project. With regard to the items on agenda for the Hyderabad Municipal Corporation Standing Committee is prepared by the Commissioner. The Commissioner has more powers than the Council, Members and the Standing Committee. Sir, the Commissioner gets any item on the agenda and if the item is not accepted once, twice and thrice it automatically comes and accepted whether the Standing Committee approved or not. These things should be looked into. They should have proper powers. Powers and functions such as urban planning including town planning, regulations of land use and construction of buildings etc., are there. Not single pie can be given. Why do not you give authority to the Council and the Standing Committee? Previously, the Council had the authority. The Standing Committee had the authority to prepare the budget and allocate the budget. Now, nothing is there in their hands. It was the dream of late Rajiv Gandhi which was fulfilled by the P.V. Narasimha Rao regime and the Nagara Palika Bill had been brought. To have the State amendments the then

Congress Government took four years to amend the act and elections were not held. The history of the Congress is very bad. The term had been expired. The TDP had good history and they had all local body elections held. Is the Congress Government sincere now? Are they going to hold elections to the 180 municipalities? New delimitation has been done and there has been a grave injustice done. In a planned manner the Muslim localities had been cut abruptly and not according to ward and geographically. The delimitation carried out in Mahabubnagar, Guntur, Nizamabad and Kamareddy is living example. They have made in such a way where a Muslim cannot elect a Muslim candidate. They have been brought from one locality to another.

శ్రీ కోనేరు రంగారావు ః అధ్యక్షా, గౌరవసభ్యులు దేవేందర్ గౌడ్ గారు అడిగినట్లుగా ఏపియుయస్పి., గ్రాంట్స్ ఏవీ కూడా వారు చేసిన పనులు, వారు ఇచ్చిన రిపోర్టు ప్రకారం ఏవీ కూడా పెండింగ్‌లో లేవు. మేము పూర్తిగా ఎప్పటికప్పుడు రిలీజ్ చేస్తున్నాము. ఏవైనా ఇంకా కావాలని కోరినట్లయితే ఫండ్స్ వున్నంత మేరకు అర్హత కలిగిన మున్సిపాలిటీలకు అన్నిటికీ కూడా ఈ ఫండ్స్ రిలీజ్ చేయడం జరిగింది. అవేవీ కూడా పెండింగ్‌లో లేవని నేను గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. అదే విధంగా మున్సిపాలిటీ ఎన్నికలు జరపడం లేదని అన్నారు. ఈ హక్కులను హరిస్తున్నారనే విషయం చెబుతున్నారు. ఆ ఉద్దేశ్యం మా ప్రభుత్వానికి లేదు. ఎన్నికలు జరపాలనేటటువంటి ఒక దృఢమైనటువంటి అభిప్రాయంతో ప్రభుత్వం వుందని చెప్పి తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. కారణం ఏమిటంటే మునిసిపల్ ఎన్నికలు అన్నీ కూడా ఒకేసారి జరపాలి. కార్పోరేషన్‌కి మునిసిపల్ ఎన్నికలు లేవు. కార్పోరేషన్‌కి చట్టాలు వున్నాయి. ఆ చట్టం ప్రకారం ఇవాళ జరపడానికి కొన్ని అభ్యంతరాలు వున్నాయి. వచ్చినటువంటి కొత్త నిబంధనల ప్రకారం ఈ చట్టాన్ని మార్చడానికి 1955,1979,1981 మూడు చట్టాలు మూడు కార్పోరేషన్స్‌కి వున్నాయి. ఈరోజున మనం కార్పోరేషన్‌లలోకూడా మనం ఎక్కువగా enhance చేశాము. మనం నిర్ణయిస్తున్నాము. అందుచేత ఈ చట్టాలను మార్చడానికి మనం ఒక బిల్లును కూడా ఇక్కడ ప్రవేశ పెట్టడం జరిగింది. చట్టం సవరణ అయిన తరువాత, బిల్లు పాస్ అయిన తరువాత ఎన్నికలు జరపడానికి ఏ విధమైన అభ్యంతరమూ లేదు. ఇంకొకటి ఏమిటంటే డీలిమిటేషన్ ఒకటి చేయాలి. ఇది వరకు రొటేషన్ పద్దతి అని, లాటరీ పద్ధతి అని వుండేది. అలా కాకుండా జనాభా ప్రాతిపదికన ఎన్నికలు జరపాలనే ఒక నిర్ణయాన్ని మన ప్రభుత్వం తీసుకుంది. దానికి కావలసిన డీలిమిటేషన్ గాని, లేక జనాభా ప్రాతిపదికన సెన్సస్ చేయడానికి గాని, బిసి., సెన్సస్ తీసుకోవడం గాని మొదలైన వాటికి సంబంధించి ఒక జీవోను ఇష్యూ చేశాము. ఆ ప్రొసీజర్ జరుగుతుంది. The Officers are on the job. అన్నీ కూడా జరుగుతున్నాయి. అవి పూర్తికాగానే నిబంధన చట్టములో అవకాశం వున్న ఆరుమాసాలు, ఎలక్షన్ కమీషన్ వారు ఇచ్చిన ఆరు మాసాల గడువు లోపల తప్పకుండా ఎన్నికలు జరగడానికి కావలసిన కార్యక్రమం అంతా కూడా రూపొందిస్తున్నాము. రెండవదేమిటంటే కొన్ని మున్సిపాలిటీలకు జీతాలు లేవని అన్నారు, నిజమే. కాని మేము డబ్బులు ఇస్తున్నాము. చాలా మునిసిపాలిటీలకు హడ్కో బాకీలు, ట్రాన్స్‌కో బాకీలు వున్నాయి. మేము ఫండ్స్‌ను ఎప్పుడైతే రిలీజ్ చేస్తున్నామో, చాలా కాలంగా వున్న బాకీలకు సంబంధించి ఈ రెండు పద్దుల క్రింద వచ్చినంతవరకూ ఫండ్స్‌ను వారు తీసుకుంటున్నారు. దానిని మేము అబ్జెక్ట్ చేయడానకి లేదు. బాకీలను తీర్చలేకపోతే మరలా వారి దగ్గర అప్పు తెచ్చుకోలేము. ట్రాన్స్‌కో వారికి డబ్బులు ఇవ్వకపోతే కరెంట్‌ను ఆఫ్ చేస్తామని అంటున్నారు. నిర్విర్ధంగా మేము ఇచ్చిన గ్రాంట్‌లను వారు తీసుకుంటున్నారు. అందుచేత కొన్ని మునిసిపాలిటీలలో చాలా ఇబ్బందులు వున్న విషయం కూడా వాస్తవమే. అసదుద్దీన్ ఒవైసీ గాయ ఒక విషయం చెప్పారు. The Municipal Commissioner is more powerful than the Council and the Standing Committee అని అన్నారు. The Commissioner is an executive officer. మీటింగ్ జరిగేటప్పుడు ఎజెండా With the consultation of the Mayor she will prepare the agenda and it is a common practice. అంత మాత్రాన, ఎజెండా తయారు చేసినంతమాత్రాన ఈ ఎజెండా అంతా ఆమే చేసి, కౌన్సిల్‌లో పెట్ట, మీరు పాస్ చేయండి అని డిక్లేర్ చేసే అధికారం ఆమెకు లేదు. ఆమెకు గాని, ఇంకొకరికి గాని, ఇంకొకరికి గాని లేదు. కమీషనర్‌కు వుండదు. ఎగ్జిక్యూటివ్ అథారిటీతో వారు ఇచ్చిన సలహా ప్రకారం, వారు ప్రతిపాదించిన ప్రతిపాదనల ప్రకారం They will prepare the agenda, they will discuss and pass it with the majority of the Councilors. అందుచేత

ఇటువంటిది ఏమీ లేదు. ఈ అధికారాలు ఇప్పటివి కావు. 1992వ సంవత్సరములో ఈ చట్టమును సవరించడం జరిగింది. గత ప్రభుత్వం దిగిపోయే ముందు ఈ చట్టమును అమలు జరిపే అధికారాలను 74వ సవరణ ప్రకారం వచ్చిన అధికారాలను వీరికి దాఖలా పరచాలి. వీరు ఎంజాయ్ చేయాలనే ఉద్దేశ్యముతో ఒక జీవోను ఇష్యూ చేశారు. అదీ చివరి నిమిషంలో. 2004వ సంవత్సరము చివరలో చేయడం జరిగింది. మాకు హరించాలనే ఉద్దేశ్యము లేదు. వచ్చిన వెంటనే వాటిని మేము అమలు జరుపుతాము. ఇంకా మునిసిపాలిటీలకు సంబంధించిన విషయాలు గాని, గ్రాంట్స్‌కి సంబంధించిన విషయాలన్నీ కూడా పూర్తయినాయి. మంచి ఏర్పాటు చేసి, అన్నీ ప్రొసీజర్ ప్రకారం మునిసిపల్ ఎన్నికలు జరపడానికి ఈ ప్రభుత్వం సిద్ధముగా వుందని చెప్పి తమ ద్వారా గౌరవ సభ్యులందరికీ మనవి చేస్తున్నాను.

ఉ.9.50

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు (కుప్పం ) : అధ్యక్షా, మంత్రిగారిని మీద్వారా ఒక రెండు, మూడు క్వొశ్చన్‌లు అడుగుతాను. 1991-92లో మీరు ఈ చట్టమును తీసుకువచ్చారు అని చెప్పారు. అందులో కూడా 74వ రాజ్యాంగము ప్రకారం 234-యు, 3-ఏ ప్రకారం మునిసిపల్ ఎన్నికలు సక్రమ కాలంలో, కంపల్సరీగా ముందే పెట్టాలి. ఇప్పుడు రిజర్వేషన్స్ సాకు చెబుతున్నారు. మీరు వచ్చి తొమ్మిది నెలలు, పది నెలలు అయింది. ఏమి చేశారు? రిజర్వేషన్స్‌ను ముందుగానే ఎందుకు ప్రిపేర్ చేసుకోలేకపోయారు?అంతేగాక ఈ ప్రభుత్వానికి ఒక ఆనవాయితీ వుంది. స్థానిక సంస్థలకు మీరు ఎప్పుడూ కూడా సక్రమంగా ఎన్నికలు పెట్టిన దాఖలాలు లేవని ఇంతకు ముందే అసదుద్దీన్ ఒవైసీ గారు చెప్పారు. 1956లో మన రాష్ట్రం వచ్చిన తరువాత 1959లో ఎన్నికలు వచ్చాయి. 1964వ సంవత్సరములో సమగ్ర పంచాయితీ రాజ్ చట్టమును తీసుకువస్తే 1969వరకు కూడా మీరు ఎన్నికలు పెట్టలేదు. 1975లో ఎన్నికలు అయిన తరువాత ఆరు సంవత్సరములు 1975 నుండి 1981 వరకూ కూడా ఎన్నికలు పెట్టలేదు. అదే మాదిరిగా ఈ రోజు మనం చూస్తూ వుంటే 1989లో మీరు అధికారంలోకి వచ్చినా ఎన్నికలు పెట్టలేదు. 1991-92లో మీరు ఈ చట్టమును తీసుకు వచ్చారు గాని రాష్ట్రములో మీరు ఎన్నికలు పెట్టకపోతే, తిరిగి ఎన్నికలు పెట్టింది తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మాత్రమే. హైదరాబాదుకు మీరు ఎప్పుడూ ఎన్నికలు పెట్టలేదు. తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతనే ఎన్నికలు పెట్టడం జరిగింది. మీరు చెప్పేది ఒకటి, చేసేది ఒకటి. ఇది మంచి పద్ధతి కాదు. మీరు ఎప్పటిలోగా ఎన్నికలు పెడతారని నేను మీద్వారా అడుగుతున్నాను. రెండవదేమిటంటే ఈ రోజున కొత్తగా ర్యాఫ్ట్ అని కొత్తగా తీసుకువచ్చారు. దీని ద్వారా Rapid Assessment Feedback Teams అంటే మీ ఉద్దేశ్యము ప్రజా ప్రతినిధుల అవసరం లేదు, స్థానిక సంస్థల అవసరం లేదు, వారికి అధికారాలు అవసరం లేదు. దొడ్డిదారిన మీరు పెత్తనం చేయాలని అనుకుంటున్నారు. ఆ ర్యాఫ్ట్‌ను ఎందుకు పెట్టారని నేను అడుగుతున్నాను. మీరు విత్‌డ్రా చేసుకుంటారా అని నేను అడుగుతున్నాను. ఇది ప్రజాస్వామ్యానికి విఘాతం, ఇది మంచి పద్ధతి కాదని చెప్పి మినిష్టరు గారిని కోరుతున్నాను. ఆరోజున ముఖ్యమంత్రి గారు ఎన్నికల సమయంలో చెప్పినది ఏమిటి? తన మొదటి సంతకము స్థానిక సంస్థలను బలోపేతం చేయడానికేనని చెప్పారు. మొదటి సంతకమును దేనికి పెట్టారు? ఏం బలోపేతం చేశారు? స్థానిక సంస్థలకు ఏమి అధికారాలు ఇచ్చారు? ఈ విషయాలను మంత్రిగారు చెప్పవలసినదిగా మీద్వారా డిమాండ్ చేస్తున్నాను.

( అంతరాయం )

MR. SPEAKER : This is Question Hour. You cannot get into a debate.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు నాకు వేసిన ప్రశ్నలకు, ఈ హాల్‌లో జరుగుతున్న డిబేట్‌కు చాలా తేడా వుంది. సంబంధము లేదు. ఇది డీటైల్డ్‌గా డిస్కస్ చేసేటటువంటి సబ్జెక్ట్ మీద జరుగుతున్న చర్చవలే వుంది. అందుచేత

డిమాండ్స్ వున్నాయి. డిమాండ్స్‌లో మీరు చెప్పండి. దానికి తగినట్లుగా సమాధానం కూడా మేము చెబుతాము. ఎన్నికలు మేము జరిపాము, మీరు జరపలేదని గౌరవ మాజీ ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఎన్నికలను మీరు జరిపారని నేను అనలేదు. మేము కూడా జరిపినప్పుడు జరిపాము. ఎన్నికలు మేము అసలు జరపకుండా, మా ప్రభుత్వం ఏమీ జరపకుండానే మీరు జరపడం కాదు. కొన్ని కారణాల వలన కొంత డిలే అయినది. అంతే తప్ప, మేమే జరిపాము, మీరు జరపలేదు అంటే మీరు ఎప్పుడు జరిపారని మేము అడగడం లేదు. వారు జరిపిన విషయం వాస్తవం. 1992వ సంవత్సరములో చేసిన రాజ్యాంగ సవరణ ద్వారా సంక్రమించవలసినటువంటి అధికారాలు 1992 నుండి 2004వ సంవత్సరము వరకూ ఇవ్వలేదు. ఆఖరులో మీరు ఇచ్చారు. ఇచ్చిన వెంటనే వాటిని అమలుజరపడానికి మా ప్రభుత్వం రాగానే మేము నిర్ణయం తీసుకున్నాము. అయితే కావాలని ఎన్నికలను మీరు వాయిదా వేస్తున్నారు, వాయిదా వేసే అధికారం మీకు లేదు, రాజ్యాంగములో లేదని వారు చెప్పారు. ఈ చట్టములోనే 1965లో 62-ఏలో అవసరమయినప్పుడు, కొన్ని ఇబ్బందులు వచ్చినప్పుడు లేదా తప్పనిసరి అయినప్పుడు స్పెషల్ ఆఫీసర్స్‌ను వేసి, ఆరు మాసాలలో ఈ కార్యక్రమాలను పూర్తి చేసుకొని ఎన్నికలను జరపాలని వుంది. అందుచేత, ఆ కారణముతో ఎన్నికలను వాయిదా వేయాలనే ఉద్దేశ్యము కాదు. 2001 సెన్సస్ ప్రకారం మనం ఎన్నికలను జరపాలి. ఆ సెన్సస్ ప్రకారం ఇవాళ మనం జనాభా లెక్కలు తీసుకొనడానికి కావలసిన జీవోలను ఇష్యూ చేశాము. కట్టుదిట్టమైన రిజర్వేషన్‌ల విషయంలో గాని, వార్డ్‌ల విభజన విషయంలో గాని కావలసిన విధంగా ప్రొసీజర్‌ను పూర్తి చేసి, తప్పకుండా టైం లోపల ఎన్నికలను జరుపుతామని చెప్పి తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

( అంతరాయం )

MR. SPEAKER : This is Question Hour. You cannot convert it into a debate now. It has been answered adequately.

SRI AKBARUDDIN OWAISI : They also conducted elections only after the High Court orders.

MR. SPEAKER : We are going to the next question. The House has to follow certrain rules. Otherwise other questions will lose their time. I cannot allow. Now Minister for Endowments. You can come in a different form because it has been comprehensively answered. Please take your seats. Kindly understand. I am not allowing any more on this. The matter is closed. We will get to the endowments question.
ఉ.10.00

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి (కోయిలకుంట్ల): అధ్యక్షా, మంత్రిగారు .............

(ఈ సమయంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు మున్సిపల్ ఎన్నికలు నిర్వహణపై ప్రభుత్వం తన వైఖరేమిటో తెలియజేయాలని డిమాండ్ చేస్తున్నారు. )

మిష్టర్ స్పీకర్ : ఇది ప్రశ్నోత్తరాల సమయం . మినిష్టర్‌గారు ఇంతకు ముందే సమాధానం చెప్పారు. I have already closed the issue. The matter is closed. Please take your seats. You will be losing all other questions. I am not allowing. I made my point very clear. మిగతా క్వశ్చన్ వున్నాయి, వాటిని టేకప్ చేయాలి కదా . దయచేసి అందరూ కూర్చోండి. The matter is closed. You should understand. This is Question Hour. This is not a debate. If you are not happy, you can only protest and keep quiet.

(At this juncture, the Members belonging to Telugu Desam Party rushed down to the Well and started raising slogans like ..... మున్సిపాలిటీలకు ఎన్నికలు పెట్టాలి, పారిపోయింది పారిపోయింది ప్రభుత్వం, మున్సిపల్ ఎన్నికలు పెట్టలేక ప్రభుత్వం పారిపోయింది ..)

దయచేసి అందరూ అర్థం చేసుకోవాలి. ఇది ప్రశ్నోత్తరాల సమయం . మీ మెంబర్స్ ఆల్‌రెడీ ఇద్దరు మాట్లాడారు. మీరేదైనా మాట్లాడేది వుంటే మాట్లాడండి, ఈవిధంగా చేయడం మంచిది కాదు. This is Question Hour. We have some regulations. మిగతా ప్రశ్నలు కూడా టేకప్ చేయాలి కదా ! I am sorry, I cannot continue the House like this.

(Continued interruptions)

All the other Questions are deemed to have been answered.

**(అనుబంధము – 2)**

**నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు**

**(అనుబంధము – 3)**

MR.SPEAKER: Now, Tea Break for ten minutes.

(The House adjourned for Tea Break for ten minutes, at 10.01 a.m.)

**THE HOUSE REASSEMBLED AT 10-22 AM WITH HON'BLE SPEAKER IN THE CHAIR**

* * * *

MR. SPEAKER : (Addressing the House) The other day, the Leader of the Opposition and some other Members have asked for a ruling. I thought that this would be the appropriate time to bring the same to the notice of the Hon'ble Members. I hereby give my Ruling.

సభాపతిగారి రూలింగ్

The Members are well aware that the Rules of Procedure and the Conduct of Business contain various rules under which Members could raise different issues. A time limit is also prescribed in the rules for each item of discussion. For example, Rule-38 lays down that the first hour of each sitting shall be devoted for asking questions. In the same way, the manner which, matters could be raised under Rule-74 and 304 is also prescribed. In addition to that, the Business Advisory Committee meets from time to time and allocates time for various subjects.

It is very unfortunate that the time allocated for various items in the Rules and by the Business Advisory Committee is observed more in breach than in practice. The most valuable first hour meant for questions is lost almost every day on issues sought to be raised as Adjournment Motions. Though the time allotted for Short Discussions in the Rule is two hours, it is prolonged for two to three days. Members deviate from the rules of the debate and indulge in tedious repetitions and allegations and counter allegations.

I am very much pained to note that during this session, out of 92 hours 53 minutes for which the House sat upto 11th March, 2005, a total of 6 hours and 53 minutes was lost because of deviations. Because of this, the House could not take up the issues under Rule-304 and 74. Even after seven days, not even a single Demand was taken up for discussion and passed. This is an unhealthy practice requiring immediate attention by all the Members cutting across party lines. As a result of this, not only the listed agenda for the day is not completed but also number of other important issues of public interest could not be taken up for discussion. Leaders of all parties have expressed grave concern in this regard.

I, therefore, call upon all the Members to strictly adhere to the Rules of Debate and not to resort to allegations and counter allegations so that the precious time of the House is not lost in deviations and this august House is able to discuss various issues of public interest. If any Member indulges in tedious repetitions, he will be directed to resume his seat by withdrawing the mike and the Chair will proceed with the regular business.

**As the House was adjourned for Tea-Break, all the questions posted in the day's agenda, were deemed to have been answered.**

Now, we will take up Zero Hour.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, మేము అందరమూ మీరు రూలింగ్ ఎందుకు ఇచ్చారని అడగడం లేదు. మేము ఆ రోజు రూలింగ్ అడిగింది ఆ రోజు జరిగిన ప్రొసీజర్ పైన డీవియేషన్స్ పైన ఎవరెవరు డీవియేట్ అయ్యారు, ఎట్లా డీవియేట్ అయ్యారు? దాని పైన రూలింగ్ ఇచ్చి ఉంటే బాగుండేది. అది ఉన్నట్లు లేదు. దాని పైన కూడా మీరు రూలింగ్ ఇచ్చి ఉంటే we will be very happy.

MR.SPEAKER: I would not like to repeat it once again. But in the course of my Ruling, I have made it well clear that deviations have occurred from time to time and in this, I have not singled out any particular party or incident. So, I have viewed this subject comprehensively and from the larger perspective.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, ఎప్పుడు కూడా మీరు రూలింగ్ ఇచ్చినప్పుడు స్పెసిఫిక్‌గా ఇస్తే ప్రతి ఒక్కరికి బాగుంటుంది.ఆ రోజు మేము అడిగింది కూడా స్పెసిఫిక్ ఇన్సిడెంట్ పైన రూలింగ్ అడిగాము. అది ఇస్తాము అన్నారు. అలా ఇచ్చినట్లయితే బాగుండేది. ప్రతి ఒక్కరిని జనరలైజ్ చేసినంత మాత్రాన మాలో మార్పు వస్తుంది అని అనుకోవడం లేదు. ఆ రోజు ఏ విధంగా డీవియేషన్ వెళ్లిందో రూలింగ్ ఇచ్చి ఉంటే బాగుండేది.

(కాంగ్రెస్ శాసన సభ్యుల నుంచి అంతరాయం)

ఇదేమిటి సర్?

మిస్టర్ స్పీకర్:- వన్ మినిట్ ప్లీజ్. Yes, deviations have occurred but I have not pin pointed any particular party or person. My intention of giving this Ruling is, in future such incidents should not recur.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, ఆరోజు మేము అడిగినప్పుడు కూడా మీరు ఒప్పుకున్నారు. ఆ రోజు పర్టిక్యులర్ ఇన్సిడెంట్ పైన ఆర్‌డిఎస్ పైన సమాధానం చెప్పినప్పుడు మీరు రూలింగ్ ఇస్తాము అన్నారు. దాని కోసం మిమ్ములను రిమైండ్ చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- మీరు అడిగారు. You are talking about a specific incident and while keeping that specific incident in view, you asked for the Ruling. At the same time, some other Hon'ble Members have approached me on various occasions and asked for a Ruling on incidents of similar nature. Taking into consideration all these things, I have made a comprehensive study and given this Ruling. దీని వల్ల మనం ఎంత టైమ్ కోల్పోయాము అన్నది కూడా చెప్పాను. This I have made it very clear. I am not disputing your point. But, I looked into the whole ambit and gave my Ruling. Because, the Ruling which has been given implies to all the deviations that have been taking place in this House. I am specific in my Ruling. Once again, my advice to all the Members is, kindly do not deviate from the subject. I have stated that in case, any Member deviates from the subject, he will be asked to restraint from doing so, and If he continues to do so, the mike facility will be withdrawn to him.

శ్రీ కరణం బలరామకృష్ణమూర్తి (అద్దంకి):- మినిస్టర్స్ విషయంలో ఏమిటి సర్?

MR.SPEAKER: It applies to all the Ministers and also to every Member of the House.
ఉ. 10.30

శ్రీ కె. రోశయ్య: స్పీకర్ గారు రూలింగ్ యిచ్చిన తరువాత దాన్ని శిరసావహించి దానికి అనుగుణంగా వ్యవహరించడానికి ప్రభుత్వం సంసిద్ధంగా వుంది. మా వైపు ఎప్పుడైనా తొందరపాటు కాని అనుచిత ప్రవర్తన గాని వుంటే సరిదిద్దుకోవడానికి మాకు అభ్యంతరం లేదు. సాధ్యమైనంతవరకు సంయమనం పాటిస్తున్నాము. నిబంధనలకు అనుగుణంగా నడవడానికి ప్రయత్నిస్తున్నాము.'' స్పీకర్‌గారు జనరలైజ్ చేసి రూలింగ్ యిస్తే మాలో పరివర్తన వస్తుందని అనుకోను '' అని వారు అన్నారు. అది వారి నోటివెంట రావలసిన మాట కాదు. ఒక ప్రతిపక్ష నాయకుడిగా స్పీకర్ గారు జనరల్‌గా రూలింగ్ యిచ్చిన తరువాత ' మాలో పరివర్తన రాదు' అనడంలో అర్థం ఏమిటి? మా పద్ధతులను కొనసాగిస్తాము అనా? ఈరోజు తమ నోటీసుకు, సభ నోటీసుకు తీసుకువస్తున్నాను. క్వశ్చన్ అవర్ జరుగుతూ వుంటే మధ్యలో ఎంతోసేపు విఘాతం కలిగించడానికి ప్రయత్నం చేశారు. శుక్రవారం గవర్నమెంట్ బిల్స్ వస్తాయి. గంటా 20 నిముషాల సేపు కూర్చోవలసిన చోట కూర్చోకుండా, మీ ఆదేశాలను ఖాతరు చేయకుండా నినాదాలు యిస్తూ కాలక్షేపం చేసి ' మాలో మార్పు రాదు' అంటే ఎవరు మార్పు తీసుకురావాలి అధ్యక్షా?

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, యిక్కడ ప్రొవొకేషన్‌కు ఏమాత్రం ఆస్కారం లేదు. ఎవరైతే హౌస్‌ను నడిపించాలనుకుంటున్నారో వారే ప్రొవోక్ చేస్తూ వుంటే హౌస్ ఎలా నడుస్తుందో నాకు అర్థం కావడం లేదు. మీ ద్వారా ప్రజలు కూడా గమనిస్తున్నారు. సమస్యలపైన రెయిజ్ చేయడానికి, పట్టుపట్టడానికి, సమాధానం చెప్పించడానికి ప్రతి పక్షం ప్రయత్నం చేయాలి. ఈరోజు అతిముఖ్యమైన సమస్య, మీరు ఎన్నికలు పెట్టలేదు. దానిపైన ఫైట్ చేశాము. ఫైట్ చేయడమే కాకుండా మాకు వేరియస్ ఫోరమ్స్ వున్నాయి. ఒకసారి వాకౌట్ చేస్తాము. ఒకసారి గట్టిగా పట్టుపడతాము. ఒకసారి ప్రొటెస్ట్ చేస్తాము.ఈ అవకాశాలు మాకు వుంటాయి. దానికి విరుద్ధంగా రోశయ్యగారు మాట్లాడుతున్నారు. ఈరోజు యిస్యూ చాలా ముఖ్యమైనది. సిపిఐవారు, సిపియం వారు వున్నారు. ఆరోజు మీరు కూడా ఉచిత కరెంట్ విషయంలో పోడియం ముందు కూర్చున్నారు. మీరు ఎప్పటికప్పుడు సమస్యలకు సంబంధించి సరియైన సమాధానం చెబితే సమస్య రాదు. మేము స్పీకర్‌గారి రూలింగ్‌ను యాక్సెప్ట్ చేస్తూనే ఆరోజు ప్రత్యేకంగా ఆర్‌డియస్‌కు సంబంధించి రూలింగ్ యివ్వవలసిందిగా అడిగాము. ఆలోచించవలసిందిగా స్పీకర్‌గారికి చెప్పాము. దాన్ని వక్రీకరించి మాట్లాడడం మీకు తగదు రోశయ్యగారూ.

## జీరో అవర్

శ్రీ ఇ. దయాకరరావు (వర్ధన్నపేట) : అధ్యక్షా, చాలా ముఖ్యమైన సమస్యను తమ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. చాలావరకు హాస్పిటల్స్ అధ్వాన్న పరిస్థితిలో వున్నాయి.

( అధికార పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్)

ఈ రాష్ట్ర ప్రభుత్వం యొక్క హాస్పిటల్స్ పనితీరు గాని, మెయిన్‌టెనెన్స్ గాని, ట్రీట్‌మెంట్ గాని చాలా అధ్వాన్నంగా వుంది. ఈ విషయాలు చాలా సందర్భాల్లో ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాము.

( అధికార పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్)

MR. SPEAKER: I have made it very clear that I do not want to continue a debate on this. Now, we are in zero hour.

శ్రీ ఇ. దయాకరరావు: రోశయ్యగారు జవాబు చెబుతూ దాటవేసే విషయాలు చెప్పారు తప్ప ఇంతవరకు హాస్పిటల్స్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోలేక పోయారు. ఈనాడు కొన్ని కోట్ల రూపాయల ఖర్చుతో ఆరోగ్య భవనాలు, రు. 490 కోట్ల ఖర్చుతో ఆధునిక వసతులు గల బిల్డింగ్స్ గత ప్రభుత్వంలో కట్టించడం జరిగింది. ప్రస్తుతం వాటి మెయిన్‌టెనెన్స్ కూడా అధ్వాన్నంగా వుంది. ఉదాహరణకు వరంగల్‌లోని యంజియం హాస్పెటల్‌కు సంబంధించిన కొన్ని విషయాలను తమ దృష్టికి తీసుకువస్తాను. ముఖ్యమంత్రిగారు స్వయంగా వరంగల్‌కు వచ్చి యంజియం ఆసుపత్రిలో 690 పడకలు వుంటే, దాన్ని 1000 పడకల హాస్పిటల్‌కి పెంచుతామని హామీ యిచ్చారు. రు. 10 కోట్ల వరకు డబ్బు యిస్తామని హామీ యిచ్చారు. అక్కడ బైపాస్ సర్జరీ చేయించడానికి ఏర్పాట్లు చేస్తామని కూడా వారు ఆల్ పార్టీ మీటింగ్‌లో హామీ యిచ్చారు. కానీ యింతవరకు ఒక్క రూపాయి కూడా డబ్బు రిలీజ్ చేయలేదు. గాంధీ హాస్పిటల్ కానివ్వండి, యితర హాస్పిటల్స్ కానివ్వండి చూసినప్పుడు మెయిన్‌టెనెన్స్ చాలా అధ్వాన్నంగా వుంది.

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, ఇది జీరో అవరా లేక క్వశ్చన్ అవరా? లేక మెడికల్ అండ్ హెల్త్ డిమాండ్ పైన చర్చా? నాకు అర్థం కావడం లేదు. క్వశ్చన్ అవర్ లాగా కూడా కాదు, చర్చ లాగా వారు మాట్లాడుతున్నారు. జరుగుతున్నది ఏమంటే మెంబర్స్ తమ యిష్టం వచ్చినట్లు మాట్లాడతారు. మరలా టైమ్‌కు కంప్లీట్ చేయలేదని తమ మీద ఎలిగేషన్స్ . మెంబర్స్ ఏ సబ్జెక్ట్ మీద మాట్లాడుతున్నారనేది ఆలోచించుకొని మాట్లాడకపోతే ఈ హౌస్ సక్రమంగా జరగదు. I am just bringing it to your notice and you may give ruling on this.

MR. SPEAKER: Again I need to enlighten the Members about the zero hour procedure. In zero hour you can bring an issue of public importance to the notice of the Government. So on medical and health, you have to be specific on one particular hospital. This is what is called zero hour.

శ్రీ ఇ. దయాకరరావు: అధ్యక్షా, నేనింకా మొదలే పెట్టలేదు. ఇది హాస్పిటల్స్‌కు సంబంధించిన యింపార్టెంట్ యిస్యూ.

మిస్టర్ స్పీకర్: దయాకర్‌రావు గారూ, మీరు కూర్చోండి. ప్రతి యిస్యూ డిబేట్ చేస్తే ఎలా? జీరో అవర్ ప్రధానమైన ఒక అంశాన్ని గురించి లేవనెత్తాలి. వరంగల్‌లోని ఒక పర్టిక్యులర్ హాస్పిటల్‌లో ప్రాబ్లం వుంటే చెప్పండి.

శ్రీ ఇ. దయాకరరావు: అధ్యక్షా, అదే చెబుతున్నాను. మా బాధ కూడా తమరు అర్థం చేసుకోవాలి. మీరు అనుమతి యిచ్చారు. ముఖ్యమంత్రిగారికి ఎందుకు? వారు రిసీవ్‌చేసుకోవాలి. అధ్యక్షా, నేను తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. రాష్ట్రంలోని ఆసుపత్రుల పరిస్థితి ఘోరంగా వుంది. యంజియం హాస్పిటల్, వరంగల్‌కు సంబంధించి చాలా హామీలు ముఖ్యమంత్రి

యిచ్చారు. ఆల్ పార్టీ మీటింగ్‌లో కూడా హామీలు యిచ్చారు. ముఖ్యమంత్రిగారు వరంగల్‌కు వచ్చినప్పుడు యంజియం హాస్పిటల్‌ను సందర్శించి ఎన్నో హామీలు యిచ్చారు. గతానికి యిప్పటికీ తేడా ఏమంటే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 1200 మంది దాకా ఔట్ పేషెంట్స్ వచ్చేవారు. ఇప్పుడు వారి సంఖ్య 300 , 400కి పడిపోయింది. మెడిసిన్స్ పూర్తిగా అధ్వాన్న పరిస్థితిలో వున్నాయి. నాలుగు ఎక్స్‌రే క్లినిక్స్‌కు ఒక్కటి కూడా పనిచేయడం లేదు. అదేవిధంగా బ్లడ్ టెస్ట్, యూరిన్ టెస్ట్ గతంలో రెగ్యులర్‌గా జరిగేవి. తెలంగాణా ఏరియాలో ఇది పెద్ద హాస్పిటల్. అదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్ , వీటన్నింటికి కలిపి యంజియం తెలంగాణాలో పెద్ద హాస్పిటల్. యూరిన్,బ్లడ్, ఎక్స్‌రే క్లినిక్స్ ఐదారు నెలలుగా పనిచేయడం లేదు. చాలా సందర్భాల్లో ప్రభుత్వ దృష్టికి తెచ్చాము. ముఖ్య విషయం ఈనాడు హాస్పిటల్స్‌లో మెడిసిన్స్ లేవు. కాటన్ కూడా లేదు.

మిస్టర్ స్పీకర్: దయాకర్‌రావుగారూ కూర్చోండి. మంత్రిగారూ, హాస్పిటల్స్‌లో ఫెసిలిటీస్ గురించి చెప్పండి.

శ్రీ ఇ. దయాకరరావు: అధ్యక్షా, జీరో అవర్ కూడా యివ్వకపోతే ఎలా? మా హాస్పిటల్ గురించి చెప్పనీయండి.

మిస్టర్ స్పీకర్: మీకు ఏమి కావాలి? As you are aware the zero hour mentions have to be completed in not more than two minutes. The senior members are requested to advise him on the usage of zero hour.

{Interruptions}

We are in zero hour, please conclude.
ఉ.10.40

శ్రీ ఇ. దయాకర్‌రావు : అధ్యక్షా, రోశయ్యగారు ఆ మధ్య గుండె జబ్బుల గురించి చెప్పారు. ఎం.జి.ఎం. హాస్పిటల్‌లో 14 మందికి ఆపరేషన్ చేశారని చెప్పారు. అయితే గుండె జబ్బులకు సంబంధించిన డాక్టర్లను ఇంతవరకు పోస్ట్ చేయలేదు. అటువంటప్పుడు ఎక్కడ నుండి ఆపరేషన్లు జరుగుతాయి?

MR. SPEAKER: I request the senior Members to advise the Member regarding the usage of zero hour. మీరు బాగా చెప్పారు. కూర్చోండి.

శ్రీ కె. రోశయ్య : గౌరవనీయులైన సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాను. తగిన యాక్షన్ తీసుకుంటాము. అధ్యక్షా, వాస్తవానికి ఈ రోజు ప్రభుత్వ ఆసుపత్రుల గురించి ఒక ప్రశ్న ఉంది. దానికి సమాధానం చెప్పే అవకాశం వచ్చి ఉండేది, అయితే సమాధానం రాకుండా అడ్డుకున్నారు. సమగ్రమైన సమాచారం ఇచ్చి ఉండేవాళ్లము. ఆ అవకాశం లేకుండా చేసుకున్నాము. జనార్దనరెడ్డిగారు ఈ రోజు ప్రశ్న రూపంలో ఇదే ప్రశ్న గురించి అడిగారు. దానినే దయాకర్‌రావుగారు జీరో అవర్ రూపంలో మెన్షన్ చేస్తున్నారు.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, తమరి ద్వారా అంగన్‌వాడీ కార్యకర్తలకు సంబంధించిన అంశం గురించి ప్రస్తావిస్తున్నాను. ఈ కార్యకర్తలకు ఈ రోజున కేంద్ర ప్రభుత్వం వర్కర్స్‌కు రూ.1000, హెల్పర్స్‌కు 500 రూ.లు ఇస్తున్నది. అయితే వీరికి మూడు, నాలుగు నెలల నుండి జీతాలు చెల్లించబడటం లేదు. గతంలో కేంద్ర ప్రభుత్వం వీరికి రెగ్యులర్‌గా ఇచ్చేది. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి వర్కర్స్‌కు రూ. 200 లు, హెల్పర్స్‌కు 100 రూ.లకు పెంచుతున్నట్లుగా ప్రభుత్వం చెప్పింది. మేము తమరి ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరేదేమిటంటే, మీరు పని గంటలు పెంచినా, నెల నెలా జీతాలు సక్రమంగా

చెల్లించేటట్లు ప్రభుత్వం పాజిటివ్‌గా స్పందించాలి. గుర్రాలతో తొక్కించబడిన వారు వీరు, మీరు అధికారానికి చేరువ కావడానికి ముందుకు వచ్చిన వారు వీరు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, గౌ.సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తగిన చర్యలు తీసుకుంటాము.

శ్రీ పి. వెంకట రెడ్డి : అధ్యక్షా, ఇది దేవాదాయ, ధర్మాదాయ శాఖకు సంబంధించిన అంశం. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి, 2002వ సంవత్సరంలో జారీ చేయబడిన జి.ఓ. నంబరు 379 ప్రకారం, 2.5 ఎకరాల మాగాణి లేక 5 ఎకరాల మెట్ట భూమిని స్వంతంగా కల్గిన రైతులందరినీ పేద రైతులుగా ప్రభుత్వం గుర్తించింది. అయితే ఈవేళ స్వంత భూమితోపాటు అయిదు లేక పది సెంట్ల భూమిని అదనంగా కలిగి ఉన్నా, వాళ్లను పేద రైతులుగా భావించకుండా, ధనిక రైతులుగా భావించి, వారి నుండి అన్ని రకాల పన్నులను, ఇతరత్రా వసూలు చేస్తున్నారు. కాబట్టి ఆ విధంగా కల్గి ఉన్న అదనపు భూమిని మినహాయించి, 2.5 ఎకరాల మాగాణి, 5 ఎకరాల మెట్ట భూమిపై వారికి హక్కు కల్పించాలని ఈ సందర్భంగా మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎం.సత్యనారాయణ రావు : అధ్యక్షా, గౌ.సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. దానిపైన చర్య తీసుకుంటాను.

SRI AKBARUDDIN OWAISI: Speaker sir, this issue is related to deteriorating law and order situation in the state of Andhra Pradesh. In all whether it is rapes, whether it is kidnappings, whether it is murders or whether it is extortions, the law and order situation has become worse. I am just talking about one issue of law and order situation. The Andhra Pradesh State has become number one state in the entire country in respect of kidnappings. Dr. Y.S. Rajasekhara Reddy's Government has become worse than Lalu Prasad Yadav's Bihar Government. On an average three kidnappings in a day are taking place in Andhra Pradesh.

MR. SPEAKER: Be specific in zero hour. You are aware of all the rules. I need not tell you about the rules.

SRI AKBARUDDIN OWAISI: Yesterday, the matter was reported in all the leading newspapers. I will send you the details. Five months old baby was kidnapped from Niloufer Hospital. What is this? From January, 2005 to till date two hundred kidnappings have taken place in Hyderabad City. I want to know the action taken by the Government in recovering the children. It is a very serious issue and the Government must come out with the details of recovered children.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, గౌ.సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సత్వరమే చర్యలు తీసుకుంటాను.

SRI AKBARUDDIN OWAISI: You give so much of time to both the sides. For us, it is like watching Sania Mirza's tennis match by looking this side and that side.

MR. SPEAKER: You look at me, no problem.

SRI AKBARUDDIN OWAISI: You give us opportunity to speak. We are coming here and watching the proceedings like sitting in the gallery.

శ్రీ నారాయణరావు పటేల్ (ముథోల్): అధ్యక్షా, ఇది కోఆపరేషన్ మినిస్టర్‌కు సంబంధించినది. మా జిల్లాలోని 52 మండలాల్లో 51 మండలాలను కరవు మండలాలుగా గుర్తించారు. అంతేకాకుండా, ప్రయివేట్ అప్పుల విషయంలో మన అసెంబ్లీ మారటోరియం విధిస్తూ బిల్లును కూడా ప్రవేశపెట్టింది. అయితే మా జిల్లాలోని ఈ కరవు మండలాల్లో కనీసం ముందస్తు నోటీసులు కూడా ఇవ్వకుండా బలవంతంగా రుణాలు వసూలు చేస్తున్నారు. ఋణాలు చెల్లించలేని రైతుల ఇళ్ల మీద పడి, వాళ్ల

ఇంట్లో సామానులన్నీ జప్తు చేసి, బలవంతంగా వసూలు చేస్తున్నారు. ఒక ప్రక్క వేసిన పంట పండక ఇబ్బంది పడుతుంటే, మరో పక్క పండిన పంటకు సరైన ధర లేదు. ఇంకొకవైపు వడగండ్ల వానలతో చాలా తీవ్ర ఇబ్బందులకు రైతులు గురవుతున్నారు. ఈ పరిస్థితుల్లో బలవంతపు ఋణాల వసూళ్లను ఆపివేయవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరడం జరుగుతున్నది.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన దానిని నోట్ చేసుకున్నాను. ఆలోచిస్తాము.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్): అధ్యక్షా, ఇది ఎస్.ఎస్.సి. బోర్డుకు సంబంధించిన అంశం. గత సంవత్సరం, రేపు ఎగ్జామ్స్ ఉన్నాయి అనగా, అంతకు ముందు రోజు కూడా ఫీజులు తీసుకుని విద్యార్థులను పరీక్షలకు అనుమతించడం జరిగింది తత్కాల్ స్కీమ్ కింద. ఈ సంవత్సరం ఇంటర్మీడియేట్ బోర్డు కూడా అదే విధానాన్ని కొనసాగించింది. కాని ఎస్.ఎస్.సి. బోర్డు మాత్రం ఈ సంవత్సరం ఆ విధానానికి తిలోదకాలు ఇచ్చింది. ఈ సంవత్సరం లేట్ ఫీజు కింద విద్యార్థులను అనుమతించకపోవడం వల్ల, వేలాది మంది విద్యార్థులు తమ విద్యా సంవత్సరాన్ని కోల్పోయే ప్రమాదం ఏర్పడింది. మన ప్రభుత్వం ఒక దిక్కు నిర్బంధ ప్రాథమిక విద్య, విద్యా సాక్షరతా సమితి వంటి అనేక పథకాలను ప్రవేశపెడుతూ, మరో దిక్కు విద్యార్థులను తమ చదువులు కొనసాగించకుండా అడ్డుకుంటున్నది. అనేక కష్టాల్లో ఉన్న తల్లిదండ్రులు తమ పిల్లలకు సకాలంలో ఎగ్జామ్ ఫీజు కట్టలేకపోవడం వల్ల ఆ పిల్లలంతా చాలా నష్టపోయే ప్రమాదం ఉంది. ఈ రోజునే నేను విద్యాశాఖ కార్యదర్శిని అడిగితే, విద్యార్థులు నన్ను కోర్టుకు ఈడ్చినా పరవాలేదు కాని నేను ఎట్టి పరిస్థితుల్లోనూ లేట్ ఫీజు అనుమతించనని చెప్పారు. దీని వల్ల వేలాది మంది విద్యార్థులు తమ విద్యా సంవత్సరాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది. కాబట్టి మానవతా దృక్పథంతో లేటు ఫీజుకు అనుమతి ఇవ్వవలసిందిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. పేదరికంలో ఉన్న తల్లిదండ్రుల విషయంలో కాని, గుర్తింపు పొందని విద్యా సంస్థల విషయంలో కాని దయచేసి మీరు మానవతా దృక్పథంతో వ్యవహరించాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి : నోట్ చేసుకోవడం జరిగింది. ఇప్పుడే పరిశీలిస్తాను. కాని గౌ.సభ్యులు చెప్పిన దాంట్లోనే ఉంది గుర్తింపు పొందని పాఠశాలలు అని. అటువంటి గుర్తింపు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

శ్రీ పి. శశిధర్ రెడ్డి (మెదక్) : అధ్యక్షా, ఇది హయ్యర్ ఎడ్యుకేషన్ మినిస్టర్‌కు సంబంధించినది. దీనిపై స్పష్టమైన, నిర్దిష్టమైన జవాబు వస్తుందని ఆశిస్తున్నాను.

ప్రపంచంలోనే అతి పెద్ద విశ్వవిద్యాలయాల్లో ఒకటైన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో దాదాపు అయిదు లక్షల పై చిలుకు విద్యార్థి, విద్యార్థినులు చదువుకుంటున్నారు. ఈ యూనివర్సిటీ పరిధిలో దాదాపు 880 కాలేజీలున్నాయి. కాని బడ్జెట్ విషయానికి వస్తే, ఇతర యూనివర్సిటీల కంటే చాలా తక్కువగా కేవలం 1.2 కోట్ల రూ.లు మాత్రమే కేటాయించారు. దీని వల్ల టీచింగ్ స్టాఫ్ కొరత ఏర్పడుతున్నది. విద్యార్థులకు తీవ్రంగా నష్టం జరుగుతున్నది. హాస్టల్ సదుపాయాలు లేవు. నాన్ టీచింగ్ స్టాఫ్ కొరత కూడా ఎక్కువగా ఉంది. మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను కనీసం 10 కోట్ల రూ.లు అయినా బడ్జెట్‌ను కేటాయించవలసిందిగా. ఆ విధంగా చేసినట్లయితే, యూనివర్సిటిలో డిగ్రీ, పి.జి.లు చదువుకునే అన్ని వర్గాల విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ అందచేయడంతోపాటు, యూనివర్సిటీలో విద్యా ప్రమాణాల స్థాయిని పెంచే అవకాశం ఉంటుందని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పి. వెంకటేశ్వరరావు : అధ్యక్షా, గౌ.సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను, తప్పకుండా పరిశీలిస్తాను.

ఉ.10.50

శ్రీమతి ఎం. పార్వతమ్మ (కావలి) : గౌరవ అధ్యక్షా, ముందుగా ఈ రోజు నేను అసెంబ్లీలో మాట్లాడే అవకాశం కల్గించిన ముఖ్యమంత్రి గారైన శ్రీ రాజశేఖర రెడ్డి గారికి, కాంగ్రెసు పార్టీకి, పెద్దలకు నా ధన్యవాదములు మన ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయాలు ఎంతో ఆదర్శవంతముగా వున్నవి. మహిళలను గౌరవించి, వారు ఆనందపడేటట్లు చేయగలిగినారు. ఆడపిల్లల చదువులకు, ఒక్క ఆడపిల్ల పుట్టేక కుటుంబ నియంత్రణ పాటిస్తే 20 సంవత్సరముల తర్వాత లక్ష రూపాయలు అందజేయడం, ఆడవాళ్ల పేరుతో భూ పంపిణీ, ఇందిరా క్రాంతి మొదలగు కార్యక్రమాలు చేపట్టి, కుటుంబ భారాన్ని మోయలేక సతమతమౌతున్న మహిళలకు సంతృప్తిని కలుగజేసినారు. పేద, బడుగు, బలహీన వర్గాలను తల్లిలా ఆదుకున్న ఇందిరమ్మ గారిని ఆదర్శవంతంగా తీసుకొని, సోనియా గాంధీ గారి సారథ్యంలో మరిన్ని విజయాలు సాధించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. సకాలంలో వర్షాలు పడి కొంత మేరకు రైతుల్ని ప్రకృతి ఆదరించింది. ఆ వర్షపు నీరు వృధా కాకుండా వున్నంతలో నీరు, విద్యుత్తుని రైతులకు అందించి గత 4 సంవత్సరాల కరువు కాటకాలతో పడిన బాధను మరిపించినారు. ఎన్నో అవరోధాలు ఎదురైనా కర్తవ్య నిర్వహణలో కాంగ్రెసు పార్టీ వెనుకంజ వేయదని ప్రజలలో విశ్వాసము ఏర్పడినది.

అధ్యక్షా, గత మూడు సంవత్సరాలుగా వర్షాలు లేక కరువు పరిస్థితులకు పంటలు పండక రైతులు చాలా అవస్థలు పడ్డారు. మెట్ట ప్రాంతమైనందువలన మరియు చాలా వరకు చెరువు కట్టలు కలుజులు మరియు సాగునీటి సప్లయి కాలువలు దెబ్బ తిని రిపేర్లు లేకుండా ఉన్నందున చెరువులలో నీరు నిల్వ ఉండుట లేదు. వీటిని వెంటనే రిపేరు చేయించవలసి యున్నది. ఈ ప్రాంతానికి సాగునీరు సరఫరా చేసేందుకు ఉద్దేశింప బడిన ప్రధాన కాలువ కావలి కాలువ. సంగం ఆనకట్ట నుండి వచ్చి కావలి చెరువు దాటి రుద్రకోట, జమ్మలపాలెం వరకు త్రవ్వబడాల్సివుండగా ప్రస్తుతం దానిని కావలి చెరువు వరకే త్రవ్వి యున్నారు. అట్లు గాక రుద్రకోట వరకూ ఈ కాలువను త్రవ్వినచో ఇప్పుడు సాగయ్యే విస్తీర్ణము కాక 12 గ్రామాలలో అదనంగా 15 వేల ఎకరములు సాగులోనికి వస్తుంది.

అలాగే సోమశిల నుండి వచ్చే సాగునీటి ఉత్తర కాలువ ప్రస్తుతం అనుమ సముద్రము పేట వరకే త్రవ్వబడి యున్నది. దీనిని కలిగిరి కొండాపురం మండలాలకు పొడిగిస్తే అదనంగా 30 వేల ఎకరాలు సాగులోనికి వస్తుంది. ఈ ప్రతిపాదన పూర్వము ఇంజనీర్లు పరిశోధన జరిగి సానుకూలత తెలిపారు. కాని నిధులు లేనందున ఇది ఆగిపోయి ఉన్నది. సదరు పనులకు త్వరిత గతిన ప్రభుత్వము నుండి మంజూరు కోరుతున్నాను.

అదే విధముగా కొండాపురం మండల గ్రామాలకు సాగునీరు అందించాల్సిన కాలువ. ప్రకాశం జిల్లాలోని మోపాడు రిజర్వాయరు నుండి రావలసియున్నది. కాని మోపాడు నుండి నీటిని సక్రమముగా విడుదల చేయుట లేదు. నీరు వదల వలసిన మోపాడు రిజర్వాయరు ప్రకాశం జిల్లాలో ఉంటడం వల్ల నీరు ఉపయోగించుకోవలసిన భూములు నెల్లూరు జిల్లాలో ఉండటం కారణంగా మోపాడు రిజర్వాయరుకు సంబంధించిన ఇంజనీర్లు సరియైన అవగాహనతో వ్యవహరించి వదల వలసిన సాగునీరు తప్పకుండా వదిలేట్లు చర్యలు తీసుకోవలసినదిగా మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను అధ్యక్షా.

ఈ సాగునీటి కాలువ కూడా సాయిపేట గ్రామం వరకూ పొడిగించినచో అదనంగా కొంత భూమి సాగులోనికి వస్తుంది అధ్యక్షా. మన గౌరవ ముఖ్యమంత్రి గారు సాగునీటి కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నందువలన మా కావలి నియోజక వర్గానికి తగినంత నిధులు సమకూర్చి ప్రత్యేకంగా అభివృద్ధి చేయాలని మీ ద్వారా ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను అధ్యక్షా.

కావలి నియోజకవర్గంలోని కలిగిరి పొగాకు వేలము కేంద్రం పరిధిలో 2004-05 సంవత్సరం పంట సీజనులో 2192 మంది పొగాకు రైతులకు చెందిన 5781 హెక్టార్ల భూమిలో పొగాకు పండించుటకున్నూ, దీనిలో పొగాకు ఉత్పత్తి 5.2 మిలియన్ల కిలోలు ఉండుటకున్నూ పొగాకు బోర్డు అనుమతించింది. అదే విధంగానే కలిగిరి, కొండాపురం మండలాలు, కావలి మండలంలో

చౌదరిపాలెం, జలదంకి మండలంలో చోడవరం గ్రామాలలో పొగాకు పండించడం జరిగింది. కలిగిరి వేలం కేంద్రంలో ఈ పొగాకు అమ్మకం జరగవలసి ఉన్నది. ఈ కేంద్రంలో గత 42 రోజులుగా అమ్మకం జరుగుచున్ననూ 5.2 మిలియన్ల కిలోలు పొగాకుకు గాను ఇప్పటి వరకూ కేవలం 8 లక్షల కిలోలు మాత్రమే అమ్మకం జరిగింది. అధ్యక్షా, ఈ పద్ధతిలో రైతుల వద్దనున్న పొగాకు నిల్వలు ఏ విధంగా అమ్ముడుపోతాయో ఊహించలేకున్నాము. అది కూడా రైతులకు గిట్టుబాటు ధరలు లేకుండా ఉన్నాయి. అందువల్ల గిట్టుబాటు ధర కల్పించవలసిందిగా కోరుతున్నాను.

మా నియోజకవర్గ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకు రావడానికి నాకీ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినది నోట్ చేసుకున్నాను. తగు చర్యలు తీసుకుంటాను.

శ్రీ ఆర్. సూర్యప్రకాశరావు (రాజమండ్రి) : అధ్యక్షా, ఇది హోం మినిస్టరు గారికి సంబంధించిన ప్రశ్న. రాష్ట్రంలోనే గోదావరి జిల్లాలు చాలా ప్రశాంతతకు పేరు. రాజమండ్రి కార్పొరేషను చేసి, 10 సంవత్సరాలైంది. జనాభా 8 లక్షల 50 వేలకు చేరింది. రోజూ లక్షా 50 వేల మంది రాజమండ్రి విజిట్ చేయడం జరుగుతోంది. ఇలాంటి ప్రశాంతమైన ఊరిలో ఈ మధ్య కాలంలో ఈరో లాటరీకి చెందిన కోలా కృష్ణమోహన్, కృషి బ్యాంకుకు చెందిన వెంకటేశ్వర రావు వంటి వారు ఇక్కడ ఆశ్రయం పొందుతున్నారని, శాంతి భద్రతల గురించి గతంలో అర్బన్ జిల్లా పోలీసు హోదా కల్పించమని ప్రభుత్వానికి విజ్ఞాపన పంపించడం జరిగింది. హోం మినిస్టరు గారు శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకుని ఎప్పటిలోగా దీనిని అర్బన్ జిల్లాగా ప్రకటిస్తారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. హోం మినిస్టరు గారికి తెలియజేస్తాను.

## అర్జీల సమర్పణ

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి): అధ్యక్షా, ఇది గ్రామ పంచాయతీలో పని చేస్తున్న కారోబార్లు, స్వీపర్లకు సంబంధించింది. (పిటిషను పంపించారు.)

శ్రీమతి కె.ప్రభావతమ్మ (రాజంపేట): అధ్యక్షా, ఇక్కడకు అందరమూ ఎలక్ట్ అయి వచ్చిన వాళ్లమే. అందరకూ వారి వారి మనోభావాలను ఎక్స్‌ప్రెస్ చేసే అవకాశం కలగాలన్నదే నా ఉద్దేశ్యం. ఈవేళ జరిగినటువంటి గొడవ వల్ల మీరు All questions are deemed to have been answered అన్నారు. ఎంతో మంది క్వశ్చన్సు వేశారు. ఎన్నో కష్టాలు, ఇబ్బందులు ఉంటాయి. వాళ్ల సమస్యలు మీ దృష్టికి తెచ్చి, సాల్వ్ చేసుకుందామనే ఉద్దేశ్యం కలిగిన వాళ్లం. ఎవరు గోల చేస్తే వాళ్ల క్వశ్చన్సు తీసివేయండి. కాని మా లాంటి వాళ్లం బలైపోతున్నాము. ఒకరి కోసం మేము బలి కావలసి వస్తోంది. మా ఇంట్రెస్టు మీరు కాపాడాలి. అనవసరంగా మేము ఇబ్బంది పడుతున్నాము. మీరు మా దిక్కు చూడరు. అటువైపే చూస్తారు. మీరు ఎంత సేపు సమయం ఇచ్చినప్పటికీ వాళ్లకు తృప్తి ఉండదు. మాకు రెండు నిమిషాలు ఇచ్చినా we are satisfied. why don't you look at us? చాలా అన్యాయం. ప్రొసీజరు చూస్తే బయట జనం నవ్వుతున్నారు. ఆ నవ్వు నుండి ఎప్పుడు బయట పడాలి? కొంచెం దయచేసి ...

MR. SPEAKER: I will look into that.

శ్రీమతి కె. ప్రభావతమ్మ : వాళ్లు మాట్లాడేటప్పుడు నేను మాట్లాడలేదు. I want to express my feelings in this House. ఒకరి సంగతి కాదు. I want to express Sir. నేను అందరిలాగా అసందర్భంగా మాట్లాడను. మీరు గమనించే ఉంటారు. వాళ్లకు కూడా తెలుసు. ఈ మాదిరి బాధ ఉంది. How are you going to complete? మేము ఈ హౌసుకి వచ్చేది హౌసులో విగ్రహంలా కూర్చుని లేచి వెళ్లడానికా? మా ఫీలింగ్సు ఎక్స్‌ప్రెస్ చేయడానికి సమయం కల్పిస్తారా? మీ రూలింగ్ ను ధిక్కరించే వాళ్లం అయ్యాం మేము. నేనంటే నేను కాదు. సభలో అందరి పరిస్థితి. మీ రూలింగ్ ధిక్కరించే లాగా తయారయ్యాం. మీరు తీసుకున్న నిర్ణయం మీరు ఇంప్లిమెంటు చేయండి. మీరు ఒక్క మాట చెప్పండి. ఎవరు సిగ్నేటరీస్ అయితే వాళ్లకు సప్లిమెంటరీకి అవకాశం ఇస్తామని అన్నారు. దానిని కంటిన్యూ చేయండి. You try to protect us. మేము కూడా అవకాశం కోసం లేచి గోల చేయాలా? గోల చేయమంటారా? మీరు ప్రొటెక్టు చేస్తారా?

MR. SPEAKER: That is taken in the right spirit. You didn't mean to mention or pinpoint it any bad. మీ ఉద్దేశ్యంలో సభలో ఎజెండా పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవడానికి నన్ను కోరారు. Definitely I will look into that.

## ప్రభుత్వ బిల్లు
## 2005, ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ (రెండవ సవరణ) బిల్లు
(ప్రతిపాదించబడినది)

SRI N. RAGHUVEERA REDDY (MINISTER FOR AGRICULTURE): Sir, with your permission, on behalf of the Chief Minister, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Excise (Second Amendement) Bill,2005."

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Excise (Second Amendement) Bill,2005."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

ఉ 11 .00

## సభా కార్యక్రమము

MR. SPEAKER: Now, we get on 304. It is 11'O clock. I have to close it at certain point of time. ఆ టైం ప్రకారం క్లోజ్ చేసి వ్యవసాయంపైన బడ్జెట్‌లో చర్చ మొదలుపెడదాము .

శ్రీ నోముల నర్సింహయ్య : చిన్న సబ్మిషన్ సార్ . తమరు 304 చర్చ ప్రారంభించే ముందు నా రిక్వెస్ట్ ఏమిటంటే, ముందుగా ఎస్‌సి, ఎస్‌టి కాలనీల విద్యుత్‌కు సంబంధించి ఇచ్చిన రాయితీలపై మంత్రిగారిని ముందుగా 10, 15 నిముషాలు క్లారిఫికేషన్ ఇప్పించితే సరిపోతుంది . అది ఇది కలిపి ఇప్పించితే రెండు ఆబోతుల మధ్య రెండు కాళ్లు విరిగిపోయినట్లు అవుతుంది .

మిస్టర్ స్పీకర్ : మినిస్టరుగారూ, ఎస్‌సి, ఎస్‌టి కాలనీల సబ్జక్టుపై 10 నిముషాలు క్లారిఫికేషన్ పెట్టాలని కోరుతున్నారు . చెబుతారా ?

శ్రీ కె రోశయ్య : సార్, నాకేమీ అభ్యంతరం లేదు . కాకపోతే చిన్న సబ్మిషన్, బడ్జెట్‌పైన ఈ రోజు 7 వ రోజు కూడా ఇంతవరకు చర్చ ప్రారంభింపబడలేదు . అది కూడా గమనంలో పెట్టుకుని మీరు ఎలా నడిపిస్తారో మీరు నడిపించేదానికి ప్రయత్నం చేయండి .

మిస్టర్ స్పీకర్ : ఇక్కడ సీరియస్‌నెస్ ఆఫ్ ది బడ్జెట్ కూడా ఉంది . ఎస్‌సి, ఎస్‌టి, కాలనీల పవర్ విషయం మాట్లాడుతుంటారు కాబట్టి రెండూ క్లబ్ చేసి టేకప్ చేస్తే , మీరు మాట్లాడిన తరువాత మీరు లేవనెత్తిన అంశాలకు మినిస్టరుగారు రిప్లై ఇస్తారు . ఈ 304 లో మాట్లాడే విషయం ఏదైతేఉందో , దాని తరువాత ఎస్‌సి, ఎస్‌టి కాలనీలు ఈ రెండు కలపి అడగండి . మినిస్టరుగారు సమాధానం ఇవ్వడానికి అంగీకరించారు .

శ్రీ నోముల నర్సింహయ్య : స్పీకర్ సార్, మీరు చెప్పినమాట తప్పకుండా శిరసావహిస్తాను . 304కు సంబంధించి రాష్ట్రంలో విద్యుత్ అమలు ఉల్లంఘనకు, విద్యుత్ సమగ్ర పరిస్థితికి, క్రమరహిత సరఫరాకు సంబంధించి శాసనసభ నియమావళిలోని 304 నిబంధన క్రింద శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు ఇతర శాసనసభ్యులు ఇచ్చిన నోటీసుకు సమాధానం అని ఉంది . నా రిక్వెస్ట్ ఏమిటంటే, ఫైనాన్స్ మినిస్టరుగారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు . దానికి సంబంధించి చెబితే క్లారిటీ వస్తుంది . 5 నిముషాలలో ఐపోతుంది . దాని తరువాత ఎలాబరేటెడ్‌గా సబ్జక్టుకు వెళ్లిపోతే ఎంతసేపు చెప్పినా నాకు అభ్యంతరం లేదు .

మిస్టర్ స్పీకర్ : మీరు మాట్లాడేప్పుడు క్లబ్ చేసి అడగండి . ఆ విధంగా టేకప్ చేద్దాము . స్టేట్‌మెంట్ ఇచ్చారు కదా .

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఇదే హౌస్‌లో స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత క్లారిఫికేషన్‌కు అవకాశం ఇవ్వలేదు . ఆ రోజే మేము అడిగాము . అడిగిన తరువాత మంత్రిగారు ఒప్పుకున్నారు . అరగంట ఇస్తామని చెప్పి ఒప్పుకున్న తరువాత, రెండు మూడుసార్లు ప్రయత్నం చేసినా కూడా సమాధానం రాలేదు . ఇప్పుడు కమ్యూనిస్ట్ సోదరులు కూడా ప్రత్యేకించి అడిగారు . అరగంటలో పూర్తి చేయండి . తరువాత 304 కు పోదాము . లేకుండా 304 కు పోతే డైల్యూట్ అవుతుంది . అందుకని అడుగుతున్నాము .

మిస్టర్ స్పీకర్ : ఐ క్లోజ్ ది ఇష్యూ by 11.30.

## 304 నిబంధన క్రింద ప్రస్తావించబడిన అంశముః

### 1. ఎస్.సి., ఎస్.టి. కాలనీల విద్యుత్‌కి సంబంధించి ఇచ్చిన రాయితీల గురించి

(కొనసాగింపు)

శ్రీ నోముల నర్సింహయ్య : స్పీకర్ సర్, మంత్రిగారు ఇచ్చిన సమగ్రమైన వివరణ ఉంది . నేను తమరిద్వారా ఈ వివరణకు సంబంధించి రెండు క్లారిఫికేషన్లు అడుగుతున్నాను . మొదటిది మంత్రిగారు చెప్పిన స్టేట్‌మెంట్ ప్రకారంగా క్లారిటీ వచ్చి, పెనాల్టీ తగ్గించి, అసలు ఎంతయితే ఉందో దాని మొత్తంలో మాత్రమే ఎస్‌సి, ఎస్‌టి లబ్ధిదారునికి చెల్లింపు చేయడానికి చెప్పాము అంటున్నారు . డిస్‌కనెక్ట్ చేసినదానికి కనెక్షన్లు ఇస్తున్నారు, ఆ మేరకు ఎంత డబ్బు చెల్లించినా స్వీకరించడానికి సిద్ధంగా వున్నామని చెప్పారు . దీంట్లో తమరిద్వారా వారిని కోరేది రు 200 కోట్లు అంటున్నారు . ఆ విధమైన అంచనాకు వస్తున్నపుడు ఎస్‌సి, ఎస్‌టికి సంబంధించిన వినియోగదారులకు డిస్‌కనెక్ట్ అయిన తరువాత ఉన్న కనీస డబ్బు రు, 30, 40 ఇది పెద్ద కుప్పగా తయారయింది . నిన్న నేను మా ఎస్ . ఇతో కొన్ని వివరాలు తీసుకున్నాను .

ఆ విధంగా డిస్కస్ చేసినపుడు రు 200 కోట్లకు 30 శాతం కూడా వాళ్లు వినియోగించుకోలేదు . మిగిలింది పెనాల్టీ రూపంగా మనం వసూలుచేస్తున్నాము . రద్దు చేస్తున్నది ఒక భాగం . మినిమం అనేది ఒక పెనాల్టీ . వినియోగం చేసుకోని వాడికి మినిమం ఏయడం ఏమిటి ? వినియోగదారుడు వాడుకోని దానికి మినిమం వేస్తున్నాము . లబ్ధిదారుడు ఎస్సి, ఎస్టి వర్గాలకు చెందినవాడు . వాడుకోలేదు . విద్యుత్ ఖర్చు చేయనిదానికి ఆయనకు ఉన్న దారిద్ర్య పరిస్థితులలో పూర్తిగా రైటాఫ్ చేస్తే మనకు పోయేది లేదు . పవర్ వాడుకోలేదు . నిబంధనల ప్రకారం మనం వేసిన పెనాల్టీ దయచేసి దానిని తీసివేయడానికి ప్రయత్నం చేయండి . ఈ విధంగా చేయడం వలన ప్రభుత్వానికి మంచిపేరు వస్తుంది . ఇది గమనించాలి . గత ప్రభుత్వం అర్థం చేసుకుని అబేయన్స్‌లో పెట్టిందో లేక లేక తాత్కాలికంగా ఆపిందో , సీరియస్‌నెస్ అర్థం చేసుకుంది . రు 11 కోట్లు రైతులకు ఫీజు చేశారు ధన్యవాదాలు . ఎస్సి, ఎస్టిలకు రు 50 నుండి రు . 100 కోట్లు ఇస్తే వాళ్లు కాల్చుకుంది రు 30 కోట్లే . మీరు రద్దు చేసేది పెనాల్టీ మాత్రమే . కాబట్టి ఈ మినిమం దయచేసి రద్దుచేసి వాళ్లను రక్షించండి . ఇప్పటికే వాళ్ల జీవితాలు అంధకారంలో ఉన్నాయి . కృత్రిమంగా వేసిన ఈ భారం తీసివేయండి . మరొకసారి వారి జీవితాలు అంధకారం చేయవద్దని కోరుతున్నాను .

శ్రీ కె సుబ్బారాయుడు (నర్సాపురం) : అధ్యక్షా, ముఖ్యంగా ఎస్సి, ఎస్టి సర్వీసెస్ ఏదైతే ఉన్నాయో, మనకు రాష్ట్రంలో డ్రౌట్ రావడం వలన ఎస్సి, ఎస్టిలకు సంబంధించి అడగడం జరిగింది . ఆనాడు ఉన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఉన్న ఎరియర్స్ రద్దుచేయాలని ఆనాటి ప్రభుత్వాన్ని కోరారు . మేము అధికారంలో ఉండగా పూర్తిగా సహకరించాము . ఆ విధంగా అడిగినప్పుడు దాని గురించి ట్రాన్స్‌కో, ఎపిఆర్‌సిని క్లారిఫికేషన్ అడిగినపుడు 7 . 11 .2003 నాడు ఎపిఆర్‌సి కూడా పర్మిషన్ ఇవ్వడం జరిగింది . దానిపై 25 . 11 . 2003 న ఎస్సి, ఎస్టి సర్వీసులు ఏదైతే వున్నాయో వాటిని వెంటనే రీ కనెక్ట్ చేయాలని ఆదేశాలు ఇవ్వగా వెంటనే వాటిని అమలుచేయడం జరిగింది . ముఖ్యంగా కాంగ్రెస్‌ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి ప్రత్యేకించి ఎస్సి, ఎస్టి కుటుంబాలకు ఉన్న సర్వీసులు లైన్‌లో వున్నాయి . అందరూ డొమెస్టిక్ సర్వీసులు ఉపయోగించుకుంటున్నారు . కాంగ్రెస్‌పార్టీ నాయకులు కూడా చెప్పింది, గౌరవ డా వైఎస్ రాజశేఖర రెడ్డిగారు అప్పుడు అపోజిషన్ లీడర్‌గా ఉండి రాష్ట్రమంతా తిరిగి ఎస్సి, ఎస్టి, స్వల్పాదాయ వర్గాలకు ఉచితకరంటు తమపార్టీ వస్తే ఇస్తామని చెప్పారు . అప్పుడు ఎస్సి, ఎస్‌లు ఏమనుకున్నారంటే తెలుగుదేశం ప్రభుత్వం ఎరియర్స్ రద్దు చేసింది, కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం వస్తే శాశ్వతంగా బిల్ కట్టవలసిన అవసరలేదనే ఆలోచన కలుగజేయడం జరిగింది . నేను చెప్పేది 4 . 3 . 2005న గౌరవ ఆర్థిక మంత్రి రోశయ్యగారు ముఖ్యమంత్రిగారి తరపున స్టేట్‌మెంట్ ఇచ్చారు . ఆ రోజు ఎస్సి, ఎస్టి కనెక్షన్లు ఎందుకు కట్ చేశారు ? బకాయిల గురించి కట్ చేశారు . రు 200 కోట్ల బకాయిలు ఎస్సి ఎస్టి సోదరులకు రద్దు చేసిందుకు నేను కొన్ని క్లారిఫికేషన్లు గౌరవ మంత్రిగారిని మీద్వారా అడగదలచుకున్నాను . ప్రతి నెల ఎపి ట్రాన్స్‌కో వైట్‌పేపర్ బయటకు ఇస్తుంటారు . ఆ వైట్ పేపర్లో ఇచ్చిన సమాచారం మేరకు ఈ రోజు రమారమి రు 3296 కోట్ల 74 లక్షలు బకాయి ఉంది . హెచ్ టి బకాయి రు 7008 కోట్లయితే, ఎల్‌టి బకాయి రు 2485 కోట్లు ఆ విధంగా ఇంత హెచ్చుమొత్తం ఎల్‌టి, హెచ్‌టి బకాయి రు 3296 కోట్లు ఉంటే, ఎస్సి, ఎస్టి బకాయిలు రు 202 కోట్లు ఉన్నాయి . రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సి ఎస్టిలకు మీరు ఇచ్చిన కానుక వాళ్లకు ఉన్న గృహసర్వీసులు తొలగించి అంధకారంలో ముంచడమేనా అని గౌరవ ఆర్థికమంత్రి రోశయ్యగారిని అడుగుతున్నాను . ఈ రు 3296 కోట్లలో రు 1300 కోట్లు వ్యవసాయ బకాయిలు రద్దుచేశామని చెప్పారు . మీరు రద్దుచేశారా ? ఇప్పుడు ఉన్న బకాయి రు 3296 కోట్ల 74 లక్షలలో మీరు వ్యవసాయ బకాయి రద్దు చేసింది రు 1300 కోట్లు లేక రు 1200 కోట్లు ఈ వైట్ పేపర్లో చూపించారా అని అడుగుతున్నాను .

ఉ.11.10

నేను కోరేది, ఇన్ని విధాలుగా రు.3,200 కోట్లు బకాయిలు వుంటే మిగిలిన సర్వీసెస్ అన్నీ లైన్‌లో వున్నాయి. కేవలం మన ఎస్.సి./ఎస్.టి. సోదరులు ఏమి చేసారు ? వారు నూటికి నూరు శాతం మీకు సహకరించినందుకే మీరు వారి సర్వీసు కనెక్షన్లను రద్దు చేసారా అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఈ రోజున సెక్రటేరియట్‌కు విద్యుత్ బకాయిలు వున్నాయా లేదా ? మినిస్టర్స్ క్వార్టర్స్‌కు విద్యుత్ బకాయిలు వున్నాయా లేదా ? ఎం.ఎల్.ఎ. క్వార్టర్స్‌కు విద్యుత్ బకాయిలు వున్నాయా లేదా ? బడా నాయకులకు విద్యుత్ బకాయిలు వున్నాయా లేదా ? బడా వ్యాపారులకు విద్యుత్ బకాయిలు వున్నాయా లేదా ? కలెక్టరేట్లకు విద్యుత్ బకాయిలు వున్నాయా లేదా ? అట్లాగే పోలీసు శాఖలో ఎస్.పి. కార్యాలయాలు, డి.ఐ.జి. ఆఫీసులు, ఐ.జి. ఆఫీసులకు విద్యుత్ బకాయిలు వున్నాయా లేదా ? అని నేను అడుగుతున్నాను.

ఇన్ని బకాయిలు ఈ రాష్ట్రంలో వుండగా, ఎస్.సి./ఎస్.టి. సోదరుల కనెక్షన్లు మాత్రమే ఎందుకు రద్దు చేసారనేది మా ప్రశ్న. ఆ రోజున మీరు అధికారంలోకి రాక ముందు రాజశేఖర రెడ్డి గారు చెప్పారు, ప్రతి స్లమ్‌లోనూ మేము ఉచిత విద్యుత్ ఇస్తామని అన్నారు. అదే విధంగా బడుగు, బలహీన వర్గాల వారికి ఉచిత విద్యుత్ ఇస్తామని అన్నారు. డిపార్ట్‌మెంట్ వారు కరెంట్ బిల్ ఇస్తే, బిల్‌ను చింపి ముఖాన కొట్టమని చెప్పారా లేదా ? ఇక సింగిల్ బల్బ్ గురించి చెప్పారు. సింగిల్ బల్బ్ ఎవరికి వచ్చిందనేది నేను బయట చెప్పాను, ఈ హౌజ్‌లో చెబితే బాగుండదని నేను చెప్పడం లేదు. ఈ రోజు చివరికి ఏమి చేసారు ? 18 లక్షల ఎస్.సి., ఎస్.టి. కుటుంబాలున్నాయి. ఈ రోజున వారికి సర్వీస్ కనెక్షన్లు రద్దు చేయడం వల్ల ఒక కుటుంబంలో ఒక భార్యా, భర్తా, నలుగురు పిల్లలు చొప్పున మొత్తం ఆరు మంది సభ్యులు వున్నారనుకుంటే, మొత్తం 18 లక్షల కుటుంబాలలోనూ 1.08 కోట్ల మంది బ్రతుకులను అంధకారంలోకి నెట్టిన ఘనత డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో వున్న ఈ ప్రభుత్వానికే దక్కిందని తెలియజేస్తున్నాను.

మీరు ఎస్.సి., ఎస్.టి.లకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి, దానిని నెరవేర్చాలి. చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వంలో మేము ఇచ్చిన వెసులుబాటును రద్దు చేసే హక్కు ఈ ప్రభుత్వానికి ఏ విధంగా వచ్చిందని నేను అడుగుతున్నాను. మీరు ఎస్.సి., ఎస్.టి.లకు రద్దు చేసిన విద్యుత్ సర్వీస్ కనెక్షన్లను మళ్లీ పునరుద్ధరించి, ఎట్టి పరిస్థితులలోనూ ఒక్క కనెక్షన్ కూడా రద్దు చేయకుండా కొనసాగించాలని ఈ ప్రభుత్వాన్ని నేను డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ పి.వెంకట రెడ్డి : అధ్యక్షా, ఎస్.సి., ఎస్.టి. కన్‌జూమర్స్‌కు సర్ ఛార్జీని రద్దు చేసి, బకాయిలను వాయిదాల పద్ధతిలో కట్టేందుకు ఈ ప్రభుత్వం అంగీకరించింది. అయినప్పటికీ ఈ సమస్య మన ముందు భవిష్యత్తులో వుంటుంది. అందువల్ల మా పార్టీ తరపున కోరేది, ఎస్.సి., ఎస్.టి.లందరికీ విద్యుత్ బకాయిలు రద్దు చేస్తే, ఎటువంటి ఇబ్బందీ వుండదు. లేనట్లయితే, ఈ దళితులు ఎవరూ బిల్లులు కట్టరు, మళ్లీ ప్రభుత్వం డిస్-కనెక్షన్‌కు ఆదేశాలు ఇస్తుంది, మళ్లీ ఘర్షణ ఏర్పడుతుంది. అందువల్ల ఎస్.సి., ఎస్.టి.ల బకాయిలను రద్దు చేయడమే సమంజసంగా వుంటుందని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి కె. ప్రభావతమ్మ : అధ్యక్షా, ఎస్.సి., ఎస్.టి. కాలనీస్ గురించి రెండు మాటలు మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకు రాదలచాను, మంత్రి గారు సానుకూలంగా స్పందించాలి. పల్లెలలో వున్న ఎస్.సి., ఎస్.టి. కాలనీస్‌కు విజిలెన్స్ వారు వెళ్లి రెయిడ్ చేసి, వారికి నోటీసులను సెర్వ్ చేస్తున్నారు. నోటీసులను ఇవ్వడమే కాకుండా వారిపై పోలీసులు కేసులు కూడా పెడుతున్నారు. ఇది చాలా దారుణం, విచారకరం. గత ప్రభుత్వ హయాంలో ఆ విధంగా జరిగి వుండవచ్చు కాని ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇటువంటివి జరగడమనేది చాలా విచారకరం. మీటర్లు పెడతామని అంటున్నారు. మీటర్లు పెట్టవచ్చు, పెట్టవద్దని నేను అనను. ఎందుకంటే గౌరవ చెన్నారెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్నపుడు I happened to be a Member of this House. ఇంటింటికీ దీపమని ఒక పథకం పెట్టారు. ఆ రోజులు వేరు, ఈ రోజులు వేరు, అందరికీ అన్ని సౌకర్యాలూ అవసరం. ఆ సౌకర్యాలకు అనుగుణంగా వారు మార్పు చేసుకున్నారు. మీరు మీటర్లు పెట్టండి, మీటర్లు పెట్టిన తరువాత,

మనం ఇచ్చే సబ్సిడీ పోను మిగిలిన డబ్బు కట్టమని అడగవచ్చు. కాని ఇపుడు వున్న బకాయిలను దయచేసి రద్దు చేయమని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇక్కడ ఒక చిన్న మాట చెప్పవలసిన అవసరం నాకుంది. రైతాంగానికి బకాయిలు మాఫీ చేసాము. మరి వీరికి కూడా ఈ బకాయిలు మాఫీ చేస్తే మంచిదని ఇనా భావన. ఇక రాష్ట్రంలో దాదాపు 2 లక్షల పై చిలుకు కేసులు వున్నాయి. అవి విత్‌డ్రా చేయడానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలి. మాల్ ప్రాక్టీసెస్‌ను కంట్రోల్ చేయాలని గతంలో ఒక స్పెషల్ ఆర్డినెన్స్ తీసుకొచ్చారు. Amending the Electricity Law as Indian Electricity A.P. Amendment Ordinance. సెప్టెంబరు 2000 సంవత్సరంలో ప్రొమల్‌గేట్ చేసి, దానిని యాక్ట్ చేసారు. And made it effective from 1-7-2000.

ఈ ఎనాక్ట్‌మెంట్ నేపధ్యంలో 2,56,039 కేసులు బుక్ అయ్యాయి. ఇవన్నీ గత ప్రభుత్వ హయాంలో, 2004 వరకూ బుక్ చేసినవి. అందులో 5,914 మందిని అరెస్ట్ చేసారు. అరెస్ట్ చేసి, రు.48.22 కోట్లు రియలైజ్ చేసారు. అట్లాగే పీనల్ అసెస్‌మెంట్ పేరుతో రు.127.66 కోట్లను వసూలు చేసారు. అట్లాగే, Rs.35 to Rs.36 crores collected during the above period as compounding for first offence against 1,94,481 cases. ఎవరి మీద చేస్తున్నాము మనమిదంతా ? కేవలం పేద, బడుగు, బలహీన వర్గాల మీద చేసాము. అంత చేయవలసిన అవసరం వుందా ? దయచేసి నేను ప్రభుత్వాన్ని రెండే రెండు పాయింట్స్ మీద కోరదలచుకున్నాను. (1) పోలీసు కేసులన్నీ విత్‌డ్రా చేయాలి, (2) ఎస్.సి., ఎస్.టి.ల విద్యుత్ బకాయిలను మాఫీ చేయాలి. సర్ ఛార్జ్ మాత్రమే కాదు, టోటల్‌గా మాఫీ చేసి, మీటర్లు పెట్టి, మీరు ఇచ్చే సబ్సిడీ ఇచ్చి, మిగతా మొత్తాన్ని వసూలు చేసుకునే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. దీని మీద తప్పకుండా మంత్రిగారు సానుకూలంగా స్పందించాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్.రామలింగారెడ్డి (దొమ్మాట) ః అధ్యక్షా, ముఖ్యంగా మన తెలంగాణా ప్రాంతంలో దళిత వాడలు దుమ్ము కొట్టుకొని పోతున్నాయి. బ్రతుకు తెరువు లేక, కాలనీలలో త్రాగడానికి నీరు లేక, తినడానికి తిండి లేక, చేయడానికి పని లేక వారు వలసలు పోతున్నారు. వలసల నుంచి తమ సొంత గ్రామాలకు వస్తే, వచ్చిన వెంటనే విజిలెన్స్ అరెస్ట్‌లు, వారంట్లు సిద్ధంగా వుంటున్నాయి. దళిత వాడలలో దళితుల మీద బనాయించిన కరెంట్ కేసులను వెంటనే రద్దు చేయాలి.

వారు వలసలకు పోయిన సందర్భంలో గుడిశలు చెదలు పట్టి పోయినా, కరెంట్ బిల్స్ వేలకు వేలు వస్తూనే వున్నాయి. అందువల్ల ఎస్.సి., ఎస్.టి. కాలనీలలో కరెంట్ బకాయిలను పూర్తిగా రద్దు చేయాలి. హసన్ పర్తి మండలంలోని జాగీర్ తాండా, బలరాం తాండాలలో విజిలెన్స్ అధికారులు దాడి చేసి, 50, 60 మంది గిరిజనుల మీద అక్రమ కేసులను బనాయించారు. అక్కడకీ మన శాసన సభ్యులు సత్యనారాయణ రెడ్డి గారు వరంగల్ ఎస్.ఇ.ని కలిసినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. ఆ విషయంలో ప్రభుత్వం స్పష్టమైన హామీని ఇచ్చి, ఆ తాండాలలో వున్న గిరిజనుల మీద బనాయించిన కేసులను రద్దు చేయాలని కోరుతున్నాను.

ఎస్.సి., ఎస్.టి. కాలనీలతోపాటు బీడీ కార్మికులు, వెనుకబడిన తరగతుల వారు చాలా దయనీయమైన పరిస్థితులలో వున్నారు. వారి కరెంట్ బిల్స్ కూడా మాఫీ చేసే విధంగా ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి.శశిధర్ రెడ్డి ః అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా వున్న ఎస్.సి., ఎస్.టి. లకు సంబంధించిన కాలనీలతోపాటుగా బలహీన వర్గాల గృహ నిర్మాణానికి సంబంధించిన కరెంట్‌ను, డొమెస్టిక్ వినియోగానికి సంబంధించిన పాత బకాయిలను రద్దు చేయడమే కాకుండా సోదర మిత్రులు ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతూ వాయిదాల పద్ధతిన కట్టించమని అంటున్నారు.

వాయిదాల పద్ధతిలో కాదు. పూర్తిగా రద్దు పరచి ఎస్.సి., ఎస్.టి.,లకు సంబంధించి బలహీనవర్గాలవారికి సంబంధించి అందరిని కాపాడాలని కోరుతున్నాను. గత నాలుగైదు సంవత్సరాలుగా అందరికి తెలిసినదే. రాష్ట్రంలో కరువు తీవ్రంగా విలయతాండవం చేస్తోంది. అటువంటి తరుణంలో వీరందరి మీద ముఖ్యంగా ఎస్.సి., ఎస్.టి బకాయిల పేరుతో పోలీసు కేసులు పెట్టడం, హింసించడం ఏ మాత్రమూ సమంజసం కాదు. ఎస్.సి., ఎస్.టి, బలహీనవర్గాలవారికి బకాయిలు రద్దు చేసి రాబోయే కాలంలో వారికి డొమెస్టిక్ పర్పస్‌కి వారి గృహాలకుగాను ఉచిత కరెంటు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీమతి డి.కె. అరుణ (గద్వాల): రాష్ట్ర వ్యాప్తంగా దళితవాడలకు, లంబాడా తండాలకు ఉన్న బకాయిల మీద కేసులు పెట్టడం, వారు సర్‌ఛార్జీలు కట్టకపోతే కేసులు పెట్టడం, డిస్‌కనెక్ట్ చేయడం జరుగుతోంది. సర్‌ఛార్జీలు రద్దుచేసి పాత బకాయిలు ఇన్‌స్టాల్‌మెంట్స్ ద్వారా కట్టించాలని చెప్పడం జరిగింది. వీరంతా కూడా చాలా బీదవారు. వీరు బిల్లులు కూడా చెల్లించే స్థితిలో లేరు. పాత బకాయిలు రద్దు చేయాలనీ, దళిత వాడలకు, లంబాడా తండాలకు ఉచిత కరెంటు ఇవ్వాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎల్. రాజారావు (పాడేరు): రైతులు ఆర్థిక ఇబ్బందులలో ఉండడం, ప్రభుత్వం గమనించి ఒక ప్యాకేజ్ ద్వారా రు.1,300 కోట్లు కరెంటు బకాయిలను మాఫీ చేసింది. ప్రస్తుతం వ్యవసాయం చేయడానికి ఉచితంగా, విద్యుత్ సరఫరా చేసింది. దీని మూలంగా, ఈ ప్యాకేజీలవలన తెల్ల రేషన్ కార్డులు కలిగిన వారికి ఎస్.సి., ఎస్.టి., బి.సివారికి ఏ విధంగానూ ఉపయోగం లేదు. ఎస్.సి. , ఎస్.టి., బి.సి మొదలైనవారికి గృహ అవసరాలకుగాను తెల్లకార్డులున్నవారికి ఉచిత విద్యుత్‌ను సరఫరా చేయాలని తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ తెల్ల రేషన్ కార్డులున్నవారి కుటుంబాలలో టి.వీలు, కరెంటు ఇస్త్రీ పెట్టెలు, ఫ్రిడ్జ్, కరెంట్ స్టౌ మొదలైనవి లేవు. భూములున్న రైతులకు రు.1,300 కోట్లు కరెంటు బకాయిలు మాఫీ చేసినప్పుడు, ఎస్.సి., ఎస్.టి.,మొదలైనవారికి గృహ అవసరాలకు కరెంటు బకాయిలు మాఫీ చేయడం న్యాయం, ధర్మం. దీనిని దృష్టిలో పెట్టుకొని దళిత రైతులకు, మిగతా రైతులకు వ్యవసాయం చేయడానికి ఉచిత విద్యుత్ సరఫరా చేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందో, రు.1,300 కోట్లు మాఫీ చేసిందో, అదే విధంగా ఇప్పుడున్న ఎస్.సి., ఎస్.టి, వాడలకు కరెంటు బకాయిలు మాఫీ చేసి వారి గృహ అవసరాలకు సరిపడా ఉచిత కరెంటు సరఫరా చేయాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డి (హిమాయత్‌నగర్): ఈనాడు ఆధునిక యుగంలో మనం ఒక వైపు ప్రయాణం చేస్తున్నప్పుడు, నిజంగా ఎస్.సి,ఎస్.టిలకు సంబంధించి సోదరులు అనేక రకాలుగా వెనకబడి ఉన్నారు. వారు దారిద్ర్యరేఖకు దిగువన జీవనం కొనసాగిస్తున్నారు. రైతులను చూసినప్పుడు వారికి ఉచిత విద్యుత్‌ఇస్తున్నాము. ఎస్.సిలు ఎక్కువగా ఉన్న రైతు కూలీల విషయంలో కూడా ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. సోషల్ రెస్పాన్సిబిలిటి మన మీద ఉంది కాబట్టి, ఈ ఎస్.సి., ఎస్.టి కాలనీలకు సంబంధించిన సోదరులకు ఉచిత విద్యుత్ ఇవ్వాలి. ఆ అవసరం ఉంది. ఎన్నికల ముందు 15 యూనిట్లు వాడే గుడిసెకో బల్బు పేరుతో ప్రజలకు ఉచిత విద్యుత్‌అని అన్నారు. ఈ రోజు ఎలా ఉందంటే, కొండ నాలుకకి మందు వేస్తే, ఉన్న నాలుక ఊడినట్లుంది. ఉచిత విద్యుత్ పోయింది. గత ప్రభుత్వం కొనసాగించిన విధానం, గత ప్రభుత్వం స్టాటస్‌కో మెయిన్‌టైన్ చేసింది. అది తీసివేసి డిస్‌కనెక్ట్ చేస్తామని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఇది మంచిది కాదు. ఎస్.సి., ఎస్.టి అందరికి ఉచిత విద్యుత్ ఇవ్వాలనీ, పాత బకాయిలను రద్దు చేయాలని కనెక్షన్స్ అన్నీ కూడా రెస్టోర్ చేయాలనీ, భారతీయ జనతాపార్టీ ద్వారా ప్రభుత్వానికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య: నేను నోముల నర్సింహయ్యగారి, మరొకొందరి సభ్యుల డిమాండ్‌ని అర్థం చేసుకున్నాను. అందరూ కూడా ఎస్.సి., ఎస్.టి కాలనీస్‌పైన ఒక ప్రత్యేకమైన శ్రద్ధ చూపించి బకాయిలను రద్దు చేయాలన్నారు. సుబ్బారాయుడిగారి ఉపన్యాసం విన్నాను. వారు క్లారిఫికేషన్ అడుగుతారేమోననుకున్నాను. అవకాశం ఉందికదాఅని వారు చెప్పిన ఉపన్యాసం విన్నాను. ముఖ్యంగా, గౌరవ సుబ్బారాయుడుగారిని దృష్టిలో పెట్టుకొని చెబుతున్న మాట. వారికి ఇంతటి అనురాగం, ప్రేమ ఉంటే, ఆ ప్రభుత్వం 7.11.03న ఛైర్మన్, యం.డి., ట్రాన్స్‌కోకి ప్రభుత్వం ఉత్తరం వ్రాసింది. A large number of representations are received by the Government from the poor SC, ST Consumers expressing difficulty in making payments of CC charges arrears. After careful examination and keeping in view the prevailing drought condition in the State, it is decided by the Government for re-connection of all the domestic services under disconnection in SC, ST Colonies and tribal hamlets pending collection of the arrears. The reconnected consumers.ఈ మాట వినాలి, the reconnected consumers shall pay the current consumption charges regularly from November, 2003 onwards. నేను అడిగేదేమంటే, ఈ రోజు ప్రేమ ఆ రోజు ఎందుకు కలెక్ట్ చేయమని చెప్పారు.

డా. ఎన్. జనార్ధనరెడ్డి (నాగర్‌కర్నూల్): మిస్‌లేడ్ చేస్తున్నారు...

( అంతరాయం )

శ్రీ కె. రోశయ్య: కొంత మంది జన్మతహా మిస్‌లీడ్ చేయడంతోనే పుడతారు. అందరికి మిస్‌లీడ్ చేయడం సాధ్యం కాదు. ఈ ఉత్తరం వారు పాలకపక్షంలో ఉన్నప్పుడు వ్రాసింది కాదని రుజువు చేస్తే, ఏ శిక్షకయినా తయారుగా ఉన్నాను. ఏదైనా ఫాల్స్ డాక్యుమెంట్ చదివితే అప్పుడు మిస్‌లీడ్ అయిందని అంటారు. వారు వ్రాసినదే అక్షరం అక్షరం, ముక్కీ టు ముక్కీ చదివితే మిస్‌లీడ్‌అనే మాట అనడం న్యాయమా? ఇప్పుడే సోదరీమణి ప్రభావతమ్మగారు చెప్పారు. 2000 సంవత్సరంలో ఒక ఆర్డినెన్స్ జారీ చేసి వారు చట్టం చేశారు. ఎందుకు తీసుకువచ్చారని అడుగుతున్నాను. వారికి ప్రేమ, అనురాగం ఉంటే ఇంత కఠినమైన నిబంధనలతో చట్టం చేసి రాష్ట్రం మొత్తం మీద దాదాపు అంకెలు డిఫరెంట్ కావచ్చు కానీ రెండు లక్షల మందిని హెరాస్ చేయడం జరిగింది. కేసులు పెట్టడం జరిగింది. గతంలో విద్యుత్ బకాయిలను చెల్లించకుండా ఉంటే, నేరం, శిక్షార్హులుఅని పెద్ద పెద్ద వాల్ పోస్టర్లు వేసి అందులో సంకెళ్లు వేసినట్లుగా, జైలులో పెట్టినట్లుగా పెట్టి రాష్ట్రం అంతటా వాల్ పోస్టర్లు పెట్టారా, లేదా? మేము మానవతా దృక్పధంతో ఉన్నవారం కాబట్టి అది ప్రక్కన పెట్టాము. అటువంటి హెరాస్‌మెంట్ కొనసాగించడం లేదు. ఏపిఇఆర్‌సి ఉంది., వారికీ తెలుసు. వారు పరిపాలన చేశారు. వారికి అనుభవం ఉంది. ఏపిఇఆర్‌సి అరియర్స్‌ని వసూలు చేయడానికి అనుమతి ఇచ్చింది. వారు కూడా అనుమతికి వ్రాసారు. సర్‌ఛార్జ్ రు.22.13 కోట్లు రద్దు చేయడం జరిగింది. దానికి ఏపిఇఆర్‌ఎల్., పర్మిషన్ అడుగుతున్నాము. సర్‌ఛార్జ్ ప్రభుత్వం పే చేయడానికి ఏపిఇఆర్‌ఎల్., అనుమతి కావాలి . ఇది మిత్రులందరూ మాట్లాడారు. రు.1180 కోట్ల వరకూ రైతాంగానికి బకాయిలు రద్దు చేశారు. అలాంటప్పుడు, ఎస్‌సి., ఎస్‌టి కాలనీలలో సర్‌ఛార్జ్‌తో కలిపితే రు.202.64 కోట్లు మాత్రమే కదా.

ఉ.11.30

ఈ మొత్తం రద్దు చేయాలన్నారు. నాకు కూడా సానుభూతి ఉంది. రైతుల బకాయిలు ముందుగా రద్దు చేశారు. తరువాత ఎస్.సి. ఎస్.టి.లకు, అటు పిమ్మట చేనేత వర్గాలకు మాఫీ చేయండని చెప్పారు. కొంత మంది సభ్యులు మాట్లాడుతూ, డొమెస్టిక్ అవసరాల నిమిత్తం, ఏ ఒక్కరికీ ఛార్జీ లేకుండా చేస్తే బాగుంటుదని అన్నారు. రకరకాల వాదనలు ఉన్నాయి. వాటన్నిటిని అకామడేట్ చేయాలంటే ఆర్థిక పరిస్థితి అనుమతించాలి. రెండవది, ఎ.పి.ఇ.ఆర్.సి. అనుమతి కూడా కావాలి. మేము చెప్పేదేమంటే, మొన్న మేమిచ్చిన స్టేట్‌మెంట్‌లో 'ఇటీవల డిస్‌కనెక్ట్ చేసినటువంటి వారికి కనెక్షన్స్ ఇవ్వమని, పాత బకాయిలు ఏవైతే ఉన్నాయో వాటిపై సర్‌ఛార్జీ తీసివేయమని, పాత బకాయిలను 24 ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో చెల్లించమని చెప్పాము. అటువంటి సదుపాలు కల్పించి, ప్రస్తుతం నడిపించడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఒక బల్బు ఉన్నవారి ఉచితంగా విద్యుత్ ఇస్తామని చెప్పి, ఇవ్వడంలేదని వారు అన్నారు. బహుశా, అది వారు అర్థం చేసుకోవడంలో ఉన్న వ్యత్యాసం తప్ప మరొకటి కాదు.

డా. ఎన్.జనార్ధనరెడ్డి :- చాలా స్వీట్‌గా చెపుతున్నారు. వినసొంపుగా ఉంది.

శ్రీ కె.రోశయ్య :- మా సంభాషణ సొంపుగా ఉందో లేదో కానీ, మీ హావ భావాలు, మీ నడక, మీ భాష , సభలో మీ వ్యవహారం జనరంజకంగా ఉందని ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజలందరూ శ్లాఘనీయంగా ఉందని అనుకొంటున్నారు.

(అంతరాయం)

గేటు దగ్గరకు రాగానే, 'అమ్మతోడు, ఈ సభను ఈ రోజు నడవనివ్వను అంటూ లోపలికి వస్తాడు' ఈ పెద్ద మనిషి. నా ప్రసంగం బాగుందిట. కొంచెం ఓపిక పట్టండి. మీరు మాట్లాడేటప్పుడు నేను ఓపికతో విన్నాను. ఇప్పుడెందుకు ఈ విధంగా మాట్లాడుతున్నారు. రన్నింగ్ కామెంటరీ చేయడం మీకు గౌరవమా? మర్యాదా? చెప్పండి. మీరు మాట్లాడతానంటే, నేను స్పీకర్ గారి పర్మిషన్ తీసుకొని మాట్లాడమని, అప్పుడు సమాధానం చెపుతానని అన్నాను. మీరు నవ్వుతూ ఎప్పుడో ఒక మాట నన్ను అన్నా, నేను మిమ్మల్ని అన్నా అది వేరు. సీరియస్‌గా మాట్లాడుతుంటే ఈ విధంగా మీరు మాట్లాడితే ఎట్లా?

ప్రస్తుత పరిస్థితి ఏమంటే, పాత బకాయిలను 24 వాయిదాల్లో కట్టమన్నాము. బిల్స్‌ని వారు నవంబరు 2003 నుండి చెల్లించాలన్నా, నెలవారిగా చెల్లించాలని చెప్పినా, మేము మార్చి, దానిని వదిలిపెట్టి, నవంబరు నుండి ఎందుకు చెల్లించడం లేదని, శిక్ష వేస్తామని అనకుండా రాబోయే బిల్లులను సక్రమంగా చెల్లించమని చెప్పాము. సభ్యుల ఆలోచన, సభ్యుల ఆవేదన అర్థం చేసుకొంటాను. దీనికి అనేకమైన కనెక్టెడ్ ఇష్యూలు ఉన్నాయి. ఎస్.సి. ఎస్.టి. లంటే సానుభూతి లేదని అనుకోవద్దు. ప్రభుత్వానికి సంపూర్ణమైన సానుభూతి ఉంది. ఉన్న పరిస్థితుల్లో చేయగల్గిన సదుపాయాలు కల్పిస్తున్నాము. మీరూ ఆలోచించండి. వెసలుబాటు ఉండి, ఆర్థికంగా ఉండి, ఇతరత్రా అనేక సదుపాయాలను కల్పించడంలో వెనుకంజ వేయడం లేదని తెలియజేస్తున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ (మేడ్చల్):- అధ్యక్షా, ఇది లక్షలాది మందికి సంబంధించిన సమస్య. ఇందులో ఉన్న టెక్నికాలిటీస్‌లోకి వెళ్ల వద్దని రోశయ్య గార్ని రిక్వెస్ట్ చేస్తున్నాను. క్యాబినెట్ రిజొల్యూషన్ ఉంది. దాంట్లో వీటిని మాఫీ చేశామని, మేము ఆనాడు చెపితే, కనుక్కొని వచ్చి ఇక్కడ చెపుతానని రోశయ్య గారు చెప్పారు. ఈ విషయమై ఆయన క్లారిఫికేషన్ ఇవ్వాలి. ఈ రోజు రైతాంగానికి రూ.1200కోట్లు మాఫీ చేశారు. సమాజంలో అట్టడుగు వర్గాల వారైన ఎస్.సి. ఎస్.టి.లే అసలైన , నిజమైన అన్నదాతలు. దుక్కి దున్ని, మట్టిలో పుట్టి మట్టిలో పెరిగి, నారు పోసి, నీరు పోసి పొలాల్లో పనిచేసేది వీరే. ఇటువంటి అన్నదాతలకు సంబంధించిన బిల్స్‌ని మాఫీ చేసే విషయంలో ఈ విధమైన కఠిన వైఖరి చేపట్టడమన్నది, ఈ ప్రభుత్వానికి మంచిది కాదని తెలియజేస్తున్నాను. మీరు ఎప్పుడు బకాయిలు మాఫీ చేస్తారా అని ఈ నిరుపేదలు ఆశతో చూస్తున్నారు. వీరి బిల్స్‌ని ఖచ్చితంగా మాఫీ చేయాలని డిమాండ్ చేస్తున్నాను. తండాల్లో విద్యుత్ కనెక్షన్స్ కట్ చేయబడి ఉన్నాయి. వీటిని వెంటనే రెస్టోర్ చేయాలి. నిజమైన అన్నదాతలైన వీరికి ఖచ్చితంగా బిల్లులను మాఫీ చేయాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, మీరు చెపుతున్న రూ.170కోట్లు వారు వినియోగించుకొన్న విద్యుత్‌కి సంబంధించింది కాదు. ఈ విషయంలో మీరు థరోగా యింక్వైరీ చేయించండి. విద్యుత్ వినియోగదారులతో నేను యింక్వైరీ చేయించాను. వారు విద్యుత్ కనెక్షన్ డిస్ కనెక్ట్ చేసిన తరువాత వేసిన కనీస బిల్ మొత్తం కలిపి రూ.170కోట్ల వరకు ఉంది. కరెంట్ వినియోగించుకొన్నందుకు బిల్ చెల్లించమంటే బాగుంటుంది, కానీ వారు విద్యుత్‌ని వాడుకోలేదు. మినిమం బిల్, పెనాల్టి తీసి వేస్తూ, రూ. 170 కోట్లుగా మీరుచెపుతున్నారు. తాగేవాడు కడతాడు తాళ్ల పన్ను అన్నట్లు, వీరు విద్యుత్‌ని వాడుకోలేదు. కాబట్టి, ఈ విధంగా మీరు ఆలోచించండి. ఎ.పి.ఇ.ఆర్.సి. తదితర ఇబ్బందులు ఉన్నాయని మీరు చెపుతున్నారు. వారు

వాడుకొన్న విద్యుత్ కోసం కాదు. మీరు ఎన్నికల్లో ఇచ్చిన ప్రామిస్ ఉంది. ఇదేమి ఉన్నా మీరు తీసివేయ వచ్చు. నెలకి 30 కేసులు మండలాల వారిగా పెట్టమని మీరు విజిలెన్స్ వారికి చెపుతున్నారు. గత ప్రభుత్వం జైళ్లలో పెట్టిందని మీరు చెపుతున్నారు. ఇప్పుడు మీరు పెట్టే కేసులతో జైళ్లకు వెళ్లరా? ఈ విషయాలను అర్ధం చేసుకోండి. మీరు కేసులు ఏవైతే పెడుతున్నారో అవి పెట్టకుండా చూసుకోండి. పెట్టిన రెండు లక్షల కేసులను ఇప్పటికే రికార్డుల నుండి తొలగించాల్సి ఉంది. మీరు ఏదైనా చేయండి. ఎట్టి పరిస్థితుల్లోనైనా రద్దు చేయండి.

శ్రీ కె.రోశయ్య :- అధ్యక్షా, గౌరవనీయులైన దేవేందర్‌గౌడ్ గారు క్యాబినెట్ రెజొల్యూషన్ ఉందని అన్నారు. అది కరెక్టు కాదు. మీ లెటర్ చూడండి. ముఖ్యమంత్రి గారి లెవల్లో రెవ్యూ మీటింగ్ పెట్టుకొని ఒక నిర్ణయం తీసుకొని, ఆ నిర్ణయానికి అనుగుణంగా, ఈ రకమైన ఆర్డర్ పంపించడం జరిగింది. అది క్యాబినెట్ రిజొల్యూషన్ కాదని నేను చెకప్ చేసే చెపుతున్నాను. మీ లెటర్‌లో చెప్పింది అసలు రద్దు కాదు, Postponement of collection of arrears తప్ప రద్దు అన్నది లేనే లేదు. నర్సింహయ్య గారు రెండు రిలవెంట్ పాయింట్స్ చెప్పారు. ఒకటి, కేసుల గురించి చెప్పారు. ఈ కేసుల విషయం ఫ్రెష్‌గా చూస్తాను.

ఉ.11.40

హరాజ్‌మెంట్ ఎన్ని కేసులు పెట్టారు? లేకపోతే వేరే ఎకౌంట్స్ ఉన్నాయా? మొత్తం ఎస్‌సి, ఎస్‌టి కాలనీలలో ఎన్ని నెంబర్స్ ఉన్నాయి? అదొకటి ఏగ్జామిన్ చేయిస్తానని వారు చెప్పారు. పవర్ కన్‌జమ్షన్ మినిమం చార్జెస్ కింద రూ. 170 కోట్లో, 180 కోట్లో ఉంది అన్నారు. అది కరెక్టు కాదు. దానిలో మొత్తం ఎరియర్స్ కన్‌జమ్షన్ తాలూకు ఎరియర్స్ ఉన్నాయా? కన్‌జమ్షన్ లేకపోయినా మినిమం చార్జెస్ తాలూకు కొన్ని ఎరియర్స్ ఉన్నాయి. దానికి సంబంధించి నా దగ్గర వివరాలు లేదు. కావాలంటే ఫర్దర్‌గా ఎగ్జామిన్ చేసి కన్‌జమ్షన్ లేకుండా కేవలం రూ. 40 ఏదయితే కట్టాలో దాని కింద ఏ మేరకు ఉంది? కన్జమ్షన్ తాలూకు ఎరియర్స్ ఎంత ఉన్నాయి అన్న వాటిని ఫ్రెష్‌గా చూడాలి. నా దగ్గర ఆ రెడీమేడ్ ఫిగర్స్ లేవు .

శ్రీ ఎన్. చంద్ర బాబు నాయుడు : అధ్యక్షా, తేదీ. 7-11-2003 నుంచి నవంబర్ వరకు ఎరియర్స్ కలెక్టు చేయవద్దు. నవంబర్ తర్వాత రెగ్యులర్‌గా వచ్చే కరెంట్ చార్జీలు మాత్రమే కలెక్టు చేయాలని చాలా స్పష్టంగా ఉంది. అది కాకుండా మీరు ఏమంటున్నారంటే నవంబర్ నుంచి మొత్తం కలెక్టు చేయమని అన్నామని. మొత్తం చేయమని అన్నామని అది కరెక్టుకాదు. దానిని అబెయన్స్‌లొ పెట్టడం జరిగింది. ఆ లెటర్ సెక్రటరీ ఇచ్చారు. నాకు జ్ఞాపకం ఉన్నంతవరకూ క్యాబినెట్‌లో చర్చ జరిగింది. క్యాబినెట్‌లో తీసుకున్న నిర్ణయం ఉంది. మీరు ఒకసారి వెరిఫై చేశారో లేదో తెలియదు. డిపార్ట్‌మెంట్‌లో చెప్పారో లేదోతెలియదు. ఒకసారి వెరిఫై చేయాలి. లాస్ట్ టైం మీరు వెరిఫై చేస్తామని అన్నారు. అది చేశారో లేదో తెలియదు. అదే విధంగా నవంబర్ వరకూ కలెక్టు చేయవద్దు అంటే ఉద్దేశ్యం ఏమిటి? నవంబర్ తర్వాత కరెంటు చార్జీలు కలెక్టు చేసుకోండి అని . ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ వారు ఇక్కడ ఉన్నారు. వారు తప్పు చెబితే నేను ఏమీ చేయలేను. ఆ రోజు నిర్ణయం తీసుకుని రెగ్యులేటరీ కమిషన్‌కు పోవాలి అన్నారు. ఆ కమిషన్‌లో నిర్ణయం తీసుకోమని చెప్పాం . రెగ్యులేటరీ కమిషన్ పర్మిషన్ తీసుకున్న తర్వాత ఈ రూ. 202 కోట్లు గవర్నమెంట్ పే చేయడానికి నిర్ణయం తీసుకున్నాం . నేను అడుగుతున్నదొకటే, 17,67,867 మంది ఇందులో ఉన్నారు. అంతా రైతు కూలీలే . అందరూ పేద వాళ్లు. సమాజంలో పేదవారు ఉన్నారంటే వీళ్ల కంటే మించిన పేద వారు ఇక ఎవరూ లేరు. ఈ రోజు మనమందరం హ్యూమానిటేరియన్ గ్రౌండ్స్‌లో ఈ విషయమై ఆలోచించాలి. ఎంతో డబ్బు ఖర్చు పెట్టామని మీరు చెబుతున్నారు. అందులో ఇన్‌స్టాల్‌మెంట్స్ 24 ఇచ్చామని అంటున్నారు. వారు ఆ ఇన్‌స్టాల్‌మెంట్స్ పే చేయలేక అవస్తలు పడుతున్నారు. మళ్లీ మీరు అందరూ ఇక్కడ రెయిజ్ చేస్తున్నారు. ఆరోజు చాలా సార్లు అన్నారు. మీరు రెండు లక్షల కేసులు పెట్టామంటున్నారు. మీరు ఏమి చెబుతున్నారని నేను అడుగుతున్నాను. మీరు ఇప్పుడు ఇదే కేసులు పెడతారు. ఇంకా ఎక్కువ కేసులు పెడతారు. ప్రతి గ్రామంలోనూ కేసులు పెడుతున్నారు. ఇప్పుడు

కూడా పెడుతున్నారు. ఇక్కడ కొత్త ఆఫీసర్లు ఎవరూ రాలేదు. ఆరోజు ఉన్న ఆఫీసర్లే ఇప్పుడూ ఉన్నారు. ఇప్పుడు కూడా జైళ్లకు పంపిస్తున్నారు. వాళ్లు ఆ పని చేస్తూనే ఉ న్నారు. అందులో ఎంత మాత్రం అనుమానం లే దు. నేను సూటిగా ఒకటి అడుగుతున్నాను. 23 లక్షల కెనక్షన్స్ వ్యవసాయదారులకు ఇచ్చాం అన్నారు. మొత్తం ఎన్ని ఇచ్చారు? 1180 ఇచ్చాము అన్నారు. నేను అడుగుతున్నా ఈ రోజు 18 లక్షల మంది సమాజంలో అతి పేదలు, నిరుపేదలు ఇందులో ఉన్నారు. రోశయ్య గారు, మీరు చాలా సార్లు చెబుతున్నారు. మా దగ్గర డబ్బులకు సమస్య లేదు చాలా బాగా మేనేజ్ చేశాం అంటున్నారు. నేను మిమ్మల్ని ఒకటే అడుగుతున్నాను. మేము ఆరోజు రైతులకు ఇచ్చింది , ఇవ్వలేక పోయాము. మీరు ఇచ్చాము అంటున్నారు. మేము దానికి ఒప్పుకున్నాం . కానీ మీరు ఇచ్చిన దాన్ని చూస్తే, మేము నిరు పేదలకు ఇస్తే ఈ రోజు మీరు కనికరం లేకుండా మళ్లీ వారిని డబ్బు కట్టమంటున్నారు. దయచేసి ఈ విషయం ఆలోచించండి. టెక్నికల్ పాయింట్స్‌కు పోవద్దు. ఆ రోజు ఆ నిర్ణయం తీసుకోకపోతే ఆ జిఓ ఇచ్చే సమస్య లేదు. ఆ జిఓలో నవంబరు వరకూ కలెక్టు చేయవద్దు. తర్వాత రెగ్యులర్‌గా కలెక్టు చేయండి అన్నాము. డిస్కనెక్టు చేసినవి రీ కనెక్టు చేయవలసిందిగా చాలా స్పష్టంగా చెప్పాము. దయచేసి పట్టింపులు పంతాలకు పోకండి. వెంటనే రూ. 170 కోట్లు మాఫీ చేస్తారా లేదా అని నేను అడుగుతున్నాను

MR. SPEAKER: Final reply will be given by the Minister and the issue will be closed.

శ్రీమతి కె. ప్రభావతమ్మ : అధ్యక్షా, నాకు ఎవరినీ డిస్టర్బ్ చేసే అలవాటు లేదు. వారు కాసేపు గమ్మునుంటే నేను చెబుతాను. నేను చెప్పేది కూడా పేద, బడుగు, బలహీన వర్గాల కోసమే. 2000 సంవత్సరంలో వచ్చిన ఆర్డినెన్సు తర్వాత పెట్టిన కేసులో వాళ్లు వసూలు చెసిన డబ్బులు, పోలీసులు కేసుల పెట్టి దాని మీద వసూలు చేసింది మొత్తం డబ్బు మనకు దాదాపు రూ. 84 కోట్లు వసూలు అయింది. వాళ్లు, నీళ్లు కాదు ఇంకా వసూలు చేయవలసింది రూ. 116 కోట్లుందేమో? అంటే మొత్తం రూ. 200 కోట్లు అనుకుంటే అందులో 84 కోట్లు పోతే మిగిన రూ. 116 కోట్లు గవర్నమెంట్‌కు అంత భారం కాదు. మనం రేపు మీటర్ పెడితే , మనం వారిని మీటర్‌కు బడుగు, బలహీన వర్గాల వారినుండి రూ. 250 కట్టవలసిందిగా చెబుతున్నాం . మీటరు పెడితే డబ్బు వస్తుంది. దానిని ఇన్‌స్టాల్‌మెంట్ ద్వారా కలెక్టు చేయండి. అప్పుడు రెవెన్యూ డెఫిసిట్ ఎలా వస్తుంది? ఈ డబ్బు ఖజానాకు వస్తుంది కదా? ఏదో ఒక పద్ధతిలో మనం కాంప్రమైజ్ కావలసిన అవసరం ఉంది.

రెండవ విషయం నేను కోరేది పాత అలవాట్లు ఉన్నాయేమో నాకు తెలియదు. Still the cases are going on. Still they are putting Police cases. పోలీసు కేసులు పెడితే ఒక్కొక్క పేద వాని మీద రూ. 400, 500 వరకూ పెనాల్టీ వేస్తున్నారు. ఆ డబ్బు అంతా కట్టాలి లేకపోతే వాళ్లను జైల్లో పెడుతున్నారు. మంచిని మనం వంశపారంపర్యంగా తెచ్చుకోవచ్చు కానీ చెడును తీసుకోవడం చాలా కష్టం . దానిని తీసుకుంటే గతంలో ఉన్న చెడ్డ పేరు ఇక్కడ నెత్తిన వేసుకుంటారేమో? అది ఎందుకు? అందువల్ల ఉన్న పోలీసు కేసులన్నిటినీ వాళ్లు డబ్బులు కట్టకుండా మాఫీ చేయాలి. అది నా డిమాండ్.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, గౌరవ ప్రతి పక్ష నాయకులు క్యాబినెట్ రెజల్యూషన్ చేశామన్నారు. నేను వెరిఫై చేసి చెబుతాను. ఇంత పవిత్రమైన వేదిక మీద క్యాబినెట్ రెజల్యూషన్ ఉందంటే ఉందని చెబుతాను. కానీ వెరిఫై చేసిన తర్వాత లేదని చెప్పే దుస్సాహసం నేనయితే చేయను.

డిస్కషన్ చేసి ఉంటే చేసి ఉండవచ్చు . ఏమైనా వారి వద్ద రెవ్యూ మీటింగ్ జరిపారు. అందులో వారు ఒక నిర్ణయం తీసుకున్నారు. నిర్ణయం తీసుకుని ... బాబు గారూ వినండి. It is decided by the Government for reconnection of al the domestic services under dis-connection in SC and ST Colonies and tribal hamlets pending collection of arrears. ఇక్కడ వినాలి. పెండింగ్ కలెక్షన్స్ ... అంటే ఏమిటి? పెండింగులో పెట్టామనా లేక రెవ్యూ చేశామనా? బాబుగారు ఆఫీసర్సు వాళ్లు ఏదైనా తప్పు చెబుతారేమో అన్నారు. అది న్యాయం కాదు. ఆఫీసర్లు తప్పు

చెప్పవలసిన పని లేదు. మీరు అన్నట్లు ఇదివరకటి ఆఫీసర్సే ఇప్పుడు కూడా ఉన్నారు. వారు డిఫెండ్ చేసుకోవడానికి ఆస్కారం లేని ఆఫీసర్ల గు రించి వారు తప్పు చెబుతారనడం న్యాయం కాదు. నిర్ణయం తీసుకుని వారు కమ్యూనికేట్ చేశారు. అంతే కాదు ఆర్డర్స్ మీరు 2004 మే 13 వ తేదీ వరకూ అధికారంలో ఉన్నారు. అవి అమలు లో ఉన్నాయా లేదా? మనం ఆర్డర్సు ఇచ్చిన తర్వాత మీ ఉద్దేశ్యం ప్రతిబింబించేలా మీ ఆలోచనలు ఉండాలి మీ నిర్ణయాన్ని మార్చి రాసి ఉంటే మీరు కరెక్టు చేసి ఉండవచ్చు. కాబట్టి ఇది కరెక్టు కాదు. రెండవ మాట మొత్తం భారాన్ని మోస్తున్న దాని గురించి ఆలోచించండని నేను చెప్పాను. నిజమే అందరికీ సింపతీ ఉంది. లేదని కాదు. అలా చెప్పడం లేదు. అన్ని పక్షాలకూ, రూలింగ్ పార్టీకీ సంపూర్ణమైన సింపతీ ఉంది. అయితే ఇవన్నీ కూడా మనసులో పెట్టుకుని వారికి ఏ విధంగా సహాయం చేయాలాన్న ఆలోచన చేయాలి. ఇక్కడ ఉన్న విధానాన్ని ఉన్న పళంగా నేను రద్దు చేస్తాననిగానీ, మారుస్తానని కానీ చెప్పలేదు. ప్రభావతమ్మ గారు ఒక మాట చెప్పారు. హెరాస్‌మెం ట్ చేస్తున్న కేసులు ఉన్నాయని చెప్పారు. దయచేసి వారి దగ్గర ఇన్ఫర్మేషన్ ఉంటే తీసుకుని చెప్పమని, ఏ ఏరియాలో ఎంత ఎరియర్స్ ఉన్నాయో వాటిని కట్టమని చెప్పాలి . దాని పై కూడా ఎక్కడైనా పోలీసులు దురుసుగా ప్రవర్తించినట్లయితే We will take proper action and correct it.

మిష్టర్ స్పీకర్ : మాటర్ క్లోజ్ అయింది. 304 రిపిటేషన్‌తో కాదు. The matter is closed. We have to go to 304. Narasimhaiah garu this is only on protest. You have to only protest because the Government stand is final.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, రిపిటేషన్ కాదు. తప్పని సరి పరిస్థితులలో విధిలేని పరిస్థితులలో మేము ముప్పావుగంట తమ వద్ద కూర్చున్నాం . అయినా సరే మంత్రి గారు విశ్లేషించి దీనిని గురించి, డబ్బు విషయం , చూద్దాం . ఇంకా చేస్తున్నాం అంటున్నారు. వెనుక వైపు నుంచి వారసత్వంగా దీనిని తీసుకోవద్దని వారు చెప్పినా వారు ఆలోచించడం లేదు. మేమనేది ఒకటే . ' తొలి గండం తప్పిపోతే 90 ఏళ్ల ఆయుష్షు ' అన్నట్లు ఇప్పుడు ఎస్‌సి, ఎస్‌టి లు బాధ పడుతున్నారు. అందువల్ల వారు బాధ పడకుండా ఎస్‌సి, ఎస్‌టి ల ఇబ్బందుల మనో వేదన అర్థం చేసుకోండి. చిమ్మ చీకటిలో వారు న్నారు. మనం ఇంత పెద్ద లైట్లో ఉన్నాము. వారిని కనీసం కాంతిని పొందే వైపుకు పోయేలా చూడాలి. కనీసం కాంతిని కూడా వారు చూడకుండా ఉంటున్నారు. ఎన్నికల ముందు ఎన్నో వాగ్దానాలు చేసి ప్రభుత్వం లోకి వస్తున్నాం. ఎన్నికల ముందు ఎస్‌సి, ఎస్‌టిలకు చేసిన వాగ్దానాలను ఏదో పద్ధతులలో వారికి అందజేయకుండా, అలసత్వం చూపుతున్నందుకు నిరస నగా సిపిఐ (ఎమ్) పార్టీ వాకౌట్ చేస్తున్నాము.

ఉ.11.50

ఎస్.సి., ఎస్.టి.లను వాళ్లు వినియోగం లేకున్నా వినియోగం వుందని చెప్పుతునందుకు వాళ్ల ఎడల అలసత్యం చేసినందకు మేము నిరశిస్తూ సిపిఐ (ఎం) పార్టీ పక్షాన వాకౌట్ చేస్తున్నాము.

(సిపిఐ (ఎం) పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

శ్రీ పి.వెంకటరెడ్డి: అధ్యక్షా, శాసన సభలో అన్నీ పక్షాలు నుంచి కూడా ఎస్.సి., ఎస్.టి., బకాయిలు రద్దు చేయాలని కోరినప్పటికి ప్రభుత్వం నుంచి గౌరవ ఆర్థిక శాఖా మాత్యులు నిరాకరించినందున నిరసనగా సిపిఐ పార్టీ తరుపున మేము వాకౌట్ చేస్తున్నాము.

(సిపిఐ పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

శ్రీ జి.కిషన్‌రెడ్డి:అధ్యక్షా, ఈ రోజు జరుగుతున్నటువంటి చర్చ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఇస్తున్న లెటరు మీద కాదు. ఈ రోజు జరుగుతున్నవంటి చర్చ ఎస్.సి., ఎస్.టి. కాలనీలకు మీరు ఉచితంగా విద్యుత్ ఇస్తున్నారా లేదా, బకాయిలు రద్దు

చేస్తారా? లేదా? మరి రోశయ్యగారు ఎంతసేపు ఉత్తరం పట్టుకొని చూపిస్తారు. కాబట్టి ప్రభుత్వం ఎలక్షన్సులో ఇచ్చినటువంటి హామీ నిలబెట్టకోలేనందుకు మేము పూర్తి నిరసన తెలియచేస్తూ మేము వాకౌట్ చేస్తున్నాము.

( బిజెపి శాసన సభ్యుడు సభ నుంచి వాకౌట్ చేశారు)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, రోశయ్యగారికి మేము అపీల్ చేయమంటారా లేదా? మీరు పర్మిషన్ ఇస్తే ఫైనల్‌గా అపీల్ చేస్తాను.

MR. SPEAKER: Already appeal has been made.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:అధ్యక్షా, మనస్సు మార్చుకుంటారని లాస్టు అపీల్ చేస్తున్నాను.

MR. SPEAKER: The Government have made their stand very clear. If you want, please register your protest. They have already made their stand clear.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:అధ్యక్షా, రోశయ్యగారు జి.ఒ. చదివి వినిపించారు, 7.11.2003లో ఎనర్జీ సెక్రటరీ ట్రాన్సుకోకు సిఎండికి ఒక లెటరు వ్రాసినారు. లెటర్ ప్రకారం నవంబరు వరకు ఎరియర్సు పెండింగ్‌లో పెట్టమని అన్ని సర్వీస్ కనక్షన్సుని డిస్‌కనక్టు అయినట్టి కనక్టు చేయమని చెప్పి స్పష్టంగా లెటరు రాస్తూ ఆదేశాలు ఇచ్చారు. నేను ఒక మీటింగ్ నిర్ణయం తీసుకున్నామని వారు ఒకటి చెప్పారు. ఆ మీటింగ్ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. ఆ ఆఫీసర్లు ఉన్నారు. వారిని మీరు అడగండి ఆ రోజు చాలా స్పష్టంగా ఎస్.సి., ఎస్.టి. బకాయిలు నవంబరు వరకు మాఫీ చేయాలని నిర్ణయం తీసుకున్నాము. దానిపైన ట్రాన్స్‌కో సిఎండి ఒక లెటరు కూడా ఎపిఇఆర్‌సికి రాసారని ఎపిఇఆర్‌సి మీరు నిర్ణయం తీసుకోండి, డిస్‌కనక్టు చేసినవి అన్ని రికనక్టు చేయడానికి పర్మిషన్ ఇస్తూ నిర్ణయం తీసుకోమన్నారు. ప్రభుత్వం ఆ రోజు తీసుకున్న నిర్ణయం రికార్డ్సు వారి దగ్గర ఉన్నాయి. చాలా స్పష్టంగా ఎస్‌సి, ఎస్‌టి లకు 202 కోట్ల రూపాయలు బకాయిలు మొత్తం మాఫీ చేయాలని నవంబరు వరకు ఎంత వుంటే అంత మాఫీ చేయాలని చెప్పి నిర్ణయం తీసుకున్నాము. ఈ రోజు ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరిస్తున్నారు. నిర్దాక్షణ్యంగా వ్యవహరిస్తున్నారు. ఈప్రభుత్వం ఎప్పుడు మాట్లాడిన పేద వాళ్ల కోసం మేము పనిచేస్తున్నాము మాట్లాడిన ప్రభుత్వం సమాజంలోని నిరుపేదలు పేద వాళ్లలో పేద వాళ్లపై మీకు ఈ మాత్రం కనికరం లేదంటే బాధకల్గుతుంది. అందుకని ఎన్నికల కంటె ముందు చాలా విషయాలు మీరు చెప్పారు. ఎన్నికలు అయిన తరువాత పేద వాళ్లపైన స్వారీ చేసే పరిస్థితి వచ్చింది. చాలా వరకు నిర్మొహమాటంగా నిర్దాక్ష ణ్యంగా చాలా దారుణంగా ప్రవర్తిస్తున్నారు. ఇది మంచిది కాదు. ఈరోజు రాష్ట్రంలో3296 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయి. ఆ విధంగా బకాయిలు వుంటే పేద వాళ్లకి మాత్రం 24 ఇన్‌స్టాలుమెంట్సు, ఆ ఇన్‌స్టాల్‌మెంట్సు పే చేయలేకపోయిన వాళ్ల పైన కేసులు పెట్టమని చెప్పే పరిస్థితులో మీరు పోతున్నారు అంటే ఇది చాలా బాధకరం . మీరు పెద్ద వాళ్లపైన కనికరం చూపిస్తున్నారు. పేద వాళ్ల పట్ల చాలా నిర్మొహమాటంగా నిర్దాక్షణ్యంగా చూస్తున్నారని నేను ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఇంత నిర్దాక్షణ్యంగా పేద వాళ్లపైన కక్షకట్టినట్లు మీరు ప్రవర్తించే పరిస్థితి వస్తుంది. ఇది మంచిది కాదు. మీరు టెక్నికల్ పాయింట్ మాట్లాడుతున్నారు. ఆ రోజు చాలా స్పష్టంగా అయిన ఇన్‌స్ట్రెషన్‌తో పేద వాళ్ల బకాయిలు న వంబరు వరకు మాఫీ చేశాము. మాఫీ చేసిన బకాయిలను మీరుతిరిగి మళ్లీ కట్టమన్నారు. బలవంతంగా వసూలు చేస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. మీరు చేసే దారుణానికి పేద వాళ్లపైన కక్షకట్టి డబ్బులు వసూలు చేస్తున్నారు. ఇది మంచిది కాదు. ఇప్పటికే అడిగాము, ఎన్నోసార్లు అడిగాము ప్రభుత్వం పెడ చెవిన పెట్టారు. ఇది మంచిది కాదు. దీనికి నిరసనగా మా పార్టీ తరుపున వాకౌట్ చేస్తు న్నాము.

(తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

**SRI AKBARUDDIN OWAISI**

جناب اکبرالدین اویسی ۔ بغیر سونچے سمجھے حقائق کو غور کرے بغیر حکومت ہر وقت یہ کہتی رہی ہے کہ ایس ۔سی اور ایس۔ٹی کو فری پاور دیا جائے گا ۔ خود حکومت اپنے فیصلہ کی خلاف ورزی کررہی ہے اور عوام سے جو وعدہ کیا تھا اُس سے منحرف ہورہی ہے ۔ ایس۔سی اور ایس۔ٹی کے جو بقائے جات ہیں اُن کو معاف کرنے کا اعلان کیا گیا تھا ۔ لیکن اب حکومت اُن لوگوں سے بھی بقایا جات وصول کررہی ہے ۔ ایس۔ٹی اور ایس ۔سی کے ساتھ انصاف نہیں ہورہا ہے ۔ خود حکومت اپنے وعدہ کی خلاف ورزی کررہی ہے ۔ اس پر ہماری پارٹی مجلس اتحاد المسلمین ایوان سے واک آوٹ کرتی ہے ۔

(At this stage, Members belonging to M.I.M. Party staged walk out )

శ్రీ ఎల్.రాజారావు:అధ్యక్షా, విద్యుత్ సదుపాయం కల్పించడంలో కాని ప్యాకేజిలు ఇచ్చే విషయంలో కాని ప్రభుత్వం ధనికులకు అనుకూలంగా నిరుపేదలకు వ్యతిరేకంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందుకు నిరసనగా బహుజన సమాజవాది పార్టీ తరుపున వాకౌట్ చేస్తున్నాము.

(బహుజన సమాజవాది పార్టీ సభ్యుడు సభ నుంచి వాకౌట్ చేశారు)

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, శాసన సభలోనే గతంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు చెప్పేదానికి ప్రయత్నం చేయకుండా బాధ్యతకల్గిన ప్రతిపక్షనాయకులు మేము వేరే నిర్ణయం చేశామని చెప్పేదానికి ప్రయత్నం చేశారు. అది గౌరవప్రదమైన మాట కాదు. వారు 7.11.2003న వారు తీసుకున్న నిర్ణయం చదివి వినిపిస్తాను. S.C. S.T. connections to be restored. There have been large number of representations by the S.C., S.T. consumers in S.C. S.T. colonies that their services have been disconnected for want of payment of arrears. It is decided by the Government that the services of S.C., S.T. consumers in S.C., S.T. colonies will be re-connected with immediate effect on the condition that they will pay their monthly current bills from now onwards regularly pendng collection of arrears. This is the order. This the connected file also. ముఖ్యమంత్రిగారు సంతకం పెట్టారు, మంత్రిగారు సంతకం పెట్టారు. ఇలాంటి సత్యాన్ని మరుగున పెట్టి వారు ఏదో చేసినట్టు మేము అన్‌డ్యూ చేసినట్టు వారికి చాలా విపరీతమైన ప్రేమ ఉన్నట్టుచెప్పేదానికి ప్రయత్నం చేశారు. ఈ దేశంలో ఎస్.సి., ఎస్.టి., బలహీనవర్గాలపట్ల కాంగ్రేస్ పార్టీకి ఉన్నటువంటి భావన వారి పట్ల ఉన్న ఆదారణ వారి సముద్ధరణ కోసం చేస్తున్నటువంటి ప్రయత్నాలు తెలియనటువంటి మాట కాదు. నేను వివరాలలోకి వెళితే కష్టం వేస్తుంది. వారి కాలంలో ఎస్.సి., ఎస్.టి.ల మీద ఎంత దారుణమైనటువంటి కిరాతకమైనటువంటి సంఘటనలు చేశారు. 1983 మార్చి 6వ తారీఖున పదిరి కుప్పంలో హరిజన కుటుంబాలు వారికి ఓటు వేయలేదని కక్ష కట్టి వారిని సమూలంగా అగ్నిగుండాలలో పారేసి కాల్చడంతో మొదలు పెట్టిన ప్రభుత్వం ఇవాళ వీళ్ల మీద ఏదో ప్రేమ ఒలకబోసి మాకు అందరికి ఎస్సి,. ఎస్.టి.ల అంటే ప్రేమ వుంది అంటున్నారు. మీకు ఉంటే ఎందుకు మీరు నిర్ణయం చేయలేకపోయారు. మీ నిర్ణయాలు వేరు, మాకు సంపూర్ణమైన సానుభూతి ఉన్నవాళ్లం వారికి ఏ రకంగా సాయం చేయాలనేది ఎప్పుడూ మా తపన. వారికి అన్నీ విధాల కూడా ఆదుకోవాలనేదే ఈ ప్రభుత్వం దృక్పధం, మా పార్టీ దృక్పధం, నా మాట కూడా దయచేసి వారు కూడా అర్ధం చేసుకోవాలని కోరుతున్నాను.

మ.12.00

MR. SPEAKER : Now, we will go on to the next subject, i.e. second 304.

## 2. రాష్ట్రంలో ఉచిత విద్యుచ్ఛక్తి అమలులో మార్పులు చేయటం క్రమపద్ధతిలో లేని విద్యుచ్ఛక్తి సరఫరా గురించి

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు హౌస్‌లోకి వచ్చారు. )

సుబ్బారాయుడుగారు, పది నిముషాలలో పూర్తి చేయండి .

శ్రీ కె. సుబ్బారాయుడు : తప్పని సరిగా సార్, నేను కొన్ని స్టాటిస్టిక్స్ మాత్రమే అడుగుతాను. వేరే విషయాలేమీ మాట్లాడను. అయితే మీకు మా రిక్వెస్ట్ ఏమంటే, మేము అడుగుతున్న వాటికి ప్రభుత్వం తరపున సరైన రిప్లై రావడానికి మీరు సహకరించాలని కోరుతున్నాను. ఈరోజు రాష్ట్రంలో ఉచిత విద్యుత్ అమలు మీద అసెంబ్లీలో 304 రావడం జరిగింది. మీకు నేను చెప్పనవసరం లేదు,మీకు కూడా తెలుసు, అందరికీ తెలుసు . ఈరోజు కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ వచ్చిందంటే – ఈ ఉచిత విద్యుత్ వాగ్దానం వల్లే ననే విషయాన్ని ప్రభుత్వం మరచిపోవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇంతమంది ఎంఎల్ఏ లు కాంగ్రెస్ పార్టీ తరపున ఈరోజు ఎన్నికయ్యారంటే, వారందరికీ ఈ అసెంబ్లీలో అడుగుపెట్టే అవకాశం లభించిందంటే అది ఉచిత విద్యుత్ వల్లే ననే విషయాన్ని వారు మరచిపోతున్నారు, దాన్ని మరచిపోవద్దన్నదే తెలుగుదేశం పార్టీ డిమాండ్. ఈనాడు ముఖ్యమంత్రిగా వున్న వై.యస్. రాజశేఖర్ రెడ్డిగారు ఆనాడు ప్రతిపక్షనాయకులుగా వుండి రాష్ట్రమంతటా తిరుగుతున్న సమయంలో గాని, ఎన్నికల సందర్భంలో గాని చాలా క్లియర్‌గా చెప్పారు, రాష్ట్రంలో వున్న పరిస్థితుల దృష్ట్యా రైతులకు ఉచిత విద్యుత్‌ను ఇవ్వడమన్న ది ఒక ప్రధానాంశం అని చాలా స్పష్టంగా చెప్పారు, నేను చెప్పడం లేదు. ఉచిత విద్యుత్‌ను దేశానికి ఆదర్శం చేస్తాం, రాష్ట్రంలో బొగ్గు పుష్కలంగా వున్న దృష్ట్యా పంజాబు ఉదంతం ఇక్కడ తలెత్తదని చెప్పారు. మేము ఆనాడే చెప్పాం, పంజాబులో సోనియా గాంధీగారు ఇంటింటికి, వీధివీధికి తిరిగి ఉచిత విద్యుత్ ను ఇస్తామని చెప్పి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే లా చేసి, తర్వాత సాధ్యంగాక ఆస్టేటులో ఉచిత విద్యుత్‌ను రద్దు చేసిన ఘనత మీ కాంగ్రెస్ పార్టీకే దక్కిందని మేము మీరు ఇక్కడ అధికా రంలోకి రాకముందే చెప్పాం . అక్కడ బొగ్గు పుష్కలంగా లేదు, ఆంధ్రప్రదేశ్‌లో బొగ్గు పుష్కలంగా వుంది కాబట్టి రద్దు చేసే పరి స్థితి రాదని ఆనాడు రాజశేఖర్‌రెడ్డిగారు చెప్పారు. ఉచిత విద్యుత్‌ను ఇవ్వడంలో ఎటువంటి అనుమానం అవసరం లేదు. ఉచిత విద్యుత్ ఇవ్వడమన్నది రాజకీయ డిమాండుగా గాని, ఎన్నికల సమస్యగా గాని ఎందుకు చూడాలి, అది రైతుల తక్షణ సమస్య , గట్టి సంకల్పం వుంటే అన్నీ సాధ్యమే, ఉచిత విద్యుత్ ఇవ్వడానికి చిత్తశుద్ధి చాలు,వాదోపవాదలు అవసరం లేదు, డిస్కషన్ అవ సరం లేదు, ఆలోచన చేయనవసరం లేదు, ఇవ్వాలనే చిత్తశుద్ధి వుంటే ఇవ్వవచ్చని ఆనాడు రాజశేఖర్ రెడ్డిగారు చెప్పడం జరిగింది. ప్రచారం కోసం చేసే ఖర్చులో కొంత కేటాయిస్తే రైతులకు ఉచిత విద్యుత్‌ను ఇవ్వడం సాధ్యమేనని ఆరోజు రాజశేఖర్ రెడ్డి చెప్పా రు. దోచిపెట్టడం ఆపితే ఉచిత విద్యుత్ సాధ్యమే, పరిమితులు, షరతులు వద్దు, యధావిధిగా ఉచిత విద్యుత్ అమలు చేయా లని 17 వ తారీఖున ఒక సెమినార్ జరిగితే దాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఆరోజు రాజశేఖర్‌రెడ్డిగారు చెప్పడం జరిగింది. ఈవి షయాన్ని ఎందుకు, ఉచిత విద్యుత్ ఇచ్చి తీరుతామని చెప్పారు. మేము ఒకసారి జనరల్‌గా రెండవ పంట వరి వేయవద్దని చెప్ప లేదు గాని, దానిపై ఆలోచిస్తే – ఇదేంటి, తెలుగుదేశం ప్రభుత్వం రెండవ పంట వరి వేయవద్దని చెబుతోంది, సిగ్గు, సిగ్గు అని ఆరోజు రాజశేఖర్ రెడ్డిగారు అన్న విషయాన్ని ఈనాడు మీకు ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను. ఈనాడు ఆర్థిక మంత్రిగా వున్న రోశయ్యగారు ఆరోజు ఏమి చెప్పారంటే – ఒక ఆరు మాసాలపాటు పవర్ సెక్టారును నాకు అప్పజెప్పండి, దాన్ని సెట్‌రైట్ చేసి , రైతులందరికీ ఉచిత విద్యును ఇచ్చి, సంవత్సరానికి ఒక పదివేల కోట్ల రూపాయలు మిగిలేలా సెక్టారును మోడ్రనైజ్ చేసి మీకు చూపిస్తానన్నారు. దానిపై ఈరోజు రోశయ్యగారిని అడుగుతున్నాను, మీరు అధికారంలోకి వచ్చి పది మాసాలైంది . మొదటి అసెంబ్లీ సమావేశాలలోనే అడుగుదామనుకున్నాం గాని అడగలేదు, ఎందుకంటే ఆరు మాసాల సమయం కావాలని కోరా రు. ఈవిధంగా కోరారు కాబట్టే అడగకూడదనే ఉద్దేశ్యంతోటే మేము అడగలేదు. మీరు అధికారంలోకి వచ్చి పది మాసాలైంది, ఈ హౌస్‌లో ముఖ్యమంత్రిగారి తరపున పెద్దలు రోశయ్యగారు రిప్లైస్ ఇస్తున్నారు.

శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ (విశాఖపట్టణం 1) ః అధ్యక్షా, తమరు ఇంతకు ముందే సభకు సంబంధించి సంక్షిప్త మైన రూలింగ్ ఇచ్చారు. ఇంతకు ముందు వారు విద్యుచ్ఛక్తి మీద సంతృప్తి చెందక వాకౌట్ చేశారు. అంటే ఇక ఆ సబ్జెక్ట్ అయి పోయినట్లే కదా ! మళ్లీ హౌస్‌లోకి వచ్చి అదే సబ్జెక్ట్ మీద మాట్లాడడమేమిటి? సభా నిర్వహణ మీద మీకున్నటువంటి అవగాహ నతో ఇంతకు ముందే మీరు చెప్పారు, డీవియేట్ కాకూడదని, అలిగేషన్స్, కౌంటర్ అలిగేషన్స్ వుండకూడదని, టైమ్ వేస్ట్ చేయ కూడదని అని చెప్పిన తర్వాత కూడా అదే పద్ధతిలో వ్యవహరిస్తే ఎలా? అసలు డిమాండ్స్ మీ చర్చకు అవకాశం లేకుండా పోతోం ది, వాటి మీద చర్చ జరగాలి, అనేక మంది కొత్త సభ్యులకు మాట్లాడడానికి అవకాశం రావడం లేదు.

మిస్టర్ స్పీకర్ ః ఇది సెకండ్ 304, ఇది కూడా పవర్ రిలేటెడ్ సబ్జెక్టే .

శ్రీ కె. సుబ్బారాయుడు ః అధ్యక్షా, పెద్దలు సత్యనారాయణ గారంటే మాకు చాలా గౌరవం . ఇంతకు ముందు మేము మాట్లాడింది ఎస్‌సి, ఎస్‌టి లకు సంబంధించిన విద్యుత్ ఛార్జీల బకాయిల మాఫీ విషయం . ఇప్పుడు రెండవ 304 – రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చే విషయం మీద మాట్లాడుతున్నాం . ఆరోజు పెద్దలు రోశయ్యగారు ఏమన్నారంటే ఆరు మాసాల పాటు మాకు అవకాశం ఇస్తే పవర్ సెక్టారును పూర్తిగా ప్రక్షాళన చేసి, రైతులందరికీ ఉచిత విద్యుత్‌ను ఇచ్చేలా చేసి, ప్రతి సంవత్సరం రాష్ట్రానికి రూ. 10వేల కోట్లు మిగిలేలా చేస్తామన్నారు. ఈరోజు వారు అధికారంలోకి వచ్చారు, కేబినెట్‌లో మంత్రిగా వున్నారు, పూర్తి స్థాయిలో పవర్ మినిస్టర్ కాకపోయినా రోశయ్యగారు సమాధానం చెప్పడానికి ముందుకు వస్తున్నారు. పది నెలలు గడి చింది, అప్పడేమో కేవలం ఆరు నెలల సమయం అడిగారు. అంటే వారికి కేవలం అసెంబ్లీలో సమాధానం చెప్పడానికి మాత్రమే అవకాశం ఇచ్చారా? పవర్ మీద మీకున్న ఆలోచన, మీకున్న అపారమైన అనుభం, అవగాహనలను ఉపయోగించి పవర్ సెక్టారును ముందుకు తీసుకెళ్లడానికి మీకు రాజశేఖర్ రెడ్డిగారు అవకాశం ఇవ్వడం లేదా? అని గౌరవ మంత్రిగారిని అడుగుతు న్నాను. అప్పట్లో ఉచిత విద్యుత్ మీద డిస్‌కషన్ వచ్చినపుడు కాంగ్రెస్ పార్టీకి చెందిన చాలా మంది నేషనల్ లీడర్స్ కొన్ని కొన్ని రకాలుగా వ్యాఖ్యలు చేశారు. ఉచిత విద్యుత్ అనుచితమని మోహన్ గురుదాస్ చెబితే, ఆవిధంగా చెప్పడానికి ఆయనెవరని అన్నారు రాజశేఖర్ రెడ్డిగారు. పార్లమెంటులో ప్రియరంజన్ దాస్ చెబితే, ఆవిధంగా మాట్లాడడానికి ఆయనెవ రని ఆరోజు రాజ శేఖర్ రెడ్డిగారు అనడం జరిగింది. అదే విధంగా జైరామ్ రమేష్ మాట్లాడితే ఆయనెవరని అనడం జరిగింది. రాజశేఖర్ రెడ్డి గారు చేసిన వాగ్దానాలను ఒకసారి చూస్తే – ఉచిత విద్యుత్ అన్నది జనాకర్షణ పథకం కాదు , దాని వల్ల వ్యవసాయోత్పత్తి గణనీ యంగా పెరుగుతుంది, అది ఇన్‌పుట్ సబ్సిడీలాంటిది, దీనికి ఎన్ని కోట్లైనా ఖర్చు చేస్తాం , ఫ్రీ పవర్ ఇస్తాం, రైతు ఎవరైనా సరే, పేద ధనిక తేడా లేకుండా ఇస్తాం అన్నారు. ఇది నేనన్నది కాదు, ఇది ఆనాడు ప్రతిపక్ష నాయకులుగా వున్న నేటి ముఖ్యమంత్రిగారు రాజశేఖర్ రెడ్డిగారు చెప్పిన మాట . అక్వా రైతుకు ఫ్రీ అన్నారు, ఎత్తిపోతలకు ఫ్రీ అన్నారు, పేదలందరికీ ఉచిత విద్యుత్ అన్నా రు. 2000 సంవత్సరానికి ముందు నాటి నుంచి వున్న విద్యుత్ ఛార్జీలన్నింటినీ రోల్‌బ్యాక్ చేస్తామని ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఇదే హౌస్‌లో రాజశేఖర్ రెడ్డిగారు చెప్పారు. ఈవిధంగా రోల్‌బ్యాక్ చేస్తామన్న విషయంపై ఈనాడు ము ఖ్యమంత్రిగారు గాని, రోశయ్యగారు గాని ఏమీ మాట్లాడడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో పెండింగులో వున్న విద్యుత్ బకాయిలను పరిష్కారం చేస్తాం, ముప్పై రోజులో కొత్తం దరఖాస్తులను క్లియర్ చేస్తామన్నారు. విద్యుత్ బకాయిలు చెల్లించకండి, బిల్లులు చింపి ముఖాన కొట్టండి అని ఆనాడు రాజశేఖర్ రెడ్డి చెప్పారు. పిపిఏ లను సమీక్షిస్తామన్నారు. ఉచిత విద్యుత్‌కు అన్ని నిధులు ఎక్కడి నుంచి తెస్తారని అడిగితే, మనసుంటే మార్గముంటుందని అధికారంలోకి వచ్చిన కొన్ని రోజులకు వై.యస్. రాజశేఖర్‌రెడ్డిగారు చెప్పారు. నేను చేసి చూపిస్తాను, రేపు బడ్జెటులో చూడండి, మీకే తెలుస్తుందన్నారు. 14.5.2004 నాడు మొట్టమొదటి ఫైల్ మీద సంతకం పెట్టిన తర్వాత రాజశేఖర్ రెడ్డిగారు చెప్పిన మాట – రైతులంటే రైతులంద రూ, పెద్ద చిన్న తారతమ్యం లేదు, నేను చేసిన ప్రతి వాగ్దానాన్ని ఈ ఐదేళ్లలో నూటికి నూరు పాళ్లు నిలబెట్టుకుంటాను, అందులో తేడా వుండదు, Beg, Borrow or Steal - అప్పు తెస్తాం, అడుక్కొని తెస్తాం, లేదా దొంగతనం చేస్తైనా సరే

ఉచిత విద్యుత్ వాగ్దానం నిలబెట్టుకుంటామని చెప్పిన మాటాలు ఏమయ్యాయని ముఖ్య మంత్రి రాజశేఖర్ రెడ్డి తరపున సమాధానం చెప్పే రోశయ్యగారిని ప్రశ్నిస్తున్నాను. వాగ్దానం చేసిన విధంగా ఉచిత విద్యుత్ ఇస్తాం, ఎంత ఖర్చుఅయినా భరిస్తాం, రైతులకు మేలు చేకూరుస్తాం, కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నంత వరకూ రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తాం , ఇచ్చిన మాటన వెనక్కు తీసుకునే ప్రసక్తే లేదని చెప్పి, ఈనాడు ఏవిధంగా ఉచిత విద్యుత్ కు తూట్లు పొడుస్తున్నారో ఒకసారి ఆలోచన చేయాలని కోరుతున్నాను. ఈనాడు ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డిగారి తరపున రోశయ్యగారు ఇచ్చిన స్టేటుమెంటులో – వ్యవసాయ విద్యుత్ వినియోగం ఊహించని విధంగా పెరిగిపోవడం వల్ల ప్రస్తుతం వున్న గ్రిడ్ నెట్‌వర్క్ పై విపరీతమైన భారం పడుతోందని చెప్పారు. దీనికి సంబంధించి నేను కొన్ని క్లారిఫికేషన్స్ అడుగుతూ, ప్రత్యేకంగా స్టాటిస్టిక్స్ మాత్రం చెబుతాను. దీనికి రోశయ్య గారు – నాది ఊకదంపుడు ఉపన్యాసమని ఒక మాటలో కొట్టేసి సమాధానం చెప్పకుండా దాటవేయకూడదని మీద్వారా వారిని అర్థిస్తున్నాను. గ్రిడ్ నెట్‌వర్క్‌కు లోడ్ పడడానికి అగ్రికల్చర్ సర్వీసెస్‌కు ఫ్రీ పవర్ ఇవ్వడమే కారణమని వారు చెప్పారు, కాని అది కాదు. దానికి నిజమైన కారణమేమిటో నేను చెప్పదలుచుకున్నాను. ఆర్థిక మంత్రిగారు సమాధానం చెప్పేటపుడు దానిమీద కొంచెం స్పెసిఫిక్‌గా చెప్పాలని మీద్వారా కోరుతున్నాను.

మ.12.10

అంటే ఈ రోజు గ్రిడ్ మీద డిమాండ్ సర్వసాధారణంగా ప్రతి సంవత్సరం దాదాపు నాలుగైదు మిలియన్ యూనిట్లు పెరుగుతుందంటే దానికి రీజన్స్ మీరిచ్చినట్లు ఫ్రీ పవర్ కాదని తెలియజేస్తూ దానికి ప్రధాన కారణం మీరుఅధికారంలోకి వచ్చాక హెచ్ టి సర్వీసెస్ కొత్తగా ఇచ్చినవి 439 వున్నాయి దాని మూలంగా 1077 మిలియన్ యూనిట్ల డిమాండ్‌పెరిగింది. అదేవిధంగా గృహ వినియోగానికి 5,71,955 సర్వీసులు కొత్తగా ఇవ్వడం మూలంగా 597 మిలియన్ యూనిట్ల డిమాండ్ పెరిగింది. నాన్ డొమెస్టిక్ సర్వీసెస్ క్రింద 53,770 సర్వీసులు కొత్తగా ఇవ్వగా దాని మూలంగా 123 మిలియన్‌యూనిట్ల డిమాండ్ పెరిగింది. ఎల్ టి పరిశ్రమలు వగైరా వాటికి 12, 194 సర్వీసులకు గాను 255 మిలియన్ యూనిట్ల డిమాండ్‌పెరిగింది. వ్యవసాయ రంగానికిస్తామన్న 50 వేల కనెక్షన్లకు గాను 47,787 ఇవ్వడం మూలంగా 247 మిలియన్ యూనిట్ల డిమాండ్ పెరిగింది. ఈ విధంగా మొత్తం మీరిచ్చిన కొత్త సర్వీస్ కనెక్షన్లు చూసినట్లయితే 6,86, 140 కనెక్షన్లకు గాను 2,399 మిలియన్ యూనిట్ల డిమాండ్ పెరిగిన మాట వాస్తవం. అంటే ఇక్కడ మనం ఆలోచించవలసింది గ్రిడ్ మీద డిమాండ్ పెరిగింది మీరిచ్చిన ఫ్రీ పవర్ వల్ల కాదు మీరిచ్చిన కొత్త సర్వీస్ కనెక్షన్ల వల్ల పెరిగిందే తప్ప మీరు చూపించినట్లు ఉచిత విద్యుత్ వల్ల కాదని తెలియజేస్తున్నాను. అదేవిధంగా మొత్తం 11 నెలల్లో చూసినట్లయితే నేను చెప్పిన లెక్కల ప్రకారం 7.26 మిలియన్ యూనిట్ల డిమాండ్ మాత్రమే పెరిగింది. అంటే పర్ డే 5.14 మిలియన్ యూనిట్లు అధ్యక్షా. గౌరవనీయులు రోశయ్య గారు చెప్పినట్లు గత తెలుగుదేశం ప్రభుత్వంలో అధికారికంగా వున్న 23 లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లనే కాకుండా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు అనాథరైజ్డ్ గా వున్న లక్షా 60 వేల కనెక్షన్లు కూడా కలుపుకుంటే మొత్తం మూడు లక్షల 50 వేలు అవుతాయి. దాని వల్ల ఏడు నుంచి తొమ్మిది మిలియన్ యూనిట్ల వరకు మాత్రమే డిమాండ్ పెరుగుతుంది తప్ప దానిని మేము తట్టుకోలేకపోతున్నామని గౌరవనీయులు రోశయ్య గారు చెప్పడం ఏ మాత్రం సమంజసం కాదని మనవి చేస్తున్నాను. ఎందుకంటే మీరిచ్చిన ఈ కొత్త సర్వీస్ కనెక్షన్నీ కూడా రిటర్న్స్ వచ్చే సర్వీసు కనెక్షన్లే కాబట్టి వాటి వల్ల కూడా మీకు అదనపు ఆదాయం వస్తుందన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.గతంలో మూడు లక్షల 50 వేల వ్యవసాయ సర్వీసు కనెక్షన్లను ఖరీఫ్ పంట తరువాత పూర్తిగా తొలగించడం జరిగిందనిఆల్‌రెడీ మొన్ననే చెప్పడం జరిగింది. ఈ మూడు లక్షల యాభై వేల కనెక్షన్లను రెండవ పంటకు కూడా తగ్గించినట్లయితే దాని వల్ల డిమాండ్ పెరిగే అవకాశమే లేదు.

(అంతరాయం)

అధ్యక్షా, మా ప్రభుత్వం అధికారంలో ఉండగా 23 లక్షల 9 వేలరెగ్యులర్ వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయి. అదే విధం గా ఒక లక్షా అరవై వేల అక్రమ సర్వీసులున్నాయి. మొత్తం వినియోగం చూసినట్లయితే 2003-2004 సంవత్సరానికి అగ్రికల్చరల్ సెక్టార్కి 12 వేల 636 మిలియన్ యూనిట్లు. వారు వచ్చిన తరువాత లక్ష అరవై వేల కనెక్షన్లను ఖరీఫ్ మరియు రబీకి రద్దు చేసినందువల్ల 1223 మిలియన్ యూనిట్లు పెరిగింది. అంటే, ఈ 1223 మిలియన్ యూనిట్లు కూడా 12,636 మిలియన్ యూనిట్లలోనే ఉన్న విషయాన్ని రోశయ్య గారికి తెలియపరుస్తున్నాను. అదే విధంగా లక్షా అరవై వేల విద్యుత్ కనెక్షన్లను కట్ చేశామని దాని వల్ల రెండవ పంటకు తగ్గించామని చెప్పడం జరిగింది. దాని మూలంగా 612 మిలియన్ యూనిట్లు సెకెండ్ క్రాప్లో ఆదా అయ్యింది.

అంటే గత సంవత్సరంతో పోల్చినప్పుడు ఈ లక్షా అరవై వేల కనెక్షన్లు తగ్గడం వల్ల 612 మిలియన్ యూనిట్ల వినియోగం మీకు తగ్గిందని తెలియజేస్తున్నాను. రబీకి ఫస్ట్, సెకండ్ క్రాప్ కలిపి ఈ కనెక్షన్ తగ్గడం వల్ల మొత్తం 1452 మిలియన్ యూనిట్ల డిమాండ్ మాత్రమే వస్తుందని తెలియజేస్తున్నాను. ఇది కూడా ఫస్ట్ క్రాప్లోనే 1452 మిలియన్ యూనిట్లు లక్షా తొంభై వేల సర్వీసులలోనే ఉన్నాయి తప్ప సెకెండ్ క్రాప్ ఏదైతే నేను చెప్పానో 726 మిలియన్ యూనిట్లుమొత్తం రెండు పంటల మీద మీకు డిమాండ్ అదనంగా వచ్చిన మాట వాస్తవమే. అయితే రెండవ పంటలో మూడు లక్షల యాభై వేల కనెక్షన్స్ కట్ చేశారు కాబట్టి దానివల్ల 612 మిలియన్ యూనిట్ల డిమాండ్ తగ్గిపోయిందని తెలియజేస్తున్నాను. అంటే, మీరు రైతులకు కనెక్షన్లు రద్దు చెయ్యడం వల్ల 2003-2004లో 42,574 మిలియన్ యూనిట్ల డిమాండ్ మీట్ కావడానికి 2004 ఏప్రిల్ నుండి 2005 ఫిబ్రవరి వరకు 45 వేల 1338 మిలియన్ యూనిట్ల ఎనర్జీ మాత్రమే మీట్ కావడం జరిగింది. దాని మూలంగా క్రిందటి సంవత్సరం కంటే 2591 మిలియన్ యూనిట్లు అదనంగా మీట్ కావడం జరిగింది. అంటే, రోజుకు 7.85 మిలియన్ యూనిట్లు అదనంగా వచ్చింది. కాని, 304లో రోశయ్య గారు 2004 ఏప్రిల్ నుండి 2005 ఫిబ్రవరి వరకు 46 వేల 254 మిలియన్ యూనిట్లు సరఫరా చెయ్యడం జరిగిందని చెప్పారు. గత సంవత్సరంతో పోలిస్తే ఇది 3585 మిలియన్ యూనిట్లు అదనంగా ఉన్న విషయాన్ని రోశయ్య గారు క్లారిఫై చెయ్యాలని కోరుతున్నాను. అంటే మీరు ఎక్కువగా వున్న డిమాండ్ను తగ్గించి 2591 యూనిట్లు మాత్రమే డిమాండ్ ఉందని ఇచ్చారు. అంటే దాదాపు వెయ్యి యూనిట్లు వేరే డిమాండ్లో ఉందని గుర్తుచేస్తున్నాను.

అధ్యక్షా, ఆ రోజున మేము రెండవ పంటకు 9 గంటల పాటు విద్యుత్ సరఫరా చేశాము. ఈ 9 గంటలకు గాను 12 వేల 636 మిలియన్ యూనిట్లు టోటల్ రబీ మరియు ఖరీఫ్కు ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరం ప్రభుత్వమే చెప్పింది, రెండవ పంట విషయానికి వచ్చేసరికి రెండు గంటల సమయం తగ్గించి 9 గంటల నుండి 7 గంటలకు మాత్రమే రండవ పంటకు సరఫరా చేస్తామని చెప్పినందు వల్ల 1404 మిలియన్ యూనిట్ల డిమాండు తగ్గిన మాట వాస్తవమా, కాదా అని అడుగుతున్నాను. ఈ విధంగా 2 గంటలు తగ్గించడం వల్ల మేమిచ్చిన లక్షా అరవై వేల కనెక్షన్ల తగ్గింపు వల్ల 600 మిలియన్ యూనిట్ల పైబడి డిమాండు కూడా తగ్గింది. ఆ విధంగా ఈ సంవత్సరం పదకొండు నెలలలో సర్వీస్ కనెక్షన్ల వల్ల పెరిగిన కొత్త డిమాండ్లు 2393 మిలియన్ యూనిట్లలో వ్యవసాయదారులకు తీసేసిన లక్షా తొంభై వేల కనెక్షన్లకు సంబంధించిన డిమాండ్లు 756 మిలియన్ యూనిట్లు క్రిందటి సంవత్సరం తగ్గిన డిమాండును కలిపితే 612 మిలియన్ యూనిట్లు తగ్గిపోయే అవకాశం ఉంది. రబీ పంటకు మీరు రెండు గంటల సమయం తగ్గించడం జరిగింది. అయితే అందుకోసం ఆథరైజ్డ్ డిక్లరేషన్ చేశారా అని అడుగుతున్నాను. దీనికి సంబంధించి ట్రాన్స్కో నుండి డిస్కం లకు డిస్కంలనుండి సర్కిల్స్కు ఆథరైజ్డ్ ఉత్తర్వులు ఇవ్వలేదనే విషయాన్ని నేను తెలియజేస్తున్నాను. ఎందుకంటే, 9 గంటల నుండి 7 గంటలకు పవర్ సప్లైని తగ్గించి ఇంతకు మించి ఎక్కువ యూనిట్లు ఉపయోగించకూడదనే ఆదేశాలను ఆథరైజ్డ్గా ఇవ్వలేదు. ఎందుకంటే మీరు రద్దు చేసిన వ్యవసాయ కనెక్షన్లకు సంబంధించి దానినుండి తగ్గిన డిమాండ్ మేరకు మీరు సప్లైని పెంచకుండా తగ్గించడం వల్ల ఈరోజు జిల్లాలలో రైతులు అనేక

ఇబ్బందులు పడుతున్నారు. అధ్యక్షా, మేము మొన్న జిల్లాలకు వెళ్లి రైతులను కలిసి వాస్తవాలను తెలుసుకోవ డం జరిగింది. చివరికి అప్‌లాండ్ ఏరియాస్‌లో ని రైతులు కూడా తమ బాధలను, ఇబ్బందులను మాకు తెలియజేశారు.

అధ్యక్షా, మేము ఈ విషయాలన్నీరైతులు ప్రాక్టికల్‌గా ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకొని ఇక్కడ తెలియజేస్తున్నాము. మీరు 304లో ఏదైతే ఇచ్చారో ఆ విషయాలు వాస్తవాలు కావని తెలియజేస్తున్నాను.
మ.12.20

ప్రభుత్వానికి 2,592 మిలియన్ యూనిట్లు పెరిగినట్లుగా ఇక్కడ ఏదైతే లెక్కచూపిస్తున్నారో అది అవాస్తవం. నేను ముందే చెప్పాను. 3588 కాదు, 2591 మాత్రమే పెరిగింది.

మిస్టర్ స్పీకర్: సుబ్బారాయుడుగారూ, పూర్తిచేయండి.

శ్రీ కె. సుబ్బారాయుడు: అధ్యక్షా, 5 నిమిషాల్లో పూర్తిచేస్తాను. నేను ఎక్కడా డీవియేట్ అవ్వటంలేదు. కొంచెం క్లారిటి ఇవ్వటానికి ప్రయత్నిస్తున్నాను. అధ్యక్షా, వ్యవసాయరంగానికి గత సంవత్సరం మేము 12,600 మిలియన్ యూనిట్లు ఇవ్వగా ఈ సంవత్సరం మీరు మేము ఇచ్చిన దానికంటే 2015 మిలియన్ యూనిట్లు తక్కువగా ఇచ్చారనేది వైట్‌పేపర్‌లో, మీరు ఇచ్చిన రికార్డ్‌పూర్వకంగా క్లియర్‌గా తెలుస్తుందనే విషయాన్ని రోశయ్యగారు గమనించాలి. ఈనాడు వ్యవసాయానికి సంవత్సరానికి కేవలం 10,600 మిలియన్ యూనిట్లు అవుతుంది. గ్రిడ్ డిమాండ్ వ్యవసాయం, ఉచిత విద్యుత్ మూలంగా పెరిగింగదనేది పూర్తిగా అవాస్తవమనే విషయం మీరు ఇచ్చిన వైట్‌పేపర్‌ను బేస్ చేసుకుని, ఉన్నటువంటి పర్సంటేజ్‌ను బేస్ చేసుకుని సైంటిఫికల్‌గా చెబుతున్నాను తప్ప వేరేరకంగా చెప్పటంలేదు. 2,015 మిలియన్ యూనిట్లు ఎప్పుడైతే వ్యవసాయంనుండి అదర్ సర్వీసెస్‌కు వెళుతుందో దాని మూలంగా అదనపు రెవెన్యూ వస్తుంది. అదేవిధంగా ఈ సంవత్సరం పెరిగిన 2,399 మిలియన్ యూనిట్లను కూడా కలుపుకుంటే 4,425 మిలియన్ యూనిట్లు మీకు అదనంగా పెరగటం మూలంగా రమారమి వెయ్యి కోట్ల రూపాయలు గత సంవత్సరంకంటే ఈ సంవత్సరం ఆదాయం పెరిగిన మాట వాస్తవం కాదా? నేను రోశయ్యగారిని అడుగుతున్నాను. 2003-04 సంవత్సరంకంటే 2004-05 సంవత్సరంలో ఎందుకు రెవెన్యూ పెరిగిందంటే రైతాంగానికి ఇచ్చే కరెంట్‌లో 12,600 మిలియన్ యూనిట్లనుండి ఈరోజు 10,000 మిలియన్ యూనిట్లకు మీరు తగ్గింటమే కారణం. మిగిలిన డిమాండ్ పెరగటం మూలంగా వెయ్యి కోట్ల రూపాయల ఆదాయం మీకు వచ్చింది. మీరు రైతుకు కరెంట్ ఇవ్వటం మానేసి ఇండస్ట్రీకి ఇవ్వటం, వేరేవిధంగా అమ్ముకోవటం మూలంగా వెయ్యి కోట్ల రూపాయల ఆదాయం పెరిగిన మాట వాస్తవం కాదా అనే విషయం రోశయ్యగారు చెప్పాలని ఈరోజు నేను డిమాండ్‌చేస్తున్నాను. మీరు ఉచిత విద్యుత్ ఇచ్చినా నష్టం ఉండదనే విషయాన్ని మీరు ఇచ్చిన లెక్కల ఆధారంగానే చెప్పాను.

ఈ మధ్య కాలంలో నూతన విద్యుత్ విధానం అమలుపరచారు. ఉచిత విద్యుత్‌ను దృష్టిలో పెట్టుకుని, గ్రిడ్‌యొక్క పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని, కరెంట్ సప్లై కరెక్ట్‌గా చేయాలని ఈ నూతన విద్యుత్ విధానం తీసుకువచ్చారు. దీనిగురించి నేను చెబుతాను. మీరు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో నూతన విద్యుత్ విధానం మూలంగా మెట్ట ప్రాంతాల్లో మూడు సర్వీసెస్‌కంటే ఎక్కువ ఉంటే వారిని ఉచిత విద్యుత్‌నుండి తొలగిస్తున్నామని చెప్పారు. వారు యూనిట్ యాభై పైసలు పెట్టి కొనుక్కోవాలని చెప్పట జరిగింది. ఆవిధంగా లెక్కల ప్రకారం చూస్తే రమారమి మూడు లక్షలు వచ్చింది. వారియొక్క వినియోగం 1568 మిలియన్ యూనిట్లు. దానివల్ల వారికి అదనంగా రూ.89 కోట్లు మెట్టప్రాంతాల్లో మూడు సర్వీసులకంటే మించినవారికి భారంపడుతుంది. రబీ సీజన్‌లో వరిపంట వేయవద్దని చెప్పారు. వేస్తే యూనిట్‌కు ఇరవై పైసలు కట్టాలని చెప్పారు. ఆవిధంగా చూస్తే రబీ సీజన్‌లో 7,000 సర్వీసెస్ ఎఫెక్ట్ అవుతున్నాయి. సుమారు 2,600 మిలియన్ యూనిట్లు ఆవిధంగా ఖర్చవుతుంది. దీనిని ఇరవై పైసల

చొప్పున లెక్కిస్తే సుమారు రూ.52 కోట్లు వస్తుంది. ఆయకట్టు ప్రాంతంలో రెండున్నర ఎకరాలకంటే ఎక్కువ భూమి ఉన్నవారికి ఇవ్వటానికి లేదు. వారు కూడా యాభై పైసలు చొప్పున చెల్లించాలని చెప్పటం జరిగింది. ఆవిధంగా 1,50,000 సర్వీసెస్ ఉన్నాయి. 940 మిలియన్ యూనిట్స్ అక్కడ ఉన్నాయి. రూ.47 కోట్లు అక్కడ పెరుగుతుంది. ఆదాయం పన్ను చెల్లించే రైతులకు ఉచిత కరెంట్ ఉండదు. వారు యూనిట్‌కు రెండు రూపాయల చొప్పున కట్టాలని ఉన్నది. ఆవిధంగా 1,50,000 మంది 940 మిలియన్ యూనిట్స్‌వరకు వాడతారు. ఆవిధంగా రూ.188 కోట్లు వసూలుచేస్తున్నారు. నేను చెప్పేదేమంటే మీరు ఒకప్రక్క రైతులందరికీ ఫ్రీ పవర్, ఫ్రీ పవర్ అని చెబుతూనే వైట్ పేపర్‌ద్వారా, ఈరోజు ప్రవేశపెట్టిన నూతన విద్యుత్ విధానంద్వారా రైతాంగంనుండి డైరెక్ట్‌గా రూ.376 కోట్లు డిమాండ్ చేస్తున్న మాట వాస్తవం కాదా అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఆవిధంగా చూసినప్పుడు, లెక్కలుతీస్తే 6,252 మిలియన్ యూనిట్లు ఉచిత విద్యుత్‌నుండి వెళ్లిపోయి రెండు రూపాయలకు కొనుక్కునే పరిస్థితిని ఈనాడు రైతాంగానికి కల్పించిన విషయం వాస్తవం కాదా అని మీద్వారా అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్: పూర్తిచేయండి. You have to close it now.

శ్రీ కె. సుబ్బారాయుడు: పూర్తిచేస్తున్నాను అధ్యక్షా. దీని మూలంగా 6,252 మిలియన్ యూనిట్స్ ఉచిత విద్యుత్‌ను డబ్బులుపెట్టి, రెండు రూపాయలు లేక యాభై పైసలుపెట్టి కొనుక్కునే స్థాయికి రైతుల పరిస్థితి వెళుతుంది. సుమారు 13 లక్షల సర్వీస్‌లు ఈనాడు ఉచిత విద్యుత్‌నుండి వెనక్కుపోతున్నాయనే విషయాన్ని నేను రికార్డెడ్‌గా, సైంటిఫికల్‌గా చెబుతున్నాను. ఆనాడు మేము ఫ్రీ పవర్ అనే మాట అనలేదుగాని ఆరోజు మాకు ఉన్న డిమాండ్ సుమారు రూ.320 కోట్లు. మేము యూనిట్‌కు ఇరవై పైసలు, ముప్పై పైసలు కలెక్ట్‌చేశాము. చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉండగా మొత్తం డిమాండ్ రూ.320 కోట్లు మాత్రమేకాక సంవత్సరానికి సుమారు రూ.2,000 కోట్లు వేరేవిధంగా వారికి సబ్సిడి ఇచ్చాము. ఆవిధంగా 9 సంవత్సరాలకాలంలో సుమారు రూ.20,000 కోట్లు ఒక్క వ్యవసాయరంగానికే కేటాయించిన ఘనత యావత్ భారతదేశంలో ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, అదీ చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వానికి మాత్రమే దక్కింది. ఈరోజు మీరు ఉచిత విద్యుత్, ఉచిత విద్యుత్ అంటూ ఆంధ్రదేశం, భారతదేశాలలోనేకాక ప్రపంచదేశాలన్నింటిలో డప్పు కొట్టుకుంటూ రైతాంగానికి రూ.376 కోట్లు ఇవ్వటం ఏవిధంగా సమంజసం? దీనిపై రోశయ్యగారు ఖచ్చితమైన రిప్లై చెప్పాలి.

నూతన విద్యుత్ విధానం ప్రకారం 2006 లోపు కెపాసిటర్స్, ఫుట్‌వాల్స్ తప్పనిసరిగా మార్చుకోవాలి. మార్చ్ 2008 నాటికి మొత్తం సర్వీస్‌లు అన్నీ డి.ఎస్.ఎమ్. పద్ధతిలో ఉండాలి. ఆవిధంగా చేయకపోతే వారికి ఉచిత విద్యుత్ ఉండదని మీరు నూతన విద్యుత్ విధానంలో ప్రింట్‌చేశారు. ముఖ్యమంత్రిగారే ఆ ప్రింట్‌చేసిన పుస్తకాన్ని విడుదలచేశారు. 2006 నాటికి ఫ్రిక్షన్‌లెస్ ఫుట్‌వాల్స్, కెపాసిటర్స్ అన్నీ మార్చుకోవాలంటే ఒక్కొక్క సర్వీస్‌కు కనీసం పదివేల రూపాయలు ఖర్చవుతుంది. అదేవిధంగా 2008 నాటికి మొత్తం డి.ఎస్.ఎమ్. పద్ధతిలో ఇన్‌క్లూడింగ్ మోటర్‌తో వెళ్లాలంటే ప్రతి సర్వీస్‌కు సుమారు రూ.30,000 ఖర్చవుతుంది.2006, 2008 అంటూ మీరు పెట్టిన నిబంధన మూలంగా రైతాంగానికి రూ.7,050 కోట్ల అదనపు భారంపడింది. ఉచిత విద్యుత్‌వారు పొందాలంటే వారిపైన సుమారు రూ.7,050 కోట్ల అదనపు భారం పడుతున్న విషయం వాస్తవం కాదా? మీరు అధికారంలోకివచ్చి పదినెలల మాత్రమే అయినది. ఇంత కొద్దికాలంలో రూ.7,050 కోట్లు భరించే ఆర్థికపరిపుష్టి రైతాంగానికి వచ్చిందా? మీకంటే వస్తున్నాయి. టెండర్స్, గిండర్స్ అంటూ చేసిన కార్యక్రమాలవల్ల పది నెలల్లో మీయొక్క ఆర్థికపరిపుష్టి బాగా పెరిగిందని ఒప్పుకుంటాము. మీ ఆదాయంవలే రైతాంగంయొక్క ఆదాయం పెరగలేదనే సత్యాన్ని గమనించాలి.

మేము అధికారంలో ఉన్నప్పుడు ఈ సిస్టమ్స్ అన్నీ డెవలప్‌చేయటానికి ప్రయత్నించాము. కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం మాదిరిగా రైతాంగాన్ని మోసం చేయకూడదనే ఉద్దేశ్యంతో లైన్స్, డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ ఇంప్రూవ్‌చేయటానికి 10,650 కోట్లు

ఇన్వెస్ట్ చేశాము. చరిత్రలో ఏనాడూ లేనివిధంగా చంద్రబాబునాయుడుగారి హయాంలో, కేవలం 9 సంవత్సరాల కాలంలో జనరేషన్‌లో 4,000 మిలియన్ యూనిట్లు యాడ్ చేసిన విషయాన్ని గుర్తుచేస్తున్నాను. గ్రిడ్స్ ఫెయిల్ అవుతూ ఉండడాన్ని దృష్టిలో పెట్టుకుని గ్రిడ్ సరఫరా పంపిణీ వ్యవస్థలో ప్రాబ్లం ఉందన్న విషయాన్ని గమనించి సుమారు 150 మిలియన్ యూనిట్ల పవర్‌ను సప్లైచేసి పంపిణీ వ్యవస్థను ఎక్కడా చెడిపోకుండా ఉండేవిధంగా చేశాము.

మిస్టర్ స్పీకర్: కంప్లీట్‌చేయండి. 304లో కూడా అరగంట మాట్లాడితే ఎట్లా?

శ్రీ కె. సుబ్బారాయుడు: అధ్యక్షా, మేము అధికారంలో ఉన్న సమయంలో శ్రీశైలం రిజర్వాయర్‌లో నీరు లేవు. ఈనాడు శ్రీశైలంలో 839 అడుగుల నీరు ఉన్నది.
మ12.30

మీరు ఇచ్చిన వైట్ పేపర్‌లో కాని, లెటర్ ప్రకారం శ్రీశైలంలో 9 మిలియన్ యూనిట్సు విద్యుత్ హైడల్ పవర్ జనరేట్ చేస్తున్నాము. ఇంత ఎక్కువ హైడల్ పవర్ జనరేట్ అవుతున్నా, ఉచిత పవర్‌ను కట్ చేయడం ఎంత వరకు సమంజసమని అడుగుతున్నాను. అగ్రికల్చర్ సర్వీసులలో బోర్ చెడిపోతే ఉన్న సర్వీసును షిఫ్ట్ చేసుకుంటామంటే మా గవర్నమెంట్‌లో పర్మిషన్ ఇచ్చే వాళ్లము. మీ ప్రభుత్వంలో షిఫ్టింగ్‌కు అడిగితే ఏరియర్స్ కట్టమని అంటున్నారు. ముఖ్యమంత్రిగారు ఎల్‌బి స్టేడియంలో వేలాది మంది ముందు హావభావాలు వ్యక్తం చేస్తూ మొదటి సంతకం పెట్టిన తరువాత ఏరియర్స్ అంటే ఎలా? ఎస్‌సి కార్పోరేషన్ బోర్‌వెల్స్‌కు ఒక్క సర్వీసు కూడా ఇవ్వడం లేదు. బిల్ పెండింగులో ఉందని, డీ లిస్టులో ఉందని అంటున్నారు. ఎన్నికల ముందు ఉచిత కరెంటు అంటే రైతు అనే ప్రతి ఒక్కరికి ఇస్తామని, చిన్నా, పెద్ద తేడా లేదని, మెట్ట, డెల్టా తేడా లేదని అన్నారు. ఆ రోజు చెప్పిన మాటను నూటికి నూరు శాతం నిలబెట్టుకోవాలని, మీరు ఇచ్చిన హామీని ఒక్క అడుగు కూడా వెనుకకు వేయడానికి వీలు లేదని తెలియ చేస్తున్నాను. ప్రతిపక్ష నాయకులుగా ఉన్నప్పుడు చేసిన వాగ్దానాన్ని, ఫ్రీ కరెంటును నూటికి నూరు శాతం ఇంప్లిమెంట్ చేయాలని తెలుగుదేశం పార్టీ నుండి డిమాండు చేస్తున్నాను.

•డా.జి. చిన్నారెడ్డి (వనపర్తి): అధ్యక్షా, ఈ రాష్ట్రంలో కాంగ్రెసు పార్టీ అధికారంలో వచ్చిన తరువాత వ్యవసాయానికి, రైతాంగానికి ఉచిత విద్యుత్ ఇవ్వడం జరుగుచున్నది. ఎన్నికల ముందు కాంగ్రెసు పార్టీ వాగ్దానం చేసింది. ఈ రాష్ట్రంలో ఉండే రైతాంగానికి వ్యవసాయం బాగా భారం అయిపోయింది. వ్యవసాయంలో బాగా పెట్టుబడులు పెరగడం వల్ల, లాభసాటిగా లేకపోవడం వల్ల రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. మెట్ట ప్రాంతాలలో రైతులు వర్షంపై ఆధారపడుతున్నారు. రైతులు బోర్లు, బావులు, కరెంటు మోటర్సు ద్వారా వ్యవసాయం చేస్తున్న రైతులకు కరెంటు ఛార్జీలు గత ప్రభుత్వంలో తెలుగుదేశం ప్రభుత్వం విపరీతంగా పెంచడం జరిగింది. ఆనాడు చంద్రబాబు నాయుడుగారు తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఏడు పర్యాయాలు కరెంటు ఛార్జీలు పెంచడం జరిగింది. అలా పెంచిన విద్యుత్ ఛార్జీలు రైతుపై భారమయ్యాయి. కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వస్తే రైతాంగానికి ఉచితంగా విద్యుత్ ఇస్తామని ఎన్నికలకన్నా ముందు చెప్పడం జరిగింది. ఆ విధంగా ఈ రోజు అమలు చేయడం జరుగుచున్నది. గోబెల్సుకు నిజమైన వారసులమనే విధంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, ఈ రోజు తెలుగుదేశం పార్టీ తరపున మాట్లాడిన వక్తలు పదే పదే ఒక అబద్ధాన్ని పదిసార్లు చెబితే నిజం అవుతుందని పద్ధతిలో చెబుతున్నారు. ఎన్నికలకు ముందు ఉచిత కరెంటు ఇస్తామని వాగ్దానం చేస్తే, రేపు కాంగ్రెసు పార్టీ గెలిచినా, ఉచిత కరెంటు ఇస్తామని చెప్పినా ఈ తీగలలో కరెంటు పారదు, కరెంటు ఉండదు, కేవలం బట్టలు ఆరవేయడానికి పనికి వస్తాయని

---

• An asterisk before the name indicates confirmation by the Member.

తెలుగు దేశం పార్టీ వారు అన్నారు. ఈ రోజు కరెంటు తీగల మీద బట్టలు ఆరవేస్తున్నారా? లేక రైతాంగం వాడుకుంటున్నారా? చెప్పాలని కోరుతున్నాను. బట్టలు ఆరవేయడానికి ముందు సుబ్బారాయుడుగారు ఆ తీగలను ఒకసారి పట్టుకుని చూడమనండి. ఆ తీగలలో కరెంటు ఉందో, లేదో తెలుస్తుంది. ఈ మాదిరిగా తప్పుడు ప్రచారం చేసి, ప్రజలలో అపనమ్మకం క్రియేట్ చేయాలని చూస్తున్నారు. రైతాంగం ఉచిత విద్యుత్ విధానం వల్ల లబ్ధి పొందుతుంటే ఓర్వలేకపోతున్నారు. కాంగ్రెసు పార్టీ ప్రభుత్వంలో విజయ భాస్కర్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతాంగానికి హార్స్ పవర్‌కు రు.75లతో విద్యుత్ సరఫరా అయ్యేది. ఆనాడు మహానుభావుడు ఎన్.టి. రామారావుగారు 1994లో తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే రైతాంగానికి హార్స్ పవర్‌కు రు.50లు కరెంటు ఇస్తామని అంటే రైతాంగం నమ్మి ఓట్లు వేయడం జరిగింది. ఎన్.టి.రామారావుగారు ముఖ్యమంత్రి అయిన తరువాత రు.50లకు హార్స్ పవర్ కరెంటు ఇవ్వడం జరిగింది. వారు ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలం ఆ విధానం కొనసాగింది. వారి తరువాత చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రి అయిన తరువాత 1995లో త్రీ హార్స్ పవర్‌కు రు.150లు ఫైవ్ హార్స్ పవర్ మోటారుకు రు.250లు ఉండేది. వారి తొమ్మిది సంవత్సరాల పరిపాలనలో 2003-04 వచ్చే సరికి త్రీ హార్స్‌పవర్ మోటరుకు రు.825లు , ఫైవ్ హార్స్ పవర్ మోటరుకు రు.2125లు పెంచడం జరిగింది. ఆవిధంగా రైతులు పెంచిన విద్యుత్ చార్జీలు కట్టే పరిస్థితి వచ్చిందని మనవి చేస్తున్నాను. ఫైవ్ హార్స్ పవర్ మోటరుకు దాదాపు రు.1875లు పెంచడం జరిగింది. ఈ పెంచిన విద్యుత్ ఛార్జీలు రైతాంగంపై భారం అయ్యాయి. ఆ భారాన్ని తగ్గించడానికి , కాంగ్రెసు పార్టీ సిఎల్‌పి నేతగా రాజశేఖర్ రెడ్డిగారు వాగ్దానం చేయడం జరిగింది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం వ్యావసాయిక రాష్ట్రం అని గమనించాలి. నూటికి 75 శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడి బ్రతుకుతున్నారు. చిన్న, సన్నకారు రైతులు 80 శాతం పైబడి ఉన్నారు. కార్పోరేట్ వ్యవసాయం చేసే పెద్ద రైతులు చాలా తక్కువ మంది ఉన్నారు. కార్పోరేట్ ఆధీనంలో ఉండేభూమి ఒక శాతం, పెద్ద రైతులు ఒక్క శాతం ఉండేవారు. మిగతా 20 శాతం వరకు మధ్య తరగతి రైతులున్నారు. చిన్న , సన్నకారు రైతులకు ఉపయోగపడే విధంగా ఈ కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది. దేశం మొత్తం మీద చూసినా మన రాష్ట్రంలో ఉండే విద్యుత్ కనెక్షన్సు, మోటారు కనెక్షన్సు మిగతా ఏ రాష్ట్రంలో లేవని సభ దృష్టికి తెస్తున్నాను. ఉత్తరప్రదేశ్ చూస్తే దేశంలో పెద్ద రాష్ట్రం అయినప్పటికీ, అక్కడ 450 లక్షల టన్నుల ఆహారధాన్యాలు ఉత్పత్తి అవుతున్నాయి. అక్కడ విద్యుత్ కనెక్షన్సు 8,35,642 మాత్రమే.

మ.12.40

## (శ్రీ సి. నర్సిరెడ్డి గారు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

అధ్యాక్షా, ఈనాడు ధాన్యాగారం అయినటువంటి పంజాబ్ రాష్ట్రాన్ని చూస్తే అక్కడ ఉత్పత్తి అయ్యే ఆహార ధాన్యాలు 250 లక్షల టన్నులు. ఇక్కడ వున్నటువంటి విద్యుత్ కనెక్షన్‌లు కేవలం 8,35,651 మాత్రమే. అదే మాదిరిగా పక్కనున్న హర్యానా చూసినట్లయితే అక్కడ ఉత్పత్తి అయ్యే ఆహార ధాన్యాలు 1,40,000 టన్నులు. ఇక్కడ వున్న విద్యుత్ కనెక్షన్‌లు 4,35,537. వెస్ట్ బెంగాల్ రాష్ట్రములో ఉత్పత్తి అయ్యే ఆహార ధాన్యాలు 1,60,000 టన్నులు మాత్రమే. ఇక్కడ అతి తక్కువగా కేవలం 1,12,322 విద్యుత్ కనెక్షన్‌లు మాత్రమే వున్నాయి. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రమునకు సంబంధించి ఇక్కడ ఉత్పత్తి చేసే ఆహారధాన్యాలు 140 లక్షల టన్నులు వుంటే, 25 లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్‌లు వున్నాయని, అత్యధికంగా మన రాష్ట్రములోనే వున్నాయనే మాటను మనవి చేస్తున్నాను. అవి కూడా మెట్ట ప్రాంతాలలోనే, చిన్నకారు, సన్నకారు రైతులకు మాత్రమే ఈ విద్యుత్ కనెక్షన్‌లు వున్నాయి. ఒకసారి మన రాష్ట్ర పరిస్థితిని చూస్తే మన రాష్ట్రములో సాగుకు అనుకూలంగా వున్న భూవిస్తీర్ణం ఒక కోటి ముప్ఫయి లక్షల హెక్టార్స్ మాత్రమే. ఇందులో నీటి పారుదల సౌకర్యం వున్న భూమి విస్తీర్ణం చూస్తే 55,49,000 హెక్టార్స్. ఈ రోజున ఈ 55,49,000 హెక్టార్స్‌లో కాలువల క్రింద ఎంత వున్నది, బావుల క్రింద ఎంత వున్నది, చెరువుల క్రింద ఎంత వున్నది? అనే విషయాలను పరిశీలించినట్లయితే, ఈ రోజున కాలువల క్రింద, ప్రాజెక్టుల క్రింద కేవలం 20,89,000 హెక్టారులు మాత్రమే. కాలువల క్రింద నీటిపారుదల సౌకర్యం వున్న భూవిస్తీర్ణం కేవలం 32 శాతం కాగా, చెరువుల క్రింద 6,34,000 హెక్టారుల భూమి సాగవుతుంది. ఇది కేవలం 11 శాతం మాత్రమే. 26,18,000 హెక్టార్ల పొలం బావుల క్రింద, బోర్లు క్రింద సాగు అవుతుంది. ఇది 47 శాతంగా వుంది. అంటే ఈ రోజున కాలువల క్రింద, చెరువుల క్రింద వుండే భూమి విస్తీర్ణం మొత్తాన్ని కలిపినా కూడా ఇది బావుల క్రింద,

బోర్ల క్రింద సాగయ్యే భూమి విస్తీర్ణం కంటే కూడా తక్కువగానే వుందనే మాటను మీద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ బావుల పైన, బోర్ల పైన, కరెంట్ మోటార్ల పైన ఎక్కువగా ఆధారపడే బీద రైతాంగానికి ఉచిత విద్యుత్ ఇస్తేనే వ్యవసాయంలో కొంతవరకూ నిలద్రొక్కుకోగలుగుతారు, వారికి లాభసాటిగా వుంటుంది. ఆత్మహత్యలను తగ్గించగలమనేటటువంటి సదుద్దేశ్యముతో ఈనాడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా, వారి నాయకత్వములో ఈ కార్యక్రమాన్ని అమలుపరచడం జరుగుతుంది అనే మాటను నేను సవినయంగా మనవి చేస్తున్నాను. ఈనాడు ఎవరైతే ఇన్‌కం ట్యాక్స్ కట్టేటటువంటి రైతులు వున్నారో, ఎవరికైతే ఎక్కువ విస్తీర్ణం పొలం వున్న రైతులు వున్నారో, అలాంటి వారికి ఉచిత విద్యుత్ ఇవ్వడం సరైన పద్ధతి కాదు అని అనేక విజ్ఞప్తులు రావడం జరిగిందనే మాటను మనవి చేస్తున్నాను. ఈనాడు తెలుగుదేశం పార్టీలో, అవతల ప్రక్కన కూర్చున్న చాలామంది నాయకులు చెప్పారు. రాజశేఖర రెడ్డి గారికి 20 కనెక్షన్స్ వున్నాయి, రఘువీరారెడ్డి గారికి 15 కనెక్షన్స్ వున్నాయి, చంద్రబాబు నాయుడు గారికి 30 కనెక్షన్స్ వున్నాయని చెప్పారు. ఇలాంటి వారికి ఎందుకు ఉచిత విద్యుత్? బీద వారికి ఇవ్వాలని చెప్పారు. ఒక్క కనెక్షన్, రెండు కనెక్షన్స్, మూడు కనెక్షన్స్ వున్న బీద రైతుకు ఇవ్వాలి అనే మాట పదే, పదే ప్రచారం చేయడం జరుగుతుంది. ఈ ఉచిత విద్యుత్ వలన కేవలం ధనవంతులు మాత్రమే లాభపడడానికి ఉపయోగపడుతుంది. బీదవారికి కాదు అనే మాట కూడా ప్రచారం చేయడం జరుగుతుంది. ఇక్కడ 80 శాతం మంది చిన్న, సన్నకారు రైతులు వుండగా, కేవలం 5 శాతం మాత్రమే ఈరోజున కార్పోరేట్ వ్యవసాయం గాని, ధనవంతులైన రైతులు వున్నారు. ఈరోజున భూమి విస్తీర్ణం చూసినట్లయితే చిన్న, సన్నకారు రైతుల చేతులలో 60 శాతం పొలం వుండగా, ధనవంతులైన రైతులు, కార్పోరేట్ వ్యవసాయం క్రింద 40 శాతం పొలం వుంది. ఉచిత విద్యుత్ ప్రకటించిన తరువాత ధనవంతులైన రైతులు, కార్పోరేట్ సెక్టార్ క్రింద మాత్రమే విద్యుత్ వినియోగం ఎక్కువ అయినదనే మాట తమ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. విద్యుత్ వినియోగాన్ని క్రమబద్ధీకరణ చేయాలని, బీదవారికి సక్రమంగా విద్యుత్‌ను సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. బీద రైతాంగానికి, ఎవరికైతే ఈ రోజున మెట్ట వ్యవసాయంలో మూడు విద్యుత్ కనెక్షన్‌లు వున్నాయో, వారికి కూడా ఉచితంగా ఇస్తామని, అలాగే మూడు కంటే ఎక్కువగా విద్యుత్ కనెక్షన్‌లు వున్న వారు యూనిట్‌కి 20 పైసలు చొప్పున కట్టవలసి వుంటుందనే మాట కూడా చెప్పడం జరిగింది. ఆయకట్టు ప్రాంతములో ఎక్కడైతే రెండున్నర ఎకరాలు వున్న వారికి మాత్రమే ఉచిత విద్యుత్ వుంటుంది. రెండున్నర ఎకరాల కంటే ఎక్కువ వున్నవారికి యూనిట్‌కు ఇరవై నయాపైసలు చొప్పున, యాభై పైసలు చొప్పున కట్టవలసి వుంటుందని కూడా ప్రభుత్వం ఈరోజున ప్రకటించడం జరిగిందనే మాటను మీతో మనవి చేస్తున్నాను. అందుకని నేను కోరుతుంది ఏమిటంటే ఈ ఉచిత విద్యుత్‌లో స్వల్ప మార్పులు చేసి, ఈ ఉచిత విద్యుత్ పథకాన్ని ఇంకా బాగా చేయాలనే ఉద్దేశ్యముతో తప్ప ప్రభుత్వానికి వేరే ఉద్దేశ్యము లేదనే మాట కూడా నేను సవినయంగా మనవి చేస్తున్నాను. దీనిని తప్పుగా ప్రచారం చేయవద్దని నేను కోరుతున్నాను. ఇంకా పటిష్టముగా చేసి బీద రైతాంగానికి ఉపయోగపడే విధంగా ఈ విద్యుత్ సరఫరా కావాలని, ఇంకా ఎక్కువ విద్యుత్ కనెక్షన్స్‌ను ఇవ్వవలసిన అవసరం వుందనే విషయాన్ని మనవి చేస్తున్నాను. విద్యుత్ కనెక్షన్స్‌కు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పైన ఎలాంటి భారం పడకుండా ఉచితంగా యాభై వేల కనెక్షన్స్‌ను ఈ సంవత్సరము రైతాంగానికి ఇవ్వడానికి నిర్ణయం చేసింది. ఈ యాభై వేల కనెక్షన్స్ మాత్రమే కాకుండా రైతాంగానికి ఇంకా అవసరమయితే తత్కాల్ స్కీం క్రింద ఎంతమంది రైతులు దరఖాస్తు పెట్టుకున్నా, వారికి విద్యుత్ కనెక్షన్స్ ఇవ్వాలని, దానికి గాను యూనిట్‌కి ఇరవై నయా పైసలు చొప్పున వసూలు చేయాలని చెప్పడం జరిగింది. గతంలో తెలుగుదేశం మరీ ముఖ్యంగా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా వున్నటువంటి తొమ్మిది సంవత్సరముల కాలమును చూడమని నేను కోరుతున్నాను. చివరకు విద్యుత్ కనెక్షన్‌లు ఉచితంగా ఇచ్చేది పూర్తిగా మర్చిపోయారు అనే మాటను మనవి చేస్తున్నాను. ఎవరైనా రైతు విద్యుత్ కనెక్షన్ కావాలంటే హార్స్ పవర్‌కి వెయ్యి రూపాయల చొప్పున కట్టినటువంటి పరిస్థితిని మనం చూడడం జరిగింది. మూడు హార్స్ పవర్‌లు కనెక్షన్స్ కావాలంటే మూడు వేలు కట్టాలి, ఐదు హార్స్ పవర్స్ కనెక్షన్స్ కావాలంటే ఐదు వేలు కట్టాలి. వారు ఆ విధంగా కట్టించుకున్నా కూడా ఒక్క పోల్ ఇచ్చిన పాపాన పోలేదు, వైరు ఇచ్చిన పాపాన పోలేదు, ట్రాన్స్‌ఫార్మర్ ఇచ్చిన పాపాన పోలేదు. రైతే గుంజలు పాతుకోవాలి. రైతే సర్వీసు వైరు తెచ్చుకోవాలి. ఆ మాదిరిగా విద్యుత్ కనెక్షన్స్‌ను ఆనాడు ఇవ్వడం జరిగింది. తొమ్మిది సంవత్సరముల కాలంలో ఎన్ని కనెక్షన్స్‌కు వీళ్లు డబ్బు కట్టించుకున్నారు, ఎన్ని కనెక్షన్స్ ఇచ్చారు మొదలైన వివరాలను నన్ను

చెప్పమంటే చెబుతాను, నా దగ్గర చాలా సమాచారం వుంది. అదే విధంగా రైతాంగానికి ఈనాడు అక్రమ కనెక్షన్స్ వున్నాయంటే, అనాథరైజ్‌డ్ కనెక్షన్స్ వున్నాయంటే అవి కేవలం క్రమబద్ధీకరణ లేకుండా, రైతాంగము అడిగినా కూడా విద్యుత్ కనెక్షన్స్ ఇవ్వక పోవడం వల్లనే ఈనాడు రైతాంగము బోర్లు వేసుకొని అక్రమంగా విద్యుత్ కనెక్షన్ తీసుకోవడం జరిగినది. విద్యుత్ కనెక్షన్ లేకుంటే నీళ్లు పారించుకొనే అవకాశం లేదు. కాబట్టి ప్రభుత్వం ఇవ్వకపోయినా కూడా ఈనాడు రైతే కొకేకలు తగిలించుకొని విద్యుత్ ఉపయోగించడం జరిగిందనే మాట మనవి చేస్తున్నాను. గతంలో మాదిరిగా రైతాంగము ఉచిత విద్యుత్ కనెక్షన్‌లు కావాలని అడిగారో, వారికి కాంగ్రెస్ ప్రభుత్వం యాభై వేల రూపాయలను ఉచితంగా ఇవ్వాలని, యూనిట్‌కి 20 పైసలు చొప్పున తత్కాల్ స్కీం క్రింద ఒక లక్ష కనెక్షన్స్‌లు కావాలన్నా ఇవ్వడానికి సిద్ధముగా వుందనే మాటను మనవి చేస్తున్నాను. నిన్నటి రోజున నా నియోజకవర్గము అయిన వనపర్తిలో, వనపర్తి మండలములో జనరల్ బాడీ సమావేశం జరిగింది. అక్కడ వుండే విద్యుచ్ఛక్తికి సంబంధించిన విషయాలను రివ్యూ చేసినప్పుడు అక్కడి వారు కొన్ని సంగతులు చెప్పడం జరిగింది. అక్కడ ఆథరైజ్‌డ్ కనెక్షన్స్ 2,641 వుండగా, అనాథరైజ్‌డ్ కనెక్షన్స్ 210 మాత్రమే వున్నాయి. నూతన విద్యుత్ విధానం వలన ఈ 2,641 కనెక్షన్స్‌లో ఎంత మందికి కరెంటు బిల్లులు కట్టే పరిస్థితి వస్తుందనే మాట అడిగితే కేవలం నలుగురు మాత్రమే విద్యుత్ బిల్లులు కట్టే పరిస్థితి వస్తుంది. ఆ నలుగురిలో కూడా ఇద్దరు ఇన్‌కం ట్యాక్స్ కట్టే వారు వున్నారు మరో ఇద్దరు మూ. కనెక్షన్స్ కన్నా ఎక్కువ ఉన్నవారు. 2,641 కనెక్షన్స్‌లో మూడు కనెక్షన్‌లు కలిగి వున్నవారు కేవలం ఇద్దరు రైతులు మాత్రమే. ఈ రోజున అక్కడ నలుగురికి మాత్రమే విద్యుత్ బిల్లులు కట్టే పరిస్థితి వుంది. దాదాపు 2,637 మందికి ఉచితంగా విద్యుత్ అందబడుతుంది అనే మాట కూడా మనవి చేస్తున్నాను.

మ.12.50

అధ్యక్షా, ఆ ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా చూసినట్లయితే... 10 శాతం మంది రైతులు మాత్రమే విద్యుత్ బిల్లులు కట్టే పరిస్థితి ఉంటుంది, 90 శాతం మంది ముఖ్యంగా బీద చిన్న సన్న కారు రైతులు విద్యుత్ బిల్లులు కట్టే అవసరం లేదు. అనవసరంగా దీనిపైన తప్పుడు ప్రచారం చేసి ప్రభుత్వం పైన బురద జల్లే కార్యక్రమం చేస్తే అది వారి పై (తెలుగుదేశం)¯óþ పడుతుందని మనవి చేస్తున్నాను. దీనిని పటిష్టంగా అమలు చేసేందుకు ఇంకా సరైన సూచనలు ఇవ్వవలసిందిగా తమరి ద్వారా కోరుతూ, ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు తమకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, గౌరవసభ్యులు డా.జి. చిన్నారెడ్డి గారు మాట్లాడుతూ మా ప్రభుత్వం చాలా బ్రహ్మాండంగా చేస్తుంది, మీ ప్రభుత్వ టైంలో చాలా రేట్స్ పెంచారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున గతంలో చేసిన వాగ్ధానాలను గుర్తుచేస్తూ ఇప్పుడు ఏమి జరుగుతుందో చెబుతారని నేను అనుకున్నాను. మొత్తం ఎంటైర్ మెంబర్స్ గవర్నమెంట్ రిప్లై చదివారో చదవలేదో నాకు తెలియదు కాని ఈనాడు ఒక సారి ఇది చదివినట్లయితే కంప్లీట్‌గా ....

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం)

సార్, 304 మేము ఇచ్చాము. ఇంపార్టెంట్ సబ్జెక్ట్ ఇది. మొత్తం మిస్‌లెడ్ చేసుకుంటూ ....

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం)

ఇది అతి కీలకమైన సమస్య. ఒక వైపు ఏమో పవర్ సప్లై రాష్ట్రంలో సరిగ్గా లేదు. ఎటుచూసినా అయిదారు గంటలు కంటే సక్రమంగా ఎప్పుడూ ఇవ్వడం లేదు. రోజుకి నాలుగు సార్లు పోతుంది. గతంలో ఎన్నికలప్పుడు పవర్ పైన డిబేట్లు, డిస్కషన్లు జరిగాయి. ఈనాడు మొత్తం ఎంటైర్ పాలసీని రివర్స్ చేస్తూ రైతాంగాన్ని మోసం చేసి మేమేదో దెబ్బతీసామని మాట్లాడుతుంటే ...... ఈనాడు నేను ఒక్కటే అడుగుతున్నాను. రోశయ్య గారు, ముఖ్యమంత్రి గారు కూడా ఇక్కడ ఉన్నారు.

ఛైర్మన్: మీరు క్లారిఫికేషన్స్‌లో అడగండి.

SRI T. DEVENDAR GOUD: I am asking one clarification. ఈ ఇంప్రూవ్‌మెంట్‌లో, పాలసీ డాక్యుమెంట్‌లో by 2006 ....

ఛైర్మన్: మీరు క్లారిఫికేషన్స్ జవాబు వచ్చిన తరువాత అడగాలి కదా!

శ్రీ టి. దేవేందర్ గౌడ్: సార్ పచ్చి మోసం ఇదంతా! 2006 నాటికి మొత్తం మోటర్లు, పంపుసెట్లు, పైపులు, ఫుట్‌వాల్వ్స్ అన్నీ మార్చుకోవాలని కండిషన్స్ పెట్టారు. ఆ విధంగా మార్చుకోకపోతే మేము ఇస్తున్న ఫ్రీ సప్లై ఉండదని చాలా స్పష్టంగా డాక్యుమెంట్‌లో పెట్టారు. అధ్యక్షా, మీకు కూడా తెలుసు, ఒక రైతుకు 5 హెచ్.పి మోటర్ కొన్నా పంపు సెట్టు మార్చుకోవాలనుకున్నా ముప్పై వేల రూపాయలు ఖర్చు అవుతుంది.

(మైక్ కట్ చేశారు)

CHAIRMAN: I am sorry.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

శ్రీ కరణం బలరామకృష్ణ మూర్తి (అద్దంకి ): అధ్యక్షా, క్లారిఫికేషన్ ఇవ్వాలి కదా!

ఛైర్మన్: దేవేందర్ గౌడ్ గారు! మీరు ఉపన్యాసం మొదలుపెడితే ఎట్లా?

SRI N. KIRANKUMAR REDDY (Vyalpadu): I am on Point of Order.

CHAIRMAN: What is your Point of Order?

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి: ఆల్‌రెడీ ఒక సభ్యుడు తెలుగుదేశం పార్టీ నుండి మాట్లాడడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నుండి ఒక సభ్యుడు మాట్లాడాడు. ఇంకా వేరే పార్టీల వాళ్లు మాట్లాడవద్దా? మినిస్టర్ గారు రిప్లై ఇచ్చిన తరువాత వారిని క్లారిఫికేషన్స్ అడగమనండి. మినిస్టర్ రిప్లై ఇవ్వకుండా ఈ క్లారిఫికేషన్స్ ఏమిటి? ఇవన్నీ కొత్త పద్ధతులు. Let the other members finish.

(అంతరాయం)

ఛైర్మన్: దేవేందర్ గౌడ్ గారు! మీకు క్లారిఫికేషన్స్ అప్పుడు ఛాన్స్ ఇస్తాను. ఇప్పుడు 5 నిమిషాలు ఇచ్చాను కదా! వేరే పార్టీల వాళ్లకు కూడా అవకాశం ఇవ్వాలి కదా! దయచేసి మీరు ముందు ఒక్కరు మాట్లాడడం నేర్చుకోండి. ఇలా అందరూ మాట్లాడితే ఎలా? నేను మీకు అవకాశం ఇవ్వను. మీ పార్టీ తరపున ఒకరు మాట్లాడారు కదా! మీరు ఇంతమంది మాట్లాడితే నేను జవాబు చెప్పను. అందరూ కూర్చోండి. ఎందుకు అందరూ లేస్తారు?

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, I know my limitations. ఇది మా పార్టీ తరపున వేసిన 304. మా కోటాలో ఇది వచ్చింది.

ఛైర్మన్: దేవేందర్ గౌడ్ గారు! మీ పార్టీ తరపున ముక్కాల్ గంట సేపు మాట్లాడే అవకాశం ఇచ్చాను. తరువాత కాంగ్రెస్ పార్టీ వాళ్లు మాట్లాడారు. మీరు చెప్పండి! వేరే పార్టీ వాళ్లకు అవకాశం ఇవ్వొద్దా? మీ పార్టీ తరపున 2 మాట్లాడితే వేరే పార్టీల వాళ్లను ఏమి చెయ్యాలి. కావాలంటే, వాళ్లు మాట్లాడిన తరువాత మీకు అవకాశం ఇస్తాను. మీరు ఈ ఉపన్యాసం ఇస్తే ఎట్లా?

శ్రీ వి. వసంత కుమార్ (ఉంగుటూరు): సార్, పాయింట్ అఫ్ సబ్మిషన్.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ఛైర్మన్: మీకు క్లారిఫికేషన్స్‌లో అవకాశం ఇస్తాను. మీరందరూ ఎందుకు ఒకటేసారి లేస్తారు? కూర్చోండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, మీరు నాకు అవకాశం ఇచ్చి ఉంటే ఈపాటికి అయిపోయి ఉండేది.

ఛైర్మన్: మీకు ఒక్క నిమిషంలో పూర్తి చేస్తానంటే నేను మీకు అవకాశం ఇస్తాను. వాళ్లంతా ఎందుకు అల్లరి చేస్తున్నారు? దేవేందర్ గౌడ్ గారు! మీరు కొంచెం వాళ్లకు చెప్పండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, నేను గవర్నమెంట్‌ను స్ట్రెయిట్‌గా ఒక క్వశ్చన్ అడుగుతున్నాను. ఫైనాన్స్ మినిస్టర్ గారు లెక్కల్లో చాలా ఎక్స్‌పర్ట్. ఈరోజు మొత్తం రాష్ట్రంలో 22 లక్షల పవర్ కనెక్షన్స్ ఉన్నాయి. వీళ్లు ఏమి కండిషన్స్ పెట్టారంటే, వచ్చే సంవత్సరం అంటే 2006 కల్లా ఉన్నటువంటి పంపు సెట్లు, పైపులు అన్నీ మార్చుకోవాలి లేకపోతే ఫ్రీ కరెంట్ ఇవ్వమని అంటున్నారు. ఒకొక్క రైతుకు ముప్పై వేలు ఖర్చు అవుతాయి. ముప్పై వేల మీద నార్మల్‌గా ఈ టెన్ పర్సెంట్ రేట్ ప్రకారంగా ఇంట్రస్ట్ పెడితే మూడు వేల రూపాయలు రైతు మీద భారం పడుతుంది. కరెంట్ బిల్లు ఎంత కడుతున్నారంటే స్లాబ్ రేట్ ప్రకారంగా సంవత్సరానికి, 5 హెచ్.పి ఉన్న వాళ్లు 15 వందలు కూడా కట్టడం లేదు. దానికంటే డబుల్ ఈ రోజు వాళ్ల మీద పడుతుంది. 6900 కోట్ల రూపాయల భారం వేయబోతున్నారు. రైతాంగం పైన! ఆ విధంగా చేసుకోకపోతే మేము ఫ్రీ కరెంట్ ఇవ్వమని అంటున్నారు. చాలా స్పష్టంగా ఈ డాక్యుమెంట్‌లో చెప్పారు. ఇది వాస్తవమా?

(మైక్ కట్ చేశారు)

ఛైర్మన్: మీరు ఒక్క నిముషం అన్నారు. నేను ఒక్క నిముషం ఇచ్చాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మీరందరూ ఎందుకు లెగుస్తారు? మీరు కూర్చోండి. దేవేందర్ గౌడ్ గారు! మీరు క్లారిఫికేషన్ అప్పుడు ఇవన్నీ అడిగే మాట. గవర్నమెంట్ జవాబు మీద మీరు అడుగుతున్నారు. మినిస్టర్ గారిని జవాబు చెప్పనివ్వండి. జవాబు చెప్పినతరువాత మీరు క్లారిఫికేషన్స్ అడగండి నేను వద్దనను.

మ 1.00

శ్రీ ఎమ్.ఏ. గఫూర్ (కర్నూలు):- అధ్యక్షా,

SRI H. APPAIAH DORA (Tekkali): The meaning of clarification is where a doubt arises, the doubt is brought to the notice of the concerned persons, then only the answer will be given. It is not going on giving a lecture. Therefore, at that juncture, it is necessary and inevitable to give a finding on this particular matter.

CHAIRMAN: I have already given my finding.

SRI H. APPAIAH DORA: No finding is given.

చైర్మన్:- నేను చెప్పాను. వారు చెప్పిన తరువాత క్లారిఫికేషన్స అడగండి. జవాబు వస్తుంది అని చెప్పాను.

SRI H. APPAIAH DORA: Please hear me.

CHAIRMAN: I heard you. Please sit down.

శ్రీ ఎమ్.ఏ. గఫూర్:- అధ్యక్షా, నాకు మైకు ఇచ్చారు. వారు మాట్లాడుతున్నారు. ఇదేమి అవస్థ సర్ నాకు. లేవడం. కూర్చోవడం.

చైర్మన్:- మినిస్టర్ గారు జవాబు చెప్పిన తరువాత క్లారిఫికేషన్స్ అడిగితే జవాబు చెబుతారు అని చెప్పాను. వారు కూర్చున్నారు. దయచేసి మీరు కూడా కూర్చోండి. బిజినెస్ సాగనివ్వండి.

శ్రీ ఎమ్.ఏ. గఫూర్:- అధ్యక్షా, రాష్ట్రంలో వ్యవసాయం తీవ్రమైన సంక్షోభంలో ఉన్నటువంటి పరిస్థితులలో రాష్ట్రంలో ఉన్నటువంటి రైతాంగం బాగుపడడానికి వ్యవసాయాన్ని బాగు చేయడం కోసం ఉచిత విద్యుత్ ద్వారా రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల ప్రణాళికలలో రాసుకోవడం, ఆ రకంగా అధికారంలోకి వచ్చిన వెనువెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి గారు మొట్టమొదటి సంతకం ఆ ఫైలు మీద చేయడం రైతుల బకాయిలు రద్దు చేస్తూ ప్రభుత్వం చేసిన ప్రకటన రైతాంగంలో మంచి వాతావరణం సృష్టించింది. ఆ రకంగా ప్రభుత్వం రైతులను ఆదుకున్న ప్రభుత్వంగా ప్రారంభ దశలో మంచి గుర్తింపు కూడా ఈ ప్రభుత్వానికి వచ్చింది. మేము అభినందించాము. ఆ రకంగా ప్రభుత్వం కేవలం మాటల వరకే కాకుండా ఆచరణ చేసింది. ఏ రాజకీయ పార్టీ అయినా ఎన్నికల ముందు ఏనైతే చెబుతుందో ఎన్నికల తరువాత దానిని అమలు చేసే పరిస్థితులలో ప్రభుత్వాలు ఉంటే ప్రజాస్వామ్యం మీద గౌరవం పెరుగుతుంది. ప్రజలు ఆ రకంగా ప్రభుత్వం మంచి పని చేసినందుకు అభినందిస్తారు. మేము ఆ రోజు అభినందించాము కూడా. ఉచిత విద్యుత్ అమలుకు సంబంధించి ప్రారంభ దశలో అనేకమందికి అనేక అనుమానాలు ఉన్నాయి. సాంకేతికంగా సాధ్యం అవుతుందా, లేదా, పైగా ఇప్పటికే ఇబ్బందిలో ఉంది కదా అన్నారు. ఆనాడు అధికారంలో ఉన్న వారు ఇది అమలులో సాధ్యం అయ్యే వాగ్దానం కాదు, ఇక కరెంటు ఉండదు, రాష్ట్రం చీకటిలోకి పోతుంది అన్నారు. అయినప్పటికీ ధైర్యంగా మేము ఇస్తాము, చేసి చూపిస్తాము అని ఆ రోజు కాంగ్రెస్ పార్టీ అప్పుడు చెప్పారు. అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేసే ప్రయత్నం చేశారు. సంతోషం. కానీ ఎక్కువ కాలం కూడా కాలేదు. 9, 10 నెలలు అయింది. నేను కోరేది ఒక వాగ్దానం ప్రజలకు చేసిన తరువాత దాని ఇంప్లిమెంటేషన్, దాని మంచి చెడులు సమీక్షించుకోవడానికి 9, 10 మాసాలలో సమీక్షిస్తే ప్రజలు అపార్థం చేసుకుంటారు. కొంత కాలం గడవాలి. రెండు, మూడు సంవత్సరాలు ఆచరణలో చేసిన తరువాత అయ్యా మేము ఆ రోజు చెప్పాము. కానీ మా అనుభవం ఇది అనే పద్ధతిలో అన్నిపార్టీలను కాన్ఫిడెన్సులోకి తీసుకుని మాట్లాడితే ఆ రకంగా ఏదైనా చేయవచ్చు. ఎందుకంటే ఎలక్ట్రిసిటీ విషయంలో మేము మొదటి నుంచీ చెబుతున్నాము. ప్రభుత్వం చేయవలసిన పనులు కొన్ని ఉన్నాయి. ఆ రోజు మేము డిమాండ్ చేశాము. ఈరోజు కూడా డిమాండ్ చేస్తున్నాము. బి.పి.ఎల్ సమీక్షించండి. కాస్ట్ పెరిగిపోయింది, సబ్సిడీ పెరుగుతోంది అన్నారు. మేము కోరుతున్నాము. విద్యుత్ కొనుగోలులో ఇబ్బంది లేదు అని మీరు ఆ రోజు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెప్పారు. ఆ రోజు సమీకరిస్తాము అని ఇక్కడ ఈ సభలో కూడా చెప్పారు. కమిటీ కూడా వేశాము అన్నారు. ఆ కమిటీ ఏమయ్యింది? ఆ కమిటీ ఏ సమీక్ష చేసింది? ఇంతవరకూ సభ దృష్టికి తీసుకు రాలేదు. విద్యుత్ ఒప్పందాలలో చాలా లోపాలున్నాయి. మీరు సమీక్షించి వాటిని ఖచ్చితంగా స్ట్రీమ్‌లైన్ చేయాలి. ఏవైతే ఆ రోజులలో ఎక్కువ ఖర్చుతో పెట్టినవి, లేదా ఎక్కువ ఆదాయం ప్రైవేటు వారికి ఉండే

పద్ధతిలో ఒప్పందాలు జరిగాయో వాటిని అన్నిటినీ మీరు పద్ధతి ప్రకారం సమీక్షిస్తే తప్పనిసరిగా రైతులకు ఇచ్చే భారం మీరేదైతే చెబుతున్నారో అదంతా కూడా బిపిఎల్‌ని సమీక్షించడం ద్వారా ప్రభుత్వం రాబట్టుకోవడానికి మార్గం ఉంది. ఆ రకంగా చేయండి. రైతాంగంలో ఆత్మవిశ్వాసం కలిగించే కర్తవ్యం తీసుకున్న తరువాత ఆ ఆత్మవిశ్వాసం కొద్ది రోజులు కూడా పెట్టకుండా వెనుకకు పోతే ఇది సరైన పద్ధతి కాదు. మీరు ఈ రూపంలో ఆదాయాన్ని సమీకరిస్తే, బిపిఎల్‌ను సమీక్షిస్తే తప్పనిసరిగా ప్రభుత్వానికి ఆదా అవుతుంది కాబట్టి మీరు వెనుకకు పోవద్దు అని మేము ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.

ఈ రోజు పరిస్థితి మనకు వర్షాలు మైనస్ రెయిన్‌ఫాల్ ఉంది. అదృష్టవశాత్తు కర్నాటక, మహారాష్ట్రలలో కొద్దిగా వర్షాలు కురిసాయి. అందుచేత మనకు కాలువలలో నీళ్లు వచ్చి ఇంతో, అంతో నీళ్లు ఇవ్వగలిగాము. లేకపోతే వర్షాలు తక్కువగా ఉన్నా, ఇది సాగు ప్రాంతంలో వారికి ఉపయోగపడింది. మెట్ట ప్రాంతాలకు వచ్చేసరికి నీరు భూములలో ఇంకిపోయింది. కాబట్టి డిమాండ్ సహజంగా ఉన్న దానికంటే కొంచెం ఎక్కువ పెరిగింది. ఎక్కడైతే మెట్ట ప్రాంతంలోని భూములలో పంటలు పండించుకునే రైతులు ఎంత లోతు ఉన్నా నీరు తీసుకున్నారు. కొంత ఉత్సాహంగా మా ప్రభుత్వం, మా రైతు ప్రభుత్వం వచ్చింది అనే ఉద్దేశ్యంతో – ఎందుకంటే క్రింది స్థాయి వరకు మనం చెప్పుకున్నాము కాబట్టి కొంత అదనంగా మోటార్లు వచ్చి ఉండవచ్చు. రాలేదు అని నేను మా వైపు చెప్పడం లేదు. తప్పదు. ఎందుకంటే కాలువలో నీరు ఉండే ప్రాంతాలలో రైతులను కొంత ఆదుకున్నాయి. సాగునీటి సౌకర్యం లేని ప్రాంతాలకు మనం తప్పనిసరిగా ఆదుకోవాలి. అందుచేత అదనపు డిమాండ్ అయినప్పటికీ, ఈ డిమాండ్‌ను ఎట్లా భర్తీ చేయాలో ప్రభుత్వం ఆలోచించాలి. దానికి అనుగుణంగా జనరేటింగ్ కెపాసిటీ ఇంప్రూవ్ చేసుకోవాలి. దురదృష్టవశాత్తు పేపర్లలో చూస్తున్నాము. రాయలసీమ థర్మల్ ప్లాంట్ మూసి వేస్తారని చెబుతున్నారు.

చైర్మన్:– గఫూర్ గారు మనం డిమాండ్స్ పైన డిస్కస్ చేయాలి. ఎక్కువ ఇలాంటి ఇస్యూస్ పైన టైమ్ పోతోంది. కో ఆపరేట్ చేయండి. ఈ రోజు ఇది త్వరగా పూర్తి చేసుకుంటే డిమాండ్స్ పైన కూడా మాట్లాడుకోవచ్చు.

శ్రీ ఎమ్.ఏ. గఫూర్:– అధ్యక్షా, ఇది ముఖ్యమైన, ప్రజలకు ఉపయోగమైన అంశం. రైతాంగానికి ఆత్మవిశ్వాసం కలిగించే ఈ ప్రభుత్వం మీద రైతాంగం నమ్మకం పెట్టుకున్న ఓ ప్రధాన సమస్య మీద ప్రభుత్వం వెనుకకు పోతే, మీరు చేసేటువంటి మిగతా పనులకు కూడా ప్రజలు విశ్వాసంలోకి తీసుకోరు. ఉచిత విద్యుత్తు అని మీరు మాట ఇచ్చారు. ఉచిత విద్యుత్ ఇవ్వడంలో కొంత కష్టమైనా దానిని కొనసాగించడం ద్వారా మీ మీద నమ్మకం పెరుగుతుంది. ఇప్పుడు ఏమంటున్నారు – 90.2 శాతానికి ఇస్తాము, 9.8 శాతానికి మాత్రం మేము ఇవ్వలేము అని చెబుతున్నారు. నిజానికి మీరు చెప్పే పద్ధతిలో 9 శాతానికి తగ్గించడం కోసమేనా ఈ ప్రయత్నం? ఏమి న్యాయం? పైకి చెబుతున్నారు కానీ మా అనుమానం ఇది 9.2 శాతానికి కాదు. మీరు చెబుతున్నవి ఇవన్ని కలిపి చూస్తే ఈ తిరకాసులో ifs, buts చూస్తే 90 శాతానికి ఉచిత విద్యుత్ ఉండదు. ఈ నోట్ లోనే ifs, buts చాలా ఉన్నాయి. 2.5 ఎకరాలకు మించి ఉంటే దీని క్రింద అర్హులు కారు. మూడు మోటార్లు అని ఒకవైపు చెబుతున్నారు. రెండవ వైపు 2.5 ఎకరాలకు లోపల ఉన్న వారికి ఉచిత విద్యుత్ వర్తిస్తుంది, మాగాణి ప్రాంతాలలో మిగతా వారికి ఇది వర్తించదు అని చెబుతున్నారు.
మ. 1.10

రెండు విద్యుత్ మోటర్స్ వుండేవారు, మూడు విద్యుత్ మోటర్స్ వుండేవారు ,అంతకంటే ఎక్కువ విద్యుత్ మోటర్స్ వుండేవారు యివన్నీ చేస్తేనే ఉచిత విద్యుత్ యిస్తామని అన్నారు. మూడు మోటర్స్ కంటేతక్కువ వుండేవారు 2006 లోగా చేయవలసిన పనులు, 2008 లోగా చేయవలసిన పనులు ఏమిటనేది చెప్పారు. 2006 లోగా చేయవలసిన పనులు ఫుట్ వాల్ మార్చడం, డియస్ఎం చర్యలు తీసుకోవాలని, ఐయస్ఐ పంప్ సెట్ మార్చాలని, కెపాసిటర్స్ పెట్టాలని చెబుతున్నారు. నేను గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను. 5 ఎకరాల లోపు భూమి వుండే చిన్నకారు రైతుకు ఎంత ఖర్చవుతుందనేది మీరు ఎస్టిమేట్ వేశారా? 2006 లోగా యింత డబ్బు పెట్టుబడి పెట్టుకోవలసి వుంటుంది, 2008 లోగా యింత డబ్బు పెట్టుకోవలసి

వుంటుందనేది  ఎస్టిమేట్ చేశారా? రైతు ఒక వైపు పెట్టుబడి లేక దివాలా తీస్తున్నాడు.  విత్తనాలకే అప్పు దొరకని స్థితిలో రైతు వున్నాడు.  రైతులు మరొక వైపు ఆత్మహత్యలకు గురి అవుతున్నారు.  వారికి గిట్టుబాటు ధరలు లేవు.  ఇటువంటి పరిస్థితుల్లో సన్నకారు రైతు ఎక్కడ నుండి పెట్టుబడి పెట్టుకుంటాడు?  లేనట్లయితే ఉచిత విద్యుత్ వర్తించదు.

( బెల్ )

చైర్మన్: ప్లీజ్, కోపరేట్. తరువాత క్లారిఫికేషన్స్ అడగండి.  ఇప్పుడు టైమ్ ఎంతయిందో చూడండి.

శ్రీ ఎం . ఎ. గఫూర్: అధ్యక్షా, తమరు మాట్లాడకుండా కూర్చోమంటే కూర్చుంటాను.  లేదా వెళ్లిపోతాను.  నేను ఉపన్యాసం చెప్పడం లేదు.  రైతుల  ఆందోళనను తమ దృష్టికి తీసుకువస్తున్నాను.  తమరు ఈనోట్ చదివారో, లేదో?  మీరు స్వయంగా వ్యవసాయం చేసిన రైతు.  మీరు ఈనోట్ చదివి వుంటే నన్ను కూర్చోమనరు.  ఈనాడు రైతులకు సమాధానం దొరకని పరిస్థితి వుంది.  దీనిలోని కండిషన్స్ చూస్తే 90.2 శాతం కాదు, అది రివర్స్ అయ్యే పరిస్థితి కనబడుతూవుంది.  ఈ కండిషన్స్ మీరు పెట్టారు.  మరొక విషయం, మెట్ట ప్రాంతంలో రెండవ పంట వేయాలో, వద్దో ప్రభుత్వం డైరెక్షన్ యిస్తుంది.  వరి పంట వేసే ' తత్కాల్ క్రిందికి వస్తారు.  కొన్ని ప్రాంతాల్లో అది తప్ప మరొక మార్గం లేని పరిస్థితి వుంది. అంతే కాకుండా ఎట్లా తత్కాల్ క్రిందికి తేవాలి, యూనిట్‌కి రు. 50 పైసలు, 70 పైసలు ఎట్లా వేయాలనే ఆలోచన వున్నట్లుగా కనబడుతోంది.  ఇది రైతులకు అన్యాయం చేసే పద్ధతిలో వుంది.  ఇది మంచి పద్ధతి కాదని చెబుతున్నాను.  రైతు పెట్టుబడిని సమీకరించుకునే పరిస్థితిలో లేడు.  ఇదంతా చేసి 9.8 శాతానికి  మాత్రమే తగ్గిస్తామని ప్రభుత్వం చెబుతోంది.  అందువల్ల ఆదాయం యింప్రూవ్ కాదని అంటున్నారు.  అలా అనుకుంటున్నప్పుడు  9 శాతం మంది కోసం ఎందుకు మీరు చెడ్డ పేరు తెచ్చుకుంటారు?  భవిష్యత్తులో స్ట్రీమ్‌లైన్ చేయడానికి మేము సహకరిస్తాము.  50 వేల కనెక్షన్స్ ఔట్ ఆఫ్ టర్న్ యిస్తారా?  ఉచిత విద్యుత్ విషయంలో మీరు వెనక్కు పోతే ప్రజల్లో విశ్వాసం సడలుతుంది.  ప్రభుత్వం మీద ఒత్తిడులు వున్నాయనేది మా ఆందోళన.  వారు చెప్పి చేశారు, మీరు చెప్పకుండా చేయబోతున్నారు.  మీరు, వారు యిద్దరు కలిసి ఒకే గురువు దగ్గర సలహాలు తీసుకుంటున్నారా?  వారు సలహాలు విని ఇవతలికి వచ్చారు.  ఆ సలహాలకు దయచేసి పోవద్దని మిమ్ములను కోరుతున్నాను.  ఒకమంచి వాతావరణం వచ్చింది.  ఎంతో కొంత రైతులు బాగుపడుతున్నారు.  రెండు, మూడు సంవత్సరాలు కంటిన్యూ అయిన తరువాత రెవ్యూ చేయండి.  ఇప్పుడు వెనక్కి పోవడం మంచిది కాదు.  ఉచిత విద్యుత్తును యధావిధిగా కంటిన్యూ చేయవలసిందిగా మేము డిమాండ్ చేస్తున్నాము.

چیرمین۔ پانچ منٹ میں آپ اپنی تقریر کو پوری کیجئے ۔

جناب اکبرالدین اویسی ۔ تقریر کرنے کے بجائے لکھ کر دے دینگے ۔

چیرمین ۔ لمبی چوڑی تقریر کرنے کی ضرورت نہیں ہے کیونکہ یہ 304 ہے ۔

جناب اکبر الدین اویسی ۔ کم سے کم وقت خراب کرنے والی جماعت مجلس اتحادالمسلمین ہے ۔

---

SRI AKBARUDDIN OWAISI: The free power policy for all farmers has been restricted to some categories of farmers.  The government claims that 90% of the farmers will continue to benefit from free power but what the AP TRANSCO expects to gain is only Rs.68 crores during the next financial year, but do you realise the damage it has done to the credibility of the Congress Party and the government?

On behalf of MIM Party, I want to go on record that the partial roll back of free power scheme for some categories of agricultural consumers is totally unacceptable to us. This action of the Congress marks a breach of its promise made at the time of 2004 Assembly polls. We do not agree with the contention of Hon'ble Chief Minister that the Congress has not flouted the poll promise and that only marginal changes have been effected to stabilize the state power grid.

I want to know that how can the Congress claim that there is no deviation from the free power policy as promised on the eve of the election? The Chief Minister's statement on the issue sounds like a confession that this regime's honeymoon with the farmers is over. The love marriage has got into trouble. The Chief Minister claims that the unplanned increase in agricultural power consumption due to provision of free power placed enormous strain on the existing grid network. The unplanned increase in consumption resulted in frequent grid disturbances.

The Chief Minister openly confesses that the Congress regime found it increasingly difficult and untenable to continue free power policy for all categories of farmers. For the last few months, the Government was engaged in the exercise to "fine-tune" this scheme and restrict the benefits to "needy farmers". The modified free power policy excludes farmers in dryland farmers in dryland areas with more than three farm connections per family, farmers other than small and marginal farmers under ayacut and corporate farmers, including IT assessees, from its purview. Consequently, 2.3 lakh farmers falling in 'excluded' categories will have to pay modest tariffs and install meters and they will be given 50 per cent concession if they opt for power saving devices. Even the farmers getting free power will have to install power saving devices by the deadline of March 2006/2008. Worse still, dryland farmers will be barred from raising paddy in the second crop and they will have to pay for power they consume if they violate this condition. Power Distribution Companies are expected to get additional revenue of Rs.68 crores per annum under the modified scheme, which comes into force from April 1. The Chief Minister insists that these extra revenues will be offset by provision of 50,000 new connections every year under free power category in dryland areas. Farmers in other areas can get Tatkal connections. However, the modified scheme is not likely to achieve its objective of stabilizing the system though it may make free power "more targeted" as the World Bank has been insisting all these months. With the number of farm connections remaining at 24 lakhs, even though 2.3 lakh among them will pay the tariff, the consumption is not likely to come down. So, the state grid will remain under strain. Speaker Sir, this is very important. The farmers have to incur huge expenditure just to avail the free power. This is because they have to install energy saving devices such as capacitors costing Rs.575/- and friction less foot valves costing Rs.350/- each by March 2006. Furthermore, they have to install ISI marked pumpsets costing Rs. 14,500/- for 5 a HP Capacity and HDPE/RVPC pipes costing Rs.125 per metre by March 2008 for availing free power. This is like "for four-anna monkey, you need a 12-anna rope."

چار آنے کے بندر کو بارہ آنے کی رسی

Where will the farmers raise thousands of rupees to install so called energy saving devices? Our Party opposes the modification of free power policy. Either you implement the promise unaltered or you don't keep your promise at all. Otherwise, what is the difference between the Congress and the previous TDP regime? You had faulted Chandrababu Naidu when he altered Rs.2/- a Kg rice scheme, scrapped, subsidised tariff for farm sector, diluted total prohibition policy and raised power tariffs for all categories during his regime. Now, Rajasekhara Redy cannot go on to prove that he is a poor carbon copy of Naidu. I have great gratitude and regard and respect for the Hon'ble, the Finance Minister. A man so strong managing not only the Finance Ministry but also the Helath, Medical and Family Welfare and the Power. Hats off. I hope, day after tomorrow, Madam is coming. The burden on the shoulders of Mr.Rosaiah will be reduced and the Power Ministry would be allocated to somebody else so that full justice could be done.

మ.1.20

శ్రీ పి. వెంకట రెడ్డి : అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇవ్వడం అనేది చాలా ప్రధానమైన విషయం. ముఖ్యంగా ఉచిత విద్యుత్‌ను సరఫరా చేస్తామని చేసిన ప్రచారం బాగా పనిచేయడం వల్ల ప్రభుత్వం మారిన విషయం మనందరికీ తెలిసిందే. అయితే ఈవేళ ప్రభుత్వం యొక్క ఆలోచనలో మార్పులు వచ్చాయి. కార్పోరేట్ వ్యవసాయదార్లకు, ఆదాయపు పన్ను చెల్లింపుదార్లకు, ఎక్కువ కనెక్షన్లు ఉన్న వారికి ఉచిత విద్యుత్ అవసరం లేదనే అభిప్రాయంతో మా పార్టీ కూడా ఉంది. కాబట్టి ఈ వర్గాల వారికి ఉచిత విద్యుత్ ఇవ్వకుండా, ఇంతకు క్రితమే ప్రస్థావించినట్లుగా హరిజన, గిరిజన వర్గాలకు చెందిన వారి ఇళ్లకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని మేము కూడా అభిప్రాయపడుతున్నాము. అయితే భవిష్యత్తులో అందరికీ ఉచితంగా విద్యుత్ సరఫరా చేయాలనే సదుద్దేశ్యంతో ప్రభుత్వం కార్పోరేట్ వ్యవసాయదార్లకు, ఆదాయపుపన్ను చెల్లింపుదార్లకు, ఎక్కువ కనెక్షన్లు ఉన్న వారికి ఉచితంగా విద్యుత్ ఇవ్వనవసరం లేదని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని చెప్పారు. వారు తీసుకుని వచ్చిన సవరణల ప్రకారం భవిష్యత్తులో అందరికీ ఉచితంగా కరెంటు ఉంటుందా లేదా అనే అనుమానాలకు తావు లేకుండా ప్రభుత్వం నుండి మనకు స్పష్టంగా హామి రావాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ముఖ్యంగా ఈవేళ వారు పెట్టిన కండిషన్స్ ప్రకారం, సన్న, చిన్నకారు రైతులకు మూడు కనెక్షన్స్
కంటె ఎక్కువ ఉన్నప్పుడు అనే కండిషన్ పెట్టినప్పుడు, మధ్య తరగతి రైతుల్లో కూడా మూడు సర్వీసుల వరకు ఉన్న వారికి, ఎంత భూమి ఉన్నప్పటికీ, వారికి కూడా ఉచితంగా విద్యుత్ ఇవ్వాలి. రెండవ అంశం, రెండవ పంట వరి వేసుకోకుండా ఉన్న వారికే ఉచిత కరెంట్ ఇస్తామనే కండిషన్ కూడా పెట్టారు. వరి కాకుండా కమర్షియల్ పంటలు వేసుకోవాలంటే తగిన వనరులుండాలి, పెట్టుబడులుండాలి. కాబట్టి రైతులు పంట మార్పిడి విషయంలో చైతన్యం కల్గించాలి తప్ప, వరి పంట వేసుకున్నారు అనే పేరుతో ఉచిత కరెంట్ ఇవ్వమని చెప్పితే, దాని వల్ల రైతులకు నష్టం జరుగుతుంది. ఈరోజున రైతులకు సరఫరా చేస్తున్న కరెంట్ పరిస్థితి చూస్తే, గతంలో రోజుకి తొమ్మిది గంటలు ఇస్తామన్నది, ఈ రోజు ఏడు గంటలకు వచ్చింది. ఉదయం మూడు గంటలు, రాత్రి వేళల్లో నాలుగు గంటలు ఇస్తున్నారు. వరి పంటలకు తప్ప ఇతర పంటలకు రాత్రిపూట నీళ్లు పెట్టుకునే అవకాశం ఉంటుందా అనే విషయాన్ని మరొకసారి ఆలోచించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అందువల్ల మన యొక్క విధానాన్ని బట్టి రైతుల్లో అవసరమైన చైతన్యాన్ని, మార్పును తీసుకొని వచ్చేందుకు ప్రభుత్వం కృషి చేసి, వీలైనంత వరకు వారు వరి పంట వేయకుండా చూసే విధంగా చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం ఆలోచించాలి తప్ప, వరి పంట వేసుకున్నంత మాత్రాన ఉచితంగా కరెంట్ ఇవ్వమని ఖచ్చితంగా చెప్పడం సరైన విధానం కాదు. దానిని ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. అదే విధంగా ఇప్పటి వరకు కనెక్షన్లు ఉన్న వారికి మాత్రమే ఈ ఉచిత విద్యుత్ సౌకర్యం వర్తిస్తుందని, భవిషత్తులో కనెక్షన్లు తీసుకునే వారికి ఉండదు అనే కండిషన్ పెట్టడం కూడా సరైంది కాదు. రైతులందరికీ ఉచితంగా విద్యుత్ ఇవ్వాలనే ఆలోచనతో ఈ ప్రభుత్వం ఉన్నది కాబట్టి, భవిష్యత్తులో కనెక్షన్లు తీసుకునే రైతులకు కూడా మీరు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరుతున్నాను. ఎందుకంటే సంవత్సరానికి 50 వేల కనెక్షన్లు ఇస్తామని చెపుతున్నారు. 50 వేలే కాకుండా, లక్ష కనెక్షన్లు ఇచ్చి, వీలైనంత తొందరగా రెగ్యులరైజ్ చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉండాలి. ఆ విధంగా భవిష్యత్తులో కనెక్షన్లు తీసుకునే వారికి కూడా ఉచితంగా కరెంట్ ఇవ్వాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉండాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అదే విధంగా రైతులు కెపాసిటర్లను, ఫ్రిక్షన్‌లెస్ ఫుట్‌వాల్వ్స్ మొదలైన వాటిని రైతులే స్వయంగా మార్చుకోవాలనే కండిషన్ పెడుతున్నారు. 2008 సంవత్సరం వరకు మార్చుకున్న వారికే ఉచితంగా కరెంట్ ఇస్తామని ప్రభుత్వం మరో కండిషన్ పెట్టింది. ఈరోజు ఉన్న పరిస్థితుల్లో రైతాంగం **self-sufficient** అయి వాటన్నింటిని మార్చుకోగలిగే శక్తి వస్తే, అభ్యంతరం లేదు, కాని అటువంటి శక్తి ఈ రోజు రైతాంగానికి ఉందా అనే విషయాన్ని ప్రభుత్వం ఆలోచించాలి. అందువల్ల మేము కోరేదేమిటంటే, 50 శాతం సబ్సిడీ మీద కనీసం మార్పులు చేర్పులకు అవకాశం ఇవ్వాలి తప్ప, దీని వల్లనే కరెంట్ ఆదా చేయబడుతుందని ప్రభుత్వం ఆలోచిస్తే కష్టము. కరెంట్ ఆదా చేయడానికి ఇంకా అనేక ఇతర మార్గాలున్నాయి. ప్రయివేట్ ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వకుండా ప్రభుత్వ పరంగానే విద్యుత్ ఉత్పత్తి చేస్తే ఆదా చేయడానికి అవకాశం ఉంటుంది. అదే విధంగా థెఫ్ట్ చేయకుండా చూస్తే ఆదా చేయడానికి అవకాశం ఉంటుంది. ఇంకా లైన్ లాసెస్ నిరోధించినందు వల్ల ఆదా చేయడానికి అవకాశం ఉంటుంది. అలాంటి మార్గాల ద్వారా విద్యుత్‌ను ఆదా చేసి, తద్వారా ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని విస్తరింపచేయడానికి ప్రభుత్వం ఆలోచన చేయాలి. అందువల్ల మేము

కోరేదేమిటంటే, విద్యుత్‌ను ఆదా చేసుకునే మార్గాలను, అవకాశాలను పరిశీలించి, అన్ని పార్టీల వారితో సంప్రదించి, ఇంకా ఏ రకంగా ఉచిత విద్యుత్‌ను ఎక్కువుగా ఇవ్వడానికి అవకాశాలుంటాయో, వాటన్నింటిని పరిశీలించాలి. ఆ విధంగా ఉచిత విద్యుత్‌ను రైతులందరికీ ఇవ్వడానికి ఏ మాత్రం వెనుకడుగు వేయకుండా, భవిష్యత్తులో పేద వారికి ఉచిత విద్యుత్ అందుబాటులో ఉండదు అనే అనుమానాలకు అవకాశం లేకుండా రైతుల్లో విశ్వాసం కలుగచేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి ఎం.పద్మా దేవేందర్ రెడ్డి : అధ్యక్షా, మన రాష్ట్రంలో వ్యవసాయమే ప్రధాన వృత్తి. రాష్ట్రంలో నూటికి డెభై శాతం మంది వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. కాయకష్టం చేసి, ప్రజల కడుపు నింపే రైతన్నకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని మన గౌ.ముఖ్యమంత్రిగారు తాము అధికారంలోకి వచ్చిన మరుక్షణమే ఉచిత విద్యుత్‌కు సంబంధించిన ఫైలు మీద సంతకం చేసి, ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారు. రైతుకు, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందచేయడమే కాకుండా, పాత బకాయిలు కూడా మాఫీ చేయడం జరిగింది. ఉచిత విద్యుత్ హామిని ప్రకటించినప్పుడు, ఇందాక గౌరవసభ్యులు చిన్నారెడ్డిగారు చెప్పినట్లుగా, అప్పటి ఆపద్ధర్మ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు అన్నారు--ఉచిత విద్యుత్ ఇచ్చినట్లయితే విద్యుత్ తీగలు కేవలం బట్టలు ఆరేసుకోవడానికి మాత్రమే పనికి వస్తాయి, దేనికీ పనికి రావని చెప్పారు. నేను ఎందుకు ఆ విషయాన్ని గుర్తు చేస్తున్నాను అంటే, ఈ మధ్య కాలంలో వాళ్ల బట్టలు తెల్లగా తళ తళ మెరుస్తుంటే నేను అనుకున్నాను వారేమైనా సర్ఫ్ ఎక్సెల్ వాడుతున్నారా, లేక రిన్ వాడుతున్నారా అని. బహుశా వాళ్లు తమ బట్టల్ని ఆ కరెంట్ తీగలపైనే ఆరేసుకొంటున్నట్లు ఉన్నారు అందుకే తళ తళ మెరుస్తున్నాయి.........

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

ఆనాడు కరెంట్ ఛార్జీలు పెంచవద్దని ఆందోళన చేస్తే పిట్టల్ని కాల్చినట్లు బషీర్‌బాగ్‌లో మనుష్యుల్ని కాల్చి చంపిన ఘనత వారికే దక్కింది. కరెంట్ బిల్లుల ద్వారా ఆనాటి ప్రభుత్వం ప్రజలకు షాక్ ఇస్తే, ప్రజలు తమ ఓటు షాక్ ద్వారా వాళ్లను ఉతికి ఆరేసి అక్కడ కూర్చోబెట్టినా అదే మాట్లాడుతున్నారు. కనీసం ఇప్పటికైనా వారు తమ పంథాను మార్చుకుని ఉచిత కరెంట్ విషయంలో తీసుకొని వచ్చిన మార్పుల విషయంలో ఏమైనా సలహాలిస్తారేమోనని అప్పటి నుండి చూస్తున్నాను. ఇప్పటికీ ఉచిత కరెంట్ ఇవ్వొద్దని మాట్లాడుతున్నారు. ఆ విధమైన పద్ధతి మార్చుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

(అంతరాయం )

అధ్యక్షా, వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలయింది. అప్పటి నుండి నిరాటంకంగా ఉచిత విద్యుత్ సరఫరా జరుగుతూనే ఉంది. అయితే ఉచిత విద్యుత్ వల్ల వినియోగం బాగా పెరిగింది. రైతులందరికీ సక్రమంగా ఉచిత విద్యుత్‌ను దీర్ఘకాలంగా సరఫరా చేయాలని, పేద రైతుకు సమర్థవంతంగా విద్యుత్‌ను సరఫరా చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం కొన్ని సవరణలు తీసుకుని వచ్చింది. సదుద్దేశ్యంతో చేసే ఈ ప్రక్రియను సమర్థించవలసి ఉంటుంది.......

(బెల్ )

సార్, కొన్ని సూచనలు చెపుతున్నాను. మధ్యలో బెల్ కొట్టి డిస్టబ్ చేయకండి. కొత్త వాళ్లము. కరెంట్ గురించి ఇబ్బందులు చాలా ఉన్నాయి కాబట్టి, కొంచెం ఎక్కువ టైమ్ ఇవ్వాలి.

మ.1.30

ఉచిత విద్యుత్ నూతన విధానం ప్రకారం స్థూలంగా ఈ సౌకర్యం అందరికీ కాకుండా కొందరికే అని మినహాయింపు ఇవ్వడం జరిగింది. అందరి రైతులకు ఆదాయాన్ని బట్టి చిన్న రైతులు, మెట్ట రైతులు, విద్యుత్ ప్రాజెక్టుల కింద ఉన్న రైతులు అని

విద్యుత్ అవసరాన్ని బట్టి అర్థవంతమైన, ఆచరణాత్మకమైన ఒక ప్రాతిపదిక కల్పిస్తోంది. అయితే ఉచిత విద్యుత్తుకు రెండున్నర ఎకరాల పరిమితిని విధించడం జరిగింది. ఆయకట్టు కింద ఉన్న చిన్న రైతులకు రాష్ట్రంలో మొత్తం 24 లక్షల కనెక్షన్సు ఉన్నాయి. మార్చిన విధానంలో ఒక లక్ష మంది ఆదాయం పన్ను చెల్లించే వారున్నారు. అంటే 4 శాతం వ్యవసాయ దారులు మినహాయింపు అవుతారు. మరొకటి ఏమిటంటే, ఈ మినహాయింపు లక్ష మంది ఉంటే, వారు 4 శాతం ఉన్నప్పటికీ, వాళ్లు కరెంటు 20 శాతం వినియోగిస్తున్నారు. అంటే వారు వినియోగించే కరెంటును మనం గమనించాలి. ఉచిత విద్యుత్తు పథకం ఎల్లలను, హద్దులను ప్రభుత్వం నిర్ణయించింది. ఎందుకంటే మినహాయింపు పొందిన వారిలో అత్యధికులు స్థితిమంతులే. ఉచిత విద్యుత్తును బడుగు వర్గాలకు పరిమితం చేసిన మాట నిజమే. ఇందులో ఎటువంటి సందేహం లేదు. స్పష్టంగా అర్థం అవుతోంది. అయితే కొందరికే మినహాయింపు అనడం వల్ల కొందరికి ఇబ్బంది ఉన్నట్లు ఉంది. దీని ఔచిత్యాన్ని ప్రభుత్వం గమనించి, ప్రతిపక్ష పార్టీలు కూడా రాజకీయం చేయకుండా కొన్ని సూచనలు ఇవ్వాలి. లేకపోతే ఈ ఔచిత్యాన్ని గమనించి, గమ్మున ఊరుకోవాలి. ప్రజా సంక్షేమం కోసం ప్రవేశ పెట్టే ఏ పథకానికైనా హద్దులు, నియంత్రణలు అవసరం. అప్పుడే ఈ పథకం నెరవేరుతుంది. అసలైన లబ్ధిదారులకు లాభం కలుగుతుంది. ఫలితాలు సక్రమంగా వెలువడతాయి.

గత ప్రభుత్వం చేసిన అనాలోచిత చర్యల వలన విద్యుత్ వ్యవస్థ చిరిగిన చాప లాగా తయారైంది. విద్యుత్ ప్రసారంలో నష్టాలు, చౌర్యం, నాసిరకం పరికరాలు సహా సవాలక్ష సమస్యలతో అస్తవ్యస్తంగా తయారు చేశారు. ఈ చిరుగు చాప లాంటి వ్యవస్థ నుంచి పేద రైతులను కాపాడాలనుకుంటే ముందు దీనిని సరిచేయాలి. లేకపోతే మేలు కన్నా కీడే ఎక్కువ జరుగుతుంది. ప్రభుత్వం నిర్ణయించిన ఈ హద్దులను ప్రారంభ చర్యగా గమనించవచ్చు. మెట్ట ప్రాంతంలో 3 పంపు సెట్లు కంటే ఎక్కువ ఉన్న వాళ్లకు ఉచిత విద్యుత్ నుంచి మినహాయించాలి. వీరి సంఖ్య 3 లక్షలు ఉంటుంది. మేము తీసిన కోటా ప్రకారం పూర్తిగా టోటల్‌గా ఉచిత విద్యుత్ నుంచి మినహాయించబడే వారి సంఖ్య 4 లక్షలు అవుతుంది. మొత్తం 24 లక్షల కనెక్షన్సు ఉన్నాయి అనుకుంటే దానిలో నుంచి 4 లక్షలను మినహాయిస్తే దాదాపు 17 శాతం అవుతుంది. ఈ లెక్క రెండూ కలిపితే దాదాపుగా అంత అవుతుందని. అది తప్పు కావచ్చు. ప్రభుత్వం చెప్పిన ప్రకారం 90 శాతం. 83 శాతం పేద రైతులకు ఉచిత విద్యుత్తు అందిస్తున్నాము. ఈ 83 శాతానికైనా నిరాఘాటంగా ఉచిత విద్యుత్తును అందించడానికి కొంతమందిని మినహాయించినా ఫరవా లేదని చెప్పుకోవచ్చు. ఇందులో స్థితిమంతులనే మినహాయిస్తున్నాం. వాళ్లు వినియోగించే విద్యుత్ శాతమే ఎక్కువ.

గత ప్రభుత్వంలో శ్లాబ్ రేటు 35 పైసలు వసూలు చేశారు. అధ్యక్షా, విద్యుత్ వినియోగంలో సామర్థ్యాన్ని పెంచుకుని విద్యుత్ రంగాన్ని రక్షించుకోవాలనేది మంచి పద్ధతి. ఉచిత విద్యుత్ పొందుతున్న రైతులు సైతం 2006 నాటికి కెపాసిటర్సు, ఫ్రిక్షన్ లెస్ ఫుట్‌వాల్వులు వంటివి సమకూర్చుకోవాలని, 2008 నాటికి ఐఎస్ఐ మార్కు పంపుసెట్సు, ప్లాస్టిక్ పైపులు అమర్చుకోవాలని లేకపోతే, ఉచిత విద్యుత్తు సౌకర్యం రాదని చెప్పడం జరిగింది.

అధ్యక్షా, కొన్ని సూచనలు చెప్పి ముగిస్తాను. ఈ కెపాసిటర్సు, ఫుట్‌వాల్వులు కొనుగోలు చేయడానికి రైతుకు సుమారు వెయ్యి రూపాయలు వరకు అవుతుంది. అది భరించడానికి రైతుకు ఇబ్బంది ఉండకపోవచ్చును. అయినప్పటికీ ఐఎస్ఐ మార్కు పంపుసెట్సు వినియోగించాలనే చెబుతున్నారు. ఇవి కొనుగోలు చేయడానికి రైతుకు ఇబ్బంది అవుతుంది. ఒక 5 హెచ్‌పి మోటారు కొనాలంటే రూ.15 వేలు ఖర్చు అవుతుంది. 7.5 హెచ్‌పి మోటరు కొనాలంటే రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకూ ఖర్చు అవుతుంది. ఈ విధి విధానంలో మనం 3 సంవత్సరాలు ఒక చిన్న రైతు పండించుకునే పంట ఆదాయాన్ని వెచ్చించి, వారు దీనిని కొనుక్కునే కెపాసిటీ వారికి లేదు. రూ.20 వేల నుంచి రూ.30 వేలు ఖర్చు చేసి వ్యవసాయం చేసుకునే పరిస్థితి తెలంగాణా రైతులకు లేదు.

పాత పంపుసెట్లకు ఐఎస్ఐ మార్కు లేబుల్ అతికించి, ఎవర్నో మేనేజ్ చేసి ఇల్లీగల్‌గా చేసే పరిస్థితి వస్తుందని గమనించాలి. ఐఎస్ఐ మార్కు పంపుసెట్లు అవసరం లేదని చెప్పడం లేదు. కంపల్సరీగా వాడాలి. కాని చిన్న రైతుకు శక్తికి మించిన భారం అవుతోంది. కాబట్టి ఈ సమస్యల పరిష్కారానికి బాధ్యత ట్రాన్స్‌కో గాని, ప్రభుత్వం గాని తీసుకోవాలి. కొత్త పంపుసెట్లు ఏర్పాటులో కనీసం 75 శాతం ప్రభుత్వం భరించాలి. తక్కిన 20 శాతం ఏదో ఒక పథకం ద్వారా రైతుకు ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఇంత పెద్ద మొత్తాన్ని భరించడం ప్రభుత్వానికి సాధ్యమవుతుందా అనేది ప్రశ్న. చిత్తశుద్ధితో ప్రయత్నిస్తే తప్పకుండా సాధ్యమవుతుంది. కొత్త పంపు సెట్ల ఏర్పాటు బాధ్యత ప్రభుత్వం స్వీకరిస్తే సుమారు 15 లక్షల పంపుసెట్లు అవసరం అవుతాయి. పెద్ద మొత్తం కొనుగోలు చేయడానికి ఉత్పత్తి సంస్థలతో మాట్లాడి ధరలు తగ్గించవచ్చు. పాత పంపుసెట్లును ఉత్పత్తి సంస్థలు రిప్లేస్‌మెంటు చేయగలిగితే ఆ విధంగా కొంత ఆదా అవుతుంది. రేటు తగ్గించవచ్చు. ఐఎస్ఐ మార్కు పంపుసెట్లు వల్ల విద్యుత్ వినియోగం 15 శాతం నుంచి 20 శాతం తగ్గుతుంది. దీని వల్ల ట్రాన్స్‌కో ప్రయోజనం పొందుతుంది. కాబట్టి ఉచిత విద్యుత్ వల్ల లాభం పొందేది రైతు కాదు కాబట్టి, అతడు మోసే భారం చూస్తే 25 శాతం మోస్తున్నాడు. కాబట్టి ప్రభుత్వం 75 శాతం భారాన్ని భరించి, రైతుకు 25 శాతం రాయితీ ఇవ్వవలసిన అవసరం ఉంది. ఐఎస్ఐ పంపుసెట్ల వినియోగం వల్ల ఓవర్‌లోడు గణనీయంగా తగ్గుతుంది. తద్వారా ట్రాన్స్‌ఫార్మర్ మెయింటెనెన్సు నిలకడగా ఉంటుంది. ట్రాన్స్‌కోకు నిర్వహణ ఖర్చులు తగ్గుతాయి. ట్రాన్స్‌కోకు రెవెన్యూ ఆదాయం పెరుగుతుంది. ఈ విధంగా ట్రాన్స్‌కోకు రెవెన్యూ ఆదాయం తెచ్చిపెడితే, రైతుపై పెట్టే పెట్టుబడి ఎంతో కీలకం అవుతుంది.

రైతు బాంధవుడిగా, రైతు పక్షపాతిగా ముఖ్యమంత్రి గారు తీక్షణంగా ఆలోచించి, దీనిని పరిష్కరించాల్సిన అవసరం ఉంది. 3 పంపుసెట్లకు మించి ఉన్న రైతుకు ఉచిత విద్యుత్తు లేదని అనడం కంటే ఉన్న పంపు సెట్ల మొత్తం శక్తి 15 మెగావాట్లు, లేక 20 మెగావాట్లు కంటే మించి ఉన్నట్లయితే ఉచిత విద్యుత్తు ఉండదని చెప్పడం హేతుబద్ధంగా ఉండేది. ఎందుకంటే 5 హెచ్‌పి మోటార్సు ఉన్న వాళ్లు 4 మోటార్సు ఉన్నా ఉచిత విద్యుత్తుకు అర్హులైతే 20 హెచ్‌పి వాడితే ఎట్లా? కాబట్టి ఈ హెచ్‌పి విషయంలో ఆలోచించాలి.

ఈ రాష్ట్రంలో మొత్తం వ్యవసాయ కనెక్షన్లు 2 లక్షలు. దాదాపు 16 లక్షలకు పైగా తెలంగాణాలో ఉన్నాయి. దాదాపు 70 శాతం కనెక్షన్లు తెలంగాణాలో ఉండి, 50 శాతం కరెంటు కూడా వినియోగం కావడం లేదని గమనించాలి. ఇప్పుడు కొత్తగా ఇచ్చే 50 వేల కనెక్షన్సులో మెజారిటీ కనెక్షన్లు తెలంగాణా ప్రాంతానికి ఎక్కువగా ఇచ్చి ఆదుకోవాలి.

అధ్యక్షా, ఇది ఇంపార్టెంటు. హైవోల్టేజీ డిస్ట్రిబ్యూషనుకు సిస్టం ఒకటి ప్రవేశ పెట్టడం జరిగింది. దాని ద్వారా 5 హెచ్‌పి 2 మోటార్సు ఒక ట్రాన్స్‌ఫార్మర్ కింద నడుస్తాయి. అదే విధంగా 3 హెచ్‌పి మోటార్సు 4 నడుస్తాయి. ఈ సిస్టంను రెండు మూడు జిల్లాలకే పరిమితం చేశారు. ప్రయోగాత్మకంగా చేశారు. దీనిని అన్ని జిల్లాలకు వర్తింప జేయాలి. ఒక ట్రాన్స్‌ఫార్మర్ కింద 15 మోటార్సు ఉంటే ట్రాన్స్‌ఫార్మర్ లోడు ఎక్కువై కాలిపోతాయి. ప్రజలు ఇబ్బంది పడాల్సి వస్తుంది. రెండు మూడు మోటార్సుకి ఒక ట్రాన్స్‌ఫార్మర్ ఇస్తే చాలా బాగుంటుంది. ముఖ్యంగా తెలంగాణా జిల్లాలకు అన్నింటికీ దీనిని వర్తింప జేయాలి. ముఖ్యంగా రంగారెడ్డి, మెదక్ జిల్లాలకు వర్తింపజేయాలి. ఎందుకంటే ఇక్కడ నీటి వసతి లేదు. ఎక్కువ బోర్లు మీద ఆధారపడి ఉంటారు. వీటికి హెచ్‌విడిఎస్ సిస్టం అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అలాగే 7 గంటల కరెంటును కంటిన్యూగా ఇవ్వాలి. ఎందుకంటే పొద్దున్న 4 గంటలు, రాత్రి 3 గంటలు ఇస్తే చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రాంతాన్ని బట్టి ప్రయారిటీ ఉంటుంది. 7 గంటలు నిరాఘాటంగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మ . 1 . 40

ఈ మధ్యకాలంలో డీవియేట్ అయిన సబ్జక్టయినా ప్రభుత్వదృష్టికి తీసుకుని వెళ్లాలి . ఈ ఎల్‌టి లైన్లు గానీ, అగ్రికల్చర్ లైన్లు గానీ, ఎలక్ట్రిసిటీ లైన్లు గానీ కొంతమంది లైన్‌మెన్, ప్రైవేటు వ్యక్తులు, ప్రజలు విద్యుత్‌షాక్‌కు గుర్తై చనిపోవడం జరుగుతున్నది . డిపార్ట్‌మెంట్ ఇచ్చే ఎక్స్‌గ్రేషియా కొంతమందికే వస్తున్నది . ఇటువంటి విద్యుత్ షాక్‌కు ప్రజలు గురికాకుండా ఉండేందుకు ట్రాన్స్‌కో అన్ని ముందుజాగ్రత్త చర్యలు చేపట్టాలనీ, ఎక్స్‌గ్రేషియా ఇంకా పెంచాలని మనవిచేస్తూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ జి కిషన్ రెడ్డి : అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి .

ఛైర్మన్ : మీరు స్పీకర్‌గారిని అడగలేదు . ఇపుడు ఇష్టం వచ్చినట్లు లేచి టైం కావాలంటే ఎట్లా ? కావాలంటే క్లారిఫికేషన్‌కు అవకాశం ఇస్తాను . దయచేసి కూర్చోండి . లేకపోతే జవాబు లేకుండా పోతుంది . జవాబు అవసరం లేదంటే ఎంతమందయినా మాట్లాడండి . మీరు అడగలేదు . నా దగ్గర మీ పేరు లేదు .

శ్రీ జి కిషన్ రెడ్డి : పేరు లేకపోతే నా తప్పా ? గొడవ చేస్తేనే ఇస్తారా ?

ఛైర్మన్ : మీరు రిక్వెస్ట్ చేయలేదు . టైం కావాలని అడగవద్దా ? స్పీకర్‌గారు చెప్పిన పేర్లలో మీది లేదు . అయామ్ సారీ, క్లారిఫికేషన్ కావాలంటే ఇస్తాను . కూర్చోండి .

( బిజెపి గౌరవసభ్యుడు తనకు అవకాశం కావాలంటూ కోరసాగారు )

జవాబు వద్దు అనుకుంటే మాట్లాడండి . మీ ఇష్టం . నాకు అభ్యంతరం లేదు . జవాబు కావాలా వద్దా ? నన్ను కూడా ఇరకాటంలో వేయవద్దు . 1 . 30 లోపల పూర్తి చేయించి, జవాబు చెప్పాలని అడిగారు . ఎడ్జర్న్ చేయమంటే చేస్తాను . I am sorry. This is my request to you. Please take your seat. You will be givien chance to seek clarification.

శ్రీ జి కిషన్ రెడ్డి : నేను మాట్లాడుతాను .

ఛైర్మన్ : మీకు పర్మిషన్ ఇస్తే మాట్లాడుతారు . లేకుంటే లేదు .

శ్రీ జి కిషన్ రెడ్డి : ఇది నా హక్కు . ఎవరి దయ, దాక్షిణ్యం మీద రాలేదు . ప్రజలు ఎన్నుకున్నారు .

ఛైర్మన్: మీ మీద దయతలచే హక్కు నాకు లేదు . ఎవరి హక్కు వారికి ఉంటుంది . మీకుండే హక్కు మీకుంటే, నాకుండే హక్కు నాకూ ఉంటుంది . ఈ సభలో మీకంటే నాకే ఎక్కువ హక్కు ఉంది .

( అంతరాయం )

మీరంతా ఎందుకు ? ఆయన మాట్లాడుతారు కదా ? కిషన్ రెడ్డిగారూ, ఎంతసేపులో ముగిస్తారు ? నాకు ముందే చెప్పండి .

శ్రీ జి కిషన్ రెడ్డి : 15 నిముషాలలో ముగిస్తాను .

ఛైర్మన్ ః 15 నిముషాలలో ఈ హౌస్ ఎడ్జర్న్ చేస్తాను . మీ ఇష్టం .

శ్రీ కె రాములు ః సార్, మాకు మూడు నిముషాలు ఇవ్వండి .

ఛైర్మన్ ః 5 నముషాలలో ముగిస్తాను అంటే తీసుకోండి కిషన్ రెడ్డిగారూ,

శ్రీ జి కిషన్ రెడ్డి ః అధ్యక్షా, ఈ ప్రభుత్వానికి ఉచిత విద్యుత్ సమస్య చాలా ప్రధానమైనది . ఎన్నికలకు ముందు ప్రతిపక్షంలో ఉన్న రాజశేఖర రెడ్డిగారు, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ రాష్ట్రంలో రైతాంగానికి ఉచితవిద్యుత్ ఇస్తానని చెప్పారు . కేవలం రైతాంగానికే కాదు . ఒక బల్బు ఉన్న నిరుపేదలకు ఉచితవిద్యుత్, 50 యూనిట్లు వాడే పేదలకు అందరికీ సబ్సిడీ కూడా ఇస్తానని ప్రతిపక్షంలో ఉండగా చెప్పారు . ఇంకొక విషయం కూడా చెప్పారు . తెలుగుదేశం ప్రభుత్వం పబ్లిసిటీకి రు . 350 కోట్లు ఖర్చుచేస్తున్నది . అందులో ఉచితవిద్యుత్‌కు ఎలక్ట్రిసిటీ బోర్డుకు గవర్నమెంట్ రు . 250 కోట్లు ఇస్తే సరిపోతుంది . రాష్ట్రంలోని రైతాంగం మొత్తానికి ఇవ్వవచ్చు అని చెప్పారు . అధికారంలోకి వచ్చిన తరువాత నేను మీకు వాగ్దానం చేసినట్లుగా ఉచితవిద్యుత్ ఇస్తున్నాను . ఎంత ఖర్చయినా భరిస్తాను, కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలో ఉన్నంతవరకు అందరికి ఉచితంగా విద్యుత్ ఇస్తానని ఇచ్చినమాట వెనక్కు తీసుకునే ప్రసక్తే లేదు . ఖచ్చితంగా భరిస్తాను, అని చెప్పారు . అధికారంలోకి వచ్చిన తరువాత ఎలక్ట్రిసిటీ ఆఫీసర్‌తో మాట్లాడుతూ, రైతులు ఆత్మహత్యలు చేసుకుంటామని అంటున్నారు . ఆదుకుంటాను అంటూ, సోనియాగాంధీగారి ప్రభుత్వం మేలు చేస్తుంది, సోనియాగాంధీ ప్రభుత్వం లో చిన్న రైతు, పెద్దరైతు అనే తారతమ్యం లేదు అని అన్నారు . రేచల్ చటర్జీగారు ఇచ్చిన ఉపన్యాసం . ఇది చాలాకాలంగా కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వంలోకి రావడానికి ఉచితవిద్యుత్ అనేది ప్రధానమైన ఎనినకల నినాదం . 9 సంవత్సరాల పాటు ఈ రాష్ట్రంలో ప్రతిపక్ష నాయకులుగా ఉన్న గౌరవ ముఖ్యమంత్రిగారు ఉచితవిద్యుత్ ఇస్తామని చెప్పారు . ఇది రాజశేఖర రెడ్డిగారి గుండెలలో నుండి వచ్చిన నినాదం . అని అన్నారు . ఇందుకు కాంగ్రెస్‌పార్టీలో ఉన్న మంత్రులు అనేకమంది ఆయన ఎందుకు ఇచ్చారో మాకు తెలియదు . తొందరపాటు చర్య అని మంత్రులు ఆన్ రికార్డ్ అధికారంలోకి వచ్చిన తరువాత చెప్పారు . ఎందుకు ఈ రకంగా జరుగుతోంది ? గతంలో అనేకమంది నిపుణులు అవకాశం లేదని చెప్పారు . ఈ రోజు ఎందుకు ఈ ప్రభుత్వం ఉచితవిద్యుత్ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నది ? ఈ విధంగా ద్వంద నీతి కాంగ్రెస్‌పార్టీ ఎందుకు పాటిస్తున్నది అనేది చెప్పాలి ? ఇంకొకటి చెబుతున్నారు 90 శాతం రైతులకు ఉచితంగా ఇస్తాము, 10 శాతానికి ఇవ్వము అంటున్నారు . ఈ బడ్జెటులో ఎంత సబ్సిడీ ఇస్తున్నారనే విషయం రోశయ్యగారు చెప్పాలి . గత బడ్జెటులో రు . 437 కోట్లు ఉచితవిద్యుత్‌కు మీము సబ్సిడీ ఇస్తున్నామని చెప్పారు . ఈ బడ్జెట్‌లో కూడా ఎందుకు చెప్పలేదు ? 90 శాతం ఉచితంగా ఇస్తే ఈ బడ్జెట్‌లో సబ్సిడీకి ఇస్తున్న నిధులు ఎందుకు చెప్పలేదు అని అడుగుతున్నాను . చాలా విచారకరం . 12 గంటలు కరంటు ఇస్తామని అన్నారు . ఎక్కడకు పోయింది ?

( పాలకపక్షం వైపు నుండి అనలేదు అని కేకలు వేయసాగారు )

ప్రభుత్వం ఇచ్చిన నోట్‌లో అనేక రకాలుగా చెప్పారు . తెలుగుదేశం ప్రభుత్వం గతంలో విద్యుత్‌రేటు పెంచినపుడు ప్రతిపక్షంలో వున్న కాంగ్రెసు, కమ్యూనిస్ట్‌పార్టీలు కలిసి ఉద్యమం చేశారు . ధరలు తగ్గించాలని ఆనాటి ప్రభుత్వాన్ని కోరారు . ధరలు తగ్గించలేదు కాబట్టి రాజశేఖర రెడ్డిగారు చెప్పారు, తెలుగుదేశం ప్రభుత్వం ధరలు తగ్గించలేదు కాబట్టి రైతులు విద్యుత్ బిల్లులు చెల్లించకూడదు, మేము అధికారంలోకి వచ్చిన తరువాత ఆ బకాయిలు మాఫీచేస్తామని చెప్పారు . ఉచితవిద్యుత్ ఇచ్చారు . బకాయిలు మాఫీచేశారు . ఈ రోజు చెప్పిన మాట ప్రకారం ఉచితవిద్యుత్తు రద్దు చేశారు . ఈ మధ్యకాలంలో తూర్పు గోదావరి జిల్లా వెళ్లాను . గొల్లపూడి తదితర గ్రామాలలో రైతులు లిస్ట్ ఇస్తున్నారు . నో బిల్లింగ్ కనెక్షన్లు ఉన్నాయి . ఎవరు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు బిల్లులు చెల్లించలేదో, ఏదైతే ఈ

ప్రభుత్వం, రాజశేఖర రెడ్డిగారు పిలుపు ఇచ్చిన తరువాత , బిల్లులు కట్టవద్దని చెప్పిన తరువాత రాష్ట్రంలో అనేకమంది రైతులు కట్టలేదు . కాని అప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం ఆ కనెక్షన్లను తొలగించలేదు .

( అంతరాయం )

వారికి ఏ విధమైన నోటీసు లేకుండా సర్వీసు పెట్టారు . రైతులు బకాయిలు చెల్లించిన తరువాత ఎలాంటి ఎగ్రిమెంట్ లేకుండా అందరినీ గతంలో టిడిపి అధికారంలో ఉన్నపుడు, నో బిల్లింగ్ సర్వీసులను తొలగించలేదు .

మ.1.50

అధ్యక్షా, ఈ లిస్టును తమ ద్వారా రోశయ్య గారికి పంపుతాను, పరిశీలించమని చెప్పండి. మీరు విద్యుత్ బిల్లులు కట్టవద్దని చెప్పిన తరువాత, కట్టవద్దని ప్రజలకు, రైతులకు పిలుపునిచ్చిన తరువాత ఆ ప్రకారంగానే ఆ రోజు విద్యుత్ బిల్లులు కట్టకుండా వున్న వారికి అందరికీ, మీరు అధికారంలోకి వచ్చిన తరువాత కనెక్షన్లు ఏ రకంగా తొలగిస్తారని అడుగుతున్నాను. వారికందరికీ ఇంకా సర్వీసెస్ ఇవ్వలేదు. ఈ లిస్టును తమరి ద్వారా ప్రభుత్వానికి పంపిస్తున్నాను.

ఈ రోజు రాష్ట్రంలో ఎలక్ట్రిసిటీకి సంబంధించిన ప్రధానమైన అంశం మీద చర్చ జరుగుతోంది. బషీర్‌బాగ్‌లో మీరు స్మారక స్థూపం కట్టారు. శాసన సభ్యులు వారి క్వార్టర్స్‌కు వెళ్లినప్పుడల్లా చూస్తూ వుంటారు. 90 శాతం మంది రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తామని చెబుతున్న మీరు ఎందుకు 10 శాతం కోసం వెనుకంజ వేస్తున్నారు ? ఇవన్నీ ప్రభుత్వ అధికారులు చెబుతున్న తప్పుడు లెక్కలు, 90 శాతం కరెక్ట్ కాదు. మీరు రానున్న రోజులలో ఇదే విధానాన్ని అవలంబించినట్లయితే 10 శాతానికి మించి రైతులకు ఉచిత విద్యుత్ రాదు, 90 శాతం మేరకు నష్టం జరుగుతుంది, ఈ విషయాన్ని దయచేసి ఆలోచించమని కోరుతున్నాను.

ప్రతిపక్షంలో వున్నపుడు అది వేరు, అధికారంలోకి వచ్చిన తరువాత మీరు ప్రవేశ పెట్టిన పథకానికి 7 నెలల్లో మీరే తూట్లు పొడిచి, నిర్వీర్యం చేసి ఈ పథకం అమలులో వెనుకంజ వేయడం చాలా దురదృష్టకరం, విచారకరం, దీని మీద ప్రభుత్వం ఆలోచన చేయవలసిన అవసరం వుంది. నేను ఈ సందర్భంగా ఒకటే కోరుతున్నాను. ఈ రోజు కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యులు చిన్నారెడ్డి గారు చెప్పారు. వారు ఒక మండలంలో మీటింగ్ పెడితే 4 శాతం మంది రైతులకు మాత్రమే ఈ సబ్సిడీ కనెక్షన్లు ఇస్తున్నట్లుగా తేలిందని అన్నారు. ఈ విషయాన్ని మీరు ప్రధానమైన ఎన్నికల అంశంగా చేసుకుని ప్రజల ముందుకు వెళ్లారు, ప్రజల తీర్పును పొంది మీరు అధికారంలోకి వచ్చారు. ప్రతిపక్షాలు ఈ ఉచిత విద్యుత్‌ను గురించి మాట్లాడితే, కిషన్ రెడ్డి గారికి ఉచిత విద్యుత్‌ను ఇవ్వము అని అన్నారు. నాకైతే ఉచిత విద్యుత్ అవసరం లేదు.

నిజంగా ఈ ఉచిత విద్యుత్ హామీని మీరు ఉల్లంఘించలేదని భావిస్తే ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణకు సిద్ధంగా వుందా, నేను ఛాలెంజ్ చేస్తున్నాను. ప్రతిపక్ష పార్టీలు ఉచిత విద్యుత్‌ను గురించి మాట్లాడకూడదని భావించినట్లయితే ఈ ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణకు సిద్ధంగా వుందా అని అడుగుతున్నాను. ప్రజాభిప్రాయ సేకరణలో మీరు మోసం చేసారని, మాట తప్పారని ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తే మీరేమి చేస్తారో చెప్పాలని నేను కోరుతున్నాను.

2005-06 సంవత్సరానికి సంబంధించి, ఉచిత విద్యుత్ ఇవ్వడానికి ప్రభుత్వం బడ్జెట్‌లో ఎన్ని నిధులను కేటాయించిందో ఎందుకు చెప్పలేకపోయిందని అడుగుతున్నాను. 90 శాతం మందికి ఉచిత విద్యుత్‌ను ఇస్తున్నపుడు, ఎంతమంది రైతులకు లాభం కలుగుతుందో, ఎన్ని నిధులను కేటాయిస్తున్నారో రోశయ్య గారు బడ్జెట్‌లో ఎందుకు చూపలేదో చెప్పాలని కోరుతున్నాను.

అదే విధంగా ఈ రోజు రైతులు ఆచరించవలసిన కొన్ని విషయాల మీద కరపత్రాలను ముద్రించి రైతులకు పంపిణీ చేస్తునారు. కెపాసిటర్లు తప్పనిసరిగా పెట్టుకోవాలి, రాపిడి లేని విధంగా ఫుట్ వాల్స్ పెట్టుకోవాలని అంటున్నారు. పంప్‌సెట్‌లకు మెలిక లేని ప్లాస్టిక్ పైప్‌లను పెట్టుకోవాలని, ఐ.ఎస్.ఐ. మార్క్ వున్న పంప్‌సెట్స్ పెట్టుకోవాలని అంటునారు. ఇది సాధ్యమా ? ఈ రోజు రాష్ట్రంతో రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. తినడానికి తిండిలేక కరువుతో ఇబ్బందుల పాలవుతున్నారు. ఇది కంపల్సరీ అంటే, మీరు ఇచ్చే సబ్సిడీ ఎంత ? ఈ రకంగా రైతులు మార్పులు చేసుకోనట్లయితే ఎన్ని వేల కోట్ల రూపాయలు రైతుల మీద భారం పడుతుందో ప్రభుత్వం ఆలోచన చేయవలసిన అవసరం వుంది. మీరు ప్రచారం చేయండి కాని కంపల్సరీ అని రైతుల మీద రుద్దడం మంచిది కాదు, ఆ విషయాన్ని గురించి ప్రభుత్వం ఆలోచన చేయాలని, మీరు ఇచ్చిన హామీ మేరకు ఉచిత విద్యుత్‌ను ఇవ్వాలని మంత్రి గారిని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, ఇది 304 మీద ఉత్పన్నమైన చర్చ. నేను వివరణాత్మకంగా బేస్ మెటీరియల్ క్రింద ఒక నోట్‌ను సర్క్యులేట్ చేయడం జరిగింది. అనేక మంది మిత్రులు చాలా మంచి సలహాలను ఇచ్చారు. వారికి వున్న అపోహలను వ్యక్తం చేసారు. ఏది ఏమైనా ఈ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతాంగానికి ఉచితంగా విద్యుత్‌ను ఇస్తామని చెప్పిన మాట నూటకి నూరుపాళ్లూ వాస్తవం. ఈనాటి వరకూ కూడా ఆ మాటకు ఏ మాత్రమూ మార్పు లేకుండా అధికార పూర్వకమైన పంప్ సెట్లకే కాకుండా ఇటీవలి కాలంలో పెద్దఎత్తున పెరిగిన, అనధికారంగా పర్మిషన్ లేకుండా ఇచ్చిన పంప్‌సెట్లకు కూడా పవర్ ఇస్తూనే వున్నాము.

1-4-05 నుంచీ చిన్న చిన్న సవరణలు చేయవలసిన అవసరం ఏర్పడింది. ప్రభుత్వం ఉచితంగా విద్యుత్‌ను ఇవ్వాలనే ఆలోచన చేసి, ఉచితంగా విద్యుత్‌ను ఇవ్వడం ప్రారంభించిన రోజు ఇది చిత్తశుద్ధితో చేసిన నిర్ణయమే తప్ప ఏదో ఆషామాషీగా చేసిన నిర్ణయం కాదు. అమలు చేయడం ప్రారంభించిన తరువాత సహజంగా కొన్ని అనుభవాలు ఎదురవుతాయి. మనిషికి ఎప్పుడూ అనుభవాలు పాఠాలు నేర్పుతాయి. అట్లాగే ప్రభుత్వాలకు కూడా. మేము ఈవాళ మార్పు చేసింది ఏమిటి ? మిత్రులందరూ చెబుతున్నారే, చాలా పెద్దఎత్తున, ఒకరైతే 90 శాతం మందికి ఉచితంగా విద్యుత్ వస్తుందని చెబుతున్నారు కాని అట్లా రాకుండా పోతుందని అంటున్నారు. మరొకరైతే కొద్దిమందికే వస్తుందని – ఇట్లా రకరకాలుగా చెబుతున్నారు.

కాని నేను కోరేది ఒక్కటే, మిమ్మల్ని ఈ పథకాన్ని సక్రమంగా అమలు జరిపి రైతాంగానికి ఉపాధి కలిగేలా, రైతుకు ఉపయోగం జరిగేలా మీరు నిర్మాణాత్మకమైన సలహాలు చెబితే స్వాగతం చెబుతాము, ధన్యవాదాలు చెబుతాము. మీ ఆలోచనలను కూడా జోడించుకుని, పరిస్థితిని సవ్యంగా నడిపించుకునే విధంగా చేద్దాము. పెళ్లికి పిలిస్తే వెళ్లి ఆశీర్వదించాలి, లేక ఆశీర్వదించాలని అనిపించక పోతే ఇంటి దగ్గరే కూర్చోవాలి. అట్లా కాకుండా పెళ్లికి వెళ్లి వేరే విధంగా చేస్తే ఎట్లా ?

(తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

మీరందరూ మాట్లాడినపుడు నేను ఎంత ఓర్పుగా విన్నాను ? నేను మాట్లాడే మాటలు మీరు కూడా ఓర్పుగా వినండి. ఆఖరున మాట్లాడిన మిత్రులు కిషన్‌రెడ్డి గారు చాలా చక్కగా చెప్పారు. ఆయన సమయం తీసుకుని మాట్లాడతాను అంటే రైతుల గురించి మాట్లాడతారని అనుకున్నాను.

( శ్రీ జి.కిషన్‌రెడ్డిచే అంతరాయం )

తెలుగుదేశం ప్రభుత్వం మీద భారతీయ జనతా పార్టీ 100 ఛార్జెస్ పెట్టి ఇంత కంటే పెద్ద అవినీతి లేదని పుస్తకం అచ్చేసి 6 సార్లు ప్రింట్స్ వేసారే. 1998లో తెలుగుదేశం పార్టీ భారతీయ జనతా పార్టీని మత తత్వ పార్టీ అని 1999 వచ్చేసరికి మళ్లీ కలసిపోయారే, మీరు ఎందుకు మారారని అడుగుతున్నాను.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

అధ్యక్షా, వాస్తవాన్ని భరించే పరిస్థితిలో లేరు, వాస్తవాలను వినే పరిస్థితులలో లేరు. మీ నిజ స్వరూపం బయట పెడితే భరించగలిగిన ఆత్మ స్థైర్యం లేకపోతే ఎట్లా ?

( తిరిగి అంతరాయం )

అధ్యక్షా, వారు ఒక మాట చెప్పినపుడు దానికి వివరణ చెప్పాలా అక్కర లేదా ?

మ.2.00

( అంతరాయం )

శ్రీ కె. రోశయ్యః రాష్ట్రంలో ఈ మార్పులు చూసిన తరువాత కూడా మాడిఫికేషన్స్‌చేయాలన్న ఆలోచన ఉంది. ఇన్‌కమ్‌టాక్స్ పేయీస్, పెద్ద పెద్ద ఫార్మ్ హౌజెస్ ఉన్న వారు, మూడు పంపుసెట్లకన్నా ఎక్కువ ఉన్న వారు, అంతా కలిపి ఎంత మందికి పవర్ బిల్లు చేయవలసిన అవసరం వస్తుందోఅని, 14.5.04 నుండి ఉచితంగా విద్యుత్‌ను అనుభవిస్తున్న వారు ఆ సౌకర్యాన్ని పొందుతున్న వారు కొంత మందిని బ్రాకెట్ చేసి బిల్లు చేయవలసి వస్తే, అంటే షుమారు 9 నుండి 10 శాతం ఇది కంప్యూటర్ క్యాలికులేషన్ కాదు. అలా రావడానికి ఆస్కారం లేదు. ఒక రఫ్ ఎస్టిమేషన్. రాను రాను ఇప్పటివరకూ వచ్చిన సమాచారం చూస్తే, 6.9 శాతానికి మించి టోటల్ నంబర్ ఆఫ్ పంప్‌సెట్ హోల్డర్స్‌లో 6.9 శాతానికి మాత్రమే బిల్లింగ్ క్రిందకు వచ్చే అవకాశం ఉంది. మామూలుగా అగ్రికల్చర్ సర్వీసెస్ రిలీజ్ అయినవి 2 లక్షల 34 వేల పైచిలుకు ఇవి చూస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం 1989 నుండి 1994 వరకు పని చేసిన సమయంలో 5 లక్షల 69 వేల పంపుసెట్ల కనెక్షన్స్ ఇవ్వడం జరిగింది. వారు 9 సంవత్సరాల కాలంలో 7 లక్షల 3 వేల పంపుసెట్లు ఇచ్చారు. ఉచితంగా విద్యుత్ ఇస్తున్నవారికి కొన్ని నిబంధనలు పెట్టామన్న మాట దేవేందర్‌గౌడ్‌గారు చెప్పారు. ఒక్క మాట చెప్పదలచాను. అందరికి సర్క్యులేట్ చేసిన నోట్‌లోని నాలుగవ పేజీ చివరి పేరా వారు చదివి వినిపించారు. 'భారీ, మధ్య తరహా సాగునీటి పథకాల ద్వారా నీటిని సరఫరా చేసిన (మాగాణి ప్రాంతాలు) 2.5 ఎకరాల వరకూ భూమి కలిగి వున్న సన్నకారు, పేద రైతులకు ఉచితంగా విద్యుత్‌ను కొనసాగించడం జరుగుతుంది. అయితే, వారు డి.ఎస్.ఎం, చర్యలను అంటే 2006 మార్చినాటికి అంత వరకే వారు చదివారు. దాని తరువాత సెంటెన్స్ చదవమంటున్నాను. 2008 మార్చినాటికి మిగిలిన డిఎస్ఎం చర్యలను, అంటే హెచ్.డి.పి.ఇ., లేదా ఆర్.పి.వి.సి పైపింగ్, ఐ.ఎస్.ఐ మార్కు వున్న పంప్‌సెట్లను ఏర్పాటు చేసుకోవలసి ఉంటుంది. వీటిని అనుసరించినట్లయితే, వారు తత్కాల్ పథకం క్రిందకు వస్తారు. వారు ఉచిత విద్యుత్ సరఫరాకు అర్హులుగా ఉండరు. డి.ఎస్.ఎం మెషర్స్‌అనేవి మేము వచ్చిన తరువాత వచ్చింది కాదు. గతంలోనే ప్రభుత్వం డి.ఎస్.ఎం మెషర్స్ సంబంధించిన ఏపిఇఆర్‌ఎల్ ఆర్డర్స్‌లో ఉన్నవి. గతంలోనే ఉన్నాయి. వాటిని ఇంప్లిమెంట్ చేయకుండా, వదిలిపెట్టారు. అనేక సందర్భాలలో ఉత్తర్వు జారీ చేసి అమలుచేయకుండా పెట్టినట్లుగా,తాత్కాలిక పెన్షన్ పెండింగ్‌లో పెట్టినా, వృద్ధాప్య పెన్షన్ పెండింగ్‌లో పెట్టినా, సౌకర్యాలు ఇవ్వవలసి వస్తే, పెండింగ్‌లో పెట్టండనీ అందులో అంతా చూస్తే, అవన్నీ కూడా ఈరోజు...

( అంతరాయం )

విద్యుత్ వ్యవస్థను సవ్యంగా నడిపించడంకోసం, కాపాడడంకోసం, పదిలంగా కొన సాగించుకునే నిమిత్తం డి.ఎస్.ఎం చర్యలను అంచెలంచెలుగా అమలుచేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. అంతేకాకుండా, వీటిని అమలుచేస్తే, ఈసదుపాయాలు కలుగుతాయి. అమలుచేయకపోతే సదుపాయాలు రావు. అంటే, ఇన్‌సెంటివ్స్, డిస్‌ఇన్సెంటివ్స్ రెండూ అమలుచేస్తున్నాము. డి.ఎస్.ఎం మెషర్స్‌కి సంబంధించినంతవరకూ చాలా మందికి అపోహలు ఉన్నాయి. అన్ని విధాలా ఫెయిల్ అవుతామనీ, భరించని పరిస్థితి వస్తుందనీ ఉంది. కెపాసిటర్స్ కాస్ట్ రు.570, ఫ్రిక్షన్‌లెస్ ఫుట్ వాల్వ్ ఫర్ ఓపన్ వెల్స్ రు.350, ఐఎస్ఐ పంపుసెట్లు రు.14,500, 5 హెచ్.పి. మోటార్స్ అయితే వీటన్నింటికి సంబంధించి వ్యవధి ఇవ్వడం జరిగింది. ఇవన్నీ ఒక్కసారి

చేయమనలేదు.  2006 వరకూ కొన్ని, 2008 వరకూ కొన్ని ఫేజ్డ్ మ్యానర్ ఏర్పాటు చేసుకోమని కోరాము.  తమరికి తెలుసు. సిస్టంని కాపాడాలంటే, ఇప్పుడు మోటార్స్ ఉన్నాయి.  అసెంబుల్డ్ మోటార్స్  తెచ్చిపెడితే, 10 యూనిట్స్ అదనంగా పవర్ వృధా అవుతూ ఉంటే, ఐఎస్ఐ మోటార్స్ పెట్టి 10 యూనిట్స్ సేవ్ చేసుకోగలిగితే, దేశం కాదు అధ్యక్షా, ఈ రోజు ప్రపంచ దేశాలన్నీ కూడా, సంపన్న దేశాలు ఎనర్జీ సేవ్ ఈజ్  ఎనర్జీ జనరేటెడ్ అనే సిద్ధాంతంతో అందరూ ఆలోచిస్తున్నాము.  దేశ వ్యాప్తంగా ఎన్నో సెమినార్లు జరుగుతున్నాయి. మనం కూడా దానిలో భాగంగా ఎనర్జీ ఒకవైపున అదనంగా ఉత్పత్తి చేయడానికి  ప్రయత్నం చేయడంతోబాటు వృధా అవుతున్న పవర్‌ని సేవ్ చేయడానికి డిఎస్ఎం మెషర్స్ ఇన్ ఎ ఫేజ్డ్ మ్యానర్ అమలుచేయడానికి ప్రయత్నం చేస్తున్నాము.  దీనికి ఇన్‌సెంటివ్స్ 2006 లోపల పెట్టండి, మీకు ఈఛార్జ్ వస్తుంది, లేదు అదనంగా కొంత ఛార్జ్ అవుతుందంటే వారు ముందుకు వస్తారు.  రైతంగానికి ఆర్థిక తోడ్పాటు కావలసి వస్తే, సహకార బ్యాంకుల ద్వారా ఐఎస్ఐ మోటార్స్ కొత్తగా కొనే వారికి కావలసిన రుణ సదుపాయం కల్పించడానికి ట్రాన్స్‌కో అధికారులు సిద్ధంగా ఉన్నారు.  పరిస్థితిని మెరుగుపరచడానికి తప్ప మరొకటి కాదు.  అంతేకాకుండా, అసెంబుల్డ్ మోటార్స్ వల్ల సిస్టంకి నష్టం కాకుండా రైతులకు తరచూ మోటార్స్ తగలబడడం, రిపేర్లు రావడం జరుగుతోంది.  వెంటనే కొనడానికి ఇవి తక్కువ ధరకు లభ్యం అవుతాయి కాబట్టి వాడుకలో అలా వస్తుంది. మిత్రులు సుబ్బారాయుడుగారు మాట్లాడుతూ, పవర్ 7 గంటలు సక్రమంగా ఇవ్వడం లేదు, చాలా తక్కువగా వస్తుందని అన్నారు. రెండు విడతలుగా అప్పుడప్పుడు ఇస్తున్నారని అన్నారు.  వారు అధికారంలో ఉన్నప్పుడు ఏ పద్ధతిలో ఇచ్చేవారో, అదే పద్ధతిని మెరుగుపరచడానికి ప్రయత్నం చేస్తున్నాము.  ఇప్పటికి 15 జిల్లాల్లో కంటిన్యూస్‌గా 7 గంటలూ ఇస్తున్నాము.  పంట ఎక్కడైనా ఎండిపోతూ ఉంటె...

( అంతరాయం )

పరిమితి ఉంటే అదనంగా ఇంకా అంటే, రెండు గంటలు ఇవ్వమని చెప్పాము.  నర్సింహయ్యగారు రైజ్ చేస్తూ, పంట ఎక్కడైనా ఎండిపోతే కొంత అదనంగా ఇవ్వమని చెప్పడం జరిగింది.  పంటను కాపాడుకోవడం అత్యంత ప్రాధాన్యత కలిగిన విధంగా ప్రభుత్వం పరిశీలించి ట్రాన్స్‌కో వారికి ఎప్పటికప్పుడు ఆదేశాలు ఇస్తూనే ఉన్నాము.

మ. 2.10

శ్రీ కె.సుబ్బారాయుడు :-  అధ్యక్షా, నేను ఇంతకు ముందు మాట్లాడినప్పుడు, ప్రభుత్వం 7 గంటలపాటు విద్యుత్ సరఫరా చేస్తోందని చెపుతున్నారు.  7 గంటలపాటు విద్యుత్ సరఫరా చేయమని చెపుతూనే, రోజుకి ఇన్ని మిలియన్ యూనిట్స్‌కి మించరాదని సర్కిల్స్‌కి ఒక నిబంధన పెట్టారా? లేదా? చెప్పండి.

శ్రీ కె.రోశయ్య :- అధ్యక్షా, అటువంటి నిబందన కానీ, నిర్బంధం గానీ ప్రభుత్వం పెట్టలేదు.  15 జిల్లాల్లో 7 గంటల పాటు కంటిన్యువస్‌గా విద్యుత్ సరఫరా చేస్తూ, మిగిలిన జిల్లాల్లో  అవసరాన్ని బట్టి ఇస్తున్నాము. ఒక పాకెట్‌లో 7గంటల పాటు ఇవ్వడానికి ప్రయత్నం చేసి, టర్న్ బేసిస్‌పై,  రెండవ ఏరియాలో కొంత కాలం మూడు నాలుగు గంటలపాటు ఇస్తూ, వారికి, మరో వారం 7 గంటలపాటు ఇవ్వమని చెప్పాము.  అవేలబిలిటీ ఆఫ్ పవర్‌ని, పంటలను చూసి స్థానికంగా ఏర్పాట్లు చేసి సర్దుకోమని చెప్పాము.  గడచిన 9 మాసాలుగా విద్యుత్ రంగానికి మీరేమీ చేశారని మమ్మల్ని అడిగారు.

(అంతరాయం )

2003వ సంవత్సరం ఏప్రియల్ నుండి డిసెంబరు వరకు ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ లాసెస్ 2343 శాతంగా ఉన్నాయి.  రాజశేఖరరెడ్డిగారు బాధ్యతలు చేపట్టిన తరువాత తరచు రెవ్యూలు పెట్టడం వల్ల, అధికారుల్లో ఉత్సాహం కలిగించి, చెక్స్ ఎక్కువగా చేసి .......

(అంతరాయం)

మీకు ఇష్టం లేదు. మీకు పెంచితేనే మార్కులు వేస్తారా? మెరుగు చేశాం అంటే, మెరుగుచేసిన మాట వినడానికి కూడా తయారుగా లేకపోతే ఎట్లా? 2004వ సంవత్సరంలో ఏప్రియల్ నుండి డిసెంబరు వరకు, 21.30% గా కంట్రోల్ చేయడం వల్ల 2.13% టి.డి. లాసెస్ రెడ్యూస్ చేశాము. అదే కాలంలో రెవెన్యూ డిమాండ్ 6970కోట్లు ఉంటే, దానిని 4% పెంచడం ద్వారా7,303కోట్ల రూపాయల డిమాండ్ ఇంక్రీజ్ చేసి అభివృద్ధి సాధించగలిగాము. కలక్షన్ 6095కోట్లు మాత్రమే గతంలో చేస్తే, ఈ సంవత్సరం 6% అధికంగా, అంటే, 6439 కోట్ల రెవెన్యూ కలెక్ట్ చేశాము. మిగతా సేల్స్ 17,753 మిలియన్ యూనిట్స్‌గా గతంలో ఉంటే, ఆ కాలానికి 13.5% పెంచి 20వేల 147మిలియన్ యూనిట్స్‌ని అధికంగా రికార్డు చేశాము. ఎనర్జీ డ్రాయల్స్ మార్చ్ 7వ తేదీ వరకు 43697మిలియన్ యూనిట్స్ గా ఉంటే, 47534 మిలియన్ యూనిట్స్‌ని డ్రా చేశాము. ఈ 9 మాసాల్లో అద్భుతాలను సృష్టించామని నేను చెప్పడం లేదు. మెల్ల మెల్లగా ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ కె. అచ్చన్నాయుడు :– కరెంటు లేదు.

శ్రీ కె. రోశయ్య :– బహుశా మీరు స్విచ్ ఆఫ్ చేసి ఉంటారో ఏమో నాకు తెలియదు. కరెంటు లేకపోవడం ఏమిటి? ఇందాకన మీరు మాట్లాడుతుంటే విన్నాను, మరి నేను సమాధానం చెపుతుంటే మీరు వినాలి. వినండి.

(అంతరాయం)

ప్రభుత్వం విజిలెంట్‌గా ఉండి, సర్దుబాటు చేయాల్సి వస్తే , సర్దు బాటు చేసుకోడానికి అవకాశం ఉంటుంది. చిత్తశుద్ధితో తీసుకొన్న నిర్ణయాన్ని, కాలగమనంలో వస్తున్న మార్పులను, అనుభవాలను దృష్టిలో పెట్టుకొని కొద్దిగా మార్పులు చేశాము. దీన్ని తప్పు అంటున్నారు. దీని వెనక్కి పోవడం అంటున్నారు. గతంలో మీ అనుభవాలను నేను గుర్తు చేస్తే, ఒక్కసారే అందరూ గయ్యిమంటారు. అధ్యక్షా, రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తామని వాగ్దానం చేసి, ప్రజలను నమ్మించారు. రూ.3.50లుగా ఉంటే, రూ.2.00కి తగ్గించారు. 25కేజీలు ఇచ్చే బియ్యాన్ని రూ.16కి తగ్గించారు. మరలా రూ.3.50 నుండి రూ.5.50కి పెంచారా? లేదా? ఎందుకు పెంచారు. పవర్‌కి సంబంధించినంత వరకు చెపుతాను. స్వర్గీయ ఎన్.టి.రామారావు గారు ఎన్నికల్లో గెలిచిన తరువాత, హార్స్‌పవర్ ఒకటికి రూ.75 నుండి రూ.50లకు తగ్గించారు. మళ్లీ కాలక్రమంలో రూ.50,150, 250,350,500లకు హిమవత్‌పర్వత శిఖరంలా పెంచారు. దీనిని మార్పు అనరా? సంపూర్ణ మద్య నిషేధం విషయం తీసుకొందాము.

(అంతరాయం)

సత్యాన్ని భరించలేరు. సత్యాన్ని వినలేరు. వినే ఓపిక లేదు. వారు ఒక్కోదగ్గర ఒక్కో మాట చెప్పి ప్రజలను నమ్మించి, ముఖ్యంగా మహిళలను నమ్మించి, అధికారంలోకి వచ్చిన విషయాలు మర్చేపోయారు. చేసిన వాగ్దానాలను వమ్ము చేయడం జరిగింది. మేము అలా కాకుండా మార్జినల్‌గా మార్పు చేశాము. ఈ మార్పు సిస్టంని కాపాడడానికి చేస్తున్నాము. ఈ 9 మాసాల్లో విద్యుత్ ఛార్జీలను పెంచడానికి ప్రయత్నం చేయకుండా, కంట్రోల్ చేస్తున్నాము. కిషన్ రెడ్డి గారు మాట్లాడుతూ, వ్యవసాయ రంగానికి ఇస్తున్న దాని గురించి ప్రత్యేకంగా బడ్జెటు చూపించలేదని అన్నారు. టోటల్‌గా బడ్జెట్ లో రూ.1191కోట్ల సబ్సిడీని ఈ సంవత్సరం ఏర్పాటు చేయడం జరిగింది. వ్యవసాయం పై కేటాయింపుల విషయమై ప్రస్తావన వచ్చినప్పుడు మీరు ప్రస్తావించండి. అప్పుడు వివరంగా సమాధానం చెపుతాను. మీ చేత విమర్శలు, మరొకరి చేత విమర్శలు, అధికారంలో ఉండి అప్రతిష్టపాలు కావడానికి మేము ప్రయత్నం చేయడం లేదు. అధ్యక్షా, సిస్టమ్‌ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వ పక్షంగా మాకు ఉందా? లేదా? దానిని దృష్టిలో పెట్టుకొని, పరిస్థితులు అదుపు తప్పకుండా, రాష్ట్రంలో విద్యుత్ సరఫరాకి అంతరాయం కలుగకుండా చూడాల్సిన బాధ్యత మాపై

ఉంది. ఉచిత విద్యుత్‌ని వ్యవసాయానికి ఇవ్వరాదని, అది సాధ్యం కాదని వారు అన్నారు. ఈ రోజు పద్ధతి మార్చుకొన్నది ఎవరని అడుగుతున్నాను. ఈ రోజు ఉచిత విద్యుత్‌ని అందరికి ఇచ్చి తీరాలని అంటున్నారు. మేము ఉచిత విద్యుత్ ఇస్తామన్నాము. అలాగే కంటిన్యూ చేస్తాము. కాకపోతే మార్జినల్‌గా మాడిఫికేషన్స్ చేశాము. ఇది పద్ధతి మార్చుకోవడమా? మేము సిస్టంని కాపాడి అర్హులైన వారికి ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నాము. గత పది సంవత్సరాల కాలంలో వ్యవసాయం నుండి రావాల్సిన ఆదాయం రాక క్షీణించింది. వ్యవసాయం నిర్లక్ష్యానికి గురైందని, దీనికి ఇతోదిక ప్రోత్సాహం ఇవ్వడానికి చేస్తున్న చర్యలే ఇవని తెలియజేస్తున్నాను. రైతాంగంలో కూడా పార్టీలు ఉండవని నేను చెప్పను. వారి మిత్రులు వారు వారు ఏమి చేసినా, ఒక మాట నేనుచెపుతాను.
మ. 2.20

తెలివి గలిగిన ఒకాయన ఇంట్లో నడుస్తున్నాడు కాలికి గాజు గ్లాసు తగిలింది. గ్లాస్ తగిలి పగిలితే అక్కడా, ఇక్కడా చూసి పిల్లలను చూసి, భార్యను తిట్టడాడు. పిచ్చి ముండల్లారా గ్లాస్‌ను ఎక్కడ పడితే అక్కడ పెడతారా? నడిచే దారిలో పెడతారా? మీకు బుద్ధిలేదు. అని తిట్టాడు. కానీ మరుసటి రోజు మరొకరు నడుస్తూ ఉంటే అతని కాలికి గ్లాసు తగిలింది. అప్పుడు, అతనేమన్నాడంటే, కళ్లు కనపడవా, కళ్లు లేవాండీ. చూసుకుని నడవద్దా , పిచ్చి ముండాకొడకా అని తిడతాడట . అట్లా మాట్లాడతారండీ. అట్లామాట్లాడ బోకండి. పద్ధతిగా మాట్లాడండి. మంచి సలహాలేవైనా ఇస్తే అవి తీసుకుని అమలు చేస్తామనే మాట మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, రోశయ్య గారు చాలా అనుభవం ఉన్నటువంటి వ్యక్తి . దీనిని డిఫెండ్ చేయడానికి, వారు చాలా అవస్థపడుతున్నారు. వారు చెబుతున్న విధానాన్ని బట్టి, వారి ప్రవర్తనను బట్టి అది అర్థం అవుతోంది. పవరు మేము ఇచ్చిన దానికంటే మెరుగైన పద్ధతిలో ఇవ్వడానికి వారు ప్రయత్నం చేస్తున్నామని అంటున్నారు. నేను ఒక్కటే విషయం చెప్పదలచు కున్నాను. రాష్ట్రంలో ఏదైనా ఒక్క జిల్లా, మీ సొంతంగా ఏదైనా ఒక్క జిల్లాను ఎంపిక చేసుకోండి. లేదంటే ఎక్కడైనా సరే , ఒకటి రెండు గ్రామాలలోకి మనం వెళదాము. మేము తెలుగు దేశం ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఏ విధంగా కరెంటు ఇచ్చామో, ఇప్పుడు ఈ రోజు ఏ విధంగా కరెంటు వస్తున్నదో, మీరు చ్యూస్ ( ఎంపిక ) చేసుకోండి. కాంగ్రెసు పార్టీకి నూటికి 90 శాతం ఓట్లు పడ్డ ఏదైనా ఒక గ్రామానికి వెళదాం . అక్కడ అడుగుదాం . అధ్యక్షా, అక్కడ ఆనాటికి ఈ నాటికి ఏ పరిస్థితి ఏవిధంగా , ఎలా ఉందో ప్రజలను అడిగి తెలుసుకుందాం . అక్కడ ఎంత భయంకరంగా పరిస్థితి ఉందో అప్పుడు తెలుస్తుంది. ఈ నాడు మీరు డిఎస్ఎమ్ గురించి కొత్తగా ఇక్కడ ప్రస్తావన చేస్తున్నారు. ఈ డిఎస్ఎమ్ మూలంగా రైతులపై రూ. 7 వేల కోట్లు తప్పనిసరిగా భారం పడబోతోంది. డిఎస్ఎమ్ లేకపోతే ఉచితంగా రైతులకు కరెంటు ఇవ్వమని మీరు నోట్‌లో చెప్పారు. కానీ ఈ రోజు మీరు ఏమంటున్నారు, రూ. 2500, 3000 కంటే ఎక్కువ ఖర్చు కాదు అంటున్నారు. దానికి మీరు కట్టుబడి ఉన్నారా? ప్రభుత్వం ఇదే హౌస్‌లో రూ. 500 లేక 1400 లు మీటరుకు ఇస్తామని మీరు అన్నారు. అలా ఇవ్వడానికి మీరు సిద్ధంగా ఉన్నారా అని అడుగుతున్నాను. డిఎస్ఎమ్ పేరుతో తప్పనిసరిగా రైతాంగాన్ని ముంచబోతున్నారు. వచ్చే సంవత్సరంలోపు వారికి ఇచ్చే ఉచిత కరెంటును తీసి వేసే ప్రయత్నంలో మీరు ఉన్నారు . అందులోని భాగంగానే ఇది ప్రధాన మైన అంశమని తెలియజెస్తున్నాను. దీనిని ప్రధాన అంశంగా తీసుకుని ఎలక్షన్స్‌లో గెలిచిన మీరు , ప్రభుత్వంలోకి వచ్చిన మీరు ఈ నాడు బిల్లు రాకముందే, మాట తప్పి వెనక్కు పోతున్నారు. పచ్చి, మోసం దగా చేసి ప్రభుత్వం లోకి వచ్చిన మీరు ఏమీ చేయజాలమని చెప్పండి. అంతేగానీ గ్లాసులు అవీ అంటూ కథలు చెప్పి , మోసం చేయకండి. ఈ విధంగా మోసం చేసి, ఇప్పుడు దానిని బలపరచుకోవడానికి , సమర్థించుకోవడానికి చేస్తున్న ప్రయత్నాలు చేస్తున్నారని, దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం . మీరు ఉచితంగా కరెంటు ఇస్తామని చెప్పి ప్రభుత్వంలోకి వచ్చారు. ఆ విధంగా వచ్చిన మీరు, ప్రభుత్వంలోకి వచ్చి ఖచ్చితంగా ఆరు నెలలు కాక ముందే వెనక్కు పోవడాన్ని , రైతాంగం పై అదనంగా భారం మోపి వారిని ఇబ్బందుల పాలు చేయడాన్ని మేము ఖండిస్తున్నాం . రైతులను పచ్చి మోసం చేసే కండిషన్స్ మీరు పెట్టారు. కాబట్టి దానిని వారు వెంటనే విత్ డ్రా చేసుకోవాలని కోరుతున్నాను.

(అంతరాయం )

డా. ఎన్. జనార్ధన రెడ్డి : అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి. క్లారిఫికేషన్స్ అడగడానికి వీలు లేదంటే ఎలాగండీ?

(అంతరాయం )

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, రోశయ్య గారు , సమాధానం చెప్పడంలో చాలా ఇబ్బంది పడ్డారు. చమత్కారాలు సృష్టించారు చాలా బాగుంది. రైతుల మీద మాట్లాడటం లో వారు చాలా ఇబ్బంది పడ్డారు. రైతులకు ఇచ్చేటువంటి మార్చవలసిన కెపాసిటర్స్, మోటర్స్, ఐఎస్ఐ మార్కు మోటార్స్ వల్ల వారు చెప్పిన దాని మూలంగా ఈ రోజు రైతులకు చాలా భారం పడుతుంది. ఇది ఎలా ఉందంటే, ' మూలిగే నక్క మీద తాటిపండు పడినట్లు ' ఉంది. మీరు మార్చమంటే మార్చమంటున్నారు. తత్కాల్కింద చేస్తాం అంటున్నారు. అది మీకు తెలుసు . ఇప్పుడు దగ్గర ఉన్నదాన్ని వదిలేసి, దగ్గర పశువుంటే దూరంగా మేత వేసి తినమంటే ఎలా ఉంటుందో అలా చేస్తున్నారు. ఆ పరిస్థితి ఉంది. దీనిని మీరు ఏమి చేస్తారో చెప్పండి. రెండోది మీరు 10 పర్సెంట్ కార్పొరేట్ వ్యవసాయానికి తగ్గిస్తాం అంటున్నారు. తగ్గించండి. ఇన్కం టాక్స్ పే చేసే వారికి తగ్గిస్తాం అంటున్నారు. తగ్గించండి. అనర్హులకు తగ్గించండి. ఎలిజిబుల్ కాదని చెప్పండి. గ్రామ పంచాయతీ పెట్టుకోండి. అర్హులు కాదని చెప్పండి. సర్వే చేయించి లిస్టు ప్రకటించండి. గ్రామ పంచాయత్ చేత సర్వే చేయించండి. రోశయ్య గారు చెప్పేటు వంటి అనర్హుల లిస్టు మండల వారీగా, జిల్లాల వారీగా సర్వే చేయించండి. దానిలో పంచాయత్ అవసరం లేదు. మార్పులలో నష్టపోతారు. మా మిత్రులు చెప్పడానికి నేను చెప్పడానికి కొంత వైరుధ్యం ఉంటుంది. వరుసగా 7 గంటల పాటు కరెంటు ఇవ్వడం మూలంగా భూగర్భజలాలు దొరకక ఒక చోట గొడవ చేస్తున్నారు. మీరు ఇచ్చిన కరెంటు స్టేజెస్లో ఇస్తున్నారు. రాత్రిళ్లు కరెంటు ఇచ్చి మెట్టపంటకు నీరు పెట్టుకోమంటే రైతులు చాలా ఇబ్బందులు పడతారు. మరి మీరు వరి పంట రెండవ పంట పెట్టుకోవడమే తప్పు అవుతుంది అంటే రైతు ఇబ్బంది పడతాడు. మీరు ఒకసారి ఆలోచించుకోండి. ఉచిత కరెంటు ఇస్తామని మీరు ఎన్నికలలో చెప్పారు. అది రాజకీయ నినాదం . రాజకీయ నినాదంగా మీరు చెప్పారు కాబట్టి దానిని గురించి ఆలోచించవలసిన బాధ్యత మీ మీద ఉంది. ఇప్పుడున్న పరిస్థితులలో సిస్టాన్ని కాపాడాల్సి ఉంది. అవును కాపాడాలి. సిపిఐ – ఎమ్ పార్టీ ఎన్నికల ముందు ఈ సిస్టం ఈ విధంగా అయితే కాపాడబడుతుందని చెప్పడం జరిగింది. మీరు విశ్లేషించండని కూడా చెప్పాము. కాదు మీరు చేశారు. అయినా సరే మీరు లిస్టు ప్రకటించండి. గతంలో వారు అదే పెట్టారు. కండీషనాలిటీస్ బహిరంగంగా అమలు చేశారు. ఆ విధమైన భయం వస్తుంది కాబట్టి అటువైపు పోకండి. మేము ఇస్తున్న సలహాలను పాటించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, దేవేందర్ గౌడ్ గారు ఒక మాట చెప్పారు. ఆయన మోటారు రూ. 14000 వేలు అని చెప్పారు. ఐఎస్ఐ మోటారు రూ. 14,500 అని చెప్పడం జరిగింది. ఎక్కడైనా ఈ రైతు సన్నకారు రైతు ఉంటే డిఎస్ఎమ్ మెజెర్స్ ప్రకారం అన్నీ కూడా ఇస్తామని చెప్పడం కాదు. ఇది కొత్తగా పెట్టింది కూడా కాదు. 2001–02 సంవత్సరంలో టారిఫ్ ఆర్డర్ ఉంది. ఆర్డర్ దయచేసి చూడండి. ఆ నాటి ప్రభుత్వమే దానిని ఆమోదించిందండీ డిఎస్ఎమ్ ఆర్డర్స్ టేకప్ చేయాలని అందులో ఉందో లేదో ఒకసారి వెరిఫై చేసుకోండి. లేదంటే నేను తప్పకుండా క్షమాపణ కోరతాను. లేదా సరిదిద్దుకోవడానికి ప్రయిత్నిస్తాను.

రెండవది నోముల నర్సింహయ్య గారు ఒక మాట అన్నారు. విలేజ్ వైజ్ ఫ్రీ పవర్ ఎలిజిబిలిటీ ఎంత మంది ఉన్నారో లిస్ట్ కావాలన్నారు. కొందరు అర్హత కోల్పోతున్నారు. వారందరి లిస్టు ప్రకటించమని కోరారు. తప్పకుండా సాధ్యమైనంత త్వరలో ప్రతి విలేజ్కి సంబంధించిన లిస్ట్ ప్రకటిస్తాము. ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలుసుకోండి. ఉచిత విద్యుత్ పొందిన వారిలో 6.9 శాతం లెక్కన కొందరు అనర్హులు అవుతున్నారు. వారికి ఇండివిడ్యువల్గా నోటీసులు ఇస్తున్నాము. ఎందుకు అనర్హులుగా అవుతున్నారో వారికి కారణాలు చెప్పడం , నోటీసులు వ్యక్తిగతంగా ఇవ్వడం జరుగుతోంది. గ్రామాలలో నోటీసు

బోర్డులలో వాటిని పెట్టడం జరుగుతోంది. ఆ వేసిన దానిలో అభ్యంతరాలు ఉంటే ఎవరైనా తమ అభ్యంతరాలు చెప్పవచ్చు. అవి వాస్తవాలకు విరుద్ధంగా ఉంటే తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ పి. వెంకట్ రెడ్డి : అధ్యక్షా, ఇందాకే చెప్పాను. 6-9-04 న మా కరీం నగర్ జిల్లాలో ఉచిత కరెంటు పొందే రైతులు 2,21,404 రైతులు ఉన్నారని పత్రికలలో వచ్చింది. వారిలో 67, 890 మంది అనర్హులుగా పత్రికలలో వచ్చింది. అందుకు కారణాలు కొన్ని ఉన్నాయి. వాటికి క్లారిఫికేషన్స్ కొన్ని మంత్రి గారు చెప్పారు. అయితే వీలైనంత ఎక్కువ మందిని అర్హులు అయ్యేట్లుగా చర్యలు తీసుకోవలసిందిగా మంత్రి గారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె.రోశయ్య : ఈ నెల 8 వ తేదీన చాలా గ్రామాలలో ఈ లిస్టును నోటీసు బోర్డులలో పెట్టడం జరిగింది. ఇంకా ఎక్కడైనా పెట్టలేదని తెలిస్తే వాటిని చూసి మాకు చెప్పండి. అందులో పొరపాట్లు ఉంటే సంబంధిత అధికారులు తప్పని సరిగా వాటిని కరెక్టు చేస్తారని మరోసారి తెలియజేస్తున్నాను.

SRI AKBARUDDIN OWAISI : Sir, I would like to seek clarifications on four or five points.

Sir, firstly, does the power situation in the State is critical or not ? If it is true, the coming spell is going to dry and the State has to face an extremely difficult situation.

Secondly, is there any drop in hydel generation leading to purchasing of power at higher cost from the neighbouring states ?

Thirdly, is it true that Thermal Power tariff has been hiked by ITPs, thus putting heavy burden on AP Transco ? Is it also a fact that AP Transco has submitted proposals to APERC for the increase of tariff, , by passing on the burden to the consumer indirectly by imposing fuel surcharge in power bills.
మ.2.30

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

Is it a fact that AP TRANSCO has projected a net deficit of Rs.336 crores that would be carried on to next year? The AP TRANSCO only wants to collect this huge loss from the consumers by levying fuel surcharge in the next few months. Let the Hon'ble Minister tell whether it is right or wrong?

Is there any proposal of increasing the power tariff in non-agriculture side? Because an item was published in the newspaper dated 13th December stating that AP TRANSCO plans thirty-five paise hike and the move is likely to be implemented from next year April. In addition, the AP TRANSCO wants to impose a mild shock to the non-agriculture consumers by way of imposing surcharge of 1.7 paise per unit. There are many other details published in the newspapers.

Lastly, the Hon'ble Minister in his reply said that the farmers have to purchase certain equipments, such as motors etc., and the Hon'ble Minister has said that the farmers can take loans from the cooperative banks. Every body is well aware that the interest rates offered by the cooperative banks are very high than the nationalised banks. Does the Government have any proposal to give a subsidised rate of interest or low rate of interest for purchase of these equipments?

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, చాల విషయాలు రేపు ఎనర్జీ డిమాండ్ మీద మాట్లాడేటప్పుడు రైజ్ చేయతగిన అంశాలు చాలా ఉన్నాయి ఆమాట మాత్రము చెప్పగలను. పవర్ సిట్యుయేషన్ చాలా క్రిటికల్‌గా వున్నది అన్నారు. క్రిటికల్ వేరు, డిఫికల్టీ వేరు We are passing through the summer season. రాబోయో రోజుల్లో కొంచము ఇబ్బందికరమైనటువంటి పరిస్థితులు రావచ్చు. హైడల్ పవర్ జనరేషన్ కొంత తగ్గినప్పటికి కూడా ధర్మల్ పవర్ మిక్స్ చేసి మ్యానేజ్ చేస్తున్నాము. ఇబ్బంది లేకుండా ఇప్పుడు గడుస్తుంది. ఒక నెల వరకు పెద్దగా ఇబ్బంది వుంటుందని నేను అనుకోవడం లేదు. భవిష్యత్తులో ఎలా వుంటుంది అనేది

అనేక ఫ్యాక్టర్ల మీద ఆధారపడి వుంటుంది. ప్రజల అవసరాలు తీర్చడానికి ముందు, ముందు రోజుల్లో బయట నుంచి పవర్ పర్చేజ్ చేయడానికి సిద్ధంగా ఉండాలని అనే మాట ట్రాన్సుకోకు చెప్పడం జరిగింది. మనకు ఉన్న జనరేషన్‌తోనే మ్యానేజ్ చేస్తున్నాము.

(అంతరాయం)

అలాంటి ప్రపోజల్ ప్రభుత్వం దగ్గర ఏమి లేదు.

•శ్రీ ఎం .సత్యనారాయణరెడ్డి: అధ్యక్షా, వరంగల్ జిల్లాలో ఉండే ట్రాన్సుకో అధికారులు సర్వే చేస్తున్నారు. చెరువు క్రింద 3 ఎకరాలు గల రైతు ఉన్నాడు, మోటారు కూడా ఉన్నది, చెలకలో కూడా మోటారు వున్నది. ఈ ట్రాన్సుకో వాళ్లు ఏమి అంటున్నారు? చెరువు క్రింద కూడా మూడు ఎకరాలకు మోటారు వుంది కాబట్టి మీరు రెండింటికి కూడా కరెంటు బిల్లు కట్టవలసి వస్తుంది అని ట్రాన్సుకో అధికారులు చెబుతున్నారు. సభలో మొన్న ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ మూడు మోటార్లు ఉన్న రైతుకు మినహాయింపు వుంటుంది అంతకంటే ఎక్కువ మోటార్లు వుంటే మినహాయింపు ఉండదని చెప్పారు. ట్రాన్సుకో అధికారులు మరోరకంగా ఉచిత కరెంటు పై చర్చ గ్రామాలలో ప్రచారం చేస్తున్నారు, ప్రభుత్వానికి దానివల్ల చెడ్డ పేరు వస్తుంది. ఎస్.సి., ఎస్.టి, కాలనీ వాళ్లు పొరపాటునో గ్రహపాటునో కొక్కాలు తగిలించుకొని ఉచిత కరెంటు అంటే ఒక బల్బు వెలిగించుకున్నారు. ముఖ్యంగా లంబాడాలు, హరిజనుల మీద విజిలెన్సు కేసులు బుక్ అయినాయి. దయచేసి వాటిని రద్దు చేస్తారా అని ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. అతి ముఖ్యమైన విషయం ట్రాన్సుకో క్షేమం కూడా మనం కోరాలి. తెలంగాణాలోని 9 జిల్లాలో33 కెవి సబ్ స్టేషన్‌ల్లో కెపాసిటర్లు పెట్టడానికి తక్కువ రేట్ కోడ్ చేసిన కాంట్రాక్టర్లను కాదని ఒక బ్యాంబే బేస్డు కాంట్రాక్టరుకు ఇచ్చినారు. 3 సంవత్సరాలు అయన పిరియడ్ అయిపోయిన తరువాత కూడా టెండర్సు పిలవకుండా ఆయనకే నామినేషన్ బేసిస్ మీద ఇచ్చారు. నా దగ్గర ఆధారాలు ఉన్నాయి, ఇవాళ చర్చ వుందని అనుకోలేదు. రేపు మీకు, అధికారులకు ఇస్తాను. ప్రతి సంవత్సరం 16 కోట్ల రూపాయలు 9 జిల్లాలో అదనంగా కట్టపెడుతున్నారు. ఈ ట్రాన్సుకోలో ఉన్న కొంతమంది అధికారులతో కుమ్మక్కై ఈ తతంగం జరుగుతున్నది. అది రద్దు చేసి టెండర్సు పిలుస్తారా? టెండరు అంశం మీద అయితే 16 కోట్ల రూపాయలు మిగులుతుంది, కాంట్రాక్టర్సు ముందుకు వస్తున్నారు, అది రద్దు చేస్తారని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

శ్రీ జి.కిషన్‌రెడ్డి:అధ్యక్షా, ఇది చైర్‌కు సంబంధించిన విషయం . నేను మాట్లాడుతున్నప్పుడు డివియేషన్ అయితే మీరు మమ్ములను అంటారు. శాసన సభా వ్యవహారల మంత్రిగారు సబ్జక్టు మీద మేము మాట్లాడితే వారు డివియేషన్‌గా మాట్లాడారు. ఈరోజు వారు టిఆర్ఎస్‌తో కలసి మంత్రివర్గంలో ఉన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వాళ్లను తిట్టిన నరేంద్ర, కెసిఆర్, జైపాల్‌రెడ్డి, రేణుకా చౌదరి కాంగ్రెస్ పార్టీని చీల్చి చెండాడారు. అలాంటి వాళ్లను వాళ్ల మంత్రివర్గంలో చేర్చుకొని ఎలయన్సు పెట్టుకున్నారు. మేము ఎప్పుడు కూడా తెలుగుదేశం పార్టీతో ఔట్‌సైడ్ సపోర్టు చేసుకున్నాము. మేము ఎప్పుడు కూడా పవర్ షేర్ చేయలేదు. ఇప్పుడు కూడా విజయరామారావు, చంద్రశేఖర్ ఎక్కడ నుంచి పోయారు. వారు మమ్ములను గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకి ఎక్కడిది? సిపిఐ (ఎం) పార్టీ ఎంత తిట్టింది, వారితో ఎలయన్సు పెట్టుకోలేదా? పశ్చిమ బెంగాల్‌లో కాంగ్రెస్ పార్టీని సిపిఐ (ఎం) పార్టీ ఇప్పటికి వ్యతిరేకిస్తున్నది. మీరు దయచేసి మైక్ దొరికిందని మంత్రిగారు రాళ్లు పడేస్తే మళ్లీ రాళ్లు పడతాయి జ్ఞాపకం పెట్టుకోండి. వాళ్లను తిట్టినటువంటి వాళ్లను కేంద్రంలో 6 మంత్రులుగా ఉన్నారు. వారికి మాట్లాడే నైతిక హక్కు ఎక్కడి అండీ? మమ్ములను అంటారు ఏమిటండీ?

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, రాళ్లు ముందు ఎవరు వేశారో అందరూ చూస్తున్నారు. మీరు వేసిన తరువాత తిరిగి మీ రాళ్లు మీకు అప్పగించాము తప్ప, మీరు మాట్లాడకుండా, నేను మాట్లడలేదు. ముందు మీరు మాట్లాడారు, మీరు ఏ భాషలో మాట్లాడారో అదే భాషలో చెప్పాము.

---

• An asterisk before the name indicates confirmation by the Member.

MR. SPEAKER: He has only clarified to the points raised.

శ్రీ జి.కిషన్‌రెడ్డి: అధ్యక్షా, ప్రతి విషయానికి మంత్రి రెచ్చగొట్టేటట్లు మాట్లాడితే మేము ఊరుకుంటామా?

MR. SPEAKER: Now, you have made your point..please get into the subject.

శ్రీ జి.కిషన్‌రెడ్డి: అధ్యక్షా, 3588 మిలియన్ యూనిట్స్ అడిషనల్‌గా ఉత్పత్తి అవుతుందని చెప్పారు, ఎక్కడెక్కడ ఉత్పత్తి అవుతుంది చెబుతారా? ఎక్కడెక్కడ ఉత్పత్తి అవుతుంది వివరాలు అందచేస్తారా? ఈ రోజు జల విద్యుత్ తక్కువ గా వుంది, గ్యాస్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుంచి ఎంత అడిషనల్ గ్యాస్ మన రాష్ట్రానికి తీసుకురావడం కోసం ఏమైనా ప్రయత్నం చేశారా? ఏ మాత్రం ఖర్చు అవుతుంది.

MR. SPEAKER: Whenever you address, please address the chair.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, కిషన్‌రెడ్డిగారు అడిగినటువంటి సమాచారం నా దగ్గర లేదు. ఎందుకంటే ఉచిత విద్యుత్‌కు సంబంధించిన విషయం కాబట్టి జనరేషన్ పర్టిక్యులర్స్, ఏ, ఏ పవర్ స్టేషన్స్, ఎంత అవుతుంది, నా దగ్గర లేదు.

డా.ఎన్.జనార్దనరెడ్డి: అధ్యక్షా, ధన్యవాదాలు, పోరాడంగా, పోరాడంగా

మిష్టర్ స్పీకర్:పోరాడంగా, పోరాడంగా అంటే I have allowed you to seek the clarifications. So please seek the clarifications.

డా.ఎన్.జనార్దనరెడ్డి: అధ్యక్షా, మమ్ములను కూడా కొంచెము ప్రేమగా చూడండి, మేము వెనుకబడిన జిల్లా నుంచి వచ్చాము. కరెంటుకు ఎన్నో ఇబ్బందులు పడుతున్నాము. రోశయ్యగారిని సూటిగా ఒకటి అడుగుతున్నాను. ఈ నాడు ఎస్.టి. తండాలు ఉన్నాయి, 1/3పేరు మీద రాత్రిళ్లు మొత్తం చీకటిగా పెడుతున్నారు. గతంలో ఇదే అసెంబ్లీలో వారిని అడిగాను. రోశయ్యగారిని నా కార్లో తీసుకొని వెళ్లి మళ్లీ ఇక్కడ సేఫ్‌గా విడ్చి పెడతాను. కెపాసిటి పంపు సెట్సుకు కరెంటు ఇస్తామన్నది వాళ్లే, మేము కాదు. ఎంత భూమి విస్తీర్ణం ఉన్నా కరెంటు ఇస్తామన్నారు., రైతాంగం స్తోమతతో నిమిత్తం లేకుండా అందరికి ఇస్తామన్నారు. లిఫ్టు ఇరిగేషన్‌కు ఉచితంగా కరెంటు ఇస్తామన్నారు. 2002 విద్యుత్ ట్యారిఫ్‌ను రోల్ బ్యాక్ చేస్తామన్నారు. సింగిల్ బల్బుకు ఉచితంగా ఇస్తామని మన్నారు. I am not deviating from the subject.

SRI N. RAGHUVEERA REDDY: Sir, it is nothing but repetitions.

MR. SPEAKER: ప్రభుత్వం రిప్లయి ఇచ్చివేశారు. Please listen to me Janardhan Reddy garu. The Government has already replied. You have to understand that it is only clarifications, which you have to seek.

మ.2.40

MR. SPEAKER: Government has already replied. రిప్లై తరువాత మీకు ఏదైనా స్పెసిఫిక్ క్లారిఫికేషన్ కావాలంటే అడగండి. మరలా చర్చ స్టార్ట్‌చేస్తే ఎట్లా? ఆల్‌రెడీ మీపార్టీ తరపున మాట్లాడారు. వారి పార్టీ తరపునుండి వారు మాట్లాడారు. దయచేసి కేవలం క్లారిఫికేషన్స్ అడగండి. You have to understand that.

డా. ఎన్. జనార్దనరెడ్డి: గతంలో ఎక్కడైతే ట్రాన్స్‌ఫార్మర్స్ ఓవర్‌లోడ్ అయి ఉండేవో అక్కడ వెంటనే ట్రాన్స్‌ఫార్మర్స్ ఇచ్చేవారు. ఈ పది నెలలనుండి ఒక్క ట్రాన్స్‌ఫార్మర్ కూడా ఇవ్వలేదు సర్. ఈ రోజు ఫ్యూజ్‌వేయటానికి కరెంట్ వైరు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉన్నది. రాత్రిపూట కరెంట్ ఉండటంలేదు. విద్యార్థులు ఇబ్బందులుపడుతున్నారు.

ముఖ్యమంత్రిగారికి, రోశయ్యగారికి విజ్ఞప్తిచేస్తున్నాను. ఇది పరీక్షల సమయం కాబట్టి విద్యార్థులు రాత్రిపూట చదువుకుంటారు. కరెంట్‌లేక గ్రామాల్లో చాలా ఇబ్బందులుపడుతున్నారు. దయచేసి కరెంట్ సక్రమంగా ఉండేట్లు చూడమని నేను విజ్ఞప్తిచేస్తున్నాను. ఎలక్ట్రిసిటి డిపార్ట్‌మెంట్ మంత్రిపదవి రోశయ్యగారికి ఇవ్వవద్దని ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తిచేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ట్రాన్స్‌ఫార్మర్స్ ఒక్కటి కూడా ఇవ్వలేదని చెప్పిన మాట సత్యదూరమైన మాట. ట్రాన్స్‌ఫార్మర్స్ ఎక్కడైనా ఫెయిల్ అయితే రూరల్ ఏరియాస్‌లో అయితే 48 గంటల్లో, అర్బన్ ఏరియాస్‌లో అయితే 24 గంటల్లో ఇవ్వాలనే నిబంధన గతంనుండి ఉన్నది. దానిని తు.చ. తప్పకుండా అమలుపరచటానికి ప్రయత్నం చేస్తున్నాము. 2003-04లో 2,618 ట్రాన్స్‌ఫార్మర్స్ సంవత్సరం చివరలో రీప్లేస్‌చేయటం జరిగింది. ఈ సంవత్సరం ఇప్పటికి 2,715 ట్రాన్స్‌ఫార్మర్స్ రీప్లేస్ చేయటం జరిగింది. ఇంకా సంవత్సరం పూర్తికాలేదు. గతంలో సంవత్సరం మొత్తంలో 2,618 ట్రాన్స్‌ఫార్మర్స్ రీప్లేస్‌చేస్తే ఈ సంవత్సరం ఇప్పటికే 2,715 ఇచ్చాము. కనుక గతంలో ఇచ్చాము, ఇప్పుడు ట్రాన్స్‌ఫార్మర్స్ ఇవ్వలేదనే మాట సరైన మాట కాదు. జనరల్‌గా మీరు ఆ మాట, ఈ మాట చెప్పారు. అవన్నీ దీనికి రిలవెంట్ కాదు. వాటికి వేరే సందర్భంలో చర్చ వచ్చినప్పుడు తప్పకుండా జవాబుచెబుతాము.

MR. SPEAKER: Now the issue is very clear. No more clarifications. If you want to register your protest, you can register your protest.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, నేను ఎక్కువ క్వశ్చన్స్ అడగలేదు. మేమందరం ఒక్కటే అడిగాము. మా క్వశ్చన్ ఏమంటే మీరు ఫ్రీ పవర్ ఇస్తామని అన్నారు. రాష్ట్రం మొత్తం ఫ్రీ పవర్ ఇస్తే రూ.320 కోట్లు, రూ.350 కోట్లు మాత్రమే అవుతుంది, చాలా తక్కువ డబ్బులని మీరు చెప్పారు. ఈరోజు మీరు ఏమిచెప్పారంటే ఫ్రీ పవర్ ఎవరెవరికి ఇస్తారు అనేవన్నీ చెప్పారు. మేము అధికారంలో ఉన్నప్పుడు రూ.1153 కోట్ల అగ్రికల్చురల్ బకాయిలు వచ్చాయి. కరువు ఉంది కాబట్టి ఎక్కువ కలెక్ట్ చేయలేదు. ఆవిధంగా వసూలుచేయకపోవటంవల్ల రూ.1153 అయినది. నాలుగైదు సంవత్సరాలు అట్లా అయినది. ఈరోజు మీరు ఫ్రీ పవర్ ఇస్తామని చెప్పి ఎవరెవరికి వర్తిస్తుందో కండిషన్స్ పెట్టారు. డి.సి.ఎమ్. అన్నారు. డి.ఎస్.ఎమ్. పెట్టారు. డిమాండ్, సప్లై, మేనేజ్‌మెంట్ అని పెట్టారు. మీకు కన్వీనియెంట్‌గా ఉన్నవన్నీ ఇంప్లిమెంట్ చేస్తున్నారు. మేము కూడా ఆరోజు ఇంప్లిమెంట్ చేయాలంటే ఎప్పుడో ఇంప్లిమెంట్ చేసేవారము. ఫ్రీ పవర్ ఈవిధంగా అయితే ఎప్పుడో ఇంప్లిమెంట్ చేసేవారము. మేము ఇంప్లిమెంట్ చేయలేదంటే కారణం రైతులకు భారంపడుతుందనే. ఈరోజు మీరు ఫ్రీ పవర్ అని మాట్లాడి రైతులపై రెండు, మూడింతలు భారం వేస్తున్నారు. నేను స్ట్రైట్‌గా అడుగుతున్నాను. వారు పెట్టుకోవలసిన ఇన్‌వెస్ట్‌మెంట్ 2006లో ఒకటి, 2008లో డి.ఎస్.ఎమ్. పెట్టుకోవాలి. డిమాండ్, సప్లై, మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లో ఫుట్‌వాల్వ్‌లు, కెపాసిటర్‌లు, పంప్‌సెట్లు ఐ.ఎస్.ఐ. స్టాండర్డ్ ప్రకారం పెట్టుకోవాలి. ఇవి రాష్ట్రంలో పెట్టుకోవాలంటే సుమారు రూ.7,000 కోట్లు రైతులు ఖర్చుపెట్టుకోవాలి. దీనికి వడ్డీ 12% చొప్పున వేసుకుంటే రూ.900 కోట్ల వడ్డీ అవుతుంది. మీరు రూ.320 కోట్లు విలువచేసే ఫ్రీ పవర్‌ఇచ్చి వడ్డీరూపేణా ఇంప్రూవ్‌మెంట్స్ అన్నీ తీసుకువచ్చి రూ.900 కోట్లు ప్రతి సంవత్సరం రైతులమీద భారంవేస్తున్నారు. ఇదేనా మీరిచ్చే ఫ్రీ కరెంట్ అని నేను అడుగుతున్నాను. వాస్తవాలన్నీ ధైర్యంగా ఒప్పుకుంటే బాధలేదు. మీరు చెప్పినదాంట్లో పంప్‌సెట్స్ ఐ.ఎస్.ఐ. స్టాండర్డ్. అవి రూ.15,000 వరకు అవుతుందని మీరు అన్నారు. మిగిలినవన్నీ చెప్పారు. దీనినిబట్టి చాలా కండిషన్స్ పెట్టారు. రబీలో ప్యాడీ వేయటానికి వీలులేదని పెట్టారు. ప్యాడీవేస్తే దానిపైన డబ్బులని అన్నారు. కడుకు మీరిచ్చే 50,000 కనెక్షన్స్‌కు కూడా కంపల్సరీగా తాత్కాలిక మీటర్స్ పెడుతున్నారు. ఇవన్నీ చూస్తూ ఉంటే రైతులపై పెద్దయెత్తున భారం మోపుతున్నారు. మీరు ఫ్రీ పవర్‌వల్ల ఇప్పుడు ఎంత భరిసున్నారు? 2008 నాటికి డి.ఎస్.ఎమ్. పెడితే ఎంత భారంపడుతుంది? రైతుకు లాభమా, నష్టమా అనేది చెప్పాలి. మీ ట్రాన్స్‌కోకు లాభం ఉండవచ్చు, డిస్కమ్‌కు లాభం ఉండవచ్చు. రైతు మాత్రం పూర్తిగా నష్టపోతాడు. చాలా భారంపడుతుంది. ఈ ఒక్క క్వశ్చన్‌ను ఆన్సర్‌చేయవలసినదిగా మంత్రిగారిని కోరుతున్నాను.

MR. SPEAKER: After this, I will close it.

SRI N. CHANDRABABU NAIDU: No, no, we will protest.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, డి.ఎస్.ఎమ్. మెషర్స్ అనేవాటిగురించి నేను పదేపదే చెప్పాను. ఇదివరలో 2001-02 టారిఫ్ ఆర్డర్‌లో ఉన్నది. దానిని మీరు ఇంప్లిమెంట్ చేయకుండా ఉంటే అది మీ ఔదార్యం కాదు. దానికి మీరే అర్థంచెప్పుకోవాలి. మేము వాటిని ఇంప్లిమెంట్‌చేసి పవర్ వేస్టేజ్‌కాకుండా సేవ్‌చేయటానికి, సిస్టమ్‌ను కాపాడటానికి ప్రయత్నిస్తున్నాము. రైతాంగం ఈ నిబంధనలన్నీ ఒక్కసారే అమలుచేయాలని అనటంలేదు. ఒక కెపాసిటర్ పెట్టుకోమన్నాము, ఒక ఫుట్‌వాల్వ్ పెట్టుకోమన్నాము. వాటి ఖరీదు వందలలోనే ఉన్నది. 2006 లోపల ఇవి పెట్టుకుని, మరొక రెండు సంవత్సరాల గడువు ఇచ్చి 2008 లోపల ఐ.ఎస్.ఐ. స్టాండర్డ్స్ ఉన్నవి గ్రాడ్యువల్‌గా పెట్టుకోమన్నాము. దానికి కావలసిన సదుపాయాలు కల్పిస్తామని చెప్పాము. వారిని నిర్బంధించటం కాదు. మొత్తం ఇన్ని వేల కోట్లు అవుతుందని చెబుతున్నారు. బహుశా వారివద్ద ఏవో కాలిక్యులేషన్స్ ఉండి ఉంటాయి. వారి లెక్కలను నేనేమీ తప్పుపట్టటంలేదు. వారి లెక్క వారిది. రూ.900 కోట్లు ఇంట్రెస్ట్ అవుతుందని చెప్పారు. అందులో రైతుల మీద చాలా ప్రేమ కలిగినవారు. 2000-01 సంవత్సరంలో ఈ రాష్ట్రంలో క్రొత్త కనెక్షన్లు వారు ఇచ్చింది 6,660 మాత్రమే. 2001-02లో 9,846 కనెక్షన్లు మాత్రమే ఇచ్చారు. ఈరోజు మేము సంవత్సరానికి 50,000 కనెక్షన్లు ఇవ్వటమేకాకుండా తాత్కాల్‌క్రింద ఎన్ని కావలస్తే అన్ని, ఒక లక్షకు మించకుండా సంవత్సరానికి ఇవ్వటానికి ప్రయత్నిస్తున్నాము. మినిమమ్ స్కీమ్‌క్రింద 50,000, తాత్కాల్ స్కీమ్‌క్రింద ఒక లక్ష అవసరాన్నిబట్టి ఇవ్వటానికి సిద్ధంచేశాము. అయ్యా, రైతులమీద ఎవరికి ప్రేమ ఉంది, ఎవరికి ప్రేమలేదో ఈ అంకెలే ఋజువు చేస్తాయి. కనుక రైతులపట్ల మీకేదో అపారమైన ప్రేమ ఉన్నట్లు, ప్రస్తుత ప్రభుత్వానికి లేదన్నట్లు దయచేసి భావించవద్దు. మీకంటే కూడా కాంగ్రెస్‌పార్టీకి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎక్కువ ప్రేమ ఉన్నది.

MR. SPEAKER: If you want to protest, please protest.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, 9 సంవత్సరాలకాలంలో ఎన్ని పంప్‌సెట్స్ ఇచ్చామో వారివద్దే లెక్కలు ఉన్నాయి. ఆ లెక్కలు వారే చూసుకుంటే సరిపోతుంది. ఎవరూ లెక్కలు మార్చలేరు. ఎన్నికల్లో ఏదైతే చెప్పారో దానికి విరుద్ధంగా ప్రభుత్వంపోతోంది. మొట్టమొదటి ఫైల్‌పై సంతకం పెట్టారు. ఆరోజు సంతకం పెట్టినప్పుడు ఆరు నూరైనప్పటికీ, వారు చిన్నగాని, పెద్దగాని, ఏ రైతు అయినా ఫర్వాలేదు, తప్పకుండా ఉచిత కరెంట్ ఇస్తాము, ఎంత ఖర్చు అయినా ఫర్వాలేదు, ఏదైనా ఫర్వాలేదని చెప్పారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నంతవరకు ఇస్తామని చెప్పారు. మొదటి ఫైలుకే చిల్లుపెట్టే పరిస్థితికి వచ్చారంటే మీరు ఏమాత్రం భయపడతారని, మాట మీద నిలబడతారని లేదు. దీనికి నిరసనగా....... మీరు ఏవైతే కండిషన్స్ పెట్టారో, అవి చాలా దారుణంగా ఉన్నాయి. మా నర్సింహయ్యగారు చెప్పినట్లు, "దూడను కట్టేసి, దూరంగా కట్టేసినట్లు" ఉన్నది. గడ్డి మిగులుతుంది, దూడమాత్రం పస్తు ఉంటుంది. ఆ పరిస్థితిలోకి మీరు పోతున్నారు తప్ప మరొకటి కాదు. మీయొక్క పాలసీవల్ల 2006కు డి.ఎస్.ఎమ్.గాని, 2008కి డి.ఎస్.ఎమ్.గాని, ఈ రెండూ తీసుకుంటే రైతు ఇప్పుడు ఉన్న కరెంట్ రేటుకు రెండింతలు కట్టవలసి వస్తుంది. అప్పు మిగులుతుంది. ఇది చాలా దారుణం. దీనికి నిరసనగా ....... అదేవిధంగా ఈరోజు వరి విషయం చెప్పారు. రబీలో వరి వేసుకుంటే వారికి ఈ ఫ్రీ కరెంట్ వర్తించదన్నారు. దీనికి నిరసనగా ....... అదేమాదిరిగా మూడు పంపుసెట్లు అన్నారు. ఆవిధంగా చెప్పటంవలన మూడు 3 హెచ్.పి.లను, మూడు 10 హెచ్.పి.లను, మూడు 20 హెచ్.పి.లను ఒకే క్యాటగిరీలో కట్టేశారు. దీనికి నిరసనగా....... అదేమాదిరిగా ఇరిగేషన్ ప్రాజెక్ట్‌క్రింద 2.5 ఎకరాల ఆయకట్టుకంటే ఎక్కువ ఉంటే వారికి ఉచిత విద్యుత్ లేదని చెప్పటం జరిగింది. దానికి నిరసనగా.......

మ.2.50

అదేమాదిరిగా ఈ రోజు కొంతమంది రైతులు ఇన్‌కంట్యాక్స్ కడుతున్నవారున్నారు. అలాగే కొంతమంది టెనెంట్స్‌న్నారు. అలాంటి టెనెంట్స్‌ను దృష్టిలో పెట్టుకుంటే వారికి ఈ విధానం వల్ల 20పైసలో, 50పైసలో అదనపుభారమవుతుంది. ఆ విధంగా

కౌలుదారులు పూర్తిగా నష్టపోయే పరిస్థితి వస్తుంది. దీనికి నిరసనగా..... అదే మాదిరిగా మీరు సంవత్సరానికి 50 వేల కొత్త కనెక్షన్స్ ఇస్తామని, ఇంకా అవసరమైతే తత్కాల్ క్రింద మరో లక్ష కొత్త కనెక్షన్స్ ఇస్తామని చెప్పడం జరిగింది. దీనికి డి ఎస్ ఎం పేరుతో భారం మోపే పరిస్థితికి వస్తున్నారు. దీనికి నిరసనగా...... ఈ రోజున గతంలో లాగా కరెంట్ సప్లై సరిగా ఇవ్వడం లేదు. ఈ రోజున విద్యుత్ సరఫరా పరిస్థితి చాలా భయంకరంగా వుంది. మీరు గతంలో ఇక్కడ కూర్చున్నప్పుడు కేవలం తొమ్మిది గంటలే ఇస్తున్నారని మమ్మల్ని విమర్శించి ఇప్పుడేమో మీరు ఏడుగంటల పేరు చెప్పి అందులో కనీసం నాలుగు గంటల నుండి మూడు గంటల వరకు కూడా ఇవ్వడం లేదు. దీని వల్ల రైతుల పంటలు ఎండిపోయే పరిసితి వచ్చింది. దీనికి నిరసనగా.......... ఈ రోజు మీకు ధైర్యం వుంటే ప్రజల ముందుకు రెఫరెండంకు పోదాం కాబట్టి ఈ విషయంలో పబ్లిక్ రెఫరెండం తీసుకోండి. కాకపోతే మీరు ఎన్నికల ముందు రైతులకు ఉచిత విద్యుత్తు ఇస్తామన్న ఒకే ఒక్క పాయింట్ చెప్పారు. ఆ పేరుతో అధికారంలోకి వచ్చి ఈరోజు ప్రజలను మోసం చేయబోతున్నారు. ఆ విధంగా మీరు అధికారంలోకి వచ్చాక సంతకం చేసిన మొట్టమొదటి ఫైలుకు చిల్లు పెట్టే పరిస్థితికి వచ్చారు. దీనికి నిరసనగా మేము మా పార్టీ తరఫున వాకౌట్ చేస్తున్నాము.

(అనంతరం సభలో వున్న తెలుగుదేశం పార్టీ సభ్యులు బయటికి వెళ్లిపోయారు)

శ్రీ జి. కిషన్ రెడ్డిః అధ్యక్షా, వై ఎస్ రాజశేఖర రెడ్డి గారు ప్రతిపక్ష నాయకులుగా వున్నప్పుడు రైతాంగానికి ఉచిత విద్యుత్ ఇస్తామనే నినాదంతో అధికారంలోకి వచ్చిన తరువాత సంతకం చేసిన మొట్టమొదటి ఫైలుకు ఈ రోజు కొక్కాలు వేసి, నిర్వీర్యం చేసి దానికి తూట్లు పొడుస్తున్నారు. ఈ ఉచిత విద్యుత్ పథకాన్ని రైతులందరికీ వర్తింప చేయడంలో ఈ ప్రభుత్వం వైఫల్యం చెందింది.దీనికి మా భారతీయ జనతా పార్టీ తరఫున నిరసన వ్యక్తం చేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

(అనంతరం భారతీయ జనతా పార్టీకి చెందిన ఇరువురు శాసనసభ్యులు సభ నుండి వెలుపలికి వెళ్లిపోయారు)

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, ఎవరికుండే వైఖరి వారికుంటుంది. కాని ఇప్పటికి జ్ఞానోదయమైనట్లుంది. మా డిమాండ్‌కు సంబంధించి ఒక మాట వుంది. అదేమంటే విజెలెన్స్, పోలీసు సెల్స్‌ను సెపరేట్‌గా ఎస్టాబ్లిష్ చేయబోతున్నారు. దాని వల్ల రైతులకు చాలా ఇబ్బందులు కలుగుతాయి. మేము చాలా విషయాలలో సజెషన్స్ చేశాము. వాటిని ఒక్కసారి సావధానంగా పరిశీలించాలని కోరుతున్నాను.

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, పాపం ప్రతిపక్ష నాయకుల బాధ చూస్తేనూటికి నూరు పాళ్లు ఒకటి అర్థమవుతుంది. వారు ఇక్కడ కూర్చొని వుండగా మేము అక్కడ వున్నప్పుడుకాని..... లేకపోతే మేము ప్రజల్లోకి వెళ్లినప్పుడు కాని మేము అధికారంలోకి వస్తే రైతాంగానికి ఉచిత కరెంటు ఇస్తే పోళ్లలో, వైర్లలో కరెంట్ వుండదు, కేవలం బట్టలు ఆరవేసుకోవడం మట్టుకే అది ఉపయోగపడుతుందని చెప్పి ఆ రోజు అడ్వర్‌టైజ్‌మెంట్స్ కూడా ఇచ్చారు. అధ్యక్షా, ఆరోజు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఆయన స్వయంగా ఆ మాట చెప్పారు. కాని మేము అధికారంలోకి వచ్చిన తరువాత పూర్తిగా సంవత్సర కాలం ఉచిత కరెంట్ ఇచ్చినట్లే. కారణమేమంటే పోయిన సంవత్సరం మే నెల 14 తారీఖు నుంచి ఈ మార్చి నెల 31వ తారీఖు వరకు ఇస్తున్నామంటేరెండు పంటలకు కూడా పూర్తిగా కరెంట్ ఇచ్చినట్లే. ఇంతకుముందు కంటే మేలైన, నాణ్యమైన కరెంట్ ఇచ్చాము.గతంలో కంటే ఏమాత్రం తక్కువ కానివిధంగా ఇచ్చాము. ఎక్కడ కూడా ఒక ఎకరానికి కూడా కరెంట్ సక్రమంగా ఇవ్వకపోవడం వల్ల పైరు నష్టమైందని అనిపించుకోకుండా కరెంట్ ఇచ్చాము. ఇవన్నీ మేము ఇవ్వడం చూసి వారి కడుపు బాధ తీవ్రమైపోయింది. తట్టుకోలేకున్నారు. భరించలేకున్నారు. వారి బాధ చూడలేకపోతున్నాము. ఇంకొకటి.... మేము ఇచ్చిన మాటలు నిలబెట్టుకునే దానిలో ఏ మాత్రం వెనుదీయలేదు. సిస్టం సక్రమంగా పనిచేయ్యాలనే ఉద్దేశంతో అంతకుముందు మేము చెప్పిన మాటలలో కాని మా మ్యానిఫెస్టోలోని మాటలలో కాని ఎక్కడైనా కామాలూ...... లేకపోతే ఫుల్‌స్టాపులూ వేసుకుంటూ కరెక్షన్స్ చేసుకుంటున్నాము. కాని వారు ఎన్నికలలో చేసిన వాగ్దానాల విషయంలో పూర్తిగా, అన్యాయంగా తిలోదకాలు ఇచ్చారు. వారి

ఎన్నికల మ్యానిఫెస్టోలో  చేసిన వాగ్దానాలకు సంబంధించిన ఫైళ్లను ఫైళ్లుగానే ఫోర్జరీ చేశారు. వారిష్టం వచ్చినట్లు వారు వ్యవహారం చేశారు. నేను దాని గురించి పోదలచుకోలేదు. కాని మాకయితే చిత్తశుద్ధి వుంది. ఆ మేరకు మేము అధికారంలోకి వచ్చిన మెంటనే 1200 కోట్ల రూపాయల కరెంట్ బకాయిలను  మాఫీ చేశామన్న విషయాన్ని  మనవిచేస్తున్నాను. అంతేకాకుండాకొంతమంది  ఇది కేవలం  మళ్లీ కరెంట్ ఛార్జీలు వడ్డించే కార్యక్రమాలు చేస్తున్నారని అంటున్నారు. ఇది ఏమాత్రం నిజం కాదు. వనపర్తి మండలంలో పూర్తిగా గవర్నమెంటు చేసిన లెక్కల ప్రకారం మరియు వనపర్తి శాసనసభ్యులు జి. చిన్నారెడ్డి గారి పర్యవేక్షణ ప్రకారం  ఒక్క వనపర్తి మండలంలోనే 2461ఆథరైజ్డ్ కనెక్షన్స్ వుంటే  అందులో  210  అనాథరైజ్డ్ కనెక్షన్స్ వున్నాయి.  ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి అంటే  వచ్చే నెల మొదటి తారీఖు నుండి ఇందులో  ఉచిత కరెంటుకు అర్హులు కానివారు ఈ 2461ఆథరైజ్డ్ కనెక్షన్స్‌లో  ఇద్దరు IT  paying  ఫార్మర్స్. ఇద్దరేమో  త్రీ కనెక్షన్స్ కంటే ఎక్కువ వున్న ఫార్మర్స్. ఈ 2461 మందిలో ఈ నలుగురు ఫార్మర్స్ పోతే 2637  ఆథరైజ్డ్ కనెక్షన్స్ ఆర్ ఎలిజిబుల్ ఫార్ ఫ్రీ పవర్ అధ్యక్షా. ( అధికార పక్షం వైపు నుంచి చప్పట్లు వినిపించాయి) మండలం మొత్తంలో కేవలం నలుగురు మాత్రమే అర్హులు కాని వారున్నారు. అట్లాగే మేము ఇంతకుముందు చేసిన శాంపుల్ సర్వేలో దాదాపు పది శాతం  మంది ఉచిత విద్యుత్‌కు అర్హులు కారేమో అనుకున్నాము. కాని రోశయ్య గారు చెప్పినట్లు ఈ నెల 8వ తారీఖున పంచాయతీలలో లిస్టులు వెయ్యడం జరిగింది. ఈ లిస్టుల ప్రకారం  మన రాష్ట్రంలో 21 లక్షల 75 వేల 158 కనెక్షన్స్ ఇవ్వాల్టిరోజున బావుల్లో నీరున్న కనెక్షన్స్.  మాకు ఉచిత కరెంట్ కావాలని కోరుతున్న వారు  కేవలం 11,975 మంది. కాని అందులో కూడా కార్పోరేట్ అండ్ ఇన్‌కంట్యాక్స్ అసెసీలున్నారు. వీరందరూ కలిపి   0.6 పర్సెంట్ వున్నారు. అట్లాగే లక్షా 17 వేల  741 సర్వీసులు వెట్  ల్యాండ్ ఫార్మర్స్  which holding only 2.5 acres.  వీరందరూ కలిపి 5.4 పర్సెంట్. అట్లాగే డ్రై ల్యాండ్ ఫార్మర్స్  with more than  Three connections....20,834  services. కాని 20,834 సర్వీసెస్ కూడా  కేవలం 4,769  ఫార్మర్స్  క్రిందికే వున్నాయి. అంటే ఒక్కొక్క ఫార్మర్‌కు  సగటున  ఐదు కనెక్షన్సున్నాయి.  ఇవన్నీ కూడా కలిపితే ఒక లక్షా 50 వేల 550 సర్వీసెస్ ఫ్రీ కేటగిరీకి వర్తించవు.  ఇవి 21 లక్షల 75 వేల 158 లో  6.9 శాతం మటుకే అవుతాయి. మేము ఇంతకుముందు అనుకున్నట్లుగా తొమ్మిది శాతం  కంటే కూడా కావడం లేదు.6.9 శాతం మటుకే అవుతున్నాయి. ఈ 6.9 శాతానికి సంబంధించిన రైతాంగానికి కూడా ఇందులో మా లెక్కల ప్రకారం మేము ఏమైనా  తప్పుగా లెక్కించామా అని, మేము చేసిన లెక్కల్లో ఏమైనా తప్పులున్నాయా తెలపమని వారందరికీ డిపార్ట్‌మెంటు నుండి ఉత్తరాలు రాయడం జరిగింది. మేము చేసినలెక్కల వలనఈ 6.9 శాతంం కంటే ఇంకా ఒకటో అరో తగ్గితే తగ్గవచ్చు కాని  పెరగడానికి అవకాశం లేదు.  అంతకుముందు ఈ సిస్టం సుసక్రమంగా,సమర్థవంతంగా పనిచేయించడం వల్ల దాదాపు రు. 60 కోట్ల వరకు సేవింగ్స్ వస్తాయని మేము అనుకోవడం జరిగింది. కాని ఇప్పుడు  మేము చేసిన అంచనా ప్రకారం రు. 35 కోట్ల కంటే ఎక్కువ సేవింగ్స్ వస్తాయని అనుకోవడం లేదు. దాదాపు వెయ్యి కోట్ల రూపాయలకు పైగా రైతాంగానికి ఖర్చు పెడుతున్నప్పుడు ఈ రు. 35 కోట్ల సేవింగ్స్ చేయాలని మేము ఏమాత్రం  అనుకోవడం లేదు. కాని ఎందుకు చేస్తున్నామంటే   to run the system more efficiently, to run the system more effectively . అధ్యక్షా. మాకు ఉచిత విద్యుత్ కావాలని అడుగుతున్న బీద రైతాంగానికి ప్రతి సంవత్సరం 50 వేల కనెక్షన్లు ఇవ్వడం కోసం, అవసరమైతే లక్ష మందికి అయినా తత్కాల్ కింద ఇవ్వడం కోసం, ఇంకా అవసరమైతే లక్షన్నర కనెక్షన్లయినా ఇవ్వడం కోసం  మేము  సిద్ధంగా వున్నాము.

మ.3.00

సిస్టం సక్రమంగా నడిపే కార్యక్రమం చేస్తున్నాం .  అంతకు ముందు మూడు నాలుగు సంవత్సరాల క్రితం  కమిటీలు పని చేసేవి.  మూడు నాలుగు సంవత్సరాల నుంచి ఆ కమిటీలు పని చేయడం లేదు.  ఈ మూడు నాలుగు సంవత్సరాల నుంచి పని చేయని కమిటీలను ప్రతి సబ్‌స్టేషన్ లెవెల్‌లో, ప్రతి జిల్లా లెవెల్‌లో  పని చేసే కార్యక్రమం చేశాం .  ఈ డిపార్టుమెంటులో లోయర్ లెవెల్‌లో  ఎంతో కొంత కరప్షన్ వున్నదనే  విషయం మాకు కూడా తెలుసు .  ఎక్కడైనా ట్రాన్స్‌ఫార్మర్ పాడైతే సీనియారిటీ ఆర్డర్ ప్రకారం ఇంతకు ముందు  ఇవ్వడం జరగలేదు.  ఎవరైతే పది రూపాయలు ఖర్చు పెట్టుకుంటారో  వారికే ట్రాన్స్‌ఫార్మర్ రీప్లేస్‌మెంట్ చేసే వారు.   డబ్బులు ఖర్చుపెట్టుకోలేని వారికి  నాలుగు రోజులు, ఆరు రోజులైనా రీప్లేస్ చేయకుండా, చివరికి

పంటలు కూడా ఎండిపోయే ప్రమాదం వుండేది. ఛార్టర్ ఆఫ్ సర్వీసెస్‌ను సక్రమంగా ఏర్పాటు చేసి ప్రతి సబ్‌స్టేషన్ లెవెల్‌లో, ప్రతి జిల్లాలో లెవెల్ లోనూ కమిటీలను ఏర్పాటు చేసి, ఎక్కడైతే ఫెయిల్యూర్స్ వున్నాయో, పోల్స్ గాని కండక్టర్స్ గాని సర్వీసెస్ గాని ఆర్డర్‌లో ఇవ్వబడుతున్నాయా లేదా రీప్లేస్‌మెంట్ ఆఫ్ ట్రాన్స్‌ఫార్మర్స్ ఆర్డర్ ఆఫ్ ప్రయారిటీలో ఇవ్వబడుతున్నాయా లేదా ఇవ్వవలసిన 24 గంటలు, 48 గంటలలో రీప్లేస్‌మెంటు జరుగుతున్నదా లేదా తదితర వాటన్నింటినీ చూడడానికి కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఇంకా ఎఫెక్టివ్‌గా సిస్టం పని చేయాలని, ఎక్కడైనా సరే కరప్షన్‌కు అవకాశం లేకుండా చేయాలని ప్రయత్నం చేస్తున్నాం . పేద రైతాంగానికి మనం ఎంత ఇవ్వవలసిన అవసరం వుందో అంత వారికి ఇస్తూనే , ఇన్‌కమ్ ట్యాక్స్ కట్టేవారికి, ప్రాజెక్టు ఏరియాలో వుండే పెద్ద రైతులకు, మెట్ట ప్రాంతాలలో మూడు సర్వీసుల కంటె ఎక్కువ వున్న రైతులకు కొంత ఛార్జెస్ వేస్తూ ఏమాత్రం తేడా లేకుండా చేసి, ఇంకా కొత్త రైతులకు, పేద రైతులకు ఇసూ, ఏ ఒక్కరూ కూడా బాధ పడడానికి అవకాశం వుండనే వుండకూడదనే ఉద్దేశ్యంతో మేము కార్యక్రమాలు చేస్తున్నాం . మాకు చిత్తశుద్ధి వుంది, తప్పని సరిగా ఈ కార్యక్రమం చేస్తాం . ఈ కార్యక్రమం ఇంకా ఎఫీషియంట్‌గా రన్ చేయాలంటే like the saying goes, 'A drop of oil saved is a drop of oil produced.' ఇన్ని రకాలైన పద్ధతులలో వున్న చిన్నచిన్న చోట్ల కరెంటు వేస్ట్ చేస్తే 'A unit of power saved is like a unit of power produced/generated. Wastage is a Nation outraged. వృధా చేయడమన్నది దేశ ద్రోహం అధ్యక్షా . అది జరగకుండా చిన్నచిన్న కరెక్టివ్ మెజర్స్ తీసుకొస్తామని చెప్పడం తప్పవుతుందా? Is it not a National service? Is it not a responsibility of the Government to see that the wastage is avoided? అందుకే చెప్పాం, ఒక సంవత్సరం సమయం ఇస్తున్నాం, ఒక సంవత్సరంలో చిన్న చిన్న ఇంటర్‌వెన్షన్స్ లైక్ ISI Foot Valve, Capacitor ఈ రెండూ కలిసి కూడా 5హెచ్‌పి మోటారుకు వెయ్యి రూపాయలకంటె తక్కువే అవుతుంది. ఒక సంవత్సరం టైములో వీటిని రైతులు వేసుకుంటారు. మేము చిత్తశుద్ధితో అడుగుతున్నాం, మా రైతులు తప్పకుండా వేసుకుంటారు, మాకు ఆ నమ్మకం వుంది. మరొక రెండు సంవత్సరాల తర్వాత అంటే 2008 మార్చి లోపల ఐఎస్ఐ pump-sets, ISI pipes కూడా వేసుకోమని అడుగుతున్నాం . దానికి కొంచెం ఖర్చు ఎక్కువే అవుతుంది, రూ. 15వేలు అవుతుందని మాకు తెలుసు . మేము చిత్తశుద్ధితో పని చేస్తున్నాం, భగవంతుడు మాకు సహాయం చేస్తే మంచి వర్షాలు కూడా వస్తాయి, ఈ మూడు సంవత్సరాలలో తప్పకుండా మేలైన పంటలు వస్తాయి, అందులో మాకేమాత్రం అనుమానం లేదు. ప్రాజెక్టులు కూడా పూర్తవుతాయి, మేలైన పైర్లు పండుతాయి. తప్పనిసరిగా రైతాంగం బాగుపడుతుందనే విశ్వాసం, నమ్మకం మాకుంది. కారణం – మేము చిత్తశుద్ధితో పని చేస్తున్నాం కాబట్టి . మా చిత్తశుద్ధిని ఏ ఒక్కరు శంకించవలసిన పని లేదు. కాని తెలుగు దేశం పార్టీ వాళ్లు, బిజెపి వాళ్లు కేవలం మామీద బురద జల్లే కార్యక్రమం తప్ప మరొకటి చేయరని మాకు తెలుసు . వారికి కడుపు మండినప్పుడెల్లా ఏదో ఒకటి మాట్లాడుతారు. ఏ ఒక్కరు కూడా ఉచిత కరెంటు ఇవ్వలేకపోతుంటే, ఇక్కడ వీళ్లు ఇస్తున్నారు, 93శాతం ఇస్తున్నారు, 93శాతం కంటిన్యూ చేస్తామంటున్నారు, మళ్లీ కొత్త కనెక్షన్స్ కూడా ఇస్తామంటున్నారు, సిస్టంను ఎఫీషియంట్‌గా రన్ చేస్తున్నారు, పరిస్థితి ఈవిధంగా వుంటే మన రాజకీయ భవిష్యత్తేమిటనే భయం వాళ్లకు పట్టుకుంది. ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ లాసెస్ ఈ తొమ్మిది మాసాల కాలంలోనే రెండు శాతం లాసెస్ తగ్గాయి, ఒక్క శాతం టి అండ్ డి లాసెస్ తగ్గితేనే రూ. 100 కోట్లు ఎలక్ట్రిసిటీ బోర్డుకు లాభం వస్తుంది, ఇంత మేలైన విధంగా వీళ్లు పరిపాలన చేస్తున్నారు , ఇక మాకు పుట్టగతులు వుండవనే అనుమానంతో వాళ్లు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారే తప్ప మరొకటి కానేకాదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్న చివరి రోజు వరకు కూడా తప్పకుండా ఈ రాష్ట్రంలో పేద రైతాంగానికి తప్పనిసరిగా ఉచిత కరెంటు ఇచ్చే కార్యక్రమం తప్పనిసరిగా చేస్తాం, అవసరమైన చోట ఇన్‌కమ్ ట్యాక్స్ కట్టే వాళ్లకు, మరీ పెద్ద రైతులకు , కట్టినా కట్టకపోయినా తేడా లేని వాళ్లకు నూటికి ఆరు శాతం మంది రైతుల దగ్గర నుంచి అవసరమైన మేరకు వసూలు చేసి మరింత పేద వాళ్లకు , మరింత కొత్త వాళ్లకు ప్రతి సంవత్సరం ఒక టిన్నర లక్షల మందికి కరెంట్ కనెక్షన్స్ ఇచ్చే కార్యక్రమం చేస్తాం . We will run a better and efficient system. I will assure the farmers of Andhra Pradesh that the Congress Government will not fail in its promises.

MR. SPEAKER: The House is adjourned to meet again at 08.30 tomorrow, the 15th March, 2005.

(The House then adjourned at 03.06 PM to meet again at 08.30 AM on Tuesday, the 15th March, 2005.)